ఓం

ఓం శ్రీ సాయిరామ్

# శ్రీ సాయి సుధా మాధురి

పదహారవ భాగము

( 558 గేయములు )

రచన
**ఎ.వి.యస్. రాజు**
ఛైర్మన్
నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
నాగార్జున హిల్స్, హైదరాబాద్

**భక్తిపూర్వక సౌజన్యము**
నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
నాగార్జున హిల్స్, హైదరాబాద్.

# SRI SAI SUDHA MADHURI

**16th PART**

An anthology of devotional poems in Telugu
by

A.V.S.Raju, Chairman,
**N**agarjuna **C**onstruction **C**ompany **L**imited
**N**agarjuna **H**ills, **H**yderabad - 500 082
**Andhra Pradesh, India.**
(o) 91 - 040 - 23351753 (R) 23548055

Dedicated at the lotus feet of

**BHAGAWAN SRI SRI SRI SATHYA SAI BABA VARU**

on the occasion of his 79th Birthday Celebration November 23rd, 2004

© Author

**First Edition: 23rd November, 2004.**

కాపీలు : **2000**


కాపీలు లభించు స్థలము :
**శ్రీ సత్యసాయి బుక్స్ అండ్ పబ్లికేషన్స్ ట్రస్ట్**
ప్రశాంతినిలయం - **515 134**

**ఎ.వి.యస్. రాజు, ఛైర్మన్**
నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్,
నాగార్జున హిల్స్, హైదరాబాద్ - 500 082
ఆంధ్రప్రదేశ్
(O): 91 - 040 23350340 (R) 23548055

**భక్తిపూర్వక సమర్పణ**
నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
నాగార్జున హిల్స్, హైదరాబాద్.

# భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారి

# సువర్ణాక్షర అక్షతలు



భగవాన్
శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారి
దివ్య చరణారవిందాలకు
భక్తితో అర్పితము

ప్రతులకొరకు:
శ్రీ సత్యసాయి బుక్స్ & పబ్లికేషన్స్‌ట్రస్ట్, ప్రశాంతినిలయం - 515134.
ఎ.వి.యస్. రాజు, ఛైర్మన్, నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, నాగార్జునహిల్స్
పంజగుట్ట, హైదరాబాద్ - 500 082 . ఫోన్ : 23350340

® సర్వహక్కులు రచయితవి





## అంకితం...

శ్రీ సాయి సుధా మాధురిలోని ప్రతి అక్షరం
ప్రత్యక్ష అక్షరమై ప్రత్యక్షంగా స్వామి సాక్షాత్కారంతో
అక్షర అక్షరాన అక్షయంగా అక్షోహిణీల అక్షరాలతో
అక్షింతలు చల్లించుకొంటున్న అక్షరాల మాల
సాయి శుభప్రద నాకు ప్రాణప్రద పాదములకు ప్రణవ ప్రణామం ఆచరిస్తూ
అదే ఆకారం సాకార రూపంగా చిత్రవిచిత్రంగా ప్రతి క్షణం
సూక్ష్మరూపంగా నా కనులకు గోచరిస్తూన్న
తత్ ముముక్షు అక్షరాల అద్భుత బుద్బుదం కాని భావమాలిక
సాయి వక్షస్థలంలో గళహారంగా వ్రేలాడదీయనున్న
సాక్షాత్ పదమాల ఈ సుధామధుర మాధురీ హేల
ఇది ప్రహసనాలెరుగని విశిష్ట, వశిష్ఠ గోత్రుని, వినీల, విపుల, విమల
వింజామరల విభ్రమ విప్ర ప్రవాహ ప్రవచనాల ప్రహ్లాదంగా ఆవాహనం ఔతున్నప్రహేల!
భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారి దివ్యచరణారవిందాలకు
ఈ శ్రీ సాయి సుధామాధురిని ఆప్యాయంగా భక్తితో అంకితం చేస్తున్న

భక్తపరమాణువు

అల్లూరి వెంకట సత్యనారాయణ రాజు
స్వర్గీయ అల్లూరి నారాయణ రాజు గారి
కుమారుడు, వశిష్ఠ గోత్రం
అంతర్వేదిపాలెం, తూర్పుగోదావరి జిల్లా,
వశిష్ఠానదీ తీరం (గోదావరి పాయ).

కార్యాలయం:
**ఎ.వి.యస్. రాజు** ఛైర్మన్
నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్,
నాగార్జున హిల్స్,
పంజగుట్ట, హైదరాబాద్ - 500 082
Ph: Direct: 040-23350340, Office: 23351753

ప్రస్తుత నివాసం:
168 - A, రోడ్డు నెం. 10
జూబ్లీహిల్స్
హైదరాబాద్ - 500 034
Ph: Direct: 040-23548463, 23548055

# శ్రీ సాయి సుధా మాధురి

## పదహారవ భాగము

## రచయిత నుంచి నాలుగు మాటలు

నేను అంతగా సాహిత్య పరిచయం ఉన్నవాణ్ణి కాను, పాండిత్యం అసలే తెలియని వాణ్ణి. స్వామికి నాపై అపారమైన ప్రేమతో నాచే వ్రాయించిన అర్ధవేయినూట పదహార్లు **(558)** కవితలతో ఒక కవితా సంపుటిని " శ్రీ సాయిసుధా మాధురి" పేర ప్రథమ భాగాన్ని భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా వారి **72**వ జన్మదినోత్సవ సందర్భంలో స్వామి పాదాలచెంత భక్తి పూజాపుష్పంగా సమర్పించుకొన్నాను. తరువాత స్వామి వారి **75**వ జన్మదినాన స్వామి స్వహస్తాలతో ద్వితీయ, తృతీయ, చతుర్ధ మరియు పంచమ భాగాలను ఆవిష్కరించి నన్ను దీవించి ధన్యుణ్ణి చేశారు. స్వామి **76**వ పుట్టినరోజు పండుగనాడు నాచే వ్రాయించుకొన్న "శ్రీ సాయిసుధా మాధురి" ఆరవభాగాన్ని కూడా తమ పసిడి హస్తములతో ఆవిష్కరించి మరోసారి నన్ను ఆశీర్వదించారు. సుమారు అయిదు సంవత్సరాల కాలంలో వ్రాయబడిన ఈ గేయాల్లో ఆరు సంపుటాలను స్వామి చేతులమీదుగ విడుదల చేయబడ్డాయి. మరో ఆరు సంపుటాలు అనగా ఏడవ, ఎనిమిదవ, తొమ్మిదవ, పదవ, పదకొండవ, పన్నెండవ భాగాలను భగవాన్ శ్రీ స్వామి **77**వ జన్మదినోత్సవమైన నవంబరు **23, 2002** నాడు కరుణతో ఆవిష్కరించి నా జన్మకు ధన్యతను కలిగించారు. ఒక్కొక్క సంపుటిలో **558** కవితలు చొప్పున **6696** గేయాలు మస్తకం నుండి పుస్తకంలోకి మారిపోయాయి. స్వామి దివ్యానుగ్రహంతో అలా కవితాస్రవంతి నిరంతరం, నిర్విరామంగా సాగి నాచే సంకల్పింపచేసిన **18** భాగాలు పూర్తియై **19,20,21,22**వ భాగాలు కూడ పూర్తిగావించటం, **23**వ భాగంకూడ మూడువంతులు పూర్తిచేయడం జరిగింది (అనగా **12735** గేయాలు). సాయి **78**వ జన్మదిన పండుగ రోజైన నవంబరు **23, 2003** న పదమూడవ, పదునాల్గవ భాగములను కూడ ఆవిష్కరింపచేసి స్వామి **79**వ జన్మదినమైన నవంబరు **23, 2004**న ఈ పదిహేను, పదహారు, పదిహేడు మరియు పద్దెనిమిదవ భాగములను కూడ విడుదలచేయుటకు అనుమతినిచ్చి





నన్నానందింపచేశారు. సాయి సహస్ర చంద్రోదయ ఉత్సవంనాటికి (అనగా సుమారు స్వామి **81** సంవత్సరాల వయస్సు నాటికి) మిగిలిన **19** నుండి **24** భాగాలు కూడ పుస్తక ముద్రణకు ముస్తాబు కాగలవని నా ఆశ! నాచే వ్రాయించిన ఈ గేయాలలో చాలా వరకు ఆది, మధ్య, మరియు అంత్యప్రాసల ప్రాముఖ్యాన్ని గమనించ వలసినదిగా భక్తులకు విజ్ఞప్తి. నక్షత్రపు గుర్తున్న గేయాలన్నీ ప్రాస ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. అలాగే నేను వ్రాసిన **1800** పైచిలుకు సూక్తులలో సూమారు **1400** సూక్తులు రెండవ భాగమునుండి తొమ్మిదవ భాగం వరకు ప్రతి పుట అడుగుభాగమున ముద్రించటం జరిగినది. ఈ సూక్తుల ప్రాముఖ్యమేమంటే, రెండు లేక మూడు పంక్తులు కలిగి, ప్రతి పంక్తిలోను సమాన అక్షరాలు వ్రాయబడి, తొలి అక్షరాలు చివరి అక్షరాలు ఒకేలా ఉండటం గమనార్హం.

ఈ రచన సంకల్పించినప్పటి నుండి అనుక్షణం నా హృదయపరివేష్టితులై నా చేత ధారావాహికంగా వ్రాయించుకొంటున్నారు భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారు. నేను రచయితను, కవిని, పండితుణ్ణి కాను కాని ఒక పారిశ్రామికవేత్తను. బాధ్యతల నిర్వహణలో నిమగ్నమై ఉన్నప్పటికీ శ్రీ స్వామి నన్నుపకరణంగా ఎంచుకోవటం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఒకే విషయం మీద సుమారు ఎనిమిది సంవత్సరాల్లో సుమారు **13000** గేయాలు లిఖించటం అనగా సంవత్సరానికి **1600** పైగా వ్రాయటం తలచుకుంటే ఆశ్చర్యంవేయుగా అందున సాయిలీల గోచరించింది. మరొక్క విషయం ఏమిటంటే ఒక్క సంవత్సరంలో ఆరు భాగాలకు సరిపడ అనగా **3400** పైచిలుకు గేయాలు వ్రాయడం జరిగినది. ఈ కవితలన్నింటిని భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి పాదపద్మాలకు సమర్పిస్తూ అన్యధా శరణం నాస్తి అని భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారి దివ్యపాదపద్మాలకు శరణు వేడుకొంటూ ఈ పుస్తకపుష్పాలు పరిపూర్ణంగా వికసింప చేయటంలో నాకు అనుక్షణం తన

ఆప్యాయత అనురాగాలను అందించి సహకరించిన నా సహధర్మచారిణి చిరంజీవి లక్ష్మీసౌభాగ్యవతి వేంకట సత్యనారాయణమ్మకు, చిరంజీవులు నా పది మంది సంతానానికి మరియు హితులు, స్నేహితులు, పురోహితులకు అభినందనలు తెలుపుకుంటున్నాను.

**23.11.2004** ఎ.వి.యస్. రాజు.

( నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో )

NCC







# కావ్య శిల్పి వంశక్రమం

1

నా రాశి వృషభరాశి, నక్షత్రం మృగశిర, పేరు వేంకటసత్యనారాయణ రాజు, మమ
నామమే మహాఇల్లాలు మత్ ధర్మపత్ని నామధేయంకూడ
కాకతాళీయం కావచ్చు కనకపుతాళీయం, కవనపుతాళీయం, కుంతలతాళీయం ఏదేని
కావచ్చు అది బలీయం
సాయి నామమున్నా సత్యనారాయణరాజు, వంశం రత్నాకరం, అది కాకపోవచ్చు
అంశం అయినా ఆయన ఆధ్యాత్మిక అంకుశం
నాది సూర్యవంశం, కులం క్షత్రియం, కలం సాయిశ్రోత్రియం, హలం, పొలం, నారికేళం
అదే నా బలం
నా గోత్రం వశిష్ఠగోత్రం, నా గృహనామం అల్లూరి, నా తల్లిదండ్రులు వెంకమ్మ,
నారాయణరాజులు
శ్రీ సుబ్బరాజు, అక్కిరాజులు నా తాతముత్తాతలు, నా గ్రామం అంతర్వేదిపాలెంలోని
ఉపపాలెం పెదపాలెం
మాది జంబూద్వీపం భరతఖండం ఉభయ కృష్ణాగోదావరీ మధ్యప్రాంతం మూడు
దిశలు గోదావరి, నాలుగవ దెస జలనిధి అంబోధి ఇదో ద్వీపంలాంటిది
గోదావరి సప్త ఉపనదుల్లో సుషుప్తంగా, గుప్తంగా సప్తఋషుల పేర పారుచున్నవాటిలో
విశిష్టమైన
వశిష్ఠుని పేర పారేపాయ సముద్రంలో కలసే పవిత్రస్థలం అంతర్వేది పుణ్యస్థలం,
తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రదేశం
సఖినేటిపల్లి మండలం, అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవాలయమునకు సుమారు
రెండు ఆమడల దూరం
కోనసీమగా ప్రసిద్ధిపొందిన పసిడి పవిత్ర భూభాగం భౌగోళికంగా ఇదీ నా జన్మస్థల
విహార విరిహార వివరం

ఈ వసుధైక కుటుంబంలో మాది వ్యావసాయిక కుటుంబం; తండ్రిగారు మాత్రం
గృహ, రహదారులు, నీటికాలువలు ఆదిగాగల
నిర్మాణంలో ఉత్తమ గుత్తవ్యాపారం కూడా చేసేవారు వ్యవసాయంతో పాటు నేనున్నూ
అదే సాగించి చేస్తున్నా
నా సంతానం కూడా అదే సాగిస్తున్నది, వారి సంతానం కూడా అదే బాటకావచ్చు;
నాకు పదిమంది పిల్లలు ఏడుగురు కుమారులు, ముప్పురు కుమార్తెలు.
ప్రస్తుతం ఆంధ్రుల రాజధాని నగరం హైదరాబాదు అని పిలువబడే భాగ్యనగరం
నివాసం, అది నా ఆవాసం, ఇదీ ఈ జన్మవృత్తాంతం
మరి గతజన్మసంబంధం అనగా ఏ జన్మసంబంధమో తెలీదు భగవాన్ సత్యసాయితో
అనుబంధం
ఆ భవబంధం బధిరబంధం కాదు తెగనిబంధం, తగినబంధం మా సంబంధం అది
తరుగని బంధం
తరులతల బంధం ఈ బంధమే నాచే శ్రీసత్యసాయి ఇప్పటికి పన్నెండువేల పైచిలుకు
గేయాలు లిఖింపచేశారు ( నేటికి సుమారు ఎనిమిది సంవత్సరాల్లో )
ఇరువదిరెండు భాగములు పూర్తియై ఒక్కొక్క భాగములో ఐదువందల ఏబదిఎనిమిది
గేయములతో అలరారుతూ
పరిపూర్తి ఆర్తితో ఇరువదిమూడవ భాగాన అడుగిడుగ అదియు అడ్డులేక సాగుతోంది.
ఇరువదినాలుగు భాగాలు భగవాన్ శ్రీ సత్యసాయి సహస్రచంద్రోదయ ఉత్సవంనాటికి
పూర్తిచేయ సంకల్పంతో ఉన్నాను.
మరిన్ని భాగములు వ్రాయగలనో లేదో నాకే తేలని తెలీని తెలివైన విలువైన నిలువైన
ప్రశ్న ఇది, కాదిది చిక్కుప్రశ్న
అయినా అందుకు సమాధానం అక్కరలేదు అది సందర్భానుసారం సాగే శ్రీ సాయి
సుధామాధురి మధురిమతో







పాటలకు మాటలకు పల్లవులు అనుపల్లవులు సాయియే సమకూర్చుతారు,
సరిదిద్దుతారు ముద్దు ముద్దుగా ముద్దమందారంగా
తక్కిన ఒక్క భాగము అనగా వెరశి ఇరువదినాలుగు భాగములు మొత్తం గేయముల
సంఖ్య సుమారు పదునాల్గు వేలు
నే కూర్చి, పేర్చి పేలవంకాని పేశల, ఆశల అవధూతకావ్యం గోప్యంగా గాక దేదీప్యంగా
లిఖించి
సత్యసాయి పాదాలచెంత నుంచి నా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని కృషితో నాస్తి
దుర్భిక్షం సాక్షిగా శపథం చేస్తున్నా........

2

సప్త ఋషుల్లాంటి సప్తపుత్రులు నాకు, సప్తాశ్వారూఢునిలా వెలుగులు విరజిమ్ముతూ
వెలలేనివారిగా ఉంటున్నారు
సప్తవర్ణముల ఇంద్రధనుస్సులా మెరిసిపోతూ మంచిని పెంచి పోషిస్తున్నారు; దాన్నే
ఎంచి ఎంతో ఎదుగుతున్నారు
సప్తసముద్రముల ఆవలికి సైతం వెళ్ళి వ్యాపారం అపారంగా చేయగల ధీమంతులు,
నీతిమంతులు, నీతి కోవిదులు
సప్తకొండల దైవం వేంకటేశుని దయకు, అఖండమైన సత్యసాయి దయకు
పాత్రులైనవారు నా పుత్రులు, పౌత్రులు, దౌహిత్రులు.

3

మరినాకు ఉన్నారు ముచ్చటగా ముప్పురు పుత్రికలు, రామాయణ భారత భాగవత
పత్రికల్లా శ్రీదేవి, కౌసల్య, వాణి
శ్రీదేవి సిరులదేవీ నామధేయం నా అభిమాన రామునికి భార్య భావంగా, కౌశల్య
కౌశలంగా, కుశలంగా ఉన్నయామె రాముని తల్లియై రవికి కిరణం ఆయనకు
ఆశాకిరణంగా

ఇక వాణి నేను నమ్మిన సరస్వతి, శారద వీణాపాణి వాణి అలివేణి, గీర్వాణికి పారాణిగా
కనకపు రంగనికి రాణి అక్షరవాణి, అక్షయవాణి, అంతర్వాణి, ఆధ్యాత్మికశ్రేణి
మరి నాకు అష్టాదశ *మనువులు అలరారుతున్నారు అద్వితీయంగా అభ్యుదయంగా
ఆ సభ్య చిన్నారులు శుభప్రదంగా
ఇక వెరశి మా కుటుంబం నాలుగుపదుల సంఖ్యాబలంతో పుంజుకొంటోంది దినదినం
ధనధనంతో దగదగద్దాయమానంగా
ఇక పున్నామనరకం నుండి తరింపజేసే పుత్రుల పేర్లు, వారు నాకు మిత్రులు,
సౌమిత్రులై సాహసపుత్రులుగా
అందు జ్యేష్ఠునిది జ్యేష్ఠానక్షత్రంతో ఇంద్ర, ఇందిర ఆవాహంగా ప్రతిష్ఠ గల అనంతమైన
ఆరాధనా భావంతో
శ్రీ వేంకటేశుని, రంగనాధుని మేళవింపులతో అనంత వేంకటరంగరాజు నామధేయం
అదే ధ్యేయంగా దివ్యంగా
ద్వితీయపుత్రుడే గాని అద్వితీయపుత్రునిగా, అమృతయశస్సుగా శ్రీమాన్
శ్రీమన్నారాయణరాజు రాజుగా రారాజుగా
తృతీయపుత్రుడు గోపాలకృష్ణుడు గొప్ప కృష్ణుడుకాని, గోపబాల కృష్ణుడు కాదు,
గోవులా సాధు, గోమేధికం సాటి
చతుర్థపుత్రుడు వేంకటనరసింహరాజు, సంకటములు సహించని రాజు సంచలనాల
సముంచితంగా సంతసింపజేసే రాజు
పంచమపుత్రుడు నారాయణరాజు తాతగారి నామధేయం నమోనారాయణః గా అదే
పారాయణగా సాగుతున్నవాడు
షష్ఠమ పుత్రుడు శ్రీరామనవమి పవిత్రదినాన జన్మించిన శ్రీనివాసరామరాజు సిరుల
శ్రీ విరుల రాజుగా, సరాజుగా, మారాజుగా, మా మంచి మహారాజుగా
కనిష్ఠపుత్రుడు కోదండ హరినాధ శ్రీరామరాజు కోటివిధాల ఉత్కృష్టునిగా,
లబ్ధప్రతిష్ఠునిగా, శిష్టునిగా, శ్రేష్ఠునిగా







శ్రీరాముడు జన్మించిన పునర్వసు నక్షత్రములో తత్‌నామమే తనదిగా జేసుకొని
జన్మించినవాడు తన జన్మకు చరితార్థంగా
ఇక కోడళ్లు, అల్లుళ్లు, మనుమల పేర్లువ్రాసి విసిగించదలచనూలేదు, ఇది
పొడిగించదలచనూ లేదు పొడిపొడిగా, వడివడిగా నడయాడే కావ్యంగా.........

*మనువులు అనగా మనుమలు మరియు మనుమరాండ్రు అని అర్థం.

**4**

నాకు ఐదుగురు సోదరీమణులు అందరూ అక్కలే, అన్న అగ్రజులు ఒక్కరు,
మరొక్కరు పసితనంలోనే గతించారు నేను మా తలిదండ్రులకు అష్టమ మరియు
కనిష్ఠ సంతానం
నా బాల్యమున పసిబాలునిగ నుండగ పాము పడగనీడ నాపైపడి సాయికి జరిగిన
చందముగా అందుకు సాపత్యంగా జరిగెనని వినికిడి
మరి మేనల్లుళ్లు, మేనకోడళ్లు వారి వారి సంతానం మరియు అన్నగారి సంతు అందరం
కలిస్తే శతాధికంగా ఉన్నాం
పెత్తండ్రులు, పినతండ్రులు, మేనత్తలు, మేనమామలు, వారి వారి పుత్రులు, పౌత్రులు,
ధౌహిత్రులు కలిస్తే చతుశ్శతాధికంగా ఉంటాం.

## శుభం

# శ్రీ సత్యసాయి గేయ మాలికా మూలిక

1. ఆ సత్యసాయిని దర్శించిన క్షణం నాలో భక్తిభావాలు వెల్లివిరిశాయి
2. ఆయన అశేష విశేష శేషశయన శాయి
3. ఆయన ఆర్ద్రపు కనులతో కనుగొనే శివసాయి
4. ఆయన హృదయం కాదు ఎన్నటికి కఠినపు రాయి
5. ఆయన భక్తులకు కాదు ఏనాటికి ముమ్మాటికి పరాయి
6. ఆయనను నమ్మకుంటే ఎవరైనా ఔతారు కిరాయి
7. ఆయనను చూడని నేత్రాలకు మిగిలేదిక రేయి
8. ఆయన మనసు మనిషి ఆరోగ్యాన్ని పెంచే గోక్షీరపు నేయి
9. ఆయన హృదయం నవనీతంటాంటి మృదు మధుర మిఠాయి
10. ఆయనను విశ్వసించనివారు ఔతారు నిజంగా ఆకతాయి
11. ఆయన నమ్మకానికి పాత్రుడవు కాకుంటే నీకు తీరదెన్నటి కా బకాయి
12. ఆయనను నీవు మనఃపూర్తిగా నమ్మితే కాగలవు నీవు  కలికితురాయి
13. ఆయన విశ్వాసం పొందకుంటే ఉండదు నీ కెన్నటికీ ఏ విధమైన హాయి
14. ఆయన దర్శనభాగ్యం వేయివేలకోట్ల రూప్యములకు సమానమోయి
15. ఆయన వాత్సల్యం అనుభవిస్తే భక్తితో చమరిస్తుంది నీ కనుదోయి
16. ఆయన అనుగ్రహం లేకుంటే ఔతావు నీవు నీచపు మొక్క గంజాయి
17. ఆయన  అనుగ్రహం పొందితే లభిస్తుంది నీకుత్తమ స్థాయి
18. ఆయన ఏదేమైనా తన భక్తులను కాపాడుకొనగలిగే దైవ దళవాయి
19. ఆయన పవనంలో సృష్టించే వాటికుంటుంది చిరస్థాయి
20. ఆయన వితరణలో విరగబూసిన విరిజాజికాయిలాటి కర్ణుడోయి
21. ఆయన గడసరులకైనా కాదు గడుగ్గాయి
22. ఆయన అందరి ఆంతర్యాల నెరిగిన గోసాయి





23. ఆయన సాంగత్యం మన మలినాలన్నీ వదల్చగల షీకాయి
24. ఆయన సర్వం త్యజించిన సర్వసంగ పరిత్యాగ కాషాయి
25. ఆయన అందరికి అన్నీ అందించి తనకొరకు మాత్రం ముట్టడు ఒక్క రూపాయి
26. ఆయన అన్యుల ఎడ అన్నెం పున్నెం ఎరుగని చిరుపాపాయి
27. ఆయన అకృత్యాలను ధర్మవిరుద్ధాలను చెండాడే సిపాయి
28. ఆయన సర్వ విబూది సృష్టికర్తల స్రష్ట  శ్రీసత్యసాయి
29. ఆయనది ఎనలేని ఎవరికీ లేని మంచితనం అదే ఆయన ఆనవాయి
30. ఆయన కిరాతకులకూ కితాబు నీయగల కిరణ్మయి
31. ఆయన ఆర్తులకు, పవిత్రమూర్తులకు కూడ అనురాగమయి
32. ఆయన పామరులకు అమరులకు సోమరులకు కూడా ప్రేమమయి
33. ఆయనవి విశ్వామిత్ర సృష్టి కాదు అవి విశ్వానికి మిత్రపు సృష్టి అనిపిస్తాయి
34. ఆయన అవతరించిన పూర్వావతారం షిర్డిసాయి
35. ఆయన ఉత్తరావతారం ఉత్తమ దేవదూత ప్రేమసాయి
36. ఆయన సన్నిధిలో ముముక్షువుల మనసులు తన్మయత్వంతో తరిస్తాయి
37. ఆయన మాంత్రికుడు తాంత్రికుడు అనే రోజులు మారాయి
38. ఆయన ఈ అవనిలో దశవర్ష ప్రాయం వరకూ సర్వసామాన్య అబ్బాయి
39. ఆయన అనంతపురవాసుల కిపుడు దాహార్తి తీర్చిన బాబాయి
40. ఆయన పుట్టిన పుట్టపర్తికే నిలిచాడు పెద్దదిక్కయి
41. ఆయన అన్ని ఆకాంక్షలు పుట్టపర్తికే కాక అనంత విశ్వానికే అంకితమయ్యాయి
42. ఆయనతో పెనవేసుకొని హైందవ భావాలకు ఆలవాలమై ఆ ప్రాంతాలు నిలిచాయి
43. ఆయనను ఆ ప్రాంతవాసుల ఆత్మలు ఆరాధనతో కొలుస్తాయి
44. ఆయనను ఎందరో ఎంతగానో కీర్తించే కీర్తిచంద్రికలు దేశ ఎల్లలు దాటాయి

45. ఆయనను తిలకించిన ఆ క్షణం భక్తితో నా హృదయతంత్రులు మీటాయి

46. ఆయన ఆ ఆరామం నుండి బయల్వెడలే ఆ సన్నివేశం చూశాం అందరం ఆశీనులయి

47. ఆయన రాకకు ఎదురుచూసే మనందరు తారకలుకాగా ఆయన చంద్రుడోయి

48. ఆయన ఆ క్షణంలో అరుదెంచి చూపే ఆ దరహాసాలు మనలను తరిపంజేస్తాయి

49. ఆయన కార్యాలను సాధించే కర్మవీరుడు కాని కార్తికేయి

50. ఆయన ఆర్తులకు అన్నమిడే అన్నదాతగా పేరొందిన అజేయి

51. ఆయన స్థానం ప్రస్థానం అది అందరి ఎదలలో నిలచిన ఆయన నివాసమోయి

52. ఆయన నవరసభరిత గాత్రం అందరికది వీనుల విందోయి

53. ఆయన సప్తపదుల పదును జీవితం ఆయన జీవితంలో అదో మైలురాయి

54. ఆయనను కనులవిందుగ వీక్షించటం అది నయనానందకరమోయి

55. ఆయనను ఉపేక్షించిన వారికందరికి నరకప్రాయమోయి

56. ఆయన అమరప్రేమకు పాత్రుడవు కావోయి

57. ఆయన పలుకులలోని యతిప్రాసల ప్రాపకోపమానాలు అద్వితీయాలోయి

58. ఆయన సందర్శనం క్షణమే అయినా అది పరమపూజ్యమోయి

59. ఆయన నిరంతర సత్యాన్వేషణలో మునిగి తేలునోయి

60. ఆయన మౌనం మనకు మాన్యం ధన్యం అది పరమ పూజ్యమోయి

61. ఆయన ఆర్తులకు అర్థమిడుటలో ఆర్థికస్తోమత గల అపర కుబేరుడోయి

62. ఆయనను కీర్తించని కీర్తనలకు కీర్తి లేదోయి రాదోయి

63. ఆయనలోని దానగుణం వితరణ పదానికే వింజామర కదటోయి

64. ఆయన సౌశీల్యం సమానత్వాల గుణగణాలకు ఆలవాలమోయి

65. ఆయన జీవితం సంగ్రహాల, సాంఘికాల సారూప్య దేదీప్యమోయి

66. ఆయన నా రాముడంతటివాడు, ఆయన తల్లి కౌసల్యయే కాని కాదు కైకేయి







67. ఆయన యెడ జానకిరామయ్య బాధ్యతలు భ్రాత భరతునికి సమానమోయి

68. ఆయన నుండి అంగుళీయకాన్నందుకొన్న క్షణం అయ్యింది నా హృది తుళ్ళింతల తువ్వాయి

69. ఆయనను ఆశ్రయించిన వారికి ఆయన కారుణ్యమయి

70. ఆయన ఆదరపు ఆంతర్య సౌందర్యం అనిపించింది పక్వానికి వచ్చిన బొప్పాయి

71. ఆయన అన్యాయాలను అరికట్టి ఆనందజ్యోతిని వెలిగించి అంటించే చెకుముకి రాయి

72. ఆయన అన్యాయాలనైనా న్యాయబద్ధంగా సాగించగల నిర్మల కొక్కిరాయి

73. ఆయన అనుమతి లేనిదే పుట్టపర్తిలోని వ్యక్తులెవరూ గడపకూడ దాటలేరోయి

74. ఆయన పుట్టపర్తి విడిచిన దినం ఆ ప్రజకు పుట్టె మునుగునోయి

75. ఆయన ఆధ్యాత్మికం అందరికీ అది అమృతసౌరభ విభవమోయి

76. ఆయన దివ్యదృష్టి సృష్టికి సమిష్టి పరాకాష్ఠ ప్రక్రియేనోయి

77. ఆయన ఊహలు ఊహాతీత, మతాతీత మౌక్తికాలోయి

78. ఆయన అందరి తప్పుల తుప్పును వదిల్చే ఆకురాయి

79. ఆయన అందరికి ఆప్తమిత్రునిగ మెలగునోయి

80. ఆయన విద్య వివేకం వేదాంతం అది సర్వమానవ సమానత్వంగా నిలిచాయి

81. ఆయన కార్యక్రమాలు అక్రమాలెరుగని విక్రమాలై వెలిశాయి

82. ఆయన అనిత్య అవిశ్రాంతి విక్రాంతి అనుపమమోయి

83. ఆయన ఆ చేష్టల చేష్టితాలు నమ్మని వారికి కడకు ముష్టిఘాతాలే సంభవమోయి

84. ఆయన ఆపాదమస్తక కాషాయ వస్త్రధారణ ఆప్యాయతకు అది సంకేతమోయి

85. ఆయనలో మౌని, మునిత్వాలు మునిగియుండి పెనుగులాటలు ఆడుతుంటాయి

86. ఆయన మంది మార్బలం అక్కరలేని ఏకఛత్రాధిపతి ఆయనే నోయి

87. ఆయన మహిమలు తాయత్తులు అక్కరలేని మహత్తులు చూపగలుగుతాయి

88. ఆయనలో లేనిది కోపం, తాపం, పాపం ఇక ఉన్నది ప్రేమతత్వమేనోయి

89. ఆయన ఆరంభశూరత్వమున్న ఆంధ్రుడు కాదు, పాంధుడు కాదు కార్యదీక్షగల పరమ యోగీశ్వరుడోయి

90. ఆయనలో ధ్యాన నిష్ఠా గరిష్ఠ పరిపుష్టతలు పురివిప్పాయి

91. ఆయన ఆపాదమస్తకం సూక్తుల పుస్తకంగా మారినవాడోయి

92. ఆయన నమ్మినవారి అవసరాలకి ఆదుకొనే ఆప్తమిత్రుడోయి

93. ఆయన జీవితమే మాన్యమైన నిత్య నూతనత్వాన్ని చాటునోయి

94. ఆయనను చేరిన వారికి చేటు లేక చోటు చూపగల చేతనుడోయి

95. ఆయన సాంఘిక దురాచారాలెదిరించిన సాధువోయి

96. ఆయన హైందవ తత్వం పూర్తిగా జీర్ణించుకొన్న వైతాళికుడోయి

97. ఆయన శిష్యప్రశిష్యులు లేని పారమార్థిక ప్రయోక్తోయి

98. ఆయనను ఒక్కసారి దర్శించితేనే పాపాలు పటాపంచలై పోతాయి

99. ఆయన భారతానికి భాష్యం చెప్పగల భాష్యకారుడోయి

100. ఆయన గూర్చి నే లిఖించిన పంక్తులు ఇంతటితో నూరవుతాయి

101. ఆయనకు మరి ముప్పదేండ్లకు నూరేళ్ళు నిండుతాయి

102. ఆయన భావాలు భవిష్యత్తులో భారతావని భావాలై స్పందిస్తాయి

103. ఆయన మమతానురాగాలవి ఈ ఇల తిరిగే తారలై తిరుగుతాయి

104. ఆయన భక్తి భాష్యాలు స్వేచ్ఛానువాదాలై మనల నలరిస్తాయి

105. ఆయన దర్శనంతో అనర్థపు ఆలోచనలు మన నుండి దౌడుతీస్తాయి

106. ఆయనకు వందనం అభివందనం చేయని చేతలతో, చేతులతో పరుండకోయి

107. ఆయన కీర్తిచంద్రికలు చందనపు బొమ్మలై అలరారుతున్నాయి

108. ఆయన ఆ అవతారం సుతారమై ధ్రువతారగా అవతరించిందోయి

109. ఆయన నెలకొల్పిన ఆరోగ్యకేంద్రం సర్వమానవాళికి అది కరుణతో ఒసగిన వరమోయి







110. ఆయన ఆధ్యాత్మిక అధ్యాపకునిగా అవతరించెనోయి

111. ఆయన అవధులులేని ఆత్మీయత అది అనుపమ అపురూపమోయి

112. ఆయన సత్యంగూర్చి బోధించిన సంగతులు దివంగతుల సైతం తరింపజేస్తాయి

113. ఆయన బోధనలు ముమ్మాటికి ముముక్షువులకు మోక్షాన్నిస్తాయి

114. ఆయన తలపులు మన చెడు తలపుల తలుపులు మూస్తాయి

115. ఆయన అన్ని పనులు పాటలు, మాటలు, మధుర భక్తిభావాన్ని బోధిస్తాయి

116. ఆయన మనలను భక్తిజ్ఞాన పల్లకిలో అధిరోహింపజేసి ఆ బరువుకి బాబోయి అనక మోస్తున్న బోయి.

పుట్టపర్తిలో **1996** అక్టోబరులో మా పర్యవేక్షణలో నిర్మించిన “శాంతి భవనం” ప్రారంభోత్సవం ప్రశాంతినియంలో జరిగింది. ఆనాడు బాబావారి దివ్యసన్నిధానం మరొకసారి లభించింది. అప్పటిలో నేను ఆశువుగా రచించిన **116** పంక్తుల కవితను “శ్రీసత్యసాయి గేయమాలికా మూలిక”ను స్వామికి సవినయంగా సమర్పించుకొన్నాను. ఆ మూలికలో ప్రతి పంక్తి **“ఆయన”** అనే పదంతో మొదలై సాయిలోని **“యి”** అనే అక్షరం అంత్యమున ఉంది కాబట్టి ప్రతి చరణానికి **“యి”** అనే వర్ణం అంత్యవర్ణంగా నిలుస్తుంది. ఇది సహజసిద్ధంగా సమకూరిన చరణవిన్యాసము. అంతా స్వామివారి దయ. ఈ కవిత “శ్రీ సాయిసుధా మాధురి” ప్రథమ భాగమునందు ప్రచురించబడినది.

# మహాశివరాత్రి పవిత్ర జాగరణం

1. సత్యసాయి హైందవ ఆధ్యాత్మికానికి అద్వితీయ అమర సమర క్షేమకరమైన ఆశాకిరణం
2. ఎవరికెరుక మమతలే కాని మతములక్కరలేని ఆ అభిమాన అవతార కారణం
3. ప్రేమాభిమానాలు ప్రేమతో అందరికి అందించుటే ఆయన సాగించే వితరణం
4. అదే ఆయన అమలు జేస్తున్న సత్యం, శివం, సుందరంల అభ్యాస అవతరణం
5. తత్క్రియే సత్క్రియగా భారతీయులకు ఆయన ఒసగుతున్న దివ్యలోక సంభరణం
6. పవిత్ర పుట్టపర్తిలో ప్రతి అడుగు కొట్టవచ్చినట్టు కాన్పిస్తుంది వివిధ జాతుల పర్యావరణం
7. ద్యోతకమౌతూంటుంది అట అదో అనూహ్య అర్థ, అంగ బలములక్కరలేని వాతావరణం
8. కింకర్తవ్యం తెలియని వారికి ఆయన కర్తవ్యాన్ని చూపుతున్న పుత్తడి ఆభరణం
9. మార్తాండునికైనా మచ్చకలదేమోగాని చేస్తున్నారాయన మచ్చలు లేని వైదిక వేదికా రణం
10. పంచుతున్నారు పుట్టపర్తిలో ఆధ్యాత్మిక ఆర్తులకు ప్రతినిత్యం పౌరోహితునిగా పసిడి చూరణం
11. ఆయన అవనిని అటూ ఇటూ, ఇటూ అటూ ఎటూ ఆధ్యాత్మిక కొలతలు కొలుస్తున్న కరణం
12. వేదాంతాన్ని మయూర వారసత్వంలా నృత్యం చేయిస్తున్నారు అది ఆగితే ఆపితే ఆధ్యాత్మికానికి తథ్యం మరణం
13. ఎందరో భక్తులకు చిరు మహిమలు జూపి కలిగిస్తున్నారు సత్యసాయి వారికి ఆధ్యాత్మిక ప్రేరణం





14. అయ్యిందది ప్రపంచానికి పల్లె కాని పల్లె రేపల్లెగా పుట్టపర్తిని తీర్చిదిద్ది అది ఆయన ఒసగుతున్న వరం ఆ ఆవరణం
15. తను ప్రతి ఉపన్యాసానికి ప్రథమంగా ఆలపించే పాటే గీటురాయిగా సాగే పల్లవి కానక్కరలేదదే రాగం శంకరాభరణం
16. తెలిసీతెలియక కొందరు ఆయన భక్తిని, శక్తిని, యుక్తిని, రక్తిని, అనురక్తిని చేసుకొంటారు అవహేళనలతో మారణం
17. స్వామి ఎంతటి క్లిష్ట, కష్ట కార్యాన్నైనా సాధించి, శోధించి జేస్తారు సర్వవేళలా సర్వేశ్వరునిలా సర్వసమీకరణం
18. ఔతాయి కోకొల్లలుగా స్వామికార్యాలు నిత్యం సత్యంగా జేసే ఓ సూత్ర, గాత్ర పవిత్ర ప్రకరణం
19. స్వామి చేసే ప్రతి మహిమ మహిలో కాదెన్నటికి ఈ ఆర్యావర్తాన అది అకారణం
20. ఆయన పుట్టపర్తిని పట్టుమని ఆ చిన్నిపల్లెను చేస్తున్నారు నిత్యకల్యాణం పచ్చతోరణం
21. స్వామి ఏది చెప్పినా ఏది చేసినా మనకా నిముషం తెలియకున్నా ఔతుందది సత్య సకారణం
22. సత్యసాయి ఎంతటి ఆధ్యాత్మిక వేదాంత సమస్యనైనా అప్పటికప్పుడు ఆశువుగా చెప్పి చేస్తారు పూరణం
23. ఎంతటి జటిల సమస్యకైనా వేదాంత రహస్యానికైనా సాయి తృటిలో ఇస్తారు వివరణం
24. వేస్తారు వేషాలెందరో సాయిలా గుండురాయిలాటివారు కాని కాలేరలా, అయితిమనుకున్న అది అగు ధ్వన్యనుకరణం
25. అందరికి ఆత్మీయునిగా ఆత్మావలోకనంతో ఆప్తబంధువుగా అందిస్తాడు తన అంతఃకరణం
26. నచ్చిన మెచ్చిన భక్తుల మదిలో సదా సదుద్దేశంతో మ్రోగిస్తాడా మ్రోత మన మ్రోల ఈ రణం

27. సత్యసాయి సహజకవి, సహజపండితుడు, సహజ సకలవిద్యల సంజాతుడు
లేదు ఆయనకు తెలియని వ్యాకరణం

28. లేరాయనకెన్నటికి ఎందునా, ఎక్కడా సాటి రాగలవారు ఆయననంటి లేదు ఏ
అనుకరణం ఉన్నదభివ్యక్తీకరణం

29. అధికారాలు అక్కరలేని సర్వాధికారి ఆయన, ఆయనే ఒక నిత్యనూతన అపురూప
అధికరణం

30. చేస్తున్నారు సత్యసాయి సర్వమత సమ్మిళిత, సంఘర్షణ రహిత, రసరమ్య
సంస్కరణం

31. సాయిని ఆయన స్థాయిని, కీర్తిని ఆ మూర్తిని ఎవరూ, ఎన్నడు, ఎక్కడ
చేయలేరు అపహరణం

32. ప్రతి పని తనకు కరతలామలకం అయినా ఎవరైనా తప్పుజేసినా వారికీయడు
మరెన్నడు ఎట్టి వాద ప్రహరణం

33. స్వామి శిష్యులకు వినిపించే రాగాలన్నీ దివ్య, భవ్య పుష్యరాగాలే అదే మనకు
ఆయన అందించే అరణం

34. నాస్తికత్వాన్ని నామ్‌కేవాస్తేగ లేకుండా సలుపుతున్నారా సంఘర్షణల, సంప్రోక్షణల
సంహరణం

35. దాతృత్వం ఆయన సహజ వృత్తి దానికుండదు నివృత్తి అదే ఆయన ప్రవృత్తి
ఈ ధరణికి అదే సాయి చేసే భక్తిధారణం

36. చేస్తున్నారు స్వామి నాస్తికత్వముపై ఆస్తికత్వపు తత్వ అపార కృపాపారావార
విజృంభణంతో అందిస్తున్నారు అమృతలబ్దీకరణం

37. ఏ క్రియఅయినా మనసా! వాచా! కర్మణా! స్వామి చేస్తారు ఆయన ఎక్కడ
ఏమిజేసినా అది త్రికరణం

38. సర్వజగతికి జాగృతి కల్పించి ఆకృతినీయగలవాడు ఒక్క సత్యసాయి ఆయనే
మానవాళికంతటికి శరణం





39. అఖిల అవనిని ఆంధ్రదేశాన్ని అనంతపురాన్ని, పుట్టపర్తిని స్వామి చేశారు,
చేస్తున్నారు ఆధ్యాత్మికాపారిశ్రామికీకరణం

40. చేయరెన్నటికి శ్రీ సత్యసాయి తన స్థాయి మరచి మతాల మతలబుల మానవత
లేని వర్గీకరణం

41. నైనం చిన్దన్తి శస్త్రాణిగా మరేక్రియ సలుపని క్రియాశీల కార్యకర్తగా చేస్తారు
పరిసరాల నైసర్గీకరణం

42. గతాలు స్వగతాలు అక్కరలేని అక్కరకురాని ఆ వివరణాల జోలికిపోయి
చేయరు చర్వితచరణం

43. మమతలు, ఆదరణలు, వితరణలు అవే అట జరుగుతున్న మహోన్నత
మంత్రోశ్చారణం

44. వాయునందన హనుమకు రాముని కార్యంలా, స్వామికి నేనేదేని ఓ కార్యంజేస్తే
అదే నాకు గర్వకారణం

45. సర్వులకు ఆయన దర్శనం, వీక్షణం, కారుణ్యం అవే అందరికీ ఒనగూడే సర్వరోగ
నివారణం

46. కనబోము, వినబోము ఏ స్వాముల్లోను ఆయనిది అంతటి అపూర్వ నిజ నైజ
ఆదరణం

47. పునరపి జననం, పునరపి మరణం అన్నదే స్వామి చేసే పురాకృత, సుకృత,
ఆకృతిగా కృతకంగాని పునః పునః ఉపదేశ పునశ్చరణం

48. చేస్తున్నారు సాయి వర్తమాన ప్రవక్తగా ఓ మహత్తర ఆధ్యాత్మిక ధనుర్విద్యా
ధారణా ప్రచురణం

49. స్వామి జీవితమే మనకు సోదాహరణ, ఉజ్జ్వల, ఉపమాన ఉపమేయాల
ఉదాసీనత కాని, అది లేని ఉదాహరణం

50. నిమ్నపు వారైనా, ఉత్తమ సంజాతులైనా నిను నమ్మకంగా నమ్మిన వారికి నీవే
భవహరణం

51. కావలె సత్యసాయి సర్వకార్యక్రమాలే మనకు నిత్య, కృత్య, సత్య, ఆవశ్య,
ఆధిపత్య ఆచరణం

52. సాయి పంచాక్షరీ, విష్ణు సహస్రనామ, గాయత్రీమంత్ర ఆదిగాగల అధ్యాపక,
అధిదేవ, ప్రభావ పరికరణం

53. సత్యసాయి అయ్యారు ఉన్నత భావాల ఉజ్జ్వల భవిష్యత్ భారతావనికి
కలిగించగల మానవరూప ఉపకరణం

54. వైదికం, భారతం అంటే యువతరానికి కరతలామలకం చేసి చేస్తున్నారు దానికి
ఓ చక్కని నామకరణం

55. రాముడు, సత్యసాయిరాముడు చేసేది త్రికరణశుద్ధి, బుద్ధి గల సత్య, నిత్య,
ధీరోదాత్త ధర్మాచరణం

56. సాయి హైందవాన్ని సైతం సైంధవునిలా అడ్డుకొనే వారిని క్రోడీకరించి
చేస్తున్నారు నిజ సూత్రీకరణం

57. ఏలాటి గ్రహపాటు వారినైనా ఆగ్రహపాటు చూపక వారికి చేస్తారు
కారుణ్యానందకరణం

58. ఎన్నో దేశాలవారు, మతాలవారు అవసరమైన వేళ వారందరితో చేయించగలరు
స్వామి సత్కార్యాచరణం

59. సాయి మత, మహా మహా మౌఢ్యాలకు మతాతీతంగా వివరణ ఇచ్చి చేస్తున్నారు
సవరణం

60. సత్యసాయి చేస్తున్నారు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పెద్దలైనా యువకునిలా
క్రమబద్ధీకరణం

61. ఎందరో ఎరిగీ ఎరుగని వారిని కూడా తన సైద్ధాంతిక, రాద్ధాంతరహిత మహిమల,
ప్రేమ ప్రేరణలతో చేస్తున్నారు వశీకరణం





62. స్వామియెడ రోషమున్నవారికైనా రోహిణీకార్తికైనా ఆయన చల్లని చూపు సోకగానే
అవుతుందది శీతలీకరణం

63. ఝుమ్మనే తుమ్మెదలా సాయి నెమ్మదిగా నాస్తికులపై వ్రాలి చేస్తారు వారిలో
ఆస్తిక ఫలధీకరణం

64. భగవాన్ సత్యసాయి ప్రతి మహాశివరాత్రికి చేయిస్తున్నారు మనతో సంచలనం
కలిగించే పవిత్ర జాగరణం

**గమనిక :- 64** పంక్తులున్న పై గేయమందు ప్రతి పంక్తిలోను చివరి పదాలు వేరైనా చివరి రెండక్షరాలు ఒకే అక్షరాలు కావడం ప్రత్యేకం. ఈ అరువదినాలుగు పంక్తుల అక్షరాలమాలలో నా ప్రాసల ప్రాపకాల, ప్రాప్తకాల ప్రమేయాన్ని నిశిత నిశ్చల దృష్టితో పరిశీలించగలరని ప్రార్థన. పై గేయాన్ని శ్రీ సాయిసుధా మాధురి ద్వితీయ భాగమునందు ప్రచురింపబడినది, మరియు ఇదే గేయాన్ని **21-02-2001** మహాశివరాత్రి పవిత్రదినాన ప్రశాంతినిలయంలో స్వామి తన సమక్షంలో వేలాది భక్తుల ఎదుట చదువమని ఆజ్ఞాపించగ చదివి వినిపించడం జరిగినది. ఈ గేయాన్ని ప్రియ పాఠకుల సూచనమేరకు సప్తమ, అష్టమ, నవమ, దశమ, ఏకాదశ మరియు ద్వాదశ భాగములందు కూడ ముద్రించడమైనది.

# అక్షర స్తుతి

అనురాగమే ఆయన అసలు రాగం, అభిమానమే ఆయన ఆత్మాభిమానం
ఆత్మీయతే ఆయన ఆత్మ, ఔన్నత్యంగా యుండుటే ఆ ఉత్తముని లక్షణం
ఇనుడు కనుడు నన్ను సాయిగా కనుడని, వినుడని విశ్వసించుమని
ఈశ్వరునిగా కూడా వీక్షించుడని అనలేదు గాని సేవించుకోమని
ఉన్నదదేవిషయం, విన్నదదేవిషయం, విషయం కాదిది వినిమయం
ఊహించడం కాదిది నిజం, ఈ నిజం ఊహ కాదు ఊహాతీతం కాదు
ఋణానుబంధం, కరుణానుబంధాన్ని కురిపిస్తున్న సాయి విశ్వప్రేమ
ౠషభము కాదు, రుషభముగా శ్రమించుటే ఎరిగిన సత్యసాయి
ఎన్ని ఏండ్ల నుండియో ఆధ్యాత్మికానికి ఊపిరులొసగుతూ, జీవాన్నిస్తూ
ఏ ఏ దేశాల వారినైనా ఆకర్షిస్తూ, ఆశీర్వదిస్తూ అభిమానాన్నందిస్తూ
ఐనవారిగానే అందరినీ ఆదరిస్తున్న అద్వితీయునిగా, ఆత్మీయునిగా
ఒక్క దినమంటే ఒక్కదినం ఒక్కరినికూడా అలక్ష్యంచేయక లక్ష్యంగా ప్రేమిస్తూ
ఓషధులు రోగం కుదిర్చినట్లుగా అందరి ఆధ్యాత్మిక జ్వరాలను తగ్గించే
ఔషధంగా ఆయన ఎందరెందరికో ఉపయోగపడే యోగి, కాదాయన భోగి
అందరికి ఆమోదం మోదం పంచెడి పరమ సాధువుగా సత్యసాయి
అః ఇన్ని మహిమలు మహిలో చూపేవారు పుట్టలేదన్నది ప్రజావాక్కు
కట్టెదుట కళ్ళెదుట కరములనుండి నీ ఎదుటే కనకపు వస్తు సృష్టి
ఖచ్చితంగా అది అవతార యవనికకు అబ్బిన అపురూప దివ్యత్వంగా
గగన విశాలంగా మెరుపుగా ఒడుపుగా జరిగెడి జగత్కార్యాలుగా
ఘనచరితను గత అరువదైదేడుల నుండి సాగిస్తున్న భగవాన్ సాయి
జ్ఞప్తిలో వితరణ, వివేకం, మమేకంగా మూర్తీభవించియున్న సాయి
చక్రిగాని, వక్రి గాడు సాయి, ఆధ్యాత్మికంలో అవక్రపరాక్రమవంతుడు
ఛత్ర చామరాలక్కరలేని చరిత్రగల సచ్చరిత్రుడు మిత్రుడు సత్యసాయి
జనులెందరో జపించే నామం నేడు సాయి సత్యసాయి బాబా యని
ఝరీ దరీ జనిత పావన పారిజాత సుమాల పవిత్రతతో, విలక్షణతో
"ఞ"అది అణాకాదు "ఞ" ఏ కిరణం కాదు, అరణం కాదు, భరణం కానేకాదు
టముకు వేయనక్కరలేదు సాయి గొప్పలు అవి అందరికీ ఒప్పులు
ఠంచనుగా ఉదయం, సాయంకాలం దర్శనమిచ్చే దర్శనీయులు సాయి





డజన్లలో ఎన్నోమంచి సాంఘిక కార్యాలుజేసే సామికి సాపత్యంగా లేరెవరూ
ఢంకాబజాయించి సాయి మంచిపనులు డొంకతిరుగుడు లేకుండా చెప్పొచ్చు
ణ వీణలో రెండో అక్షరమే అయినా ఆధ్యాత్మిక రాగాలాపనలో తొలి అక్షరం
తపనంతా సాయిది సర్వులను ఆధ్యాత్మిక, మమతలలో ముంచెత్తటం
థ త రూపంపతోగాక "ద"రూపంతోనే సాయి "సాయిమాగా" మారారు
దరి జేర్చుకొని ఆధ్యాత్మిక దళితులను అక్కునజేర్చుకొనుటే ఆయన ధ్యేయం
ధర్మాత్ముడైన సాయి *ధమ్మిల్లమే ఉల్లమును ఊగులాడిస్తుంది. *కేశములు
నభూతో నభవిష్యతిగా శ్రీ సత్యసాయి జేసే కార్యాలు ఇలలో నిలుస్తాయి
పవిత్రాత్మీయతకు పర్యాయపదం పరమేశ్వరుడైన సాయీశ్వరుడు
ఫలమాశించకుండా ఆత్మీయ ఆధ్యాత్మిక సేవలందిస్తున్న సత్యసాయి
బహువిధ సేవలు సేవలకే పర్యాయపదాలై పలుకుతున్నాయ్ సత్యం
భజనలను ఉదయ సంధ్యలు ఆచరిస్తున్నారు సత్యసాయి ఆచార్యునిగ
మర్యాద, మమత, సమతలు సాగిస్తున్న ఏకైక స్వామి దివ్యసాయిగా
యముణ్ణయినా యమధర్మరాజంటారు సమధర్మం పాటిస్తారు యోగిగా
రవళించే రసరమ్య సౌమ్యమూర్తిగా వెలుగొందుచున్న పర్తిసాయికి
ఱ బండిరా సాయి నడిపేది ఆధ్యాత్మిక బండి కదలననిచెప్పే ఖరాఖండిరా!
లక్ష్మి లక్ష్యంకాదు దాన్నలక్ష్యం చేస్తారు ఆధ్యాత్మిక లక్ష్మిని లక్ష్యం చేస్తారు
ళకు ముందు "వకు" జేరిస్తే వకుళగా వనరుగా మారతారు శ్రీసాయి
వదనానికి వందనాలు చేయాలనే ఉత్సుకత రేపే వదనం సాయిది
శతవిధాల సాయి అందరికి ప్రేమను ఆ ప్రేరణను బోధిస్తారు అదే సాధిస్తారు
షడ్రుచులకన్నా బాబాకు ఆధ్యాత్మిక రుచి అధికం; అదే స్వామి అభిరుచి
సమస్యలను అమావాస్య చేయక, పౌర్ణమిగా చేసి పావనం చేస్తారు
హయములా పరుగుతీయరు నయనముగా భక్తులనాదరిస్తారు
క్షమా హృదయమాయనది శివ వరములుకాదు విష్ణు వరములు సాయివి.

గమనికః "అక్షరస్తుతి" పేర ఇదివరలో ప్రచురింపబడిన ద్వితీయ, తృతీయ, చతుర్థ, పంచమ మరియు షష్ఠమ భాగములలో ముద్రించడమైనది. భక్తుల కోరికమేర ఈ భాగమునందు కూడ ముద్రించడం జరిగినది. పాఠకులు గమనించగలరు. ఇందున విశేషమేమిటంటే "అ" నుంచి "క్ష" వరకు గల అచ్చులు, హల్లులను తొలి అక్షరాలుగా ఉపయోగించి వ్రాసిన గేయము.

**క్రమ సంఖ్య: 1 ధారావాహిక సంఖ్య: 8371**

శ్రీ సాయిసుధా మాధురి పదహారవ భాగంలో పదునారవ శాతం శాంతంగా
సాయి డెబ్బది ఏడవ జన్మదినం నాటికి పూర్తి కావించాలని
ఈ రాబోయే తెలుగు ఉగాదికి పదహారవ భాగం పూర్తికావించాలని తలంపు
కలిగినదీ క్షణం

నా తలంపునకు తలవంపు ఎన్నడూ సాయి తీసుకురాలేదు
ఇపుడున్నూ అట్టి తలవంపుకు ఆస్కారంలేదని
నా తలంపే సాయి తలంపు రూపంగా నాకన్నివిధాల సహకరించే సాయికి సాష్టాంగం.

**క్రమ సంఖ్య: 2 ధారావాహిక సంఖ్య: 8372**

కొందరి జన్మలకు అర్థం, పరమార్థం, సార్థకం ఉండదు
కాని సాయిజన్మకు లభించెను సార్థకం
ఆ ఖగోళ ఖగపతికి భూగోళం ఓ సమర్థ సచ్ఛీలం నేర్పే ఆటస్థలం
ఆయన అది సాధించి సాధించి పృథ్విని పాలిస్తున్నారు.

**క్రమ సంఖ్య: 3 ధారావాహిక సంఖ్య: 8373**

నాకు నా శ్రీమతి ప్రాణప్రద ప్రమద వెలుగునిచ్చే ప్రమద నా శ్రీమతికి నేను
ప్రాణనాధుణ్ణి కావచ్చు
కాని నాకు సత్యసాయి ప్రణవనాధుడు, పవిత్రనాధుడు
పరిశీలనలు అక్కరలేని నాధుడు ప్రగతిశీల ఆధ్యాత్మిక అధినాధుడు
పరిణామంలేని నాధుడు ప్రాచుర్యంపొందిన నాధుడు ప్రత్యేక నాధుడు ఆ
శ్రీనాధుడు.

**క్రమ సంఖ్య : 4 ధారావాహిక సంఖ్య: 8374**

ద్వంద్వం, ద్వందనీతి లేదు అంతా నిర్ద్వంద్వమే సాయి సుగంధమే సాహిత్య
సౌగంధమై సాగుతూ
ధ్వజమెత్తుతూ దయనీయ స్థితి నుండి ఉదయకిరణాల తేజస్సుతో
తేజస్వియై తాజాగేయముల రాగాలు అనురాగాలతో అనుదినం సాగే
సాయిసాహిత్య క్రియలు క్రయాలు విక్రయాలుగాకుండా విక్రమంగా సాగుతున్నాయి.







**క్రమ సంఖ్య: 5 ధారావాహిక సంఖ్య: 8375**

పర్తిలోని ప్రశాంతినిలయంలోని దృశ్యాలకు సాదృశ్యం ఉండదు
అందుకు సాపత్యం నే లిఖించే సాయిసాహిత్యంకు సాదృశ్యం ఉండదు
సత్యసాయిలాటి సాయిబాబాలకు సాటి ఉండరు ఎవరూ ఎక్కడా
సాయి చేయు సాయములకు ఓ ప్రత్యేక ప్రతిపత్తి, ప్రపత్తి కలదెంతో.

**క్రమ సంఖ్య: 6 ధారావాహిక సంఖ్య: 8376**

*దైవమైన సత్యసాయి బాబా దళితులకు దరిద్రనారాయణులకు ధాత
దైవమును సైతం మరిపించే, మురిపించే దైవం సాయి ఆయనో దేవదూత
దైవము దయకన్నా ఎక్కువ దయ, దానం గల సాయి మాంధాత
దైవం అయిన సాయి శైవం నుండి క్షమ, దాన, దయ, ప్రేమ, ప్రత్యేక ప్రధాత.

**క్రమ సంఖ్య: 7 ధారావాహిక సంఖ్య: 8377**

*కాకి పిల్ల కాకికి ముద్దు నాకు ముద్దు నా కావ్యం
కాదన్నా ఔనన్నా అది కాదు కాబోదు సవ్యం శ్రావ్యం
కావ్యాలు భావ్యాలుగా బాబా సేవ్యాలుగా సాగటమే నవ్యం
కాసులకోసమని కొసమెరుపుగా అన్న అది ఆలోచనకాదు క్షంతవ్యం.

**క్రమ సంఖ్య: 8 ధారావాహిక సంఖ్య: 8378**

*ఉపమానాలు లేని అక్కరలేని నిరుపమానుడు సాయి
ఉర్విలో గర్వంగాగాక నిగర్విగా నివసిస్తున్నవాడు సాయి
ఉత్తమ సంప్రదాయాలగని ఊరేఊహల ఊసులబావి సాయి
ఉడుతా భక్తికాదు సాయి సాగించే సాయముల చిట్టా అది లెక్కకు
మిక్కిలి సానబట్టిన ఆణిముత్యాల హేల సాయి.

క్రమ సంఖ్య: 9 ధారావాహిక సంఖ్య: 8379

ఆంధ్రదేశమనగ వెంటనే గుర్తువచ్చే తావులు రెండు
అవి స్వదేశీయులైనా విదేశీయులైనా
ఒకటి శిలగాఉన్న శీలముగల తిరుమలలోని శ్రీవేంకటేశుడు
మరి రెండవవారు పుట్టపర్తిలోని నడయాడే ప్రత్యక్షదైవం భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి.
ఇది ఆంధ్రుల అదృష్టమననా! అపూరూపంగా అబ్బిన అభీష్టమననా!
ఆ ఆ సర్వాభిష్ట సర్వేశ్వరుల నీడనున్న ఆంధ్రులందరు అదృష్టవంతులే.

క్రమ సంఖ్య: 10 ధారావాహిక సంఖ్య: 8380

*నిపుణత్వం కన్నా పుణ్యత్వమే పుణికిపుచ్చుకొన్న తావు పుట్టపర్తి
నిత్యం వేలాది భక్తులు ఎందుకు వస్తున్నారు పుట్టపర్తికి?
నిజంగా ఇది ఆలోచించవలసిన నిజం కాదా? నిజాలకు కాలం వెచ్చించలేవా!
నిర్ణయించవలసిన తరుణం ఆసన్నమైనది త్వరపడండి అంటున్నా!

క్రమ సంఖ్య: 11 ధారావాహిక సంఖ్య: 8381

సాయియెడ నా భక్తి అది అచంచలం హనుమకు రామునియెడ వున్న భక్తికి సమం
అది ఆకాశమంత విశాలం అర్ణవమంత అగాధం అది ముక్కలు కాని ముముక్షం
నాకు సర్వం సాయి సమక్షం ఆ గవాక్షం నా హృదయ కవాటం కన్నా నాకు ముఖ్యం
నే కోరుకొంటాసర్వవేళల నా ఆయుస్సు యశస్సు కన్నా సాయి ఆయుస్సు ఉండాలని
అధికం.

క్రమ సంఖ్య: 12 ధారావాహిక సంఖ్య: 8382

శరీర ఆలయానికి నూరుమెట్లు అనగ శత వైకుంఠ సోపానాలు
ఒక్కొక్క మెట్టు ఒక్కొక్క వత్సరం అధిరోహిస్తూ
మానవుడు ఆఖరి మెట్టు ఎక్కి ఆ ఆలయంలో లయమైపోతాడు
కాని సాయి ఆపై మరో ఫలానా ఆలయంలో జన్మిస్తానని
భూత భవిష్యత్ వర్తమానాలు తెలిసిన భగవానుడు గాన
వారు ప్రకటించగలిగారు మనలాటి మామూలు మానవులకది అసాధ్యం.





క్రమ సంఖ్య: 13 ధారావాహిక సంఖ్య: 8383

*తిలాపాపం తలా పిడికెడు అన్నారుగాని అదేమిటో నాకు తెలియదుకాని
తిలలు, శిలలు తిలకించుటకు నల్లగాఉన్నా అవి నవనీతాలే
తిలతండుల న్యాయమని శిలలు, ఉలుల న్యాయంగా
తిలతండులు తినుబండారాలే తింటే అరిగిపోతాయి
తిలకించే వారికి శిలలు, ఉలులు కొరుకుడు పడవు కాని అవి శాశ్వతం
తిరునాధులైన సాయి, తిరుమలేశుడైన వేంకటేశులు భగవానుల్లో ప్రత్యేకం.

క్రమ సంఖ్య: 14 ధారావాహిక సంఖ్య: 8384

సాయినిగూర్చి నే లిఖించేవి వచన గేయములే కావచ్చు
కాని నిలువెత్తు నిర్వచన గేయాలవి సాయికి ఆయన స్థాయికి
అవి శ్లోకములా! పద్యములా! పాటలా! గేయములా! అన్నది కాదు ప్రశ్న
పర్తినాధుని భక్తుల హృదయాల్లోకి అవి ఏవిధంగా చొచ్చుకు పోతున్నాయన్నదే ఉన్న ప్రశ్న.

క్రమ సంఖ్య: 15 ధారావాహిక సంఖ్య: 8385

*వ్యాపారవేత్తనే కాని సాహిత్యవేత్తను కాను కాని
వ్యావహారికంగా చూస్తే ఇది ఇంతే కాని ఇందులో మరో వింత ఇమిడియున్నది
వ్యాకరణం లేకున్నా అంతఃకరణం రవికిరణంగా వెలుగునిస్తుంటుంది
వ్యావసాయిదారుణ్ణి అయినా ఇపుడు సత్యసాయి సాహిత్యవ్యవసాయం చేస్తున్నా!

క్రమ సంఖ్య: 16 ధారావాహిక సంఖ్య: 8386

కుర్రోణ్ణి, వెర్రోణ్ణికాను, గుడ్డోణ్ణి కాను, నడ్డోణ్ణి కాను, నడమంత్రపు సిరున్నోణ్ణికాను
నవరసాలు జొప్పించి పదుగురు బాబా భక్తులను ఒప్పించి ఎవరినీ నొప్పించకుండా
నాకై నేను కష్టాలు, నష్టాలు భరించినా అరిష్టాలు మాత్రం లేకుండా
సాయిసాహిత్య ప్రక్రియను పరమ క్రియగా సాయి వరక్రియగా సాగిస్తున్నానే తప్ప
ఎవరి మెప్పుకోసమో ఎవరి ఒప్పుకోసమో గాక ఎవరో తప్పుపడతారనో భయపడక
సాయి తన ప్రేమ, మమతలు, మహిమల ప్రేరణతో ప్రారంభించినదే ఈ
" శ్రీ సాయిసుధా మాధురి" కావ్యం.

క్రమసంఖ్య: 17 ధారావాహిక సంఖ్య: 8387

*కనకధార కవనపుధార కలిస్తే సత్యసాయి బాబా ఆ ధార ఆధారంగా
కవనపుధార మాత్రం నేను, ఆ ధార ధారబోసినది నాకు బాబా బాబాయే
కనుక ఆయన భక్తుల బ్రోచే, మోసే వేళ బాబోయి అనని బోయి
కవితా ప్రవంతికి సవరణలు, వివరణలు ఒసగేవాడు సాయి ఒక్కరు మాత్రమే.

క్రమ సంఖ్య: 18 ధారావాహిక సంఖ్య: 8388

*ఆధ్యాత్మికం ఆశించే ఆర్యుణ్ణి కాని ఆచార్యుణ్ణి కాను, కాలేను
ఆధ్యాత్మిక ఆర్తనాదాలతో అలమటిస్తున్నవాణ్ణి కాని
ఆధ్యాత్మికం అధ్యయనం చేస్తున్న అభ్యాగతుణ్ణి కాని
ఆధ్యాత్మికమే ఆత్మగా ఆ పరమాత్మయైన సాయి సమక్షంలో ఆకాంక్షిస్తున్నవాణ్ణి.

క్రమ సంఖ్య: 19 ధారావాహిక సంఖ్య: 8389

*ప్రతి ప్రాతఃకాలము పవిత్ర కాలంగా పరమ పవిత్ర ప్రాసలకు అనుకూల కాలంగా
పుట్టపర్తినాధుని ప్రవర్తనలను పాటల రూపంలో రూపొందించే రూపకంగా
ప్రాసలే ప్రాణంగా పాయసంగా పల్లవులతో పల్లవించే కాలం
ప్రాతఃకాలం అది పాతకాలం కాదు పాతకాల కాలము కాదు ప్రాప్తకాల కాలంగా
ప్రాచుర్యం పొందిన ఆ పాటలన్నీ మస్తకం నుండి పుస్తకంలోనికి జాలువారిన అధిక
క్షణాలు ప్రాతఃకాలమే
ప్రాతఃకాలమే పావనకాలంగా సాయి దీవెనల కాలంగా సాగిస్తున్నా సాయిసాహిత్యం.

క్రమ సంఖ్య: 20 ధారావాహిక సంఖ్య: 8390

*సాయికి నే మిత్రుణ్ణి కాదు సౌమిత్రుణ్ణి, సౌశీల్య స్నేహితుణ్ణి
సాయికి ఆత్మీయుణ్ణి ఆత్మపరంగా పరాకాష్ట పొందినవాణ్ణి
సాయి అనుంగు హితుల్లో నేనొకణ్ణి అనుకొంటున్నవాణ్ణి
సాయిని, సరస్వతిని నమ్మినవాణ్ణి, నన్నున్నూ నేను నమ్ముకొన్నవాణ్ణి,
నేనేమిటో తెలుసుకో యత్నిస్తున్నవాణ్ణి.





క్రమ సంఖ్య: 21 ధారావాహిక సంఖ్య: 8391

*పుస్తకాల సంఖ్య పెరిగిపోతోంది అది నూట అరువది నాలుగుకు చేరింది
మస్తకం ఒక్కటే దానికి పేజీలు, కేజీలు సంఖ్య అక్కరలేదు
అస్తమించనిది అది అనంతమైనది, అక్షయమైనది, అద్వితీయమైనది, అపురూపమైనది
కాస్తయైనా వీలులేదని సాయి తానిక తోడుండగ తొలగుట అసాధ్యం సరస్వతీమాత
ఆశీర్వాదం ఉండగ తక్కినవన్నీ దండగ ఆపై అన్ని పదాలు సుసాధ్యం.

క్రమ సంఖ్య: 22 ధారావాహిక సంఖ్య: 8392

*కర్ర విరుగదు, పాము చావదు అనే రీతి కాదు నాది
విర్రవీగను కర్ర విరిగినా విరక్కున్నా పాము చచ్చే తీరుతుంది
కుర్రకారు కాదు నేను వయస్సు మళ్లినవాణ్ణి మళ్లీ మళ్లీ మాట తప్పనివాణ్ణి
తొర్రలేని తరువును నేను పద ఫలాలు పర్తినాధునికి అందించుటే నా క్రియ ప్రతిదినం.

క్రమ సంఖ్య: 23 ధారావాహిక సంఖ్య: 8393

*సనాతన అధునాతన నూతన రీతులు నా కవితలకు ప్రతీకలు
సన్మార్గం తన్మార్గం తరించే మార్గం అదే తపించే మార్గంగ
సదా సాగుతూ వీగిపోని సాయిసాహిత్యాన్ని
సరిగమపదనిసలు జోడించి అది ఆడించి పాడించే పాటలు
లిఖిస్తుంటాను నిత్యం నేను సత్యం గూర్చి.

క్రమ సంఖ్య: 24 ధారావాహిక సంఖ్య: 8394

నా సాయిసాహిత్యానికి సర్దుబాటులు, దిద్దుబాటులు లేవు
అవి ముద్దుబాటలు ముగ్ధబాటలు ముముక్షుపు బాటలు
వాటికి వేటికిలేని వాటికి నా సాహిత్యవాటికలో సమకూర్చుటకు
సాయపడిన సాయికి సాష్టాంగం అష్టాంగాలు వంచి వంచనలేక సాధ్యపడుతోంది.

క్రమ సంఖ్య: 25 ధారావాహిక సంఖ్య: 8395

సాయీ! నీ మమతలు, మహిమలు ఎట్లు జరుగుతున్న వన్న గ్రహింపు అక్కరలేదు
నాకు కావలసినది నీ అనుగ్రహమే కాని ఆగ్రహం తమకు ఎట్లాగు తెలీదు
ఎందరికో తమరు ఆరాధ్య దైవం కాని నాకు అద్వితీయ దైవానివి
దైనందిన దివ్య భవ్య నవ్య కావ్య దైవం నాకు ఆధ్యాత్మిక ఆత్మ పరమాత్మ మీరు.

క్రమ సంఖ్య: 26 ధారావాహిక సంఖ్య : 8396

లిఖించి లిఖించి అందున ఓలలాడించి ఆడించి
లిప్తమాత్రంకూడ కూడబెట్టుకోక ఆప్తమిత్రునిలా
సప్తసముద్రాలు దాటినా ఆ పయనమున సైతం
సైదోడునాకు లిఖించుట సాయినిగూర్చి
త్వరితగతిని నా ధ్యేయమైన పదివేలు పైచిలుకు గేయాలు
లిఖించే ప్రక్రియబాటలోనే నను నడిపించవయా బాబా!

క్రమ సంఖ్య: 27 ధారావాహిక సంఖ్య: 8397

*కాగితాలు, కలం కాదు కావలసినవి, కావ్యం కావాలంటే
కాంచనమైన ఊహలను అంతర్గతంగా కాంచవలె సాయిహృదయాన్ని
కాసారపు ఊటల్లా ఊహలు ఊరి ఊరి ఊరించాలి మనసును
కాదన్నా అవి అపుడు చప్పుడు చేస్తాయి గుండెను చేరి
కావ్యంకు పదాలు, పల్లవులు, అనుపల్లవులు అనువంశికంగా గాక
కారణాల తోరణాలలో తొంగి తొంగి చూచి తొందరగా చిందర వందరగా గాక చిగిర్చిన
ఆకులా లేతగా సరస్వతిమాతకు మాలగా అల్లుకుపోతాయి.

క్రమ సంఖ్య: 28 ధారావాహిక సంఖ్య: 8398

*కారులున్నవారు కారుకూతలెన్నికూసినా చెల్లవచ్చు
కాకులు కావు కావుమని కూసినా కాదా! తన కూనలకది కూజితం
కోకిల వాకిట నిలచి వాటముగా గానం చేస్తే కాకులది కాదు శ్రావ్యం
కాకి కోకిల కాదు, కోకిల కాకి కాదు ఎవరిది వారికి గొప్ప
కాసారంలోని హంస హంసయే, పావురం హంసకాదు బాతుహంసయన్న బూతుకాదా!
కాంచనబాబాను వేరే బాబాలతో పోల్చవద్దు, పేల్చవద్దు అపుడది కాదా! పేలవం
మరి పాపం.

క్రమ సంఖ్య: 29 ధారావాహిక సంఖ్య: 8399

*బాబా భాష్యకారుడు, భాషా భేషజములు లేనివాడు
బాబా బాబాయికి మమతలే కాని మతములు అక్కర లేదు
బాబా బాబోయి అనని బోయి తన భక్తుల భారం మోయువేళ
బాబా మహిమలే మహిలో మహత్కార్యాలు చేయిస్తోంది.







క్రమ సంఖ్య: 30 ధారావాహిక సంఖ్య: 8400

*ఖడ్గమైనా, ఖడ్గమృగమైనా నా కలం కవితముందు ఖబడ్దార్
ఖడ్గానికున్న పదునుకన్న, ఖడ్గమృగానికున్న బలంకన్న, నా కలం బలం మిన్న
ఖడ్గం, బాణం వాటిది ఏకమార్గం ఒకేసరి చూపుతాయి తమ ప్రతాపం
ఖడ్గమృగం ఆయుస్సు, వయస్సు అర్ధశతాబ్దమే కాని నా కలం బలం కలకాలం కలకలం
రేపుతూ సాయిలో కలిసిపోతుంది
ఖగపతియైన సాయి చరితను లిఖించే నా కలం కాలంతో పోటీపడుతోంది
ఖంగు ఖంగున మ్రోగే పదాలు కంగారుపడవు కంజదళాక్షుని కాంక్షలు నెరవేర్చుటే
నా కలం కర్తవ్యం.

క్రమ సంఖ్య: 31 ధారావాహిక సంఖ్య: 8401

సాయి చేయి చేయించే సత్కార్యాలు కోకొల్లలు
అందున విద్య, వైద్యం, విద్యార్థులకు ఉచితంగా గరపటం అదెంతో ఉచితం
ఇక వైద్యం రోగులకు రోగాలు అవి రాగాలు సాయి అనురాగాలతో చేస్తున్నవి
జలదానం జనులకు గాని తరువాత అత్యంత ముఖ్యమైనది జలం
మరి గృహ, వస్త్ర, ఆహార దానాలు నిదానాలుగా చేస్తున్న విధం
ఈ అన్నిటికన్నా ఆధ్యాత్మికం ఉదయసంధ్యలు భజనలు ఇలా ఇహపరాలకు
సంబంధించి చేస్తున్న విధం అది నభూతోనభవిష్యతి.

క్రమ సంఖ్య: 32 ధారావాహిక సంఖ్య: 8402

*పన్నగశయునికి ఉండవు పన్నాగాలు, పున్నామ నరకం నుండి తప్పించి
పున్నమిని పునః సృష్టి చేయగలవాడు శ్రీ సత్యసాయి
అన్నగ అందరిని ఆదరించే సాయికి సాధ్యంకానిది లేదు, కాదు అది అసాధ్యం
ఎన్నగ తరమా! సత్యసాయిని ఎవరైనా ఎక్కడైనా ఎన్నడైనా
మిన్నగ సాయములు చేసేటి సాయి సారధ్యానికి
ఎన్నటికి శరణు శరణు అట్టి సాయిని శరణు వేడుతా.

క్రమ సంఖ్య: 33 ధారావాహిక సంఖ్య: 8403

*న్యాయమునకు గాయము కావచ్చు, న్యాయమునకు నాణ్యాము లోపించనూ వచ్చు
న్యాయవ్యవస్థ ఆలా లోపించనూవచ్చు కాని సత్యసాయి ప్రేమ, మమత, మహిమలకు
ఎన్నడూ ఏ లోపమూ లేదు రాదు
న్యాయము కలియుగంలో ఒంటికాలిపై కుంటుతున్నది
న్యాయంగా సత్యసాయి న్యాయం నాలుగు కాళ్లపై నడయాడుతూనే ఉంది
న్యాయనిర్ణేతయైన సాయి న్యాయానికి పుణ్యం జోడించి
న్యాయానికి న్యాయం చేస్తున్నారు ఈ అవనిలో అనంతంగా.

క్రమ సంఖ్య: 34 ధారావాహిక సంఖ్య: 8404

*కావేరి నాకు దేవేరి, గోదావరి నా గోదాములు నింపే వరి
కావేరి జలాలు నా పొలాల్లో పారి పంట పండంగ అపుడదే కదా! నాకు దేవేరి
కాదేది కవిత కనర్హం అన్న విధంగా కాదా సత్యసాయి సత్యమైన సహాయములు
చేసేటి సాయి
కాలం, కలం, కులం, హలం, పొలం, జలం అవి ఏ కాలమైనా కలకాలం ఉండేవే.

క్రమ సంఖ్య: 35 ధారావాహిక సంఖ్య: 8405

*కన్నీరు కారుతుంది, పన్నీరు చల్లబడుతుంది, చిలకరింపబడుతోంది
కన్నీరు సైతం చిలకరింపబడితే అది కాదు కన్నీరు
కన్నీరు పన్నీరు కాదు, పన్నీరు కన్నీరు కాదు కాని
కన్నీరును పన్నీరుగా మార్చగల మహనీయుడు మన సత్యసాయి ఒక్కరే.

క్రమ సంఖ్య: 36 ధారావాహిక సంఖ్య: 8406

రమ్యమైనది రసరమ్యమైనది అభీష్టమైనది అదృష్టమైనది అదృశ్యమైనది
కామ్యం కామం కాదు క్షేమం సాయి సమక్షమే ఆ క్షేమం అందుకు లేదు క్షేమం
కార్యశూరత్వం క్రూరత్వంతో గాక కుశలంతో, కౌశలంతో సాగించే సాయి సాయములే
సర్వవేళలు సర్వేశ్వర వేళలై సర్వే సర్వత్రా ఆ యాత్రలు క్షేమసమాచార పాత్రలై పర్తి
కేంద్రంగా సాగుతుంటాయి.







క్రమ సంఖ్య: 37 ధారావాహిక సంఖ్య: 8407

*నిత్యనూతనం సాయి సనాతనం అది అధునాతనంకన్నా అన్ని సనాతనాలకన్నా మిన్న
నిత్యయవ్వనం సాయి శరీరం పసిడి పసితన పవనం సాయి ఊహలు
నిత్యనైమిత్తిక కృత కృత్య కార్యక్రమాలు సాయి కార్యక్రమాల విక్రమం
నిత్య సత్యపాలన అనునిత్య ఆధ్యాత్మిక ఆలోచనలు అవి ఆప్యాయతలకు ప్రేమ
ప్రతీకలు.

క్రమ సంఖ్య: 38 ధారావాహిక సంఖ్య: 8408

*సృష్టిలో సృష్టి క్రమంలో ఎవరూ వ్యర్థులు కారు, వ్యర్థపదార్థము లేదు ఇది యథార్థం
సృష్టికి ప్రతిసృష్టి చేస్తున్న సాయి సహితం మనందరి హితం కోసమే ఆ సృష్టి జరిపేది
సృష్టించిన ప్రతి సృష్టి సృష్టిలో ఎవరికో ఒకరికి ఉపయోగపడుతోంది
ఆ స్రష్ట సాయిసృష్టికి ఎచ్చట కలదు పోలిక? ఎచ్చట కలదు వ్యత్యాసం? ఆ ముచ్చట
తెలుసుకోండి తెరువరులారా!

క్రమ సంఖ్య: 39 ధారావాహిక సంఖ్య: 8409

అన్యథాశరణంనాస్తి, సాయి త్వమేవం గుణసంపన్నం సత్యసాయిరామ సత్యపరాక్రమం
అనన్యసాయికి అన్యోన్యమే అన్వయంగా అనూహ్యంగా సాగే సాయికి సోహం దాసోహం
అన్యోపదేశంగానైనా అన్యోన్యంగా అవ్యయంగా, సవ్యంగా సాగే సాయి సాయముల
సామ్రాజ్య సామ్రాట్ సాయుజ్యంలా సాగరంలా సాదృశ్యం లేనివి సాయి సాయములు.

క్రమ సంఖ్య: 40 ధారావాహిక సంఖ్య: 8410

*పర్తినాధుని పలుకులు చిలుకుటకు ప్రొద్దులు ముద్దట నా మనసుకు
అ ముచ్చటలు ఎచ్చటనున్నా ఇచ్చటనున్నా పెచ్చుమీరి హెచ్చరికగా
హెచ్చవేయటాలు, కూడికలు, తీసివేతల కూతలకన్నా రాతలే నాకు ముఖ్యం
చేతలు చేతనాలు అచేతనాలుగా వాటంతటవి వచ్చి చేరిపోతుంటాయి
జనులకు జన్యువుల్లా, జలాశయంలోనికి జలాల్లా, పొలాల్లోకి పంటల్లా
మస్తకం నుండి మాటలు మాటి మాటికి పుస్తకంలోనికి గూటికి చేరే చిలకల్లా.

క్రమ సంఖ్య: 41 ధారావాహిక సంఖ్య: 8411

రామలక్ష్మణుల లక్ష్యంలా అది విశ్వామిత్ర ప్రేరిత రాక్షస సంహారం నా లక్ష్యం
సాయిరాముని విశ్వమత సమ్మేళన పూజితాన్ని ఆ కూజితాన్ని నా రచనల ద్వారా
విశ్వానికి విశదపరచాలని విశ్వప్రయత్నం కాదుకాని విశ్వాస ప్రయత్నం
నా ప్రతి ఉచ్ఛ్వాస నిస్వాసాల్లో రంగరించి రచనలు చేస్తున్నా నా శక్తికొలది సాయి ప్రేరణతో.

క్రమ సంఖ్య: 42 ధారావాహిక సంఖ్య: 8412

కాసారం కలతబారి అడుగంటువేళ కప్పలు కుప్పలుగా చేరినా తప్పవు తిప్పలు
అది పూర్తిగా ఎండిపోయినవేళ ఆలానే నేడు సాయి సమక్షంకు విచ్చేయువారు
సాయిసాహిత్య రహిత తత్వానికి విశ్వాస రాహిత్యానికి కాకూడదు మచ్చుతునకలు మచ్చుకైనా
సాయికి సంగీత సాహిత్యాలన్నా, పిల్లలన్నా మక్కువ ఎక్కువ మిక్కిలిగా చెలికానికి చెలి చెక్కిలిగా !
భావిభారత పౌరులు కావలసిన బాలురను, బాలికలను తీర్చిదిద్దాలన్న తపన
సాయి తెరవెనుక సితార తీరు ఆ తీరు తారుమారు కాకుండా తెరమరుగు కాకుండా
అంతర్గతంగా సాయిలో రగిలే కోర్కె ఆ కోర్కెకు అనుగుణంగా అనునయనంగా, అనుభవంగా భవభయాలకు అతీతంగా
నాయన, బాబాయి, అమ్మ, అన్నలాటి పాత్రలను పోషిస్తుంటారు ప్రత్యక్షంగా పరోక్షంగా శ్రీ బాబావారు.

క్రమ సంఖ్య: 43 ధారావాహిర సంఖ్య: 8413

అలనాడు క్షీరసాగర మధనం సురాసురులు చేయంగవచ్చె అమృతం, హాలాహలం
నేను నా సదనమున సతతం కలంతో కావ్యమధనం సాయిసాహిత్య కావ్యమధనం
ఎంతో మధనంతో మత్ హృదయంతో హృద్యంగమంగా సాగించటం
ఆనాటి మధనం కవ్వంతో మదించగా మధనం కాగా నాది కలం మధనం
ఇదిన్నీ కలకాలం మధనం కలకలం రేపుతూ రేపు, మాపు, ఆనక అనక
తక్షణం ప్రతీక్షణం సాగించే సాహిత్య మధనం సాగరమధనం కాకున్నా!







క్రమ సంఖ్య: 44 ధారావాహిక సంఖ్య: 8414

*సర్వేంద్రియాల్లో నయనం ప్రధానం అంటారు
సర్వేశ్వరుల్లో సాయిసర్వేశ్వరులు ప్రధానం అంటాను
సర్వే సర్వత్రా సాయి సాయములే నేటి ఆదర్శ చర్చనీయాంశం
సర్వేశ్వరుని సార్వత్రికత సర్వజనుల శృతి ప్రతీక నిశిరాత్రి, కసిరాత్రి.

క్రమ సంఖ్య: 45 ధారావాహిక సంఖ్య: 8415

*రాత్రికి రాత్రి అది అర్ధరాత్రి, అపరాత్రి అని లేక
పత్రి పర్తిలో గాయత్రి, సావిత్రి విగ్రహాలకు లేవు నిగ్రహాలు
అత్రి మహర్షి, రాజర్షి విశ్వామిత్ర మహర్షి, బ్రహ్మర్షి వశిష్ఠమహర్షి
పుత్రి పుత్రులు లేని దేవర్షి నారద మహర్షి కన్న గొప్ప మహర్షి సాయి మహర్షి.

క్రమ సంఖ్య: 46 ధారావాహిక సంఖ్య: 8416

*నాతి చరామికాదు నా చాతి చరామి సాయిసాహిత్యానికి చరామి అది నరనరాన నలుగుతున్న నవమి సాయిరామ నవమి
నా తిలకింపు పులకింపు ఒలికింపు కంటికింపు గాని కంటగింపు గాదు నాకు సాయి, సాయిసాహిత్యం
నా తిలకానికి పర్తి ఫలకం పవిత్ర ఫలకంగా పాటల ఫలితాలకు ప్రతీకగా
నా తిలతండుల న్యాయంగా రామరసామృతం, సాయిరామ సుధామాధురిల కలయిక కలకండగా నా కలం వెడలగ్రక్కిస్తున్న సన్నివేశం ఇది.

క్రమ సంఖ్య: 47 ధారావాహిక సంఖ్య: 8417

కందిరీగను కాను కాందిశీకుడను కాను వందిమాగధుడనుకాను
కాని నాస్తిక కందిరీగనై కుట్టను ఆస్తిక కాందిశీకుడనేకాని సత్యసాయి కాందిశీకుడను
కాందిశీకుడనగ దిక్కులు తెలియక వెళ్ళేవాడని దిక్కులేనివాడని అర్థం
కాని ఈ మీ రాజు అనే కాందిశీకునకు తెలుసు దిక్కు
ఆ దిక్కు దక్కెను అదే సాయిదిక్కు ప్రశాంతినిలయ దిక్కు
అని వందిమాగధునిలా పొగడను ఉన్నవి చేస్తున్న సాయములనే
పొగిడే వంధిమాగధుడనే కాని వందమందికైనా తెలియని సాయినిగూర్చిన మహిమలు
మమతలు, ప్రేమలు, సాయములు స్తుతించే సాయి వంధిమాగధుడ నేను.

క్రమ సంఖ్య: 48 ధారావాహిక సంఖ్య: 8418

*బ్రహ్మకు బ్రహ్మచర్యం లేదు, బ్రహ్మచర్యం విష్ణువుకు లేదు
బ్రహ్మచర్యం శివునికి లేదు, బ్రహ్మచర్యం నాకు లేదు
బ్రహ్మచర్యం సాయి బ్రహ్మకు కలదు కలలోను అది కల్లకాలేదు కలదనుట వల్లకాలేదు
బ్రహ్మకైనా రిమ్మతెగులు బామినిని కాంచగనే అంటారు కాని కాంత ఏ కాంతయైనా
సాయి బ్రహ్మచర్యాన్ని బ్రద్దలు చేయలేదని పెద్దలు చెప్పగ వింటి
బ్రహ్మచర్యం పాటించెను భీష్ముడు తండ్రి కోర్కెను తీర్చ
బ్రహ్మచర్యం భక్తుల కొరకు తనకై తాను అమలు జరుపుకొనే భగవాన్ సత్యసాయి
బ్రహ్మచర్యాల్లో బ్రహ్మాండమైనది సాయి బ్రహ్మచర్యం
బ్రహ్మ పురాణంలోను ఏ పురాణంలోను లేని స్వయంకృత నిజమైన బ్రహ్మచర్యం
సాయి బ్రహ్మచర్యం కాదా!

క్రమ సంఖ్య: 49 ధారావాహిక సంఖ్య: 8419

చిత్తడియైన నా చిత్తము సమాయత్తమైనది
చిత్తడియైన ఆ చిత్తము పుత్తడిచేసి పుస్తకముపై మస్తకము నుండి
అక్షయమగు అక్షర అక్షయ పాత్ర నుండి అక్షయంగా ఆంక్షల రహితంగా అక్షరాలను
సాయి రామునిపై మోహంతో ఆ మోహం విమోహం కాదు ఎన్నటికి
అది అనంతంగ అవ్యాయానురాగంతో ఆ అల్లిక వల్లెగా, మల్లెగా
ముసిరిన ముముక్షంతో సాయి సమక్షంలో సాయిసాహిత్య పంట పండించగోరుతున్నా!

క్రమ సంఖ్య: 50 ధారావాహిక సంఖ్య: 8420

పసిమి, మిసిమి, మేలిమి, మాలిమి, చిలిమి, చెలిమి
కలిమి, కావ్య కొలిమితో పర్తినాధులు ఆధ్యాత్మిక అనువర్తినాధులైన
అలసిపోని సొలసిపోని, స్రుక్కిపోని, మ్రక్కిపోని మాన్య పురుషులు సాయి
అందుకు వారి ఆప్యాయత అది అభ్యుదయ సభ్య ప్రపంచరీతికి అనుగుణ్యంగాసాగే
సాయికి సాష్టాంగం.







క్రమ సంఖ్య: 51 ధారావాహిక సంఖ్య: 8421

పయనం పడవ పయనము కావచ్చు అది పొగబండి కావచ్చు
ఆ యానం విమానయానం కావచ్చు విగతస్పృహలోను కావచ్చు
స్మరించేది సాయిని విస్మరించేది బాహ్యప్రకృతిని భార్యాబిడ్డలను
కాని కలం, కాగితాలను కాదు అక్షరాలను పదాలను పంక్తులను కాదు
అక్షరాలు అక్షింతలుగా ఆశీర్వదిస్తుంటాయి నను అనవరతం
ఆ వరం సాయి, సరస్వతి ఒసగిన ఒనరైన వరం అందుతో సాయిసుధా మాధురి
సుమధురంగా సాగుతూనే ఉంటుంది సతతం.

క్రమ సంఖ్య: 52 ధారావాహిక సంఖ్య: 8422

రాజు తలస్తే దెబ్బలకు కొదవుండదన్నది సూక్తి
మరి సాయిరాజు తలస్తే మహిమలకు, మమతలకు కొదవుండునా?
సాయి ప్రేమలు వెన్న అంగడికాదు, వెన్న వెన్నంటి ఉండే మృధుత్వం కాని
సాయి ఉదరంలో జొన్నసంకటి సందడి చేస్తూంటుంది
సాయి తన భక్తులకు శక్తితో కూడినవే అందిస్తుంటారు
ఆ సంకటి స్వల్పమే అయినా అది అనల్పంగా శక్తినిస్తుంటుంది భక్తులకు భక్తి ముక్తి
ముట్టచెపుతూంటుంది.

క్రమ సంఖ్య: 53 ధారావాహిక సంఖ్య: 8423

*యథా రాజా! తథా ప్రజ అన్నారు కాని నేనంటున్నా
యథా సత్యసాయి బాబా తథా భక్తులంటున్నా
యథా తథాస్థితి కొనసాగించాలంటే
యథావిధిగా నేను సాయిసాహిత్యాన్ని సాగిస్తాననంటున్నా!
యథార్థం ఏమంటే పద పదార్థం యథార్థం కావాలని
యథార్థంగా అవి యుద్దార్థంగా, శుద్దార్థంగా సాగిస్తానని బాబా భక్తులకు మాటిస్తున్నా!

క్రమ సంఖ్య: 54 ధారావాహిక సంఖ్య: 8424

ప్రాతఃకాల పవనం పావనంగాగాని శయన పయనంగాగాక
పాతకాలను పారద్రోలే నయనంగా వినయంగా నాకు
పర్తినాధుని పదకవితలు పాదరసంగా పారదర్శకంగా
పరమపద నాధునికి ప్రవేశంగా ఆవేశంగా నాలో ఆవిర్భవించేవేళ ప్రాతఃకాలం.

క్రమ సంఖ్య: 55 ధారావాహిక సంఖ్య: 8425

మనం ఎంత నాణ్యంగా నాణెమును ఎగురవేసినా బొమ్మపడనూవచ్చు, బొరుసైనా పడవచ్చు
కాని సత్యసాయి ఎగురవేసిన నాణానికి బొమ్మేపడుతుంది సాయిబాబా అమ్మకదా! బొమ్మకాక మరేంపడుతుంది
సాయిమా అమ్మకానికి లేని అమ్మ వమ్ముకాదు ఆయన ప్రేమ
భక్తులయెడ భక్తి, బాలబాలికలయెడ ప్రేమే అందుక్కారణం.

క్రమ సంఖ్య: 56 ధారావాహిక సంఖ్య: 8426

*సాయిచరణాల నా రచనల కిరణాలను ప్రసరింపచేయ ప్రయత్నాలు
సాయి ప్రసన్నతతో పరవశంపొంది ప్రణవనాదంగా
సాయిరచనలు రసవత్తరంగా రమ్యంగా నా గమ్యం చేర సాగుతుంటాయి
సాయిసాహిత్యానికి సాక్షీభూతంగా సమన్వయం చేస్తుంటాయి.

క్రమ సంఖ్య: 57 ధారావాహిక సంఖ్య: 8427

గురుర్దేవోబ్రహ్మ, గురుర్దేవోవిష్ణు, గురుర్దేవోఈశ్వరః అన్నారు
మరో దేవో ఉన్నారు మరచారా! వారే గురుర్దేవో సాయిగా ఉన్నారంటున్నా!
గురువే కాదు తల్లి, తండ్రి, సత్యమైన సలహాలొసగేవారు సాయి
సాయికి మించిన దైవం, తల్లి తల్లక్రిందులుగా తపస్సు చేసినా అగుదురా!

క్రమ సంఖ్య: 58 ధారావాహిక సంఖ్య: 8428

*త్రినేత్రుడుకాడు సాయి, సాయి సహస్రనేత్రుడు
త్రికాలజ్ఞుడు సాయి కాని ఏక కాలజ్ఞుడుకాడు
త్రిశూలం లేనివాడు ఏ శూలము, ఏకశూలమైన లేనివాడు, శీలమున్నవాడు సాయి
త్రిమూర్తుల మూర్తుల సంగమ సామ్రాట్ భగవాన్ సత్యసాయి.

క్రమ సంఖ్య: 59 ధారావాహిక సంఖ్య: 8429

*భజరంగభళి కాడు భగవాన్ సాయిరాముడు
భజనలు భక్తులచే చేయించే చేవగల శూరుడు సాయిరాముడు
భజరే మానస బాపురే బాబా కాడు, బాబా సాయి సర్వేశ్వరరాముడు
భజనలు, సృజనలు, ప్రేమలు, మమతలు, మహిమలు చేసేవాడు సాయిరాముడు.





క్రమ సంఖ్య: 60 ధారావాహిక సంఖ్య: 8430

*సూర్యభగవానుని తేజము అది సాయిభగవానునికి బీజము
సూర్యవంశజుడనైన నాదిన్నీ అసూర్యంపశ్య కాదు
సూర్యమండలంనుండి భూమండలానికి మలచిన వలచిన వలసివచ్చిన తేజమిది
సూర్య బింబములోని కాంతి తేజము తేజరిల్లి తరలివచ్చిన సాయి రూపమున తరింపచేస్తోంది.

క్రమ సంఖ్య: 61 ధారావాహిక సంఖ్య: 8431

నేడు భాగ్యనగరమున వెలసిన క్రీడాస్థలికి ప్రారంభ సంరంభం
అందు ప్రవేశద్వారపు ఉపరిభాగమున అమరిన
తన రవికిరణాలతో విరమణలేని వివరణలక్కరలేని
ఆ దృశ్యం నాలుగేండ్లనాడు పుట్టపర్తిలో పర్తినాధులు సమకట్టి సమకూర్చిన దృశ్య సాదృశ్యంగా ఉంది.

క్రమ సంఖ్య: 62 ధారావాహిక సంఖ్య: 8432

*నేను, సాయి, సాయిసాహిత్యం ఇది పవిత్ర త్రివేణిసంగమం
అది అద్భుత బుద్బుదంకాని అమరమైన హృద్యంగమం
అది సువాసనలు వెదజల్లే పారిజాత సుమసమం
అది ఎత్తైన హిమశిఖర సాహిత్య సాదృశ్య హిమం.

క్రమ సంఖ్య: 63 ధారావాహిక సంఖ్య: 8433

కూడికలుకూడా రావు, తోడురావు యముడు తోడ్కోని పోవువేళ
తీసివేతలు నిను తీసిపారేస్తాయి, విసిరేస్తాయి విశ్వంలోనికి విశ్వనాధుని విశ్వాసంలోనికి
గుణకారాలు ఆత్మ ఆకారానికి, పరమాత్మ ప్రాకారానికి పనికిరావు
హెచ్చవేతలు హెచ్చరిస్తాయి కాని ఉచ్చరించవు ఉపరినాధుడైన సాయిని
భాగహారాలతో భాగస్వామివి కాలేవు బాబాతో, బాబా భక్తులతో, భజనలతో
ఆఖరిగా ఆధ్యాత్మిక శిఖర సమానమైన మరియు ఆలయ ధ్వజస్తంభంకన్నా ఎత్తైన ఎన్నోవిధాల ఎన్నదగిన సాయికి సమర్పిస్తున్నా సాష్టాంగం.

క్రమ సంఖ్య: 64 ధారావాహిక సంఖ్య: 8434

*క్రౌర్యం కార్యరూపందాలిస్తే జీవితమనే దీపం కొడిగట్టి గాలిలో కలిసిపోతుంది
క్రౌర్యంను క్రూరజంతువులబారి పడదోస్తే క్రూరంగా బలైపోతుంది
క్రౌర్యం క్రౌర్యంగా గాక కౌమారంలోనే త్రుంచి త్రెంచివేస్తే బూడిదైపోతుంది
క్రౌర్యంను కరాళనృత్యం చేయిస్తే మరాళమై సాయిని శరణువేడుట వినా గత్యంతర ముండదు.

క్రమ సంఖ్య: 65 ధారావాహిక సంఖ్య: 8435

సాయికి విలువైన, నిలువైన, నెలవైన రక్తచందన గ్రంధంకన్నా ఆ గ్రంధరిక్తంగానే ఎంచుతారు
సాయి నా సాహిత్యయుక్త వందన గ్రంధమే పరిమళం ఎక్కువని భావిస్తారు
సాయినిగూర్చిన నా పాటలు అన్ని పాతవాలకన్నా అధికమని ఆనందిస్తారు బాబా
సాయి నా గేయాల్లోని భావపరంపర పరంపరగా, పరవశంగా అనుకొంటాను.

క్రమ సంఖ్య: 66 ధారావాహిక సంఖ్య: 8436

*అమ్మకు అమ్ము అమృతంలా మృతంకాని ప్రేమ
అమ్మలాటి సాయిమాకు అమ్మ, సొమ్ము, దమ్ము రమ్ము రయమున అది ప్రేమ
అమ్మలాటిది కాదా! సాయిమా! మా మా సాయిమా! మాటతప్పని మామా సాయిమా
అమ్మకానికి లేనిది సాయిమా ప్రేమ ప్రేమప్రేరణే సాయిమాకు ప్రతీక.

క్రమ సంఖ్య: 67 ధారావాహిక సంఖ్య: 8437

*అందనివాడు కాడు అందరివాడు సాయి
అందరిని అందల మెక్కించగలవాడు సాయి
అందమైన ఆలోచనలతో ఆధ్యాత్మికాన్ని అలరిస్తున్నవాడు సాయి
అందల మెక్కుటేకాదు ఎవరికైనా కావలసినది అవసరమున్న వారికి
సాయమందించువేళ అసలు అందమంటారు సాయి.





క్రమ సంఖ్య: 68 ధారావాహిక సంఖ్య: 8438

*కలానికి కులమక్కరలేదు, హలానికికూడ కలమక్కరలేదు
జలానికి కులమక్కరలేదు, పొలానికి కులమక్కరలేదు
కులానికి కులం కావాలా! కుల కలకలం కలకాలమిలా సాగాలా!
కులాలు, మతాలు అక్కరలేని మమతలు, మహిమలతో మహినేలు సాయి ధన్యులు.

క్రమ సంఖ్య: 69 ధారావాహిక సంఖ్య: 8439

పుట్టింది పుట్టల గుట్టల పుత్తడి పుట్టపర్తిలో
చేపట్టింది గుట్టుగల ఏ రట్టులులేని ఆధ్యాత్మిక అలజడులు ఆర్ప
అరమోడ్పు కనులతో కాక ఆరని కనులుతో, మూతలుపడని కనులతో
కలవరపాటుపడుతూ అర్ధ సాపాటుతోనే పాటుపడే పర్తినాధుల జీవితం అర్థవంతం.

క్రమ సంఖ్య: 70 ధారావాహిక సంఖ్య: 8440

నాకు దక్కిన దిక్కులు అష్టదిక్కులు ఏ చిక్కులు లేకుండా
నాకు అష్టలక్ష్ములు ఇష్టలక్ష్మిలే కావవి కష్ట లక్ష్మిలు
అష్టభార్యల కృష్ణుడు అష్టమ సంతానం వారి జననీజనకులకు
నేనున్నూ అష్టమ సంతానమే మా తల్లిదండ్రులకు
సాయి సుధామాధురిని అష్టాదశభాగాలుగా అష్టకష్టాలు లెక్కించక లిఖించబూనటం నాకు ప్రతిష్ఠం
అష్టాదశ పురాణాలు అష్టాదశ ప్రకరణాల భారతాలన్నా నా కెంతో ఇష్టం.

క్రమ సంఖ్య: 71 ధారావాహిక సంఖ్య: 8441

*పర్తినాధుని పద పరిణామక్రమంలో పరుగులు తీస్తున్నవాణ్ణి
పర్తి పాదరసంలా నన్ను ఆకర్షిస్తోంది ఆ నాధుని దయ నాపై వర్షిస్తోంది
పర్తి పరివర్తనకి ప్రతీక, పవిత్రతకు ప్రథమస్థానం
పర్తి పుట్టలపర్తిఅని పుట్టపర్తికి ఉన్న పేరు ఇపుడది సాయి సాయముల పర్తి.

క్రమ సంఖ్య: 72 ధారావాహిక సంఖ్య: 8442

పందిరి మందిర మగునన్న అందరికి అది ఆమోదము కావలె కదా!
ఇందిరను ఇందీవరాక్ష అనతగునా! అది సుందరమన ఎవరి తరము?
నందిని మందిని చాందినిగా సునందునిగా ఆనందునిగా అనగలమా!
కందిరీగ తేనెటీగ కాగలదా! కుట్టుటలో రెండూ సమానమేకావచ్చు కాని
కందిచేనులోని కందిరీగ తేనెనీయగలదా! ముమ్మాటికీ ఇవ్వలేదు
అలాగే బాబా పేరున్నంతమాత్రాన సత్యసాయి బాబాలా ఇతర బాబాలు కాగలరా?

క్రమ సంఖ్య: 73 ధారావాహిక సంఖ్య: 8443

నా సాహిత్య కన్యకు వివాహమై ఆరేడులై ఆరడులన్నీ అధిగమించింది
నేటికి ఆ కన్య గర్భవతియై కనబోతోంది వచ్చే వసంత కాలానికి బిడ్డను
ఇక సీమంతం చేసి పుట్టబోయే బిడ్డకు నామకరణం సాయి చేతులమీదగా సాగుతుంది
ఆపై ఎదుగుతుంది ఎందరి ఎదలలోనో అది మిగిలిపోతుంది మిక్కిలిగా ముఖ్యంగా
సాయి భక్తుల్లో.

క్రమ సంఖ్య: 74 ధారావాహిక సంఖ్య: 8444

*కిరణాలు కోటి, అరణాలు అరకోటి, పరగణాలు పావుకోటి
చరణాలు శతకోటి, తోరణాలు తోటివారికి భరణాలుగా
వరములు ప్రకరణ ప్రకరణాల ప్రక్రియగా సాయిసాహిత్యానికి త్రికరణాలుగా
మరణములేని శ్రీ సాయిసుధా మాధురికి వ్యాకరణాలుగా గాక ఆ వ్యాకులంలేక
అంతఃకరణమే అంతిమంగా సాయికి అందిస్తున్నా.

క్రమ సంఖ్య: 75 ధారావాహిక సంఖ్య: 8445

జనం, భోజనం, భూజనం, రంజనం, నిరంజనం
అంజనం, సృజనం, భజనం, ప్రభంజనం
శివరంజనంగా, ఏ గోరోజనంలేక, నీరాజనం పడుతూ సాగే
ఈ సాయిసాహిత్యాన్ని ఎన్నో యేండ్లనుండి సాగుచేస్తున్న
విధం అది కొద్దిరోజుల్లో ఫలితం ఈయబోతుంది.





క్రమ సంఖ్య: 76 ధారావాహిక సంఖ్య: 8446

*సాయిసాహిత్యానికి లేదు సాటి మరియు సాపత్యం
అది అందుకొంది సాయిసాహిత్య పౌరోహిత్యం
అది అయినది ఆణిముత్యం ఆ సాహిత్యం
ఇది ఆ పద పదార్థం యథార్థం ఇది నిత్యసత్యం.

క్రమ సంఖ్య: 77 ధారావాహిక సంఖ్య: 8447

*దైవత్వానికి దైన్యత్వం ఉండదు దివ్యత్వమే కాని
దైవమైన సాయికి దేహి లేదు ఆయన ద్రోహికాడు ఆయన బాహ్యావిషయ విమోహి
దైనందిన ఆయన క్రియలన్నీ ఆధ్యాత్మిక ఆరూఢత్వమే
దైత్య తత్వంకు ఆమడదూరం దైవతత్వంకు అంటియున్నవాడు సాయి.

క్రమ సంఖ్య: 78 ధారావాహిక సంఖ్య: 8448

*ఓరి! ఓరి! అని పిలిచే నారి, నారి నారి నడుమ మురారిలా
చేరి చేరి చెరిసగం మరి మరి సరి సరి యని యనవా
కోరి కోరి కొరివిగా మారి మారి ప్రమాన్పడినా
తీరి తీరి పోరి పోరి పారిపోవటానికి కలదు పర్తిప్రదేశం
కరి కరి, సిరిసిరి మువ్వగా మువ్వన్నెల పతాకం రెపరెపలాడుతుండగా
మీరి మీరి మిరియపు ఘాటుగా గాక మరి మరియమ్మ ప్రేమగా
సాయి ప్రేమను పంచుతున్నారు.

క్రమ సంఖ్య: 79 ధారావాహిక సంఖ్య: 8449

మంత్రము, యంత్రము, స్వతంత్రము, చిత్రము, పరతంత్రము
ఛత్రము, గోత్రము, ఆత్రము, పత్రము, మిత్రము, మాత్రము
కుతంత్రము, గాత్రము, స్తోత్రము, పాత్రము, నేత్రము, క్షేత్రము
"త్రము" చివరి అక్షరాలుగా ఎన్ని పదములున్నాయో నాకు తెలియదు కాని
నా మది శోభనపుగది కాదు అది శోభాయమాన శుభప్రద పద పల్లవుల గది, గాది
అది సాయిసాహిత్యానికి సేవలందిస్తున్న సేవక నిధి పెన్నిధి నా మది.

క్రమ సంఖ్య: 80 ధారావాహిక సంఖ్య: 8450

ఆంధ్రగడ్డపై పుట్టిన గుడ్డును పసిగుడ్డును, ఆ గుడ్డు పిల్లగామారి ఆపై పిల్లకాలువయై
పెద్దకాలువయై తదుపరి వాగు, నదియై ఆ నది చెలియలి కట్టదాటి
సంద్రములో సాయిసంద్రములో విలీనమై వేలాది అక్షయ అక్షర బిందువులుగా మారి
శ్రీ సాయిసుధా మాధురి అనబడే జలనిధియై, పద పెన్నిధియై, సాయి సన్నిధియై
పర్తినాధునికి పావన ప్రాదేశిక పారమార్థిక ప్రదేశానికి ప్రతినిధిగా నేను
నిజభక్తునిగా ఉండగోరుతున్నా!

క్రమ సంఖ్య: 81 ధారావాహిక సంఖ్య: 8451

*పదిలం పర్తినాధుల పదాలు పదిలం ఆ పాటల పాఠవం పదిలం
పరి పరి విధాల అవి పదిలం పదిలం
పదులు, వందలు, వేలు, పదివేలు దాటబోతున్నాయి
పసిడి పదాలకున్న పరువం పదిలం పదిలం పదిలం.

క్రమ సంఖ్య: 82 ధారావాహిక సంఖ్య: 8452

*నయనం నాకు సాయి, నయనం, పయనం, శయనం ఆ వైనం అన్నీ సాయి
నవరసాలు నాకు సాయి, నవ్యరసాలు, ఫలరసాలు, బాలరసాల సాల పల్లవి సాయి
నయాగరా జలపాతం నాకు సాయి, ప్రేమ ప్రవాహం సుజలాం, సుఫలాం సాయి
నగధీరులు నాకు సాయి, మగధీరులు మాధవధీరులు నాకు సాయి.

క్రమ సంఖ్య: 83 ధారావాహిక సంఖ్య: 8453

*సాయి భగవానుడు భక్షించేవాడు, శిక్షించేవాడు కాడు
సాయి భగవానుడు రక్షించేవాడు, ముముక్షాన్ని ముంగిట మోహరింపచేసేవాడు
సాయి భగవానుని భజన, సృజనల సామర్థ్యం సర్వజనీనం
సాయి భగవానుని మహిమలు, మమతలు, మనుజుల దివ్య మనోభావాలకు ప్రతీకలు.

క్రమ సంఖ్య: 84 ధారావాహిక సంఖ్య: 8454

*సాయిమా కులస్త్రీ పద్మినీ  స్త్రీలకన్న పవిత్రపడతి పద స్త్రీ
సాయిమా సర్వ స్త్రీలకన్నా గర్వకారణ సర్వశ్రేయోదాయక స్త్రీ
సాయిమా మాలలో మాలలోని దారము ఆ ఆధారభూత స్త్రీ
సాయిమా మానవ 'మా'లకన్న, మామూలు 'మా'లకన్న మాన్య ధన్య స్త్రీ.







క్రమ సంఖ్య: 85 ధారావాహిక సంఖ్య: 8455

బాబాలు స్వాములు ఇలా ఎందరో భారత దేశాన ఉద్భవించారు
అందున నకిలీలు, పోకిరీలు, దుష్టబుద్ధి కలవారు లేకపోలేదు
మంది ఎన్నుకోవలసినది ఎన్నతగిన బాబాలను, స్వాములను మాత్రమే
చిరు మహిమలు, విద్యలు, పాండిత్యం కలదని కదలితే
ఒలిచిన కదలీఫలంగా భుజించటానికి తేలికగా అగుపిస్తుంది కాని
మణి గొప్పదే కాని ఫణి శిరముననున్న మణిని ఆశించి వెడితే అది కాటేస్తుంది కదా!

క్రమ సంఖ్య: 86 ధారావాహిక సంఖ్య: 8456

*సాయిది సామ్యవాదం, సౌజన్యవాదం, సచ్ఛీలవాదం
సాయిది సచ్చరితం ఆ చరితం దురితంకాదు భవ్యభారత వాణీభరితం
సాయి సాగించే సాయములన్నీ సాయములకు సాధనాలుకాదు శోధనాలుకాదు
సాయి హృది మది మమతల, ప్రేమల, ప్రేమప్రేరణల భాండం అని వేయకు ఆయనపై
ఏ అభాండం.

క్రమ సంఖ్య: 87 ధారావాహిక సంఖ్య: 8457

*సాయి చాణుక్యుడుకాడు మమతల మాణిక్యుడు
సాయి శౌర్యడు కాని కాదు చాకచక్యుడు
సాయి నవరసాల్లో నాణ్యుడు వనరుల పంపకంలో పెంపకంలో వదాన్యుడు
సాయి సాయములు చేసేటి గుణముల గుణాడ్యుడు
సాయి అందున బలాడ్యుడు అభాగ్యులకు భాగ్యుడు
సాయి అందరికి ఆరాధ్యుడు అట్టివారికి ఆర్యుడు ఆధ్యాత్మిక సేవ్యుడు.

క్రమ సంఖ్య: 88 ధారావాహిక సంఖ్య: 8458

సాయికి లేనిది తత్తరపాటు బలవత్తరపాటు
ఉన్నది మహత్తరమైన మహత్తులు పరమశక్తి
హృదయానికి హత్తుకుపోయే మహిమలు, మమతలు, ప్రేమలు కలవు
భక్తుల భజన ఆలాపనలు సల్లాపములుగా గాక ఉల్లపు ఉల్లేఖనగా ఉంటాయి.

క్రమ సంఖ్య: 89 ధారావాహిక సంఖ్య: 8459

సాయి బాబాను "సాయిమా" అనిన్నూ పిలవటం ఖద్దు
కారాదది రద్దు ఆ సుదతికది సుద్దు ముద్దు
బాబా భామిని అనునది భావంలో, భాషలోనేకాని కాదు లేదు శారీరకంగా
కాని మమతలు, ప్రేమల్లో మాత్రం అమ్మ అదే ఆయన అమ్మ, అమ్మరు
వారుదాన్ని భక్తులకెన్నడు అదే వారి స్వాభావికం.

క్రమ సంఖ్య: 90 ధారావాహిక సంఖ్య: 8460

అవసరమైనవేళ అది ఏదేనికానిమ్ము రానిమ్ము సాయికి సహకరించుటకు
నాకై నేను సంహరింపబడడానికైనా సందేహించను ఇందున ఎందున ఎక్కడ ఎన్నడు
ఏ విధ సంశయంలేదు నా కదంతా అంకుశ సమాన అంశం కాని కాదు ఇది నిరంతర నిరంకుశం
నాకు అది అంతట అత్యంత, అభిమాన, అపురూప, ఆధ్యాత్మిక ప్రబోధం నాకదే సుబోధకం.

క్రమ సంఖ్య: 91 ధారావాహిక సంఖ్య: 8461

*వృత్తి పరంగా నేను గుత్తవ్యాపారం అపారంగా పారావారంగా చేస్తున్నవాణ్ణి
ప్రవృత్తి పర్తినాధుని పదాలు, పాటలు గుత్తకు తీసుకొన్నవాణ్ణి సాయివాణ్ణి
నివృత్తి లేదు ఇది నీచవృత్తి కాదు ఈ జన్మకిది ఇంతే అందున ఎంతో ఎదిగిన వాణ్ణి
. వృత్తిగా ప్రపత్తిగా ప్రతిపత్తిగా పావన వృత్తిగా ఇది స్వీకరించినవాణ్ణి అందుకు సాయిని సహకరించమంటున్నవాణ్ణి.

క్రమ సంఖ్య: 92 ధారావాహిక సంఖ్య: 8462

*స్వాగతం గతంలోను ఇప్పుడు ఎప్పుడు సాయికి స్వాగతం
స్వాగతించటమే సాయిని అదే నా పుట్టుకకు సార్థకం లేకున్న అది నిరర్థకం
స్వాగతించువేళ సాయిని నా మనసు, మేను ఔతాయి బలవర్థకం
స్వాగతవచనాలు స్వగతంగా చెప్పగల నేర్పు, కూర్పు, ఓర్పు ఆలాటి మార్పు నాలో ఉద్భవం ఔతున్నాయి.







క్రమ సంఖ్య: 93 ధారావాహిక సంఖ్య: 8463

*సాయికి భక్తులు భక్తితో సమర్పించే కానుకల్లో ప్రధానమైనది, సాయి వాంఛించేది హృదయ పుష్పం
సాయికి భక్తులు భాష్యంగా అర్పించేది ఆ కమలనాధునికి కనుల భాష్పం
సాయికి భక్తులు కొలువుండాలని కోరుకొనేది సాయి శిరమున కాంచనపుష్పం
సాయికి భక్తులు జీవించాలని కలకాలం ఆశించేది పుష్కలంగా పుష్కర పుష్కరాల కాలం నే అభిలషించేది కారాదది నిష్ఫలం.

క్రమ సంఖ్య: 94 ధారావాహిక సంఖ్య: 8464

*నా దారి రమ్య రసరమ్య గమ్య రహదారిఅది సాయిదారి సాయిసుధామాధురి దారి
నా ఆ దారి విడిస్తే దారితప్పిన వాడినౌతాను, గాడితప్పిన వాడినౌతాను
నా దారి గోదారికాదు సాయిసాహిత్య గోదాము దారి
నా దారి గోవింద దారి, సాయిరామ దారి, సవ్యమైన దారి, సస్యశ్యామల దారి.

క్రమ సంఖ్య: 95 ధారావాహిక సంఖ్య: 8465

*వాస్తవాలు వాస్తవాధీన రేఖ దాటి అవాస్తవాల అంచులను చుంబిస్తున్న ఈ తరుణంలో
వాస్తవమే వాస్తవముగా వక్కాణించే సాయి ధన్యులు
వాస్తవం అవాస్తవంగా, అవాస్తవం వాస్తవంగా చిత్రీకరింపబడుతున్న ఈ రోజుల్లో
వాస్తవంకు వాస్తవమే ఉచ్చరించి సత్యధర్మాలను కాపాడే సాయి వదాన్యులు అన్యులు కారు ఎవరికి ఎక్కడా ఎన్నడూ!

క్రమ సంఖ్య: 96 ధారావాహిక సంఖ్య: 8466

*ఉత్తమ సత్తముడు సత్యకాలపువాడు అయిన సత్యసాయినిగూర్చి
ఉల్లములో ఉల్లేకించుటను ఉల్లంఘించలేను
ఉర్వినాధుడైన సాయి చేయు సర్వ సహకార సాయములను
ఉర్విఘ్నంగా గాక, ఉద్దేశపూర్వకంగా గాక ఉపకారాల ఆ ఉపరినాధుని ఎవరైనా నిర్లక్ష్యం చేయగలరా?

క్రమ సంఖ్య: 97 ధారావాహిక సంఖ్య: 8467

సూక్ష్మంలో మోక్షం ఉండదు సూక్ష్మం సూక్ష్మమే మోక్షం మోక్షమే
మోక్షం ఈయగవలెనన్న అధమపక్షం సాయి నీ పక్షం పక్షపాతం లేకుండా వహించాలి
కాకున్న కనీసం వచించాలి అది ఆయనకు నీ క్రియలు రుచించాలి
సూక్ష్మంలో మోక్షమున్నది మొగమాటానికి చెప్పే మెతకమాట లేక మెతుకుబాట.

క్రమ సంఖ్య :98 ధారావాహిక సంఖ్య: 8468

*కరములతో ఆడు బంతాట, కాళ్లతో ఆడు బంతాట, బంతిని తంతే ఓ ఆట బంతి
గెంతితే మరో ఆట
కుర్రకారు కర్ర ఏనుగులు, గుఱ్ఱం, బంటు, మంత్రి, రాజులతో చదరంగం ఆట
జీవితమే ఓ చదరంగం ఆట, అదో నాటకపు ఆట, జగన్నాటకం ఆట
కాని పర్తివెళ్లి పర్తినాధుని పలకరింపు, ఆ భగవానుని దర్శనం అది ఆటకాని ఆట
పారమార్థిక ఆట
అది ఆధ్యాత్మిక ఆట, అపురూప ఆట, అద్వితీయ ఆట, ఆటలకెల్ల రాజు ఆట,
సాయిరాజు ఆట, సాయముల ఆట.

క్రమ సంఖ్య: 99 ధారావాహిక సంఖ్య: 8469

*ధ్వంసం విధ్వంసం విరివిగా కొరివిగా కొనసాగుతున్న ఈ రోజుల్లో
ద్వంద్వనీతిగా విదురనీతి రీతి తప్పి పిప్పిగా మారుతున్న ఈ రోజుల్లో
ధ్వని దుర్నీతిగా ప్రతిధ్వనిగా ప్రతీధ్వని ధ్వనిస్తున్న ఈ రోజుల్లో
ద్వంద్వార్థాల అర్థాలే అర్థవంతంగా చలామణి అవుతున్నాయి ఒక్క సాయి మాటలో
వినా ఈ రోజుల్లో.

క్రమ సంఖ్య: 100 ధారావాహిక సంఖ్య: 8470

రాముడు లేని హనుమ ఆలయముండదు
హనుమలేని రామాలయముండదు
సాయిరాముని మది హృది ఆరామంలో ఈ సత్యనారాయణుడు
ఈ సత్యనారాయణుని హృదిలో, మది మందిరంలో సాయి లేకుండా ఎన్నడుండదు.





క్రమ సంఖ్య: 101 ధారావాహిక సంఖ్య: 8471

కొందరికి పదవికన్న పెదవి అధికం అని భావిస్తారు
మరి కొందరికి పెదవి కన్న పదవి ముఖ్యంగా ఎంచుతారు
కాని నాకు పదవి, పెదవి కన్న పర్తినాధుని పాదాలే పరమ పవిత్రంగా కొలుస్తాను
అంతెందుకు అన్నిటికన్న మిన్న మిన్ను ప్రభువైన సత్యసాయి ధ్యాస, దర్శనం ఉన్న
తక్కినవన్నీ నాకు సున్న, సున్న, సున్న.

క్రమ సంఖ్య: 102 ధారావాహిక సంఖ్య: 8472

ఈ ఉర్విలో ఇర్వురే అవనిలో జంబూద్వీపం భరతఖండం అందున
ఆంధ్రదేశంలో భగవానులున్నారు
ఒకరు సజీవంగా వారే సత్యసాయి బాబా, ఇంకొకరు శిలగాఉన్నా భక్తులతో
సహజీవనం చేస్తున్నారు
ఒకరు కానుకలు, మమతలు, మహిమలు, ప్రేమలు పంచుతుంటారు
రెండవ వారు ఇహపర శ్రేయోదాయక వరములిడే వరదుడు వేంకటేశుడు.

క్రమ సంఖ్య: 103 ధారావాహిక సంఖ్య: 8473

హిందుస్తాన్, పాకిస్తాన్, బంగ్లాస్తాన్, ఖలిస్తాన్
రేపు ఆంధ్రస్తాన్, తమిళస్తాన్, బీహార్స్తాన్‌లు ఎన్ని మరెన్ని రావన్న నమ్మకమేమిటి?
ఈలాటి ధోరణులు ప్రబలుతున్న ఈరోజుల్లో
ఒక్క పర్తినాధులు ప్రపంచం ఒకే పల్లె కావాలని
వచించటం ప్రవచించటం అది పర్తినాధులకే చెల్లు
కాదన్న చెల్లుబాటుకాదు ఔనన్న చెల్లిపోవటం ఖాయం.

క్రమ సంఖ్య: 104 ధారావాహిక సంఖ్య: 8474

*ప్రతీ ఘటనకు ప్రతిఘటన అక్కరలేదు
ప్రతీ సంఘటనను సంఘటితం చేస్తే ఏ ఘటనకు ప్రతిఘటన అక్కరలేదు
ప్రతీ ఘటన ఘటనకు ఘటంమ్రోత అవుసరం ఉండదు
ప్రతీ పవిత్ర ఘటనకు ఆధారం పర్తిప్రభులైన సత్యసాయి.

క్రమ సంఖ్య: 105 ధారావాహిక సంఖ్య: 8475

విధివంచితులు నిధివంచితులు ఉండవచ్చు
కాని సాయి వంచితులుండరు వారు సముంచితులు సంచయనాల సారధులేకాని
విధివంచిత, వీరులు, ధీరులు దగాకోరులుందురేమో కాని
సాయిభక్తులకు ఆ భయం లేకుండా సాయి అభయం వారిని వెన్నంటియుండి
కాపాడుతూనే ఉంటుంది.

క్రమ సంఖ్య: 106 ధారావాహిక సంఖ్య: 8476

సాయిసాహిత్య శిల్పానికి కల్పకాన్ని నేను
అది అల్పంగా గాక అనల్పంగా ఈ కల్పకం త్వరగా సాగేలాగున
సాయిసాహిత్యమైన " శ్రీ సాయిసుధా మాధురిని" సుమధురంగా
సాగించే సాహసం సహనంగా పద్దెనిమిది భాగాలుగా విభాగించి లిఖిస్తున్నా!

క్రమ సంఖ్య: 107 ధారావాహిక సంఖ్య: 8477

*మానవజన్మ క్రమంలో మా వంశక్రమం వనరైన వరసైన వశీకరణ వంశమని
మాననీయ మా పెద్దలు చెప్పంగ వినియుంటి, కనులార కనియుంటి
మా నయనాలు ఆ అవయవాలు అవి అవ్యాజానురాగంగా అనురాగంగా
మానవ వంశ యవ్వన కీర్తిచంద్రికలు సాయి చంద్రికల్లా గాకున్నా అందు శతభాగం
కనీసం సహస్ర భాగంగానైనా వర్ధిల్లాలని సాయిని కోరుకొంటున్నా!

క్రమ సంఖ్య: 108 ధారావాహిక సంఖ్య: 8478

*సాయి ముఖము నాకు సముఖము అది ఆధ్యాత్మిక ముఖము
సాయి ముఖము నాకు సిరుల ముఖము, శ్రీముఖము
సాయి ముఖము పవిత్ర ప్రముఖము, ప్రణవోచ్చరణ ముఖము
సాయి ముఖము ముఖవర్చస్సుల ముఖము, ఆశీర్వాదాలకు ఆచ్ఛాదనా ముఖము.

క్రమ సంఖ్య: 109 ధారావాహిక సంఖ్య: 8479

సాయి సత్యమైన నిత్యమైన తన ధ్యేయాలు విలసిల్లాలని అవి విలపించరాదని
వలపించాలని, పిలిపించాలని గెలిపించాలని గేలి చేసేవారిని గోళితో కొట్టాలని తిట్టాలని
ఈ నా కోరికలన్నీ నీకు ముట్టచెప్పాలని అందుకు నీవు వలదని పట్టు పట్టరాదని
పట్టుపట్టి పర్తినాధుని పసిడి పలుకుల పరమార్థపు ఆ క్రియలు క్రియాత్మకం చేస్తానని
శపథం చేస్తున్నా.





క్రమ సంఖ్య: 110 ధారావాహిక సంఖ్య: 8480

శరత్కాలం చలికి నిలయం, సీత్కారం విచారానికి విలయం
సత్కారం ఆనందానికి ఆలంబనం, విలంబనం, స్వావలంబనం
మరి సాయికాలం శరత్కాలం, గ్రీష్మ ఋతువుల్లోలాగ
వేడి, చలికన్న, చెలికన్న ఎంతో ఆనందపు ఆత్మతృప్తి కలిగిస్తుంది.

క్రమ సంఖ్య: 111 ధారావాహిక సంఖ్య: 8481

*సాయి మనసు మందాకిని నది, మనిషి మందార సుమం
సాయి మహిమలు చల్లని హిమ సమ శ్వేత తలంపులు
సాయి సాయములు సాగరమంత విశాలం అంత వింత నిలయం
సాయి ప్రేమలు పేశల ఆశల సువిశాల ఆకాశం కావవి ఎవరికి అశనిపాతం
సాయికి అసలే కారాదు అవి ఆ శనిపాతం, ఆశలపాతం, భూతలభూతం
సాయిరాముని చరిత్ర ఓ సుందరాకాండ, కాదది కిష్కింధకాండ.

క్రమ సంఖ్య: 112 ధారావాహిక సంఖ్య: 8482

*కంటి తుడుపులు, కుంటిసాకులు సాయి చేయు క్రియల్లో ఉండవు
చంటివారికి సైతం చల్లని నీరు, చదువు, వైద్యం, ఇల్లు సాయములు అందచేసే సాయి
మింటినాధుడైన సాయికి సాపత్యం లేదనుట సత్యం కాదా? అది నిత్య నిజం కాదా?
పంటి పటిష్టం మనిషికి ఎంత అవసరమో పర్తి పటిష్టం మనకు అంతకుమించి అవసరం.

క్రమ సంఖ్య: 113 ధారావాహిక సంఖ్య: 8483

*నిండు చంద్రుడైన సాయి పది నిండుకున్నవని ఎన్నడు ఎక్కడ ఎందున తెలుపరు
నిండుకుండ తొణకదు కదా! ఆయన ఓటికుండకాడు ఓటులు కావాలనేవాడు కాడు
నిండు మనసు మెండు మనసు ఉన్నవాడు, తండ్రిలాటివాడు, తల్లిలాటివాడు
నిండుతనం నిండా ఉన్నవాడు, కాషాయపు జెండా ఎగురవేస్తున్నవాడు సత్యసాయి.

క్రమ సంఖ్య: 114 ధారావాహిక సంఖ్య: 8484

సాయి సాగించేది, చెప్పేది, చేసేది నీతి
మనం సాగించేదానికి నీతికన్న ఈతిబాధలు ఎక్కువ
సాయి సాగించే సాయముల అన్నిట రీతి, నీతి నిండిఉంటుంది
మనలో కొందరు చేసే కార్యాలు భీతిగొలుపుతున్నాయి.

**క్రమ సంఖ్య: 115 ధారావాహిక సంఖ్య: 8485**

నిప్పుకు చెదలంటలేనటులే సాయి చదువులకు చెదలంటలేవు
సాయి మహిమల ఆకారాలకు మమతల ప్రాకారాలకు చెదలంటలేవు
మామూలు ప్రాకారాలకు కాగితాల ఆకారాలకు అంటునేమో ఆ మామూలు చెదలు, సాయిని అంటలేవు
సాయి సాయములకు చెదలంటలేవు, సాయముల ఆలోచనలకు చెదలంటలేవు
నిప్పుతోపాటు ఉప్పుకు, పప్పుకు, ఒప్పుకు చెదలంటవు అంటున్నా
కాని తప్పుకు బాహ్యంగా గాకున్నా, తప్పుభావానికి చెదలంటును తప్పుకుపోలేవు
అప్పుడు ఎప్పుడు ఇది నిప్పులాటి నిజం కాదా! చెప్పు.

**క్రమ సంఖ్య: 116 ధారావాహిక సంఖ్య: 8486**

*వార్ధక్యం వారసత్వం కాదు సత్వరం అది అందరిని అలరించేది పలకరించేది అది దాని కర్తవ్యం
వార్ధక్యం వర్ధమానమునసైనా వచ్చేతీరుతుంది వార్ధక్యం విచ్చేది విన వచ్చేది వెన్వెంటనే వార్ధక్యం
వార్ధక్యపు వాసనలు నలుబదేడుల నుండి నలుగుతూ వెలుగుతూ వెంటాడుతున్నా
నరుడు దాన్ని గ్రహించక నిగ్రహించక ఆగ్రహించకున్నా
వార్ధక్యం వానరంలా వెక్కిరిస్తున్నా నక్కినక్కి చూస్తున్నా వెరువకు తానింకా ఎంతోకాలం జీవిస్తాననే భ్రమలో సంభ్రమంగా సంతోషపడిపోతూ
వార్ధక్యాన్నే వెక్కిరిస్తూ వెక్కివెక్కి ఏడ్వవలసినవాడు త్రుళ్ళిత్రుళ్ళి పడుతూ తూలిపోతాడో దినం తనకు తెలీకుండానే
వార్ధక్యం తరుముకొస్తోంది దానిని నిగ్రహించి సత్యసాయి గత పదిపదిహేను వత్సరాలనుండి పరంపరగా మంచిపనులు చేస్తూ వచ్చే వార్ధక్యానికి పలుకుతున్నారు స్వాగతం గతంలో ఎన్నడులేని విధంగా.



శ్రీసాయి సుధా మాధురి

**క్రమ సంఖ్య: 117 ధారావాహిక సంఖ్య: 8487**

*వాయువేగ మనోవేగాలకన్న కాలవేగం మిన్న కాలం కాలయమునిలా జీవితంలో నిను కాటేస్తుంది క్షణాల్లో
వాయువు లేకున్నక్షణాల్లో నీ జీవితం అంతం ఔతుంది, అదే వాయువు ప్రాణవాయువును పామై కాటేస్తుంది
వాయువు, నీరు, అగ్ని, భూమి, ఆకాశం ఈ పంచ భూతాల్లో వాయువే సూక్ష్మమైనది తక్షణావసరమైనది వాయువు క్షణాలకు మించిన మించిపోదువు నీవు
వాయువుకు వాయువే వాయనం, నయనం, పయనం, శయనం కాని ఒక్క సాయి సమక్షం వాయువుకు లేదు గవాక్షం ఉన్నది ముముక్షమే.

**క్రమ సంఖ్య: 118 ధారావాహిక సంఖ్య: 8488**

*నాకు నా అర్ధాంగి రంభ, ఊర్వశి, తిలోత్తమ మరియు ఉత్తమురాలు
నాకు సత్యసాయియే సత్యమైనవాడు, నిత్యమైనవాడు, నిత్య నైమిత్తికమువాడు
నాకు సాయిసాహిత్యమే సాహిత్యము, సాయియే భగవానుడు, ఈ యుగమేరుధీరుడు
నాకు సాయియే సాపత్యంలేని సన్నిహితత్వం, సంప్రదాయత్వం కలవాడు ఈ ఇలలో.

**క్రమ సంఖ్య: 119 ధారావాహిక సంఖ్య: 8489**

*కొండమీద కోతినైనా తేగలమని, స్వర్గానన్న నాతి రంభనైనా తెస్తామని కోతలు కోస్తారు కొందరు
కొంటెవారు మరికొందరు సాయిలా నేనున్నూ విబూది, వస్తువులు సృష్టిస్తానని చెప్పటమూ ఖద్దు
కొంగజపం చేస్తారు మరికొందరు బాబాలు, సాధువులు సాధువేషంతో
కొండకచో మరేవేవో ప్రగల్భాలు పలుకుతారు కాని సాయిలా మంచి, మమత, మహిమ, ప్రేమలు చూపగలవారెవ్వరున్నారు ఈ ఉర్విలో.

**క్రమ సంఖ్య: 120 ధారావాహిక సంఖ్య: 8490**

అక్షరాలు నా ఆత్మలోని కోరికయైన పర్తినాధుని పదాలుగా మారి
ఆ పదపారవశ్యం అవశ్యం నా అంతరాత్మ అందుకొని
అందలి ఆతిధ్యాన్ని అంతిమంగా ఆస్వాదించేవేళ
సాయి ఆప్యాయత అద్భుతంగా నాలో ప్రవేశించి సాయిపాటగా మారిపోతుంది.

క్రమ సంఖ్య: 121 ధారావాహిక సంఖ్య: 8491

పారిపోను పావన పారిజాత అక్షరాల అల్లిక చెల్లిక అని అనుకోను
ఎవరినోట ఎవరిమాట వినుకోను విన్నా ఆచరించను
పర్తినాథునిపై నా పాటల ప్రవాహం ఆగదు అది సాగుతూనే ఉంటుంది
ఇక చేయాల్సిందల్లా సాయి చేయూతతో చేతనైన విధంగా పదివేల పైచిలుకు
చిలకరించాల్సిందే.

క్రమ సంఖ్య: 122 ధారావాహిక సంఖ్య: 8492

సద్వంశంలో జనించినవాడు ధ్వంసం కోరుకోడు
విధ్వంసం విలోకించడు, అది అవలోకించడు ఆత్మతోనైనా
సద్వంశ సంజాతుడు సద్గుణాలతోనే సత్కాలక్షేపం చేస్తాడు
సదా సద్వివేకం సాయిలా సాగించి సర్వులకు లాభపడతారు.

క్రమ సంఖ్య: 123 ధారావాహిక సంఖ్య: 8493

నా జాతకములో పాతకమునకు చోటు లేదు
అది శ్వేత కపోతములా శాంతికే కట్టుబడియున్నది
సాయి సాంగత్యంతో అది మరింత వన్నె తిరిగి వెన్ను విరిగినా కాదనక వన్నెకెక్కింది
భగవాన్ సాయి సహచర్యంలో బహువిధ బ్రహ్మచర్య భావాలనే బాబా
అనుగ్రహించారు.

క్రమ సంఖ్య: 124 ధారావాహిక సంఖ్య: 8494

*సాయి ప్రాంగణంలో తారతమ్యాలకు తావులేదు
సాయి సమక్షంలో అన్నీ రసరమ్యాలే అట ఏ రసాభాస ఉండదు
సాయి పలుకులు పనులు రసగుల్లాలే కాని అవి గుల్లకాదు, డొల్లకాదు
సాయికి డోలాయమానం లేదు, ఆయనకు అభిమాన అభిజాత్యాలు మెండు.

క్రమ సంఖ్య: 125 ధారావాహిక సంఖ్య: 8495

*సాయి చేతికి ఎముకలేదు దానమిాయువేళ
సాయి నీతికి పరిధులులేవు, ఉండవు పరిమితులు పరిమళాలే కాని
సాయి రీతికి ఏ విధ పోటీలేదు కాదిది పొరపాటు
సాయి భూతి విబూతి ఆ విభుదునికి అదే శ్రేయస్కరం.





క్రమ సంఖ్య: 126 ధారావాహిక సంఖ్య: 8496

*సాయి ఒక ప్రపంచ వృక్షము, సాయివృక్షము నీడ, ఫలాలు ఇచ్చే పావన వృక్షము
సాయికి సాయముచేస్తే అనగా వృక్షముమొదలుకు నీరుపోస్తే
సాయిచెట్టుకున్న ఆకులకు, రెబ్బలకు ఆ నీటిధారలు చేరు రీతి, ఆ నీతి
సాయికి సేవచేస్తే ప్రపంచ ప్రజకంతకు చేసినట్టుకాదా?

క్రమ సంఖ్య: 127 ధారావాహిక సంఖ్య: 8497

మందార కుసుమం సాయి ముఖారవిందం మురిపించే అందం
ఆ అరవిరిసిన అరవిందం అదో గోవిందం, భజగోవిందం
మందార కుసుమ రేకులకు కుంకుమ అద్దినట్టుంటాయి సాయి పెదవులు
సాయి పావన పవిత్ర పాదముల వర్ణం వర్ణనాతీతం
సాయి గళము స్వాగతించే గీతికలకు ప్రతిరూపం
సాయి మోము మోక్షమునకు సూక్ష్మ రహదారి, రాజ రహదారి, రహస్య దారికాదు.

క్రమ సంఖ్య: 128 ధారావాహిక సంఖ్య: 8498

ఎవరైనా మాట నిలబెట్టుకోనివారి నోటిమాట నీటిమూట, ఒట్టి ఓటిమోతగా
అభివర్ణిస్తారు
కాని సాయి నోటిమాట వజ్రాలమూట, మాటతప్పని మాట
అది మాటువేయని ముముక్షుపుబాట కోరికల కోటకు కందకంకాదది కదలని కందుకం
కాని పలుకనే పలుకరు పలికిన ప్రతి పలుకు పలకమారిన ప్రతినబూనిన పలుకే.

క్రమ సంఖ్య: 129 ధారావాహిక సంఖ్య: 8499

అదిగో పులి అంటే ఇదిగో తోక అనేవారు ఎక్కువ ఉన్నవారున్న ఈ రోజుల్లో
సాయిపై కూడ అభాండాలువేసి డంబాలు పలికే హిడింబాసురులు ఉంటున్నారు
సాగిసాగి సాగిపోయే సాయి సాయములు చూచి ఓర్వలేని వీరులకు, శూరులకు,
శూర్పణఖలకు
లోటులేదు అయినా వారికి చేటు రాకూడదని తలుస్తారు సాయి.

క్రమ సంఖ్య: 130 ధారావాహిక సంఖ్య: 8500

కొందరికి మనసుంటుంది మహిమలుండవు
మరి కొందరికి మహిమలుంటాయి, మనసుండదు
కాని సత్యసాయికి మనసు, మహిమ రెండూ ఉన్నాయి
అందుకే సాయి అయ్యారు భగవాన్ సత్యసాయి.

క్రమ సంఖ్య: 131 ధారావాహిక సంఖ్య: 8501

శ్రీ సాయిసుధా మాధురి రచనయందు ఎవరి సుద్దులు నాకు వద్దు
అవి నా సుద్దులే వాటిని కానీయను ఎప్పటికీ రద్దు, అని రుద్దను ఎవరిపైన ఈభారం
బాబాయే ఆ భారంవహించి భక్తుల భావాలు, భారాలు బాబా బాబాయి పూర్తిగావిస్తారు
ఇది సత్యం నిత్యం ఆయన్ను అనునిత్యం ఆరాధించేవారిని.

క్రమ సంఖ్య: 132 ధారావాహిక సంఖ్య: 8502

సాయినిగూర్చి ఎన్నని వ్రాయను ఎన్న తగినవి ఎన్నో ఉండంగ ఎటుల ఒకటి రెండు వ్రాయను, చదవను
సాయి భగవానుడు లలాట లిఖితంలో పదివేలు లిఖించగవలయునవి లిఖించియుండగ
సాయినిగూర్చి నూరు, అరవేయి, ఇరువేయిలు, అయిదారువేలు వ్రాసి సంతోషపడనా? పదివేలు పూర్తిచేసి ముదము పొందనా?
సాయి సమక్షమే ముముక్షము సాయిసాహిత్యమే సర్వము, గర్వము, పర్వము, అనిర్వచనీయము అవి వచించనా! అయినా నాకు ఈ అరకొరలు వద్దు కావవి నాకు ముద్దు.

క్రమ సంఖ్య: 133 ధారావాహిక సంఖ్య: 8503

*ఆంధ్రులందరు ఆదియాంధ్రులు కాదు, అభ్యుదయ నిరోధకులు కారు అభ్యుదయానికి ప్రతీకలు
ఆంధ్రుల ఆరాధ్యదైవాలైన తిరుమల వేంకటేశునకు, నడయాడే దైవమైన సత్యసాయికి సమకాలీనులం మనం
ఆంధ్రభాషకు ప్రతినిధులం తెలుగు వాంఙ్మయానికి వారసులంగాన సాహిత్య, వీర రసాలకు విధేయులం
ఆంధ్రకు ధీటైన చక్కని పంటలు పండగల నేలలు కృష్ణా, గోదావరులలాటి నదీ నదాలుగల దేశం ప్రదేశం మన ఆంధ్రదేశం.





క్రమ సంఖ్య: 134 ధారావాహిక సంఖ్య: 8504

*మతి శ్రీమతి కన్న, బ్రతుకు మెతుకు కన్న నాకు సాయిసాహిత్య స్రుతి, స్మృతి, కృతి, భృతిల కన్న ఆ ఆ ఆలంబన విలంబనలో
మృతిని సైతం లెక్కించను ప్రతిపదము అదే నా పరమపదముగా పరమ పవిత్రముగా భావిస్తాను బాబా!
నాతిని, ఖ్యాతిని, రీతిని కూడ ఒదలుకోవటానికి సైతం వెనుకంజవేయనని సతతం ముందంజతోనే ముందడుగు వేస్తానని
స్థితినికూడ తలచక భీతిల్లక జ్ఞాపిక దీపికలను రేపికగానే ఎంచి సాయిసాహిత్యాన్నే సాగించగోరుతున్నా.

క్రమ సంఖ్య: 135 ధారావాహిక సంఖ్య: 8505

చలి, చెలి, నెచ్చెలి, వెచ్చని కౌగిలి
ఆలి, లోగిలి, వాకిలి, పూజాస్థలి, ఆకలి
కావేవి నాకు సతతం సాయిసాహితీ కుసుమం కుసుమిస్తున్న కుసుమంతో సమం
ఇది పారిజాత సుమం ఎండకు ఎండదు, వాడదు అపురూపం ఆ ఆదిత్యుని స్వరూపం
స్వావలంబనతో చుంబించిన దేవరహస్యం కాని పుష్పిస్తున్న దేవపుష్పం
ఈ సాయిసాహిత్య కుసుమానికి కలవు సుమధుర సువాసనల దశసహస్ర సప్తవర్ణముల కాంచన దళాలు.

క్రమ సంఖ్య: 136 ధారావాహిక సంఖ్య: 8506

సాయి కొలువైయున్న స్థలం పర్తిస్థలం ఒక్కటేకాదు నా వక్షస్థలం కూడ
పర్తిస్థలం నుండి సాయి కదలి మరే స్థలానికైనా వెళ్లగలరేమోకాని
నా వక్షస్థలం నుండి ఆయన కదలలేరు కదలనివ్వను
అది ఆయనకి కదలలేని ఏడుచువ్వల బందిఖానా ఏడాది పొడవునా
కదలనిది కాదీ కథ అని లేదే వ్యధ ఆయన కచట
ఆయనను నా హృదయం వలచిన కదలీఫలం పిలచిన, వలచిన స్థలం నా వక్షస్థలం.

**క్రమ సంఖ్య: 137 ధారావాహిక సంఖ్య: 8507**

మట్టితో కుమ్మరి కుండకు రూపం దిద్దుతాడు
కమ్మరి ఇనుముతో ఇనుమడింపచేస్తాడు ఎన్నోరూపాలను
శిల్పి రాతితో దేవతావిగ్రహాలను మలుస్తాడు అవి మనం కొలుస్తాము
పిచ్చుక పిచ్చి పిచ్చి దారాలతో పిచ్చుక గూడును అల్లుతుంది
సాలెపురుగు గూడు లాఘవంగా అల్లుతుంది అది పేలవమే కావచ్చు మనకు
వడ్రంగి కర్రతో ఎన్నోరకాల ఆకృతులకు ఆకారాలు సాకారంగా దిద్దుతాడు
కాని నేను అక్షరాలతో అక్షయంగా అనేకనేక పదములు వాక్యాలు కావ్యాలుగా
పర్తినాధునిగూర్చి పరవశంగా  చెక్కి స్రుక్కినా, సోలినా, డస్సినా వెనుదీయక
వెనువెంటనే చేస్తున్నా ఆ పనిని సొంతంగా ఆసాంతంగా అయనకే అర్పిస్తున్నా!

**క్రమ సంఖ్య: 138 ధారావాహిక సంఖ్య: 8508**

*దీక్ష, ధర్మదీక్ష, కర్మదీక్ష, మర్మదీక్ష, ధార్మికదీక్ష, కార్మికదీక్ష
రక్ష, శ్రీరామరక్ష, సాయిరామరక్ష, సర్వరక్షకుడు సాయి, సర్వేశ్వర రక్షకుడు సాయి
బిక్ష, బిక్షపతి వక్షమున నున్న నున్నని, సన్నని సాయిబిక్షపతి నాకు పతి
శిక్ష కాదు శిక్షణలకే శిక్షణ సాయిశిక్షణ దీక్ష, రక్ష, ద్రాక్ష, రుద్రాక్ష, బిక్ష మనకదే
సర్వంసహ సాపేక్ష, ఆపేక్ష.

**క్రమ సంఖ్య: 139 ధారావాహిక సంఖ్య: 8509**

*యజ్ఞోపవీతం అనగా సాయి ఆజ్ఞానుసారం సాహిత్యాన్ని సాగిస్తానని
యజ్ఞపురుషుడైన సత్యసాయికి మనసా! వాచా! కర్మణా!
యజ్ఞార్థంతో యథార్థంగా సాయిపద పదార్థం పంచగలనని
యజ్ఞయాగాదులు చేసే కన్న  సాయిసాహిత్య యజ్ఞం నే ప్రజ్ఞంగా చేయ
సాహసిస్తున్నా సాయీశా!

**క్రమ సంఖ్య : 140 ధారావాహిక సంఖ్య : 8510**

*ప్రతి ప్రతికి ప్రతినిధిని నేను, పర్తికి సాయి ప్రతినిధి
ప్రతి పదాలకు కాను సాయిపదాలకుమాత్రం నేను ప్రతినిధిని అప్రతిహతంగా సాగే
ప్రతి పర్తినాధుని పదానికి ఆయనే నాధుడు, నేను అనాధుడనేకాని, అయినా సాయి
ప్రతిపర్యాయము తనపై లిఖించే సర్వసాహిత్యాన్ని ఆమోదించి ఆదరిస్తున్నారు  నను.





**క్రమ సంఖ్య: 141 ధారావాహిక సంఖ్య: 8511**

*జాతికి జ్యోతి, నీతి, ఖ్యాతి, రీతి ఒసగిన ఆ సాయిజ్యోతిని ఏమని అభినందించవలె?
జాతిజాతి అందుకు అనుగుణంగా స్పందించకున్న
జాతికి నీతి చేజారిపోతుంది, రీతి కడతేరిపోతుంది
జాతి అపుడు సాయి వెలిగించిన జ్యోతి ఆరిపోయి చీకటిలో చిక్కుకు పోతుంది.

**క్రమ సంఖ్య: 142 ధారావాహిక సంఖ్య: 8512**

నా సాయిసాహిత్యానికి, శృతి, కృతి, ఆకృతి, ప్రతి ప్రతికి ప్రకృతి సాయియే
ఈ సాయిసాహిత్యంలో శృతి, ఉపశృతుల్లో అపశృతి ఏమైనాదొర్లితే ఆ తప్పునాది
సర్వ శృతుల సాధికారం సాయిది, అపశృతుల అధికారం నాది
సర్వేశ్వరుడైన సాయి ఒసగిన స్ఫూర్తి ఆర్తిలతో ప్రతి కార్తిలోను కావిస్తున్నా ఈ కావ్యం.

**క్రమ సంఖ్య: 143 ధారావాహిక సంఖ్య: 8513**

ఈ సాయిసాహిత్య సుధా మాధురిలోని అక్షరాలు అక్షయంగా
ఎన్నడు చెరగని, విరగని, కరగని, కవితాక్షరాలు, కావ్యాక్షరాలు కావాలని
అవి శిలాక్షరాలుగానే గాక శిలా శిల్పాక్షరాలుగాను అందం సంతరించుకోవాలని
ఆకాంక్షిస్తూ,  అభిలషిస్తూ, అభిమానిస్తూ, ఆప్యాయతలు అందిస్తూ, సాయి
వరమీయాలని కరములు జోడించి వేడుకొంటున్నా.

**క్రమ సంఖ్య: 144 ధారావాహిక సంఖ్య: 8514**

మూడుముక్కలాటాడే వాని ఇల్లు ముక్కలవుతుంది ముక్కోటి దేవతలు
అడ్డుపడ్డా ఆగదు
మందు త్రాగేవాడు మండువా దాటి రాలేడు మండుటెండలా మాడిపోతాడు
సిగరెట్టు కాల్చేవాని కాలేయం కాలిపోతుంది, కూలిపోతుంది
మాంసాహారం తింటే మీ పొట్ట కబరస్తాన్ అవుతుంది కబడ్దార్
ఇవన్నీ ఒక ఎత్తు వీటికన్నా అబద్దాలు చెప్పే నాయకులు మరీ నికృష్టం
అందుకే చెప్పేది, చేసేది ఒకటిగా చేస్తున్న సత్యసాయిని సత్యంగా అభిమానిస్తూ
అభినందిస్తున్నా!

క్రమ సంఖ్య: 145 ధారావాహిక సంఖ్య: 8515

*సాయి కాదు గుండ్రాయి, గుడిలో రాయి, బడిలో బండరాయి
సాయి గుడిసెలవారికి కాదు పరాయి, కిరాయి
సాయి చీటికి మాటికి కాదు చీకటినిచ్చే ఆలాటి రేయి
సాయి వెలుగుకు ఆలవాలమైన చెకుముకి రాయి
సాయి శాంతి సందేశంకు సంకేతమైన పావురాయి
సాయి ఆలోచనలు ఆదర్శాలు నేటి కాలానికి అనుగుణంగా మారాయి.

క్రమ సంఖ్య: 146 ధారావాహిక సంఖ్య: 8516

*అధికంగా సంపద కూడబెట్టిన వానికి ఆపద, అప్రద రెండూ ఉంటాయి
అధికంగా సాహిత్యసంగీతాలను అలవరచుకొన్నవారికి ఉండవు ఏ ఆపదలు అప్రదలు
అధికంగా సాయిపై భక్తి పెంచుకొన్నవారికి అన్నీ అభీష్టాలు అదృష్టాలే వారు కలుగజేస్తారు
అధికంగా ప్రజాసేవ, దేశసేవ, పేదలసేవ సాయిలా చేస్తే సాయి సాయబడ్డం ఖాయం.

క్రమ సంఖ్య: 147 ధారావాహిక సంఖ్య: 8517

*వరుసక్రమంలో వనరులు సమకూర్చుటలో అవిక్ర పరాక్రమంగా విక్రమించే చక్రిసాయి
వనరైన వనరులు ప్రజలకు కల్పించుటలో ప్రవీణులు సాయి
వనరుహలోచనునిలా ఆలోచనలు సాగిస్తారు సాయి
వక్రతలేని సక్రమ విధానాలే విధిగా విధి నెదిరించియైనా సాగిస్తారు సాయి.

క్రమ సంఖ్య: 148 ధారావాహిక సంఖ్య: 8518

సీతారాముని బలం బాణాలు కోదండ కోణాలు
సాయిరాముని బలం భాషా మత రహిత బాణాలు అట్టి దృక్కోణాలు
సీతారాముని బలం పితృవాక్య పరిపాలన, ఏకపత్నీ వ్రతము
సాయిరాముని బలం మాతృవాక్య పాలన, మానవతకు మాతృకగా మనడము.





క్రమ సంఖ్య: 149 ధారావాహిక సంఖ్య: 8519

*సాయి సుగుణాల సుందరుడు అందరికి అందుబాటుననున్న అందాల సాయిరాముడు
సాయి సుగుణాల సూర్యుడు, ఆంధ్రుల ఆర్యుడు, ఆరాధ్యుడు
సాయి సుగుణాల చల్లని చంద్రుడు సాయములు చేయుటలో సాటిలేనివాడు
సాయి సుగుణాలు అవి ఆకసాన ఉన్న నక్షత్రకోటికి సంఖ్యలో సఖ్యములో ధీటైనవాడు

క్రమ సంఖ్య: 150 ధారావాహిక సంఖ్య: 8520

స్వస్తిశ్రీ చాంద్రమాన పుష్యమీ లగ్నం, కన్య మీనరాశుల మధ్య
మిధ్యకాని సయోధ్యగల సందర్భం సందర్శకుల సందోహంలో
అన్యధా చరణం నాస్తి స్థితిలో సాయిని వేడుకొన్నవేళ
సాయి సహనం చూపి ఆ సహనంతో ఆపై అందరిని రక్షించేవాడే సత్యసాయి.

క్రమ సంఖ్య: 151 ధారావాహిక సంఖ్య: 8521

*సాయీ! నిను చూడక నేనుండలేను అని అనలేను కాని
సాయీ! నిను తలచక నేనుండలేను దినం అని అనగలను
సాయీ! నిత్యం నిను చూస్తూ తలుస్తూ ఉండడమన్న నాకు మరింత ఇష్టం
సాయీ! కాని ఇది ఇప్పట్లో సాధ్యపడకున్న మరిన్ని నెలల్లో సాధ్యపడేలా సాయపడవయ్యా సాయీశా!

క్రమ సంఖ్య: 152 ధారావాహిక సంఖ్య: 8522

మనిషికి కళ్లు, కాళ్లు రెండు రెండే కానీ
పిల్లికి, పులికి, ఎలుకకు, ఏనుగుకు కళ్లు రెండైనా కాళ్లు నాలుగు
పక్షులకు కళ్లు రెండు, కాళ్లు రెండు కాని, అధికంగా రెక్కలు ఉన్నాయ్
పాముకు పడగ, వానరాలకు వాలములు, నరులకు కరవాలములున్నాయ్
శునకమునకు నాలుగు కాళ్లతో పాటు విశ్వాసము ఉంది
శుకపికములకు, కోకిలలకు శ్రావ్యకంఠమున్నది
కాని వాటికి వేటికి మనుజునిలా తెలివిలేదు తలబిరుసు లేదు
అన్నిటికన్న మించి మంచితనం, సాయములు, మహిమలు, ప్రేమలు ఉన్నవాడు ఒక్క సత్యసాయియే.

క్రమ సంఖ్య: 153 ధారావాహిక సంఖ్య: 8523

*విమానయానమైనా, వీధియానమైనా సమంగా భావిస్తాను
వివేకం మమేకంగా నీతో ఐక్యం కావాలన్నది
విదేశమైనా, స్వదేశమైనా కాలయాపన చేయకూడని కాలజ్ఞానం ఇది
విహారం, ఆహారం, పూలహారం వీటన్నిటికన్న సాయి సహాయ సహకారంకు
సాయపడటమే నాకు మిన్న
విషాహారం భుజిస్తే విమోచనమే ఈ జన్మకు కాని సాయిని నమ్మిన వారిని
విషాహారం ఏమీ చేయలేదు
విహంగ వీక్షణం తక్షణం సారిస్తే సాయి వియత్తల రూపం గోచరిస్తుంది.

క్రమ సంఖ్య: 154 ధారావాహిక సంఖ్య: 8524

*భగవాన్ సత్యసాయిది అపురూప రూపం ఆధ్యాత్మిక స్వరూపం
భగవాన్ సాయిది భవ్యదివ్య నవ్యరూపం నవనవోన్మేష స్వరూపం
భగవాన్ సత్యసాయిది సాపత్యంలేని రూపం సంగ్రహభాష్య బాహ్యంకాని స్వరూపం
భగవాన్ సత్యసాయిది సాయములకు సాయపడే రూపం సాహిత్య గీత సంగీతాల
స్వరూపం.

క్రమ సంఖ్య: 155 ధారావాహిక సంఖ్య: 8525

*సాయి మనిషి, మనసు నవనీతం
సాయి మహిమ, మమత పునీతం
సాయి మధురమైన గొంతు పారిజాతం
సాయి మనుగడ అది అదిరిపడే అభిజాతం
సాయి మమేకం ఏకంగా లోకంకే సుజాతం
సాయి మహిమాన్వితత్వం అందరికి పూజితం
సాయి మహినేలే మహనీయత్వం రాగరంజితం
సాయి మనందరికి చేసే సాయములే మనకు విరాజితం
సాయి మనుజుల వదలి కదలి కారు పరాజితం
సాయి మధురమైన ఊహలు కావవి ఊహాజనితం
సాయి మహాప్రవాహ ప్రస్థానం మరోజన్మకు ఆశ్రిత ఆర్జితం
సాయి మదనం ఔతుంది బడుగులకు, బధిరులకు సత్యమైన ఆధ్యాత్మిక సంకేతం.





క్రమ సంఖ్య: 156 ధారావాహిక సంఖ్య: 8526

హస్తినలో హస్తం, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, కర్ణాటక, మహారాష్ట్ర ఆదిగా గల
ఓ పుష్కరసంఖ్య పైబడ్డ రాష్ట్రాల్లో కాంగిరేసు రేసులో ముందడుగులో ఉంది
ఆంధ్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, బీహారులు మొదలగు చోట్ల
ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం మరి కేరళ, పశ్చిమబెంగాల్ వగైరాల్లో
కమ్యూనిష్టులు రాజ్యాలేలుతున్నారు తక్కిన చిన్నచితక పార్టీలు
ఒకటి అర రాష్ట్రాల్లో అరకొర గాను, గుజరాత్‌లాటిచోట్ల బి.జె.పి ఆధిపత్యంలో ఉన్నారు
ఇక దేశం మొత్తం చూచుకొంటే భారతీయజనతాపార్టీ
తక్కిన సోదర పార్టీలతో కలసి రాజ్యమేలుతోంది
అట అది రాణించేనా! లేదా! అన్నది వచ్చే ఎన్నికల్లో గాని తేలదు
కేంద్రపాలిత ప్రాంతాల్లో తలో పార్టీలది పైచేయి ప్రజలది వేరువేరు దారులు
కాని ఆసేతుహిమాచలం అందరు ఆదరించేది, ప్రేమించేది, ప్రేమమూర్తి,
మమతల, మహిమల మహారాజు సత్యసాయిని అంతెందుకు అవనియంతా ఆయన
పార్టీయే.

క్రమ సంఖ్య: 157 ధారావాహిక సంఖ్య: 8527

*ఎందరికో అందని సాయి నాకు అందిరావటం నా అదృష్టంగా భావిస్తాను
ఎందరెందరో ఎన్నో దినాలు వేచియున్నా నోచుకోరు స్వామి పలకరింపు
ఎంతో దవ్వులనుండి విదేశాలనుండి సైతం మేధావులు, పండితులు, పడతులు రావటం
ఎంతోకాలం కాలహరణమని అనుకోక వచ్చినవారిలో ఒకటి అర శాతం సాయి
ఆత్మీయతకు నోచుకొంటారు.

క్రమ సంఖ్య: 158 ధారావాహిక సంఖ్య: 8528

సాయినిగూర్చి దినం కనీసం ఒక్క గేయమైనా లిఖించకున్నా
దుక్కులాటి నేను బక్కచిక్కి పోయినట్లైపోతాను బక్క దుక్కిటెద్దులా
దిక్కులేనివాడిగా దిక్కులు తోచనివాడిగా వాడిపోయి ఓడిపోతాను
సాయినిగూర్చి తలంచనైనా తలంచని దినం తలవంచుకొంటా నాకై నేను.

క్రమ సంఖ్య: 159 ధారావాహిక సంఖ్య: 8529

కృష్ణునిది రాధయాత్ర, రుక్మిణిది రథయాత్ర
రామునిది సీతాస్వయంవరం, మాతాపితల ఆజ్ఞానుసారం
సాయిరామునిది సర్వే సర్వత్ర హర్షప్రమేయం సాయముల సాకల్యం
మాత ఈశ్వరమ్మకు ఇచ్చినమాట ప్రకారం పర్తిప్రాకారం దాటలేదు
సాయి గోవర్ధనుడు కాకపోయినా గోపురాల వర్ధనుడు
సత్యసాయి సత్యకాలపు రాముడు, నిత్యకాలపు రాముడు, కృష్ణుడు,
ఏసు, అల్లాలను అల్లారుముద్దుగా ప్రేమించేవాడు సాయి.

క్రమ సంఖ్య: 160 ధారావాహిక సంఖ్య: 8530

*నిర్జనం, దుర్జనం కాదు నిమజ్జనమూ కాదు
సజ్జనం లేనివాడు నిర్జనం, ఉత్తమం దుర్జనం కన్న
ఆజ్ఞలే వేసేవారు ఆధారభూతులు కావాలి సాయిలా
వర్జ్యం, వారాలు లేక ఆరాలు భక్తులగూర్చి చేస్తారు సాయి, అది ఆయనకే సాధ్యం.

క్రమ సంఖ్య: 161 ధారావాహిక సంఖ్య: 8531

*క్రీడలను సాయి క్రీగంటచూడరు కడకంటె తనకంటె మించి చేస్తారు విద్యార్థుల
ఆనందం కొరకు
క్రీడలను అరకొరగా నిర్వహించరు అర్ధాకలిగాను చేయరు అది వ్యర్థము అనుకోరు
క్రీడలను పర్తిలో ఊడలు వేసేలా చేశారు గత రెండు మూడు దశాబ్దాల నుండి
క్రీడలు క్రీడలుగానే కాని ఏ రాజకీయక్రీడ, వ్యాపారక్రీడ అందున లేక ప్రేమ క్రీడతోనే
అవి తరింపచేస్తారు సాయి.

క్రమ సంఖ్య: 162 ధారావాహిక సంఖ్య: 8532

*సాహిత్య సంగీతాభిమానాలతో పాటు క్రీడాభిమానం అధికమే సాయికి
సాధనలు ఆధ్యాత్మిక శోధనలు చేసిన సాయికి అవి అయ్యాయి కరతలామలకం
సామవేద వేదన లెందుకని వాదనలు చేసేవానిని సాయి ఒప్పించి మెప్పించగలరు
సాధ్యా అసాధ్యాలమాట సాయి అరువదేడుల చరిత్రలో లేదు ఏది తలచినా అది
పూర్ణంగా అమలు జరిగే తీరుతుంది.





క్రమ సంఖ్య : 163 ధారావాహిక సంఖ్య : 8533

*సత్యసాయి నాకు దఖలుపరుస్తున్న, పరచిన ఆ ప్రేమ అభిమానాల అప్పు
ఎప్పటికి తీర్చగలనో అది నాకే తెలీదు ఆ తలంపు కాదు తప్పు
అది ఆలస్యం చేస్తే పడుతుంది ఆ అభ్యంగనానికి తుప్పు అని నేనది వ్రాయుటలేదు
పొందాలని సాయి మెప్పు
అంతటి అద్వితీయ ఆప్యాయతను పంచి ఇస్తున్నారు అది నిక్షిప్తమై ఉన్న ఆ తావు
అది వారి కేశముల కొప్పు
నే నింకను తిరిగి వారికికావలసిన కావ్యం పూర్తికావించలేదని నాలో రగులుతోంది నిప్పు
సాయివద్ద అబద్దాలు, అడ్డదారులు ఉన్నవారికి ఉడకదు వారి పప్పు
సాయి ఏమీ అనకున్న, సాటివారు దశ సహస్రములు పూర్తిచేయకున్న దెప్పు
సాధించి ఆ పదివేల పైచిలుకు లిఖించి పూర్తిచేసిన అది అగు అపుడు ఒప్పు
సాయీ! నే నీ బృహత్కార్యాన్ని పూర్తిచేయగలనో! లేదో! నీవే చెప్పు
నాకు నా కలానికి ఆ కావ్యం అది ఎటుల పూర్తిచేయవలెనో అది నీవే ముందుగ
మున్ముందుగ మప్పు
నే నావేశపడినా! ఆశపడినా! నిరాశపడినా! తప్పదు నాకు ఆ కష్టం కాష్టానికి వెళ్లినా
ఆ ముప్పిరిగొన్న ముప్పు
సాయిసాహిత్య, సంగీతాల తారతమ్యం రమ్యం ఆ గమ్యం వద్దన్నా తింటున్నా ఉప్పు
ప్రప్రథమపు ప్రపంచ పంచాక్షరీమంత్రానికి భారతంలోని పర్తి పై కప్పు
కాదన్నా కాగలరా! ఆ నిజం నిరూపించుకొన్న అపుడది నప్పు
అంతటితో తీరిపోవునపుడు నాలో నకనకలాడే ఆ అభ్యుదయ అర్థాల ఆకలి దప్పు
సాయినిగూర్చి లిఖించే పదివేల పైచిలుకు గేయాల్లో నేనింతవరకు ఎనుబదేడు శాతం
పూర్తిచేశానని కొట్టుకోను డప్పు
అందుకే అది అంతగా పట్టించుకొని కొనితెచ్చుకోను ఏ ఆయాసపు రొప్పు
కడసారిగా నా బూడిద కడలిలో కలసిపోయేనాటికైనా నే పూర్తిచేస్తాను సాయి అప్పును
అపుడు అప్పు తీర్చలేదన్న అపవాదు తప్పు.

క్రమ సంఖ్య: 164 ధారావాహిక సంఖ్య: 8534

ఒక యంత్రశకటముపై రెండు మూడు నిలువుల ఎత్తుగల గుండ్రపు భూమి ఆకారాన్ని
సాకారంగా
తన హస్తమున మోస్తున్న భంగిమలో హస్తఅంగుళీయములు ఒకింత బంధించినరీతి
అది వలయాకారంగా ఏ విలయానైనా తను నిరోదించగలనని నిరూపిస్తున్న విధంగా
అందుకు భీతిచెందవలదని ఆనాటి ప్రేక్షకులకు అభయహస్తం ఊపుతూ స్వేత
వస్త్రధారియై క్రీడాప్రాంగణంలో ప్రవేశించారు సాయి
ఆపై సప్త ఆశ్వికులు అశ్వములపై అధిరోహించి స్వాగతించగ
సాయి తన యంత్ర శకటమునుండి దరహాస చంద్రికలు వెదజల్లుతూ దిగి తదుపరి
వేదిక వద్దకు నడచివచ్చి నవసోపానములు ఎక్కగ అక్కడ
బల్లపరుపుగా ఉన్న ఒక బల్లపై నిలువంబడగా అది యాంత్రికంగా ఎత్తున నున్న
సభాస్థలి వరకు ఎదిగివచ్చి
స్వామిని వేదిక దెసకు వెళ్లులాగున చేసిన ఆ ఆ అమరిక అది అమరులకే చెల్లును
అన్నట్టు తోపింపచేసింది
సాయి తన ఆసనమున ఆశీనులు కాగానే మహారాజ వేషధారణలో అష్టవర్ష
ప్రాయముల బాలురిర్వురు
మహారాణి వేషధారులైన మరి ఇర్వురు బాలికలు సాయి ఆసనము వద్దకు వచ్చి
పాదాభివందనంగా వంగి నమస్కరించి
క్రీడలు ప్రారంభించ అనుమతించమని అర్థింపు చూపుల సైగలతో చేయగ, సాయిన్నీ
అవే సైగలతో అనుమతించారు
వెంటనే వేలాది బాలబాలికలు బారులు తీరి సాయి సమక్షమునకు అభినందన
పూర్వకంగా అందంగా అరవిందంగా
సాయి వివిధ విద్యాసంస్థల బాలబాలికలు తమ తమకు  కేటాయించిన కేతనములు
చేబూని సాయికభిముఖముగా
మార్చి మార్చి కరములు, కాళ్లు ఊపుతూ కవాతు కార్యక్రమాన్ని పదునైదు నిముషాల్లో
పూర్తిగావించారు
అశేషజనం క్రీడాస్థలిని ఆశీనులై ఉండగ విశేషజనం సాయికిరువైపులా వేదికను
అలంకరించంగ
తదుపరి నవబాలకులు విడి త్రివర్ణములుగల సిత అసిత కాషాయవస్త్రధారణలతో
అరుదెంచగ
మరికొందరు యువకులు క్రీడల పతాకాన్ని మోసుకొనివచ్చి అందుకు ప్రత్యేకంగా
ఏర్పరిచిన స్తంభానికి ఆ పతాకాన్ని అలంకరించగ ఆవిష్కరించారు సాయి దాన్ని





ఆపై శాంతిచిహ్నమైన మూడు శ్వేతకపోతాలను ఎగురవేసి వెంటనే రంగురంగుల
గాలి బుడగలను ఎగురవేశారు
తదుపరి క్రీడలజ్యోతిని స్వామివద్దకు తోడ్కొనివచ్చి వారి అనుమతిపొంది వెనుక
వెనుకకు అడుగులు వేసుకొంటూ వెనుదిరిగారు
ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రక్కనే ఉన్న పర్వతంపై ఉంచిన జ్యోతి ప్రజ్వలన పాత్రలో
ఉంచి ప్రజ్వలింపచేశారు
వెనువెంటనే ఓ శ్వేతవర్ణపు పెను హంసలాటి పక్షి విద్యుత్‌సహ ఆకర్షణగల ఓ ప్రత్యేక
అమరికద్వారా ఆ ఎత్తైన పర్వతంపైకి వెళ్లి
పదినిముషాలు అట వేచియుండి తిరిగి అదే మార్గాన వెనుకకు వచ్చి యథాస్థితికి
చేరిపోయింది
తదుపరి నలుగురైదుగురు వివిధ విభాగాలవారువచ్చి  సాయికి పాదాభివందనంచేసి
వారి వారి కార్యక్రమ వివరాలు పట్టికల పోటిలను సాయి తిలకించుటకు చూపి
ఆ ఆ ఆటలకు అనుమతి పొందికగా పొంది వెళ్లంగానే ఇరుపార్శ్వముల సప్తసంఖ్యగల
అశ్వములు విడివడి విన్యాసంగా వెడలంగా
బాలబాలికలు వివిధ విధ సాహసోపేత విన్యాసాలు మేను గగుర్పొడిచే విధంగా
చేస్తుండంగా
సాయి దరహాసం ముఖమున ముప్పిరిగొనంగ సాయిన్నూ ఆశ్చర్యంగా తిలకించటము
జరిగింది
పవనమున ఆకాశాన ఏర్పరచిన దాన్ని వేదికయనవలెనా నాకు తెలీదు  లేదిక దానికి
మరో నామధేయం
అట ఆ ఆకాశ భూ మధ్యంలో చేసిన పిల్లల విన్యాసాలు తల్లక్రిందులుగా వ్రేలాడి
తల్లక్రిందుల పక్షులను తలపింపచేశారు
వాటిని విన్యాసాలనవలెనో బ్రతుకు సన్యాసాలనవలెనో నే నెరుకలేను ఆ ఇరుకున నే
పడదలచలేదు
వెనువెంటనే వెంట వెంట అశ్వములపై అధిరోహించి ఆ ఆశ్వికుడు అడ్డముపెట్టిన
అడ్డములను సునాయాసంగా దూకించి ఆ కేళిలో కృతకృత్యులయ్యారు
అపై ఆశ్వికులు అశ్వములపై సాయి వద్దకు అరుదెంచి సాయి తమకు ఇచ్చిన
అవకాశానికి అభివందనలు చెప్పి వెనుదిరిగారు
ఆశ్వికులు అశ్వములపై స్వారి చేస్తూనే ఈటె చేబూని భూమిపై నున్న ఒక చిన్న
వస్తువుకు తన ఈటె కొనతో
అదే వేగంతో వచ్చి దాన్ని గుచ్చి ముందుకు సాగిపోవాలి అట క్షణంలో అరభాగం
ఆలస్యంచేసినా ఆశాభంగమే ఔతుంది.

క్రమ సంఖ్య: 165 ధారావాహిక సంఖ్య: 8535

భక్తులు భగవంతునివద్దకువెళ్లి వేడటం ఆనవాయితి కాని సాయి భక్తులందరిదగ్గరకు
తను నడచి వెళ్లి
తనకిరు పార్శ్వముల ఆశీనులైన వందల సంఖ్యలోనున్న విశేషభక్తులందరివద్దకు వెళ్లి
కాశ్మీరు శాలువలను స్వయంగా వారికి బహుకరించారు
ఇక చిరు తినుబండారాలు పానీయాలు చెప్పనే అవసరంలేదు
ప్రతి పది పదిహేను నిముషాలకు ఫలమో పానీయమో అందిస్తూనే ఉన్నారు
మధ్యమధ్య పిల్లలు అశ్వవేషధారణతో సలిపిన విన్యాసం చూపిరి ఆ నేపథ్యంలో ఒక
పాటను వినిపించారు
అదేమన, మేము గుర్రాలము కాదు కాని సాయి గుర్రాలము మాకు గుగ్గిళ్లుకాదు
కావలసినది
సాయి ప్రేమనే ఉలవలుగా భోజనం చేస్తాము అన్న పల్లవి నాకెంతో నచ్చింది
ఇక బాలికల విన్యాసాలంటే విరించి గానధారి నారదునకు సాధ్యమేమో కాని నాకు
సాధ్యం కాదు, విన్యాసాలు వేయి విధాలు
చిన్న, సన్నని కాంత ఒకామె కారును శిరము ఆనించి నెట్టటం,
మరో మగువ తాడుతో వెనుకకు లాగటం లాఘవంకాదది లాంచనము కాదు
సర్వసర్వేశ్వర సాయి ఆశీర్వాదబలం కాని కాకున్న ఆ అబలకు అంత బలమెక్కడిది?

క్రమ సంఖ్య: 166 ధారావాహిక సంఖ్య: 8536

పుక్కిటపురాణం అనుకోకుంటే పుక్కిట తైలం నింపుకొని
మండుతున్న కాగడాపై ఊది మరింత మండించటంలాటి చేష్టలు చేష్టలుడిగిచేయటం
ఇరుపార్శ్వముల పెనురెక్కలు అనగ ఆరేడు అడుగులు కలవి సీతాకోకచిలకల
చిరు విసురులు
మధ్య గజభూగోళం, అటునిటు చిరుగోళాలు గుండ్రంగ తిరుగుతుండంగ
ఖగోళనాయకుడైన భగవాన్ సాయి క్రీడలు ముగించేయువేళ వేదిక దిగి వెళ్లంగ
అలంకృత గజరాజు గజగమనగా నడచివచ్చి తన కరమైన తొండమును సాయిరాజు
శిరముపైనిడి
ఒంగి ఒంగి ఆశీర్వాదాన్నందించంగా సాయి సాగివెళ్లి ఏకధాటిగా నాలుగున్నర
ఘడియలు ఆడిన
ఆడ మగపిల్లలకు చేతులెత్తి హృదయపూర్వకంగా ఆ పిల్లలను ఆశీర్వదించి వెనుదిరిగి
ఆశ్రయోన్ముఖులయ్యారు సాయి.







క్రమ సంఖ్య : 167 ధారావాహిక సంఖ్య : 8537

రకరకాల విన్యాసాలు చిన్న చిన్న సైకిళ్లపై ఇద్దరిద్దరు ఎక్కి ఒక చేత్తో రింగులు
త్రిప్పుచుండగ
త్రిప్పుట మరచి త్రొక్కుతుండటం ఏ త్రొక్కిసలాట, తొట్రుబాటు, పొరబాటు
లేకుండా వారిజాక్షులు నీరజాక్షులు నడపటం
ప్రాంగణంలో ఓ పెనువీణ అనవలెనా, గజవీణయనవలెనో కాని
మామూలు వీణకన్న పది పదిహేను రెట్లు పెద్దదిగాను అదే శాతంలో రెండు మద్దెలలు
ఒక సర్పాకృతి చిత్రము చిత్రముగానున్నవి
మరోదెస ఒక చిన్న కుగ్రామాన్ని చిత్రకారుడు ప్రత్యేకంగా చేయబడిన ఓ ప్రత్యేక
చెక్కపై గొప్ప కళాఖండాన్ని తన కుంచెతో ఆ గ్రామం బయట కంచె మధ్యలో
దేవాలయము, గృహాలు, పచ్చని చెట్లు, పొలాలు, హలాలు, జలాలు, బండ్లు,
వృషభములు ఈలా ఈలా అన్ని
గ్రామహంగులకు రంగులద్ది తీర్చిదిద్దిన విధం అది అమోఘం అది చిత్రకారుని
కౌశలంకు మచ్చుతునక
పడతులు చిన్న చక్రాల కార్లపై మరి నలుగురు ఉవిదలు వేరు వేరు భంగిమల్లో
ఉండంగ వేగంగా నడపటం అద్భుతం.

క్రమ సంఖ్య : 168 ధారావాహిక సంఖ్య : 8538

వెనువెంటనే వందల సంఖ్యలో బాలురు ఒకరిపై ఇంకొకరు నిలబడి మరియు
ఒంటరిగాను చేసిన విన్యాసాలు వేలాది
ఒక లోహం పది అడుగుల కైవారంలో రెండు వలయాలుగా కూర్చి సుమారు
ఇరువదడుగుల ఎత్తున బాలురు చేసిన విన్యాసక్రియలు
క్రిములు సైతం చేయలేవన్నట్టున్నవి ఈ ఈ క్రీడల్లో బాలురదా బాలికలదా పైచేయి
యన్నది చెప్పలేం గాని ఒక్కటి చెప్పగలను
అది భగవాన్ సత్యసాయిది పైచేయి చేయిస్తున్నవాడు వాడుగా బాబాదే పైచేయిగా
భావిస్తాను.

క్రమ సంఖ్య: 169 ధారావాహిక సంఖ్య: 8539
మరింతమంది బాలురు మరెన్నో విధాలుగా గాలిలో చేసిన విన్యాసాలు
భూమ్మీద బాలురు చేసిన క్రీడలు క్రీడాభిమానులను ఎంతో అలరించాయి
మొగ్గలు, పిల్లిమొగ్గలు ఆ పసిమొగ్గలు వేసి మొగ్గుచూపిన విధంఎంతో కుతూహలం రేపాయి అందరినీ అటనే ఆపాయి
తదుపరి ఒక గుండుసున్నాలాటి మూడడుగల కైవారంకు చుట్టూ మంటలు జ్వలిస్తుండగ ఆరడుగుల ఎత్తునుండి దాని ద్వారా దూకటం అది మరింత భయానకంగా కాన్పట్టెను.

క్రమ సంఖ్య: 170 ధారావాహిక సంఖ్య: 8540
మగవారు మోటారుసైకిళ్లపై నిటారుగా నిలువంబడి చేతులు విడచి చేష్టలుడిగే విధంగాను
ఒకరిపై ఒకరు నిలువంబడి ముగ్గురు, నలుగురు కొండొకచో పదుగురు పరుగులు పెట్టించటం పరమాద్భుతం
ఏడెనిమిది అడుగుల ఏటవాలుగా ఓ బల్లపై మోటారు సైకిలును పరుగుదీయిస్తూ
అట అడ్డముగా ఓ గాజుఫలకాన్ని అమర్చగా ఆ మోటారుసైకిలు చోదకుడు వేగంగా దూసుకువచ్చి
ఆ గాజు ఫలకాన్ని సైకిలుతో బ్రద్దలుకొట్టుకొని ఈవలకు దుమికిరావటం నిజంగా మరో అద్భుతం
మరో అద్భుత అధ్యాయం తగులబడుతున్న గుడిసెలనుండి బడిసెల్లా దూకిరావటం
ఒక నాలుగడుగుల కైవారంగల సున్నాకు మంటలు అంటుకొని ఉండటం అందుండి మోటారు సైకిలు
దూకించటం దూకుడుతనం అనవలెనా? కాదు కాదు అభ్యాసం కూసువిద్య కదా!
అదే అభ్యాసంతో అంతటి ప్రమాదమైన పనులను ప్రమోదంగా చేసిన పిల్లకాయలు అభినందనీయులు
అన్నిటికి మూలమైన సమూల సామ్రాట్ సాయిని ఏమని అభినందించటం అది ఆదిశేషుని తరమూ కాదు.




క్రమ సంఖ్య: 171 ధారావాహిక సంఖ్య: 8541
ప్రతి వత్సరంలానే ఈ సాలు కూడా సాయి జనవరి పదకొండవతారీఖున
ప్రతినబూనినటుల ఆటల పండగ దండగ అనుకోక మెండుగ మంది మార్బలంతో సాగించారు
ఉదయం ఆటలు అర్ధభాగం పూర్తిచేశారు, మధ్యాహ్నం తరువాయి తక్కిన అర్ధభాగాన్ని
సాగిస్తున్నారు సాధిస్తున్నారు అనుకొన్నది అనుకోనివిధంగా ప్రతి సంవత్సరం కన్నా గొప్పగా సాగించారు అది నభూతో నభవిష్యతి.

క్రమ సంఖ్య: 172 ధారావాహిక సంఖ్య: 8542
సాగిస్తున్నా సాయితో సమరం ఏమా సమరం? అనుకొంటున్నారా!
అది సామాన్య సమరం కాదు సాహిత్య సమరం అమరంగా అద్వితీయంగా
అక్షరాలే అమ్ముగా అభిమానమే పెట్టుబడిగా ఆప్యాయతే రూప్యములుగా గోప్యంగాగాక
గోవిందుడైన సాయితో సాగిస్తున్నా ఈ సాహిత్య సమరం సాపత్యంలేని విధంగా.

క్రమ సంఖ్య: 173 ధారావాహిక సంఖ్య: 8543
సాయి నుండి సాయిసాహిత్యం నుండి తెరమరుగుకాని, కనుమరుగుకాని కాను
సాయిసాహిత్యం ఆణిముత్యంగానే సాగిస్తా ఎంతో పరవశంగా మునిగిస్తా
సాయి అవనికి అవనికగా అరుదెంచ అది అవనిపైనే ఆవిష్కరించాలని ఆతృత పడుతున్నా
సాయి సహకారం మమకారం నాకున్నంతవరకు ఇది సాగించగలనని మాటిస్తున్నా సాయికి.

క్రమ సంఖ్య: 174 ధారావాహిక సంఖ్య: 8544
*ఉత్సాహంగా తస్సారం చేయక ఉవిదలు అర్ధ క్రీడాస్థలి నిండిపోయారు
ఉదయం కన్నా ప్రమదలు ప్రయాణసౌకర్యాలను లెక్కించక సాయంకాలం మరింత మంది మగువలు జమ ఆయ్యారు
ఉత్తమ మమతలు పంచే సాయి సారధ్యంలో జరిగే క్రీడలకు క్రీనీడలుండవని ఎంచి
ఉష్ణశీతలాలను స్వాగతిస్తూ ఆ ఆ అనుభూతులను ఆవలకు నెట్టుతూ అతివలు ఆదర్శంగా నిలిచారు.

క్రమ సంఖ్య: 175 ధారావాహిక సంఖ్య: 8545

*ఉత్తరభాగమైన మధ్యాహ్నక్రీడలకు బతుకు క్రీడల కారణభూతుడైనా సత్యసాయి
ఉత్తముడైన సాయి విదేశ నిర్మిత యంత్రశకట మధిరోహించి ప్రాంగణమున వచ్చి చేరంగ
ఉత్తమ శిక్షణతో నృత్యం నిత్యకృత్యంగా చేసిన బాలబాలికలు
ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దిన బాలబాలికలతో ఆరంభమాయెను
ఉడతల్లా ఉరుకుతూ బల్లుల్లా బల్లపరుపుకన్నా నిటారు చువ్వల బట్టి ప్రాకే ప్రాయంలో చిరుప్రాయములవారు
ఉదరమే లేని ఉత్తుత్తి బొమ్మల్లా ఊదరగొట్టేశారు అదరగొట్టేశారు విన్యాసాల్లో.

క్రమ సంఖ్య: 176 ధారావాహిక సంఖ్య: 8546

ఎందరో కుహనా బాబాలు స్వాములు స్కాములు గడ్డివాములు భోంచేసేవారు ఉన్న ఈ రోజుల్లో
భగవాన్ సత్యసాయి బాబావారు ఇన్నివేల లక్షలమందిని ఆకర్షించటం
ఎన్నోదేశాలు, రాష్ట్రాలు, కులాలు, మతాలు, అభిమతాలు వేరైనా వారిని
గత అరువదేడుల నుండి ఆకట్టుకొని ఆకర్షించటం వారందరికి ప్రేమను వర్షింప చేయటం సామాన్యమా?

క్రమ సంఖ్య: 177 ధారావాహిక సంఖ్య: 8547

వ్యాఘ్రాల వేషధారణలో ధారణగా ఇర్వురు బాలురు ఒక్కటై
కనులకింపుగా గావించిన నాటకీయంగా ఉన్నా ఎంతో బాగుంది
అరువది మంది పది పదినైదు నిముషాలు కనువిందు పసందుగా పాటించి చూపారు
ఆ విందు సాయి కామందు ముందు తీసికట్టు, అది తీపికట్టుకాదు, కనికట్టుకాదు.

క్రమ సంఖ్య: 178 ధారావాహిక సంఖ్య: 8548

ఇన్నూరు పది పన్నెండేండ్లప్రాయపు బాలికలు
వినూత్నంగా విన్యాసాలు వినసొంపు కనసొంపుగా సాగించారు
పరుగులు కరములు కాళ్లు కీళ్లు వీళ్లకు లేవా అన్నరీతిలో
శరములుగా సాగిన నృత్య భంగిమలు బహుబాగు బహుబాగు బాగు.





క్రమ సంఖ్య: 179 ధారావాహిక సంఖ్య: 8549

చిరు చక్రాల సైకిళ్లపై చిరుబాలురు ఒకరు త్రొక్కుచుండగ
మరొక బాలుడు వెనుకన నిలబడి గుంజీలు తీయటం
ఆపై ఒకరిపై ఒకరు ఎక్కి ఒక్కరా ఇద్దరా ఐదారుగురు విన్యాసాలు చేస్తూ
స్వారీచేసిన విధం అదిన్నీ ఎంతో మచ్చికతో గాని రాని మెచ్చదగిన విన్యాసంగా సాగింది.

క్రమ సంఖ్య: 180 ధారావాహిక సంఖ్య: 8550

బొమ్మ చక్రాల్లాటి చిన్నచిన్న చక్రాల బుల్లిబుల్లి యంత్రశకటములలో చేసిన విన్యాసాలు
రైలుబండి యంత్రపు బోగీతోసహా పలు ప్రయాణీకుల బోగీలు అటురెండు ఇటురెండు
నాలుగు రైళ్లు రైఫిల్‌గా వెళ్లకున్నా చక్కగా చిక్కగా నడిపి చూపారిపిల్లలు ఆపై బాలికలు
మేము బేలలము కాము బాలలమైనా అని వివిధ పలురంగుల సీతాకోకచిలకల్లా అలంకరించుకొని
చేసిన నృత్యాలు శిరములపై వింత వింత అలంకరణతో అలరించగ వారి వెనుకభాగాన మయూర పింఛములలాటివి ధరించి
మరి ఇద్దరిద్దురు చొప్పున ఇరుపార్శ్వముల వెనుక పీఠిని వృక్షాకృతిగా పచ్చని పటాలను
ఏ పటాటోపం లేకుండానే పద్యంలో పసివాని గొంతుతో ఆంగ్లపాట వినిపిస్తుండంగ
ఆ బాలికల నవరీతుల్లో ఆ నృత్యం శతవిధాల ఆ శతసంఖ్య బాలికలు చేయటం ఎంతో ఆనందంగా ఉంది.

క్రమ సంఖ్య: 181 ధారావాహిక సంఖ్య: 8551

మధ్యాహ్నం కాషాయవస్త్రధారణలో వచ్చిన సాయి
వేదికకు కిరుపార్శ్వముల అలంకరించిన విశిష్ట ఇన్నూర్ల భక్తులకు
ఆహారపదార్థాలు ప్రతి పదినిముషాలకు పంచి పంచి
అతిథి మర్యాదలో అతివాది అనిపించుకొన్నారు సాయి
ఆ దినం ఉదయసంధ్యలు ఉజ్వలంగా క్రీడలు సాగించిన సాయి ధన్యులు
ఆ వదాన్యులకు అందుకే అందిస్తున్నా నా ధన్యవాదాలు, అభివాదాలు అనుపమంగా అనన్య అన్యోన్యంగా.

క్రమ సంఖ్య: 182 ధారావాహిక సంఖ్య: 8552

అవి క్రీడలుకావు జలక్రీడలుకావు, తరచిచూడంగ అన్నీ ఆధ్యాత్మిక క్రీడలే
ఆ క్రీడలు ఊడలు వేసివేసి నీడలు నిర్వికారపుజాడలుగా జడలు విప్పి
జడులకు సైతం ఇన్ని క్రీడలు కింకర్తవ్యం అనుకోక అర్థ, అంగబలాలను అధిగమించి
కుసుమించిన ఉత్సాహంతో తస్సారంచేయక
ఈ విశ్వమునకంతా ఈశ్వరుడైన సాయి ఈశ్వరేచ్ఛగాగాక తన ఇచ్ఛతో క్రీడలను
ఇలలో ఈ విధంగా సాగించిన సాయికి సాష్టాంగ వందనం అభివందనం.

క్రమ సంఖ్య: 183 ధారావాహిక సంఖ్య: 8553

సాయి, సాయి భక్తులు భోజనమైనా మానతారు కాని
భజనను మానరు భుజ బలమున్నా లేకపోయినా, కంఠాభరణాలు లేకపోయిన
కంఠమున్నచాలు గళమెత్తి ఎలుగెత్తి భజనపాటలు అన్ని మతాల వారివి పాడి
పాడియైన ఆ ఆ ఆలోచనను ఆచరించి చూపుతారు సాయి.

క్రమ సంఖ్య: 184 ధారావాహిక సంఖ్య: 8554

*ధరణిలో ధారణ పూరణ కలవారు సాయి అది సాధారణంకాదు అసాధారణ
ధరణిని ఉద్ధరణిగా చేసి తనగుప్పిట పట్టి బంధించగలవారు సాయి
ధరణిని ఫణిగా గాక, విపణిగా గాక, ధరణిని ధరణిగా ఎంచి
ధరణిలో తనకు సాటిగ గలవారు లేరని నిరూపించారు భగవాన్ సత్యసాయి.

క్రమ సంఖ్య: 185 ధారావాహిక సంఖ్య: 8555

*ప్రపంచపటంలో పర్తి లేకున్నా ప్రపంచ ప్రజల హృదయ పటంలో
ప్రముఖ స్థానంలో పర్తి అలరారుతోంది అధికుల ఆ పధికుల గండెల్లో
ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ ప్రజకు సాయియే దిక్కు పెద్దదిక్కు
ప్రజ ఆ దిక్కు దక్కించుకోకున్న అది ఆ ప్రజ దురదృష్టం అది
వారికే అరిష్టం అది ఆచరిస్తే అందరికి ప్రతిష్ఠం ఔతుందది.





క్రమ సంఖ్య: 186 ధారావాహిక సంఖ్య: 8556

*కొందరికి పేరు మూర్తి, కాని పేరుకుపోయిన దుష్టకీర్తి కలవారున్నారు
కొందరి పేరు లక్ష్మీపతి కాని ఊరంతా అప్పులు
కొందరి ఇంటి పేరు కస్తూరి కాని ఇల్లంతా దుర్వాసన
కొందరి పేరు పరమహంస కాని పరమ హింసగా ఉంటున్నారు
కొందరి పడతుల నామములు సుచరిత, సుశీల కాని చెడుచరిత, శీలరహితలు ఉన్నారు
కొందరిలా గాక సాయి యనగ తల్లి తండ్రి విష్ణువని అర్థం సాయి సార్థకనామధేయులు
అందుకే విధేయుడను వారి కొక్కరికే ఈ పృథ్విపై.

క్రమ సంఖ్య: 187 ధారావాహిక సంఖ్య: 8557

*సాయి భక్తులను గృహాంతర్భాగంకు ఇంటర్వ్యూకు పిలిచి ఇతరములతో పాటు ఇచ్చేది
బంగారం
సాయి ఏమిచ్చినా బంగారమే ఏమి చెప్పినా బంగారమే భక్తులకు వారి శక్తులే బంగారం
సాయి బంగారూ అని కంగారుగా గాక సింగారంగా పిలుస్తారు సాయికి అందరూ
బంగారం
సాయి తలపులు బంగారం, మనిషి మనసు బంగారం, మహిమ, మమత బంగారం
సాయియే బంగారం.

క్రమ సంఖ్య: 188 ధారావాహిక సంఖ్య: 8558

ద్వి సంధ్యలు భజనలు, కీర్తనలు కీర్తి కొరకు కాకున్నా
ఆధ్యాత్మిక ఆర్తి కొరకు పరిపూర్తి మూర్తీభవించిన మూర్తిగా లయమై
గానం చేసేవాని గొంతుతో గొంతు కలుపుతారు తక్కిన వేలాది భక్తులు
అది ఆ గొంతు కలపటం తంతుగా గాక తంతునామే కల్యాణ లోకకల్యాణ భావంగా
అందరూ ఏక కంఠంతో శృతికలపటం నా స్మృతిపథం నుండి ఎన్నటికి తొలగని
సన్నివేశం అది
అది గని విని సాయిన్నీ ఎంతో ఆనందిస్తూ తత్ విధంగా ఆ లయకు తలూపుతూ
తరించి పోతుంటారు.

క్రమ సంఖ్య: 189 ధారావాహిక సంఖ్య: 8559

సాయి అవతారం ఏ అవతారం? రామావతారమా? కృష్ణావతారమా?
వామనావతారమా?
శ్రీ బుద్ధావతారమా? కలికావతారమా? కనకావతారమా? వేదవ్యాసావతారమా?
షిర్డిసాయి అవతారమా? ఓంకారావతారమా? శారదావతారమా? లక్ష్మణావతారమా?
లేక అవతారాలన్నీ దత్తావతారంతోసహా దత్తుతీసుకొన్న అవతారాల అపురూప
అవతారమా?

క్రమ సంఖ్య: 190 ధారావాహిక సంఖ్య: 8560

*సాయి దర్శనం చేసుకోవాలంటే ఏ నోములు నోచవలె? ఏ ఈనాములీయవలె?
సాయి దర్శనంకోసం వేదాలు పఠించనవసరంలేదు ఏ స్వేదం చిందించనవసరంలేదు
సాయి దర్శనం లభించలేదని నిర్వేదం చెందనవసరంలేదు ఆయుర్వేదం అభ్యసించనూ
అక్కరలేదు
సాయి దర్శనం కోసం అహోరాత్రములు తపిస్తే, తపస్సే చేస్తే తప్పక ఆయన దర్శనం
ఔతుంది సౌలభ్యంగా.

క్రమ సంఖ్య: 191 ధారావాహిక సంఖ్య: 8561

*రేపు సంక్రాంతి, నేడు బోగి, బోగియనగ భోగములను వదలి కదలిరమ్మని అర్థమా?
రేపుచున్నది నాలోని దుర్గ దగ్ధము చేసుకో సంక్రాంతికి సంకటములన్నిటికి తర్పణం
వదలుకొని అర్పణంచేసుకో నీకైనీవు సాయికి అనికాబోలు
రేపు, మాపు, అనక, అనగనగ ఓ రాజు కథలా గాక రాజుకోవలె నీలో ఆ ఆ
ఆధ్యాత్మిక అవతరణం
రే పురమున నున్న ఏ పురమున నున్న గోపురమైన సాయిపురమున కాపురముండు
సర్వ సంకటముల సంహరణం జరిగిపోతుంది.

క్రమ సంఖ్య: 192 ధారావాహిక సంఖ్య: 8562

*వాస్తవాలు వాస్తవాధీనరేఖ దాటి రాకుండా
వాలుగా వీలుగా సవాలుగా గాక సరియైన సమయంలో
వాటముగావచ్చి వ్రాలకున్నా నిజాలు నిబిడీకృతమే ఔతాయి
వాదనలు వేదనలనే మిగులుస్తాయి ఆ స్థాయిదాటి సాయిలా నిజస్థాయికి
చేరిపో ప్రజ ఆ స్థాయికి చేరలేక పారిపోతున్నారు.





క్రమ సంఖ్య: 193 ధారావాహిక సంఖ్య: 8563

*సాయి స్థాపక వ్యవస్థ రాతి స్తూపములా కలకాలం కరిగిపోకుండా ఉండుగాక
సాయి సామ్రాజ్యం తక్కిన సామ్రాజ్యాల్లాగాక అంతరించరాదన్నది నా దృఢ సంకల్పం
సాయిసాహిత్యము అందు ఓ చిరుభాగమై విరివిగా వివరింపుగా ఉండాలని
సాయి సర్వంసహా సామ్రాట్‌గా ఈ భువినేలాలని, నేలపై మరో విభుడుండరాదని
ఆశిస్తూ ఆకాంక్షిస్తున్నా!

క్రమ సంఖ్య: 194 ధారావాహిక సంఖ్య: 8564

బాలుడు బాబా కావటమేమిటి? బాబోయి బాబాయి కావలసినవాడు
పసిబాలుడు వసివాడని వయసున నున్నవాడు
ఆ చిరుప్రాయాన్ని అన్ని మహిమలు, మమతలు అబ్బటమేమిటి?
అబ్బురము కాదా? అది అభ్యాసము కూసువిద్యగా గాక
అభ్యసించకుండానే, అభ్యర్థించకుండానే సాయికి అన్ని మంచిగుణాలు,
శాస్త్రాలు శాస్త్ర ఆధ్యాత్మిక అస్త్ర రహస్యాలెట్లు ద్యోతకమైనవి?
అందుకే సాయిని భగవానుడని అంటున్నామా? అనుకొంటున్నామా?
కాదు కాదు ఆయన నిజంగా భగవానుడే భగవాన్ సత్యసాయి బాబా!

క్రమ సంఖ్య: 195 ధారావాహిక సంఖ్య: 8565

పదివేల పైచిలుకు ఊహలు ఊహాతీతంగా ఉద్భవించాయి
మరిన్ని ఉద్భవించగలవని నిన్నను నిన్న సాయి ఆకాంక్షించారు ఆశీర్వదించారు
ఆ ఉద్భవ భావాలు బుద్బుదం కారాదని పరులెవరికవి బద్ధవిరోధము కారాదని
అవి ఊహలు ఊసులుగా పదాలుగా పరిఢవిల్లాలని సాయి ఆనతి
అది అక్షరాల అక్షరాలతో అల్లి పాటిస్తానని మాటిస్తున్నా మా సాయికి
ఇచ్చిన మాట నిలుపుకోవటమే నాకు చేతనైన విద్య మూటకన్న నాకు ఇచ్చినమాట
ముఖ్యం ప్రాముఖ్యం.

క్రమ సంఖ్య : 196 ధారావాహిక సంఖ్య : 8566

వందనం వందనం వందల వందనాలందీయవలసినవాడు సాయి
సాష్టాంగ వందనాలు సౌష్టవంగా పుష్టిగా అష్టాంగాలు వంచి
అయినా ఈ మధ్య పాదనమస్కారాలు ఇక వలదని వదలని పట్టుదలగా
తిరస్కరించినా
నాకు మాత్రం నా అభీష్టంమేరకు నా అర్థింపుతో అనుమతినొసగారు నిన్న సాయి
అ విన్నవింపును విన్నపఌంగా ఆమోదించి అందుకు ఆయత్తమై
సాయి పాదాలప్రోల మోకరిల్లగా సాయి నా శిరముపై తన కరమిడి ఆనించి అదిమి
సుమారు నాలుగైదు నిముషాలు ఏదో మంత్రోచ్చారణకావించి దీవించారు
పూర్తిస్థాయి పాదప్రణామాన్ని ఒసగి నను చరితార్థుని గావించారు సాయి.

క్రమ సంఖ్య : 197 ధారావాహిక సంఖ్య : 8567

సత్యసాయి బాబాను పేరులోనే గాకుండా కేశ, వస్త్రధారణలో సైతం
బాలసాయి లాటివారు అనుకరించటం అణువును ఇసుకరేణువుతో పోల్చటంలాటిది
అసలుపాములా అగుపించాలని రబ్బరుపాము ఎన్నిపాట్లు పడినా
అది ఓడిపోవటం ఖాయం కాటువేయలేదు దానితో చేటు దానికే
చాటపెయ్యను చూపి తల్లి గోవును మభ్యపెట్టవచ్చునేమో కాని ఆ చాటు తొలగగానే
అది అసలుకాదు నకిలీదని తెలిసిన క్షణం అదే తల్లి తన్ని తగలేస్తుంది
తెలియనంతసేపు మభ్యపెట్టవచ్చు సభ్యప్రపంచాన్ని నిరభ్యంతరంగా
అది సభ్యం కాకపోయినా అసభ్యంగా ఆ విధి విధానాలు ఎందుకు? ఎవరిని
ఉద్ధరించటానికి ఓ దినం ఆ బండారం బయటపడక తప్పదు.

క్రమ సంఖ్య: 198 ధారావాహిక సంఖ్య: 8568

*పడతులు, పావనులు పవనంగా పవన పయనంగా నయనానందంగా
పడతులు పుట్టేది ఓచోట, మెట్టేది బట్టకట్టేది మరోచోట
పడతులు గిట్టేది, కట్టెల్లో కాలేది, కడకు మెట్టినింటనే
పడతి సాయిమా పుట్టింది, మెట్టింది పర్తిలోనే ఆ కీర్తి వారికొక్కరికే
సొంతం ఆ ఆ స్థానం ఆసాంతం.







క్రమ సంఖ్య: 199 ధారావాహిక సంఖ్య: 8569

పలురకాల వ్యక్తులు, వ్యవస్థలు, రాష్ట్రాలు, దేశాలు, మతాలవారిని సాయి ఆకర్షించిన
ఆ విధంబెట్టిదనిన అది బెడిసికొట్టిన విధంకాదు, జడిసి వచ్చినది కాదు
ప్రతి ఒక్కరికి స్వామితో అనుబంధం అది కలలోను, ఇలలోనే గాక
ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రతిసన్నివేశంలో పరవశంగా పరవశించే విధంగా
ఎన్నో ఎన్నెన్నో ఎన్నదగిన ప్రత్యేక కారణాలు, అనుభూతులు
అవి వారివారి యోగ్యత, లభ్యతల ఆధారంగా లభించగ
అదే వారికి మూలధనం మూలంగా సాయిని ఆశ్రయించటం
అది వారియొక్క స్వామియొక్క పూర్వజన్మల అనుబంధాల ఆధారంగా అది
ఆధారపడు తుందనుకొంటాను.

క్రమ సంఖ్య: 200 ధారావాహిక సంఖ్య: 8570

కొందరికి తలగడలేకున్న నిద్రకు నిలకడ ఉండదు
మరి కొందరికి ఇద్దరులేకున్న నిద్దుర పట్టదు
అది భార్యాభర్తలు కావచ్చు, తల్లీబిడ్డలు కావచ్చు
నాకు మాత్రం తలగడలేకున్నా, తరుణిలేకున్నా నిద్దురకు లోపంలేదు
తరింప చేసే సాయితలపులు లేకున్న సాయిపదాలు రాకున్న, లేకున్న పట్టదు నిద్దుర
అందుకే నిర్ణయించుకొన్న సాయిసుధా మాధురి పద్దెనిమిది భాగాలు పూర్తిచేయాలని
కాని సాయి నిన్నటిదినం పద్దెనిమిది భాగాలతో ఆగదిది
మరిన్ని భాగాలు నీ కలం కలకలం రేపేలా లిఖిస్తుందని ఆశీర్వదించి ఆనతిచ్చారు.

క్రమ సంఖ్య: 201 ధారావాహిక సంఖ్య: 8571

కరిమ్రింగిన వెలగపండు, వెలగని దీపం రెండూ శూన్యానికి ప్రతీకలు
నిజవార్తలు ప్రచురించని పత్రికలు, తలిదండ్రుల సేవచేయని పుత్రికాపుత్రులు
రాత్రులు లేకున్నా వెలుగుకు విలువెక్కడ, నిలువనీడెక్కడ కలువలరేడు లేకున్న
కలువ విలువ ఏముండు?
సాయిలేని నేను నేనుకాదు వట్టి ద్రుమానును గడ్డిపరకైనా కాను కనీసం గుడ్డిదీపమన్నా
కాను.

క్రమ సంఖ్య: 202 ధారావాహిక సంఖ్య: 8572

వాపు బలుపుకాదు, నీ వీపు నీవు చూడలేవు
మరి భగవానుడైన సాయినిగూర్చి నీకు తెలిసినదెంత? అన్నీ తెలిసినవనుకోవటం
నీ భ్రమ నీకు తెలిసినది ఆవగింజలో అరవయ్యవ భాగంకూడ లేదు
మరి నీకు నీవెవరివో తెలీదు నీకు నీవే తెలియనివాడవు సాయిని ఎట్లు ఎరుకగలవు?

క్రమ సంఖ్య: 203 ధారావాహిక సంఖ్య: 8573

ఎంత మరిగిన నీరు పోసినా గుడిసె కాలదు, రవ్వంత అగ్నిముట్టిస్తేనే అంటుకొనేది
ఆలానే సాయిగూర్చి ఎన్ని ఎన్నెన్ని మంచి విషయాలు చెప్పినా చెవికెక్కదు కొందరికి
అట్టివారికి సాయి చిరుమహిమ ప్రదర్శిస్తే ఒకింత విబూది మరేదో వస్తువుసృష్టించిఇస్తే
అట్టివారు ఇట్టే ఆకర్షితులౌతారు ఆపై వద్దన్నా వినక వచ్చిపోతుంటారు నమ్మకాన్ని
పెంచుకొంటారు.

క్రమ సంఖ్య: 204 ధారావాహిక సంఖ్య: 8574

మనుజులు పలురకాలు కొంచెం అందిస్తే అందుకుపోతారు, మరి కొందరికి
ఎన్నిచెప్పినా ఎక్కదు ఎకసక్కెములు ఆడతారు మీదు మిక్కిలి మిక్కిలిగా
మంచుగడ్డపై నిప్పులు ఎన్నివేసినా ఆ మంచుగడ్డ వేడెక్కదు సరికదా!
నిప్పులు చల్లారిపోతాయి ఆలానే సాయిగూర్చి కర్ణాకర్ణిగా విని ఆకర్షితులౌతారు కొందరు
పర్తిలో ఉండికూడ సాయిమహిమలు ఎరుగరు మరికొందరు
వారు మంచుగడ్డపై నిప్పులు వేసిన చందం ఆ అందం ఆ అనుబంధం.

క్రమ సంఖ్య: 205 ధారావాహిక సంఖ్య: 8575

సాయిసాహిత్యం సాగించువేళ రాత్రి, పగలు ఉండదు నాకు
అట్టివేళ విశ్రాంతికి విశ్రాంతి చిక్కదు అవిశ్రాంతంగా సాగే సాహిత్యప్రక్రియ
నా శరీరం కునుకు లేదని కినుక వహించదు నాకు సహకరిస్తుంది
నా ధ్యేయం పూర్తి అయ్యేవరకది ఆలానే సహకరించాలని సాయిని వేడుకొంటున్నా,





క్రమ సంఖ్య: 206 ధారావాహిక సంఖ్య: 8576

పర్తినాథుల పరపతి, తిరుపతినాథుని పరపతికి సమం
ఓ వర్గంవారు కొన్ని విదేశీయులు తిరుపతి తిరుమల వేకంటేశుని కన్నా
పర్తీశునే ఎక్కవ అభిమానిస్తారు మహిమలు ప్రత్యక్షంగా చూపేవారు సాయి కదా!
పరోక్షమహిమ వెంకటేశునిది, ప్రత్యక్ష మహిమ, మమత సాయీశునిది కదా!
ఇతమిద్దంగా చెప్పలేంకాని ఇద్దరూ ఉద్దండులే
ఎవరు గొప్పవారైనా ఇద్దరూ ఆంధ్రుల ఆరాధ్యదైవాలే.

క్రమ సంఖ్య: 207 ధారావాహిక సంఖ్య: 8577

సాయి జగపతియా? ఖగపతియా? ఖగోళపతియా? భూపతియా?
అవనీ పతియా? ఆయోధ్యాపతియా? పర్తిపతియా?
సాయి సాయముల పతి సాహిత్య సంగీతాలపతి నాకు పతి, మతి, నృపతి
నా సాహిత్య స్థపతి సాయిసుధా మాధురికి రీతి, నీతి, ఖ్యాతి సాయియే.

క్రమ సంఖ్య: 208 ధారావాహిక సంఖ్య: 8578

*నేడు సంక్రాంతి ఉత్తరాయణ పుణ్యకాలం కాంతి క్రాంతిలకు కూడ ప్రారంభం
పర్తిలో నాలుగు దినములనాడు స్వామి నిర్వహించిన క్రీడల సంరంభం
నేడు ఆ క్రీడల్లో విజేతలైన విద్యార్థులకు పతకముల పంపక ఆరంభం
అది ఆ విద్యార్థులకు ఎనలేని ఉత్సాహాన్నిచ్చే సుమధుర సౌరభం.

క్రమ సంఖ్య: 209 ధారావాహిక సంఖ్య: 8579

*సంక్రాంతి యనగ కృషీవలుల కష్టార్జిత ఫలితముల పంట
పర్తి క్రాంతికి విద్యార్థులకు క్రీడల విజేతలకు పతకముల పంట
నేటితో పూర్తికానుంది చలికి భోగిమంటల పంట
క్రొత్త అల్లుళ్ల కోరికలు తీరబోతున్నవేళ ఇది వారికి పండగ పంట.

క్రమ సంఖ్య: 210 ధారావాహిక సంఖ్య: 8580

వ్యాయామం అవయవాలకు కలిగించవచ్చు పరుగులతో, క్రీడలతో
సాయిలా మంచిపనులు చేసి మనసుకు వ్యాయామం కలిగించవచ్చు
దానధర్మాలు చేసి జన్మకు వ్యాపకం వ్యాయామం రెండూ కలిగించవచ్చు
సత్యం, ప్రేమలతో జన్మరాహిత్యమే పొందికగా పొందవచ్చు.

క్రమ సంఖ్య: 211 ధారావాహిక సంఖ్య: 8581

విదేశీ వనితలు వారి కట్టుబాటులు మార్చుకొని
తెలుగింటి ఆడపడుచుల్లా చక్కగ చిక్కగ నిండుగ తనువంతా తీరుగ
చీర ధరించి ఫాలమున ఉదయించే సూర్యబింబములా గుండ్రనిబొట్టు పెట్టుకొని
ఆంధ్రత్వం అతివత్వం ఉట్టిపడేలా అలంకరించుకొని అరుదెంచటం ఆనందం కదా!
ఎవరికైనా వారికట్టు, బొట్టుల తీరుతెన్నులు ఒక్కుమ్మడి మార్చుకోవటం
అది అంతతేలికైన పనికాదు ఆ ఘనత స్వామిది వారికి వారిపై యున్న
అఖండమైన అచంచలమైన భక్తి ప్రపత్తులకు ప్రతీక అనవలెగాని అన్యం కాదు
అది అవనిలో మరెక్కడ కానరాని ఎనిమిదోవింత అదిన్ని
బెల్జియం రాజమాత లాటివారి విషయంలో ఆ మాత బెల్జియం భూమాత
రోజా ఉదయించే రోజా మాతలా రోజా మాతగా
మాతృత్వం రాజుకొంటున్నట్టుండే మాతృదేవోభవకు మాతృకంగా
ప్రకృతికి ప్రతిరూపంగా కృత్రిమంకాని అలంకరణలతో అలరారటం అభినందనీయం.

క్రమ సంఖ్య: 212 ధారావాహిక సంఖ్య: 8582

సత్యసాయి బాబావారికి వారి భక్తులకు సంక్రాంతి శుభాకాంక్షలందించాలనే కాంక్షతో
ఈ శుభప్రద పంటల ఫలప్రదవేళ సర్వమానవాళి సుఖసంతోషాలతో విలసిల్లాలని
నిత్యం ద్విసంధ్యల్లో భక్తిపాటల ఆలాపన అనంతరం ప్రవచించే సర్వేజనాః
సుఖినోభవంతు అని
ముమ్మార్లు ఉచ్ఛ స్వరంతో ఉర్విఅంతా వినపడేలాను అంతిమంగా శాంతి శాంతి
శాంతిః అన్నవిధంగాను సాయి దయతో ఆశీర్వాదాలతో జరుగాలని ఆకాంక్షిస్తున్నా!

క్రమ సంఖ్య: 213 ధారావాహిక సంఖ్య: 8583

సాయిబాబా విద్యాసంస్థలను ఉత్తమవిద్యార్థుల ఉత్పత్తి కేంద్రంగా విలసిల్లచేస్తున్నారు
ఈ ధ్యేయం వెనుక మహత్తరమైన ఆధ్యాత్మిక శారీరక ప్రగతిపథ ఉత్తమలక్షణాలు
విద్యార్థులను తయారుచేయటం వెనుక భావిభారత అద్భుత అవనికి అవనికను
అల్లటంగా
అద్భుతమైన ఆప్యాయతల ఆలోచనలతో సాయి సాగటం, సాగించటం అది నభూతో
నభవిష్యతి.





క్రమ సంఖ్య: 214 ధారావాహిక సంఖ్య: 8584

నేడు ఉత్తరాయణంతో పాటు ముక్కోటి ఏకాదశి పర్వదినం కూడ
దేవదానవులు మదించగా అమృతం వచ్చిన దినం హిరణ్యాక్ష హిరణ్యకశిపులు గొప్ప
శాస్త్రవేత్తలని వారు సూర్యచంద్రులను చేరగలిగారని
దుర్యోధన, రావణులు కూడ గొప్పవారని, వారి శారీరక కోర్కెల రుగ్మతవల్ల
వారు తమ గొప్పతనాన్ని కోల్పోయారని అది మార్చుకొన్నవేళ మహోన్నతులౌతారని
సాయి తన ప్రబోధములో మనల హెచ్చరించారు మానవునికి ఆటల్లో కూడ ప్రావీణ్యం
అవసరం అని
మనసును మన స్వాధీనంలో ఉంచుకోవాలని అది లేనినాడు నీవు నిర్వీర్యుడవౌతావని
చక్కగ బోధించారు.

క్రమ సంఖ్య: 215 ధారావాహిక సంఖ్య: 8585

సత్యం, ధర్మం కాపాడుకొనే మతి కాని కావలసినది బహుమతి కాదు
బహుమతులకన్నా నిజమతిని నీవు నిలబెట్టుకోమని వ్రాక్రుచ్చారు
ప్రేమకు పర్యాయపదం ధర్మం; ధర్మమే ప్రేమ ప్రేమే ధర్మమని చక్కగా చెప్పారు
సాయి
గుణవంతుడు, బలవంతుడు అయిన హనుమంతుడు రామపై ప్రేమతోనే సముద్రాన్ని
దాటగలిగాడు భుజబలంతో కాదన్నది సాయి అభిప్రాయం
ఆలానే మన రాజు సాయి గురించి వేలకువేలు ఎక్కడున్నా నిత్యం వ్రాస్తుంటాడు
అది ఎట్టా సాధ్యపడింది "లక్ష్యం మంచిదైతే లక్షలు కూడా వ్రాస్తాడు ప్రేమ చేతనే"
అని నాకున్నూ ఈనాటి ఉపన్యాసంలో నా పేరు చెప్పి
నాకు ఎనలేని పేరుప్రతిష్ఠలు కలుగచేశారు సాయి అందుకు వారికి నే కృతజ్ఞుడను
ఈ కితాబు కితాబ్ తనగురించి వ్రాస్తున్నందుకు దయచేయుట వారకి నాపైగల
దయకు అది తార్కాణం.

క్రమ సంఖ్య: 216 ధారావాహిక సంఖ్య: 8586

*సాయి స్వరబద్ధం న్యాయబద్ధంగా ఉంటుంది
సాయి స్వరపేటిక గాన పీఠికగా, జ్ఞానవాటికగా ఉంటుంది
సాయి స్వరం సర్వంతానై సౌకుమార్యంగా ఆ ఆహార్యం ఆహ్లాదంగా ఉంటుంది
సాయి స్వరం సప్తస్వరాల సాంగత్యంతో అలరారుతూ ఉంటుంది.

క్రమ సంఖ్య: 217 ధారావాహిక సంఖ్య: 8587

దినకరుడు నేటినుండి ధనకరుడు కాబోతున్నాడు తన ధనమైన ఎండ తీవ్రతను
హెచ్చించుటను ప్రారంభిస్తున్నాడు
మరి ఆరు మాసములు ఆగక ఆలా ఆలా సాగుతూ సాగరుని సైతం కొంతమేర
ఆవిరిగాంచి
ఆ ఆవిరిని విరివిగా విధిగా వర్షరూపాన మన కందించే మహాకార్యానికి శ్రీకారం
చుడుతున్నాడు సూర్యుడు
అందుకే నేటినుండి పుణ్యకాలంగా అందరు ఎంచి పూజిస్తారు పూరిస్తారా శంఖం
కాని సాయికి ఉత్తరాయణ, దక్షిణాయాణాలని లేవు సామాన్యులకు సాయబడుటలో
వత్సరం పొడవునా నిశ్చలంగా, నిలకడగా, నిబిడీకృతంగా, నిర్మమతగా సాగించటం
సంతోషం కదా!

క్రమ సంఖ్య: 218 ధారావాహిక సంఖ్య: 8588

*ఆలోచనలు సాయివి, అమలు జరిపేది భక్తులు, సేవాకార్యకర్తలు, విద్యార్థులు
ఆచరించేది ఆరంభించేది సామాన్యులకొరకు అసమాన్యంగా అనన్యంగా అన్యోన్యంగా
ఆదరిస్తున్నారు ఆంధ్రులు, అవనియావత్తు ప్రతిపత్తిగా ప్రపత్తిగా ఆ ఉత్పత్తులను
ఆరోగ్యం, విద్య, వైద్యం, జలం, గృహం ఇలా ఇలా ఎన్నో ఎన్నెన్నో
ఆ ఆ పనులు సాయి సంజ్ఞలు సైగలుగా మాత్రమునే అవే ఆజ్ఞలుగా ఆచరిస్తారు
త్వరితగతిన బాలురు, సేవా కార్యకర్తలు
అవి వారు ఆంక్షలుగా ఎంచరు ఆకాంక్షలుగా అభిమానించి ప్రేమతో ఆచరిస్తారు.

క్రమ సంఖ్య: 219 ధారావాహిక సంఖ్య: 8589

స్వామికి ఎప్పుడూ పంచటం ఉన్నదే
కాని అది వత్సరం వత్సరం ఆ పంచటం పెంచేస్తున్నారు
మొక్క నాటిననాడు చిన్నగా సన్నగా ఉన్నట్టు
పెరుగుతూ పెరుగుతూ ఫలాలనిస్తూ ఎదిగేకొలది ఎక్కవ ఫలాలనిస్తున్న రీతి
నది ఆరంభంలో చిన్నదిగానే యున్న అంత్యంలో ఎంతో విశాలంగా లోతుగా
ఉన్న చందంగా
సాయిన్ని ఎదిగే కొలది వితరణ, ప్రేమలు పంచటాలు పెంచుతూనే ఉన్నారు.





క్రమ సంఖ్య: 220 ధారావాహిక సంఖ్య: 8590

*సాయిది ప్రేమ సాగరము
సాయిది ప్రేమ పర్వతము
సాయిది ప్రేమ ప్రాకారము
సాయిది ప్రేమల మంత్రము
సాయిది ప్రేమల గాత్రము
సాయిది ప్రేమల గోత్రము
సాయిది ప్రేమల నేత్రము
సాయిది ప్రేమల శాస్త్రము
(గమనిక :- పై గేయము ఎనిమిది పంక్తులు కలిగి, పంక్తికి తొమ్మిది అక్షరాలుతో ఆది, మద్య, అంత్య ప్రాసలను కలిగియున్నది.)

క్రమ సంఖ్య: 221 ధారావాహిక సంఖ్య: 8591

*సాయి దానధర్మాలు దయాధర్మంగానే కాని దాయాది ధర్మంగా కాదు
సాయి దానధర్మాలు మర్మంగా కాదు మార్గదర్శకంగా చేస్తారు
సాయి దానధర్మాలు దానకర్ణుని మరపింపచేస్తాయి
సాయి దానధర్మాలు ఆదర్శం పరులకు, పామరులకు, సోమరులకు కూడ.

క్రమ సంఖ్య: 222 ధారావాహిక సంఖ్య: 8592

*నేడు సంక్రాంతి పండుగ ఇది పెద్ద పండుగ అంటారు
నేడు పదునాల్గవ తారీఖు ఇది పెద్ద నాలుగు తారీఖు
నేడు వైకుంఠ ఏకాదశి అకుంఠిత దీక్షతో జరుపుకొంటున్నారు
నేడు దానినే ముక్కోటి ఏకాదశి అనిన్నూ అంటారు అది భీష్ముడు కృష్ణార్జునులకు
శరణాగతియైన దినం
నేడు భీష్ముడు తన తల్లియైన గంగను అర్జునుని ద్వారా పాతాళగంగగా పైకి రప్పించిన
రోజు
నేడు భీష్ముడు స్వచ్ఛంద మరణం పొందిన ఉత్తరాయణ పుణ్యదినం అని సాయి
ఈ దినం ఉపన్యాసంతో చక్కగ వివరించి చెప్పారు.

క్రమ సంఖ్య: 223 ధారావాహిక సంఖ్య: 8593

సాయి స్వగృహంలో నేటి ఉపన్యాసమున అగ్రాసనాధిపత్యం స్వామినిగూర్చి లిఖించే
నా రచనలకు
నాకు కట్టబెట్టంగ అది అరుచిగయున్నదన్న కొందరి మోము చిన్నబోయినవేళ
అదేమీ లెక్కించక స్వామి మిక్కిలి ఉత్సాహంగా ఆ అగ్రాసనాధిపత్యానికి
నన్నెన్నుకోవటం
నా అదృష్టం మాటటుంచి ఆ దురదృష్టవంతుల ఆటకట్టించ నియక్తత నిజంగా
అభినందనీయం.

క్రమ సంఖ్య: 224 ధారావాహిక సంఖ్య: 8594

*నా సాయిసాహిత్యానికి సాధుత్వమే కాని సాధనత్వం లేదు శోధనత్వం అసలే లేదు
నా సాయిసాహిత్యం విష సాహిత్యం కాదు విషమ సాహిత్యము కాదు అది వినిమయ
సాహిత్యం
నా సాయిసాహిత్యానికి ఏ మిష లేదు అనిమిషే కాని అనునయనం లేదు నవ
నయనమే కాని
నా సాయిసాహిత్యంకు సాపత్యము లేదు సాయి సంతోషమే ఈ సాహిత్యానికి
మూలం, సంపద అదే సమూలం
నా సాయిసాహిత్యంకు పద రాహిత్యంలేదు పరమపద రాహిత్యమేకాని
నా సాయిసాహిత్యంతో అంతిమంగా నే కోరుకొనేది ఆజన్మాంత జన్మజన్మల
జన్మరాహిత్యం.

క్రమ సంఖ్య: 225 ధారావాహిక సంఖ్య: 8595

పర్తిలో రోజు రోజురోజు రాజు కొంటూఉంటుంది అది గణేష్ ఆలయంలో
గణేష్‌కు మోకరిల్లి ప్రదక్షిణ పూర్తికావించటంతో ప్రారంభం ఔతుంది
ఆపై సాయి ప్రాంగణంలో ఆశీనుడనై సాయిరాక కోసం చకోరంలా చక్షువులు
మూసుకొని
సాయిని ధ్యానిస్తూ ధ్వనిస్తూ వేచివేచి చూసిచూసి సాయి రాకతో ఆ దినం
ఔతుంది ప్రారంభం.





క్రమ సంఖ్య: 226 ధారావాహిక సంఖ్య: 8596

సాయి తన విశ్రాంతి మందిరం నుండి భక్తుల సమక్షంకు నడచి వచ్చువేళ
భక్తులు కొందరు భక్తితో ముక్తికోసం కొందరు, భుక్తికోసం మరికొందరు
వారి వారి సమస్యలను తోరణాలుగా గ్రుచ్చి లేఖారూపంలో అందించే వారిలో కొందరు
సఫలీకృతులు కానివారు ఉంటారు
ఆ అర్జీలను దర్జాగా శాంతంగా అందిపుచ్చుకొని వారిని సంతసం చేస్తుంటారు సాయి.

క్రమ సంఖ్య: 227 ధారావాహిక సంఖ్య: 8597

లోపాలు లేనివారు పాపాలు చేయనివారు అవనిలో అరుదు
ఆ బిరుదు ఒక్క సత్యసాయికే దక్కును ఏ దిక్కుల చూచిన ఎవరికి రాదది
అందరు ఏవేవో ఆశించి ఆఖరికి దానధర్మాలు చేసేవారినైనా మనం చూస్తూంటాం
కాని సత్యసాయి ఏ ఆశలు లేకుండానే ఆశయాల ప్రాతిపదికగా అన్ని మంచి కార్యాలు
చేస్తుంటారు.

క్రమ సంఖ్య: 228 ధారావాహిక సంఖ్య: 8598

ఈ పృథ్విపై ఏ రాజకుటుంబీకులైనా వారు దైవ ప్రతినిధులుగా
ఆవిర్భవిస్తారని మనందరి నమ్మకం ఆ నమ్మకాన్ని వమ్ముచేయక
రూప గుణగణాల్లో దానధర్మాల్లో ఎక్కువ శాతం మంది ఆలానే ఉంటున్నారు
పుట్టపర్తికి పదిరోజులనుండి బెల్జియం రాజమాత, ఆ వంశవారసుడు
సాయి ప్రత్యేక దర్శనానికి వేసారక వేచియుండటం వారి భక్తికి నిదర్శనం
వారు దైవప్రతినిధులే కావచ్చుకాని ప్రతినిధుల నిధియైన సాయి దైవమే కదా!
వారికే కాదు అందరికి.

క్రమ సంఖ్య: 229 ధారావాహిక సంఖ్య: 8599

వ్యాపకాలు, రూపకాలు ద్వాపరయుగంకన్న కలియుగంలోనే అధికం
ద్వాపరంలో కృష్ణుడు, త్రేతాయుగంలో రాముడు చూపిన మహిమలకన్న
కలియుగంలో సాయిరాముడు చూపినవి, చూపుతున్నవి, చూపబోయేవి
కడకంట మిన్నకుండక ఆయా గుణగణాలను నేను నా సాయిసుధా మాధురిలో
పొందుపరచ యత్నిస్తా
కనీసం పదిశాతం మహిమలనైనా నేను అందు చొప్పించ గలిగితే తప్పక
ఒప్పించగలను ఎవరినైనా కడకు నాస్తికులనైనా అదే నాకు ఆనందం ఆత్మానందం.

క్రమ సంఖ్య: 230 ధారావాహిక సంఖ్య: 8600

నే కనులు మూసుకొని సాయిని తలచుకొంటూ పిలచుకొంటూ కొలుచుకొంటున్నవేళ
అది అనుకోవచ్చు పరులు ధ్యానమనో, పరధ్యానమనో, పర్తినాధుని ధ్యానమని
వారికెట్లు ఎరుక?
ఎవరేమనుకొన్న నాకు తరిగేది ఒరిగేది లేదు తిరిగిరానివి ఆ క్షణాలు సాయి
నాలో ప్రవేశించి పల్లవి ప్రసాదిస్తారు ఆపైదాన్ని నేను పదపల్లవులతో పదనిస దారాలతో
మది ద్వారాలు తెరచి సాయి నెలవున ఆ వలను అల్లుతాను ఆ వలను ఆవల
జారనీయకుండా తేరిపారచూడకుండా నాచే ఆ వలకు ఆకృతినిచ్చి సాయి పూరిస్తారు.

క్రమ సంఖ్య: 231 ధారావాహిక సంఖ్య: 8601

ఎప్పుడు? ఎక్కడ? ఎవరికి? ఎన్నెన్ని ఎన్నదగినవి ఎందుకు సృష్టించి ఇస్తారు సాయి?
అది ఎవరికి అన్నది తెలియని రహస్యం ఆ గుట్టు విప్పగలవారు లేరు
అది జన్మజన్మల వారి వారి సాంగత్య తరువాయిల తరులతా బంధం ఆ సంబంధం
అని పెద్దలు సాయితో సాన్నిహిత్యం ఎక్కవగ గలవారు చెప్పిన మాటలివి గాని
చెప్పుడు మాటలు కాదు.

క్రమ సంఖ్య: 232 ధారావాహిక సంఖ్య: 8602

ముచ్చటగా మూడు నాలుగు పాఠశాలలు పాఠములు నేర్పగవలసినవారి కవి పీఠికలు
వాటికవి ఇటుకలు, సున్నం, గోడలు, పైకప్పు, గుమ్మాలు, కిటికీలు కీలకంకావు
ఆ బడి గుడి చెడుగుడిగా గాక హృదయం ఆ మెట్లపై నిడి తడబడక తదేకదీక్షగా
వడివడిగా ఒరవడిగా పాఠములు, సూక్తులు, దేశభక్తి గీతములు
గానము చేయుటతోసహా విలువలుగల వలువలే విద్యార్థులకు గప్పి విశ్వనాధుడైన
సాయిగూర్చి, సాయి సాయములుగూర్చి, దేవుడైన భగవాన్ సత్యసాయిగూర్చి, వారి
అవతారం ఆ అవతార కారణం పిల్లలకు బోధిస్తూ మరేవిషయంలో బాధించవలదని
బాలబాలికలకు దైవప్రేరిత మరియు దైవంగూర్చి కథలు కథలుగా
ఆ సరస్వతి సదనంలో సద్విద్య గరపాలని అపుడే సాయి వెచ్చించిన
రూప్యములకు సరైన న్యాయం ఉపాధ్యాయులు చేసినవారౌతారని
కాకున్న అది అపాత్రదానం ఔతుందని దాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు
సద్వినియోగం చేసుకొంటారని మనసా! వాచా! వాంఛిస్తూ ఆకాంక్షిస్తున్నా!





క్రమ సంఖ్య: 233 ధారావాహిక సంఖ్య: 8603

సాయి సంస్థలకు మా సంస్థ ఆయిన నాగార్జున కన్స్ట్రక్షన్ వారిచే
పుట్టపర్తిలో వేరు వేరు తావుల్లో నిర్మించిన నాలుగు పాఠశాల భవనములను
భగవాన్ సత్యసాయి గారి కర కమలములచే ప్రారంభించుటకు
గత రెండుమాసముల నుండి వేచియున్నవి విద్యార్థులు, రంగరాజన్ ఆదిగా గలవారు
స్వామిని ప్రారంబించమని రెండుమూడు పర్యాయములు అర్థించగ
రాజు వచ్చిన తరువాత చూచెదములే అని చెప్పటం, మరోపర్యాయం ఉత్తరాయణం
ప్రారంభంలో రాజు వచ్చిన తరువాత చేద్దామని చెప్పటం జరిగిందని
వారు నాకు కబురంపిఉన్నారు ఆ విధంగా నేను ఐదారుదినాల నుండి వచ్చి
ఆ కార్యక్రమం పూర్తిచేయమని అర్థించగ సాయి చూదములే అని చెప్పటం జరిగింది
కాని నేడు ఉదయం రాజూ! అని లోనికి పిలిచి ఆ పాఠశాలలను నీవే ప్రారంభించమని
ఆదేశించారు
అదేమిటి స్వామి తమ చేతులమీద కావలసినకార్యం నన్ను చేయమంటున్నారని
నేనొకింత అభ్యంతరం తెలుపగ ఆలాకాదు నీవే చేయమని ప్రేమపూర్వక ఆజ్ఞనిచ్చేశారు
మీదు మిక్కిలి పాఠశాల విద్యార్థులందరు వస్తారు నీవే కావించమని ఆదేశించారు
నాకు గత్యంతరం లేక స్వామీ తమరు నాకింత గౌరవం ఈయటం నా అదృష్టంగా
భావిస్తా బాబా అని వినమ్రంగా అంగీకరించటం జరిగింది
మరి ఇంకను నీకెన్ని రూప్యములు బాకీయున్నదనగ ఆ సంఖ్యను చెప్పేవరకు కూడ
విడువలేదు
ఆపై చిరంజీవి రావుగారిని రంగరాజన్‌గార్లను ఆలాచేయమని ఆదేశించారు
రేపు ద్వాదశి మంచిది ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభించమని పూర్తి పరిపూర్తి
ఆర్తితోనే ఆదేశించారు
మరోపర్యాయం నేను నసుగుతూ స్వామీ తమరు చేస్తేనే బాగుంటుంది అంటుండగానే
వద్దు నేనొస్తే మరలా ఎందరో వచ్చి గుమిగూడ్డం నా కిష్టంలేదు అని అంతటితో ఆ
విషయం ముగించివేశారు.

**క్రమ సంఖ్య: 234 ధారావాహిక సంఖ్య: 8604**

*విలాసం అనగ చిరునామా అని విలాసజీవితమని అర్థాలున్నవి
విలాసం వికటిస్తే విలాపంగా కూడ మారవచ్చు విలాసమే విలాపంగా ప్రకటిస్తే
విలాసం సల్లాపంగా సరిచేసుకొంటే విలాసరావు విలాసం మార్పుగావచ్చు
విలాసరావు దేశముఖ్ దేహీయని సాయిని అర్థిస్తే వారివిలాసం మారకపోవచ్చు తథాస్తు.

**క్రమ సంఖ్య: 235 ధారావాహిక సంఖ్య: 8605**

*దానం నిదానం అయినా ప్రధానంగా అది జరిగే తీరవలె
దానం దానంతటది రావాలి కాని నేర్చుకొన్న వత్తిడితో గాని వచ్చేది కాదది
దానం గుప్తదానంగా అపాత్రదానం కాకుండా చేయాలి
దానగుణం ఆ వదాన్యం ఆ వితరణ అవి తక్కిన వాటిలాగానే పుట్టుకతో పుట్టేవే
ఎక్కువ రాణిస్తాయి సత్యసాయి దానంలో.

**క్రమ సంఖ్య: 236 ధారావాహిక సంఖ్య: 8606**

*ప్రణవనాదం చేస్తూ పరిఢవిల్లుతూ సాయి పాదాలపైబడి
ప్రణామం సాష్టాంగప్రణామం అష్టాంగాలు వంచి అష్టసిద్ధుల సాయికి చేస్తూ
ప్రణయం పద పరిణయంగామారి సాయిసాహిత్య పయనం సాగిస్తూ
ప్రయాణం సరియైన దిక్కుకే సాగుతొందన్న నమ్మకంతో అడుగుముందుకు వేస్తున్నా!

**క్రమ సంఖ్య: 237 ధారావాహిక సంఖ్య: 8607**

*రాకా సుధాకరుడు చంద్రుడు
రాధా సుధాకరుడు కృష్ణుడు
రాధేయుడు దుర్యోధన విధేయుడు కర్ణుడు
రాజాధిరాజుల అధిదేవుడు సాయిదేవుడు
రాముడు సాయిరాముడు అయోధ్యా పర్తిలకు పావన పరమేశుడు
రావణుడు లంకకు అకలంకవీరుడు
రాక్షసులకు బాహుబలాఢ్యుడు రావణుడు దేవుడు, ధీరుడు
రామ సాయిరామ నామములకు భక్తులే దేవుళ్లు నాడు, నేడు.





**క్రమ సంఖ్య: 238 ధారావాహిక సంఖ్య: 8608**

*నాది అక్షరాల ధ్వని సాయిది ఆ అక్షరాల అక్షయ ప్రతిధ్వని
నాది పదాల పేరుపు సాయిది ఆ పదాలు ఆపదలపాలు గాకుండా రక్షించే ప్రక్రియ
నాది వాక్యాల వ్యాఖ్యానం సాయిది ఆ వాక్యాలకు ఉపాఖ్యానం ఉపోద్ఘాతం తెలిపే
నేర్పు సాయిది
నాది పాటల మాటల మూటలు సాయి ఆ పాటల మూటలకు మూలం!

**క్రమ సంఖ్య: 239 ధారావాహిక సంఖ్య: 8609**

*సాలు సాలంతా బాలునిగ అనకుండా
సాగేది సాయి ప్రశాంతినిలయ మందిరంలో
సాయి భక్తుల భక్తిగానం ద్విపొద్దుల సాగాల్సిందే
సాయి భజనలు ఆగవు పవనమైనా ఆగునేమో కాని
అరువదేడుల నుండి ఆగనిదీ అద్భుతకాండ.

**క్రమ సంఖ్య: 240 ధారావాహిక సంఖ్య: 8610**

*సాయికి కలదు దివ్యదృష్టి, నవ్యదృష్టి, భవ్యదృష్టి
సాయికి కలదు సాహిత్య సేవ్యదృష్టి, సవ్యదృష్టి, కావ్యదృష్టి
సాయికి కలదు భూగోళదృష్టి, ఖగోళదృష్టి, దూరదృష్టి
సాయికి కలదు ఆధ్యాత్మికదృష్టి, ఆత్మీయతాదృష్టి, అభ్యుదయదృష్టి
సాయికి కలదు అద్వితీయదృష్టి, అవ్యాజానురాగదృష్టి, అభీష్టసిద్ధిరస్తు దృష్టి
సాయికి కలదు అభిమానదృష్టి, ఆశీర్వాదదృష్టి, అద్భుతదృష్టి
సాయికి కలదు అనురాగదృష్టి, అనుభవదృష్టి, అభయదృష్టి
సాయికి కలదు ముక్కంటిదృష్టి, ముముక్షదృష్టి, ముప్పేటదృష్టి
సాయికి కలదు అనురాగదృష్టి, విరాగదృష్టి, సరాగదృష్టి
సాయికి కలదు సంచలనాలు సృష్టించే దృష్టి సంగీతదృష్టి, సరిగమల గమకపు దృష్టి
సాయికి కలదు మమతలదృష్టి, మహిమలదృష్టి, మహిమాన్విత దృష్టి
సాయికి కలదు సాయములదృష్టి, సాహసదృష్టి ఆయనది సాదృశ్యంలేని దృష్టి.

క్రమ సంఖ్య: 241 ధారావాహిక సంఖ్య: 8611

అవతారాలు పది సృష్ట్యాదినుండి సృష్టి అంత్యవరకు కలవి కడకది కలికావతారం
ఆది నుండి అవతారాలు మానుష రూపంతో గాక మత్స్య, కూర్మ, వరాహములతో
ఆరంభమై
మానవరూపములుగా ఆవిర్భవించి అంత్యములో ఆద్యంతము మరోరూపంగా గాక
సాయి రూపంగా సాక్షాత్కరించగ ఆ సత్యసాయి మనతో మనుచున్న అవతారంగా
వెలసె నీ పృథ్విలో.

క్రమ సంఖ్య: 242 ధారావాహిక సంఖ్య: 8612

*బ్రహ్మ సాయిబ్రహ్మ సాయి వాఙ్మయ బ్రహ్మ
బ్రహ్మ సాయిబ్రహ్మ మహిమల బ్రహ్మ మహేశ్వరబ్రహ్మ
బ్రహ్మ సాయి మమతలబ్రహ్మ మానవత్వబ్రహ్మ
బ్రహ్మ సాయిబ్రహ్మ భాషల, భావాలబ్రహ్మ బ్రహ్మలకు బ్రహ్మ
బ్రహ్మ సాయిబ్రహ్మ సాయి సృష్టించే బ్రహ్మ
బ్రహ్మ సాయిబ్రహ్మ బ్రహ్మ అన్ని మతాలను ఐక్యపరచే బ్రహ్మ
పరబ్రహ్మ వరబ్రహ్మ సాయిబ్రహ్మ.

క్రమ సంఖ్య: 243 ధారావాహిక సంఖ్య: 8613

*ఉదయమాయెను నేడు సంక్రాంతి వెళ్లిన మరుదినం
ఉదయమాయెను నా మదికి ఉదయమాయెను
ఉదయించే సూర్యునిలా నాలోను ఉదయిస్తున్నాయి సాయిపదాలు
ఉదయించేది రోజుకు రవి ఒక్కసారే కాని నాలోని పదాలు బాబా భావాలు
ఉదయించేది పలుమార్లు పలువిధాలు విధానాలు.

క్రమ సంఖ్య: 244 ధారావాహిక సంఖ్య: 8614

*ఏమని తెలుపుకోను తెలుపుకాని నలుపుకాని నాణ్యమైన ధన్యవాదాలు సాయికి
ఏ విధంగా ఆయన రుణం తీరగలదు, మారగలదు నా మనసు ఆ దెస?
ఏ ఏ విధాలు తీర్చుకొన్న, మార్చుకొన్నా మనసు మారక ఊరకనే ఉరకలు వేస్తోంది
ఏనాటి సంబంధమో ఇది ఈనాటికీ తడారిపోకుండా తడబడకుండ తరిస్తోంది
సాయీ.





క్రమ సంఖ్య: 245 ధారావాహిక సంఖ్య: 8615

నేడు ఎనిమిది గంటలకు స్వామి నిర్మించిన నాలుగు పాఠశాల భవనములను నను
ప్రారంభించమని
సాయి అనుమతి అదే బహుమతిగా గాని అందున బహుమతులు లేవు సాయికి
ఆయనది ఏకమతే
ఇక నా గతి ప్రగతిప్రథంలో పదముల పయనం చేయించి చేయించి
పూయించగవలె పదపుష్పాలను, ఆ పుష్పాలమాల సుమాల
మారుమాట లేకుండా సాయి గళమున అలంకరింపచేయ
నా శక్తివంచనలేక కృషిచేస్తానని కృషికి మించినది లేదు అదృష్టంతో అది రాదు
కాని సాయి ఆశీర్వాదంతో ఆశువుగా ఆ ధార ఏ ఆధారము లేకున్నా
సాయి దయవలన ధారాళంగా ధరణి ఉన్నంతకాలం ఉండే విధంగా ప్రవహిస్తుంది,
ప్రవచిస్తుంది.

క్రమ సంఖ్య: 246 ధారావాహిక సంఖ్య: 8616

ఎన్నని వ్రాయను ఇక ఏమని వ్రాయను ఎన్నతగినవెన్నో
ఈ సరికే లిఖించటమాయెను వెన్నుదన్ను తిరుగ ముందు ముందుముందు
అవి ఎట్లుండునో అందుకే సాయి అనుగ్రహంతో ఆయన
ఏ గ్రహంలో ఉన్నా ఈ గ్రహంలో ఉన్నంత వరకు
వారి ప్రోత్సాహ సహకారాలతో వారి ప్రోద్బలం నాకు బలంగా హలంగా
సాయి సాహిత్యపొలం దున్ని, విత్తులు చల్లి పదజలం ప్రవహింప చేయగోరుతున్నా!

క్రమ సంఖ్య: 247 ధారావాహిక సంఖ్య: 8617

నేను సాయి ఉపాసకుణ్ణికాను, ఉపవాసకుణ్ణికాను, ఉపన్యాసకుణ్ణికాను
కాని సాయియే సర్వంసహాగా సంచరిస్తున్నవాణ్ణి అదే ఆచరిస్తున్నవాణ్ణి సంచలనంగా
అది నాలో నిబిడీకృతమైయున్న నాడీమండలవ్యవస్థతో ఇమిడిపోయి ఉన్నవాణ్ణి
ఇక నా రుధిరంలో తెల్లకణాలు ఎర్రకణాల శాతంకన్న సాయికణాలే అధికం.

క్రమ సంఖ్య: 248 ధారావాహిక సంఖ్య: 8618
సాయి నాచే ప్రాథమిక పాఠశాలల ప్రారంభం ఆ సంరంభం చేయించటం
అది నాకు సాయి ఒసగిన ఒరవడిలేని, కాని కాంచన గౌరవం అననా!
గౌరవం అనే పదం చాలదు అంతకుమించిన పదం లిఖించుట నాకు శక్తి చాలదు
స్వయంగా సాయి ప్రారంభించుటకు ఏమేమిచేస్తారో అవిన్నీ మరిన్ని కూడ చేయటం
బాలబాలికలు దారిపొడవునా నిలబడి
పూలు చల్లటం, నాదస్వర మృధుమధుర మృదంగ రవములు, వేదమంత్రాలు,
నారికేళములు నాలుగు పర్యాయములు కొట్టడం, రిబ్బను కత్తిరించటం,
లోనికివెళ్లి పంచజ్యోతుల జ్యోతిని వెలిగించటం, స్వామిపటానికి పూలు సమర్పించటం,
పెను పూమాల పటమునకు వేయటం, హారతీయటం, పిల్లలకు ప్రసాదాలు పంచటం,
తీపి తీపి చాక్లెట్లు, బిస్కెట్లు అక్కడ ఉన్నవారందరికి పంచటం, వారిలో భక్తి పెంచటం,
ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులను ఉచితరీతిని సత్కరించటం
అందరిని ఆదరించటం, పలకరించటం ఆదిగాగల అన్ని కార్యాలు
వాటన్నిటికన్న ప్రేమమీర సాయి నాకు కలిగించిన ఆ సన్మానం అన్నిటికన్న దానితో
నాకు వచ్చిన కీర్తికిరీటానికి అదో కలికితురాయి.

క్రమ సంఖ్య: 249 ధారావాహిక సంఖ్య: 8619
సాయినిగూర్చి ఏమని వ్రాయను ఆమనియని అననా? అమరనాధుడని యననా?
అమరావతీ నాధుడననా? అమృతనాధుడననా?
కృత కృత్య కుబేరుడననా? మహిలోని మహిమల నాధుడననా?
మమతల, ప్రేమల, ప్రేమస్వరూపుడననా? ఏమని వ్రాయను?

క్రమ సంఖ్య: 250 ధారావాహిక సంఖ్య: 8620
*సాయికి లేదు చతురంగబలం కాని చతురతగల బాలబాలికల బలం కలదు
సాయికి లేదు ఆశ అత్యాశ నిత్యాశ ఏ ఆశ లేదు ఆశువుగా
సాయికి పదపదార్థాలు యథార్థాలుగా చెప్పటం తెలుసు ఇక మహిమలు, మమతలు
అవి చెప్పక్కర లేదు
సాయికి పదనిసల సంగీతం, పదాల భావార్థాలు, గూడార్థాలు నిగూఢంగా ఎరిగినవాడు.






క్రమ సంఖ్య: 251 ధారావాహిక సంఖ్య: 8621
అడుగో అల్లడుగో అల్లా, ఏసు, ఈశు, పరమేశు, బుద్ధ
అన్ని ముఖ్యమతాల దేవుళ్ల పటాలు సాయి చిహ్నంలో ఉండంగ
చిన్నమెత్తుకూడ మతానికి మతానికి మధ్య తేడా లేదని
అన్ని మతాలు చెప్పేదికూడ ప్రేమ, సత్యం, ధర్మం అని
అవనిఅంతా ఇది నమ్మమని అందుకే తన పతాకమున
ఆ అన్ని మతాల గుర్తులను గుర్తెరిగి అదే ఉంచిన ఉద్దండుడు సత్యసాయి.

క్రమ సంఖ్య: 252 ధారావాహిక సంఖ్య: 8622
ప్రొద్దుపొడవటం ఆగునేమో కాని ఏదేని ఒకదినం
నా మదిలో సాయి ఊహలు ఉదయించక పోవునేదినం
దినదినం దినదిన ప్రవర్ధమానంగా దివ్యంగా భవ్యంగా బాబా భాషలు ఆ భావాలు
ఉదయిస్తూనే ఉన్నవి గత ద్విసహస్రదినాల నుండి దేదీప్యంగా ఆ వెలుగులు
వెలుగుతూనే ఉన్నవి.

క్రమ సంఖ్య: 253 ధారావాహిక సంఖ్య: 8623
*సాయిచే పర్తిలో నిర్మించిన నాలుగు పాఠశాలలు
సాయి ప్రారంభించవలసి యుండగ వాయిదావేసి అది ఫాయిదా గాకున్నా
సాయి నన్ను ఉత్తరాయణంలో ప్రారంభించమనటం నేను కాదన్నా కాదూ కూడదని
సాయి నన్ను నీవే ప్రారంభించమనటం అది నాకు గర్వకారణమే మరి
సాయి సాగించవలసిన ఆ క్రియ నే చేయటం అలనాడు రాముడు
సాయిరాముడు అయోధ్యను భరతుని పాలించమని ఆనతీయగ, కఠినమే ఆయినా
కాదనలేని నిస్సహాయస్థితిలో భరతుడు పాదుకలు పెట్టుకొని పాలించిన రీతిగా
సాయి ప్రతినిధిగా నేను ఆయన ఛాయాచిత్రపటాన్ని అందుంచి ఆ ప్రారంభోత్సవం
గావించా తప్పనిసరి స్థితిలో
సాయి ప్రతిపదానికి ప్రతిదినం ప్రతినిధినే కాని ఈ దినం ప్రత్యేక ప్రతినిధిగా
సాయిసాహిత్యానికి వచ్చిన అబ్బిన అబ్బుర అరణంగా ఆ పర్యావరణంలో సాయి
ఆదరణ వితరణల వివరణల ఆ ఆవరణలో
సాయిరాముడే సాహసంగా అది ప్రహసనం గాకుండా సుఖప్రసవంగా సాగిన సాహిత్య
క్రియకది సంకేతం.

క్రమ సంఖ్య: 254 ధారావాహిక సంఖ్య: 8624

*వైకుంఠుని వైకుంఠం అకుంఠితంగా అదే నాకు గ్రామకంఠం కావాలని
వైకుంఠుని వైకక్ష్యకంగా ఏ వైరుధ్యంలేని విధంగా
వైశంపాయనుని దీక్షతో వైమనస్యంగా వైకుంఠపాళీ కేళీగా గాక
వైమనస్యం లేక సాయిసాహిత్యాన్ని సాగించు నేను వైఖానసంతో
వైకుంఠ ఏకాదశి పర్వదినాన పర్తిలో పరవశంగా ఏ వైరివర్గాల పోరు లేక పావనంగా
వైష్ణవాభిమానినైన నేను నేనుగా గాక అనేకానేక సాయిరూపములు తలచుకొంటూ
విద్యా. వైద్య, జల దానాలు చేసేటి సాయికి సాష్టాంగం చేస్తున్నా!

క్రమ సంఖ్య: 255 ధారావాహిక సంఖ్య: 8625

పుట్టలపర్తిగా ప్రసిద్ధి కెక్కిన పుట్టపర్తిలోని ప్రశాంతినిలయ ప్రాంగణంలో అడుగిడినవేళ
సాయివచ్చి తొలి పలకరింపు తొలకరింపుగా, మలి పలకరింపు మల్లెల గుబాళింపుగాను
మరు పలకరింపులన్నీ మరుమల్లెలే అయినా మరో మల్లె ఎందుకు? అట్టి సాయి
వట్టి సాయికాదు వనరైన సాయి, వరసైన సాయి నా వక్షస్థలాన కాపురముంటున్న
సాయికి సాష్టాంగం.

క్రమ సంఖ్య: 256 ధారావాహిక సంఖ్య: 8626

పర్తినాధుని గాలి అది ఆ సాహిత్యగాలి తిరగాలి నా చుట్టూ వలయంగా
ఆ గాలి ఆగాలి గాలిగా గాక ఆ విరిగాలి విరివిగాలిగా వీచాలి అది వీగాలి గాలిగా గాక
అది ఏ గాలి గాక ఎగిరే గాలిగానే గాని గాలివాటం గాలిగా గాక పెరగాలి పదపెనుగాలిగా
లేకున్న నే అలగాలి అది కారాదు అలగా గాలి నలగాలి గాలిగా గాక అది
నరగాలిగా గాక నారాయణగాలిగా ఆ సాహిత్యగాలి పదసిరుల పదనిసల గాలిగా
పేదవారికి ఉపయోగపడే సదరు గాలి సుడిగాలి, వడిగాలి గాలిలేని గాలి కారాదు
వేడిగాలి అసలే కారాదు చిరుచల్లని గాలిగా మెలగాలి ఆ గాలి
కడకది లాంచన సాయి చేలాంచల కాంచన గాలిగా బాబా బంగారు గాలిగా బాగైన
వత్సరాంతందాకా సాగాలి
సరితూగాలి విలువల ప్రాతిపదికగా తత్ గాలి వేకువ నుండి వేలవేల మణిదీపకాంతిగా
వెలగాలి తిరుగాలి
తిరగాలి గాలిగాగాక తరుగాలిగా తిరగాలి అరగాలిగా గాక ఆ గాలి పూర్తిగాలిగా సాగాలి
వాలు గాలిగా గాక వనరైన గాలిగా వాసనలేని గాలిగా మందమారుత గాలిగా
బుధవర్ణపు గాలిగా భగవాన్ సత్యసాయి మహిమల, మమతల గాలిగా మారుతి
గాలిగా మారుమ్రోగాలి.







క్రమ సంఖ్య: 257 ధారావాహిక సంఖ్య: 8627

*ఊహలు ఉప ఊహలు ఉత్తమాలే అపోహలు అధమం అవి అధికమైతే జీవనానికీ
అవరోధం విరోధం కూడ
ఊహలు ఊళ్లేలాలనుకొంటే రాతలు గాడిదలు కాయాలని ఉంది
ఊసులు ఊసుపోక చెప్పేవి అయితే ఉసూరుమంటాయవి ఊహాతీతాలుగా ఊసులు,
ఊహలు ఊరించేవిగా గాక అమలు జరిపేవారే వారెవ్వా! వారే సత్యసాయి.

క్రమ సంఖ్య: 258 ధారావాహిక సంఖ్య: 8628

దునియాలో సోనియాలు, బనియాలు, దనియాలు, ఏమున్నా లేకపోయినా
సాయిలా సాయములు చేసేవారు ఎవరున్నారు? ఎక్కడున్నారు?
ఉన్నారన్న ఉట్టిమాట కాదది గట్టిమాట, గుట్టులేని మాట, గుడ్డిమాట
ఎవరైనా సాయములు కొన్ని రంగాల్లో కొందరికి చేయవచ్చు
కాని సాయిలా ఎన్నో రంగాల్లో ఎందరకో చేయుట ఎవరివల్ల ఔతుంది
అందుకే అందలం అందుకోవాలని ఎందరికో ఉన్నా ఎందరందుకోగలరది?

క్రమ సంఖ్య: 259 ధారావాహిక సంఖ్య: 8629

*కష్ట సుఖాలు కావడికుండలంటారు కాదనగలరా! ఎవరైనా! ఎక్కడైనా!
కష్టాలు నను కసురుకొంటున్నవేళ, ముసురుకొంటున్నవేళ
కష్టాలను కాలమే కడతేర్చాలని కడు నిరాశకు లోనైనవేళ
కష్టాల కడలి నుండి, నా ఒడలిపై కాలనాగు కాటేయువేళ సాయియే
దాన్ని మెడపట్టి ఒడిసిపట్టి నాగలోకానికి విసిరికొట్టి నను రక్షించె.

క్రమ సంఖ్య: 260 ధారావాహిక సంఖ్య: 8630

*మరలకు మరలా మరలా తిరగ్గానే అరుగుదల ఎక్కువౌతుంది
మరదలు పెరుగుదల వర్షాకాలం వరదలా ఎక్కువౌతోంది కాని
మరమనుష్యుల్లా మనుష్యులు మమతలు లేక మండిపోతున్నారు అయినా
మరకతంలాటి సాయి మరమనిషి కాదు మమతల, మహిమల దేవుడు.

**క్రమ సంఖ్య: 261 ధారావాహిక సంఖ్య: 8631**

*పూలు, పాలు, మురిపాలునాకు; పూలు పాలను నిర్లక్ష్యం చేసేవారన్న కోపాలు
పూలు, ఫలాలు, పొలాలు, హలాలు జలాలున్నగాని అవి బ్రతికి బట్టకట్టలేవు
పూలు భగవంతునికి కానుకగా ఇస్తాము ఆ కానుక చాలకేమో కినుక భగవంతుడు వహించినవేళ
పూలు పాలు ఫలాలకు జలాల మాటెట్లున్నా మానవుని దాహార్తి తీర్చుటకే జలాలందని ఈ రోజుల్లో
పూలు పాలకన్నా గుక్కెడు నీళ్ల ఈయలేక నీళ్లనములుతున్న ప్రభుత్వాలకన్న
పూలు పాలుకన్న ముఖ్యమైన జలాలు జనులకు సాయి అందివ్వటం జయం, దిగ్విజయం కాదా!

**క్రమ సంఖ్య: 262 ధారావాహిక సంఖ్య: 8632**

నా జీవితంలో ఎన్నో దృశ్యాలు తిలకించాను
ఆ దృశ్యాలు ఆనాడే అటునిటు మరునాడైనా మరచిపోతాను
కాని ఓ దృశ్యం అదృశ్యం కాకుండా ఆత్మతో అతుక్కుపోయింది
అ దృశ్యమనగా అది నా ఆత్మబంధువు బాబా సత్యసాయిబాబాది
అది ఈ జన్మబంధం కాదనుకొంటా గతజన్మలో షిర్డీలో కలిసున్నాం
ఈ జన్మలో పర్తిలో కలిసుంటున్నాం వచ్చే జన్మలో అనగా
ముచ్చటగా మూడు జన్మల్లోను కలిసుండబోతున్నాం
ఆ దృశ్యమే అవనికి అవనిక కావాలని కలకంటున్నా!

**క్రమ సంఖ్య: 263 ధారావాహిక సంఖ్య: 8633**

వయస్సుడగవచ్చు నాకు మనస్సుడగ లేదు
మనసుకు వయస్సు రాదు అది నిత్యయవ్వని, జవ్వని
నే ప్రేమించిన సాయి చేయి విడువను ఏడడుగులు వేయకున్నా
నడుస్తా కలిసి కలకాలం కలం ఊతకర్ర చేసుకొని
అ ఆ లు ఊకొడతా సాయి ఏం చెప్పినా, ఏంచేసినా
ఎందుకంటే ఆయనెపుడు మంచి మాటలు, మంచి పనులే చేస్తారని.





**క్రమ సంఖ్య: 264 ధారావాహిక సంఖ్య: 8634**

అవనిలో అర్ణవం అలలు పౌర్ణమికి పెరిగి పరుగులు పెడతాయంటారు
ఆ పౌర్ణమిరోజు అలలులా నా కలలు కలకాలం కాంచన కలలుగా
ఉద్దీప్తి పొందుతూ ఉత్తముడైన సాయిగూర్చి అక్షరాలు కూర్చి ఆ అక్షరాలు
పౌర్ణమి అలలులా అధికమై సాయిపదాలు పదిలమై ప్రాణం పోసుకొంటుంటాయి.

**క్రమ సంఖ్య: 265 ధారావాహిక సంఖ్య: 8635**

ఎందరో మంచివాడు కాదని మొండిగా వాదించినా మండిపడిపోరు సాయి
మీదు మిక్కిలి మమతలు పంచి మంచివారిగ మార్చాలని యత్నిస్తున్నారు
ఎందరు ఎన్నివిధాల విమర్శిస్తే అంతమంది మరింతగా సాయిని ఆశ్రయిస్తున్నారు, ఆరాధిస్తున్నారు
కొందరు ఎందుకు విమర్శిస్తున్నారంటే అది వారికి సాయి గురించి నిజం తెలియక కావచ్చు
మరికొందరు కొంటెవారు, కుర్రకారుతోపాటు పాటుపడుతున్నారు తక్కిన స్వాములు కొందరన్నది కూడ
ఒక అంశం దాన్నిసారాంశంగా తీసుకొని అపవాదులు వేస్తున్నారన్నది కూడ వింటున్నాం.

**క్రమ సంఖ్య: 266 ధారావాహిక సంఖ్య: 8636**

*రామ రామ సాయిరామ మమ మనసు మననం చేయుటలో కోరదు "విరామం"
రామ రామం సాయిరామం సాగుతూ సాగుతూ తూ తూ మంత్రంగా గాక తూగుతుంటుంది
రామ రామం సాయిరామం త్రాగుతుంటుంది తేనెటీగ మకరందం గ్రోలినట్టు
రామ రామం సాయిరామం విరామమెరుగక విరాగమెరుగక రాగమై
రామ సాయిరామ రాగమై సాగుతోంది సతతం అందుకే వారికి నా ప్రథమ ప్రణామం
రామ రామ మరామరా గా మారినా మారదు నా మనసున మననం అదే రామ రామ సాయిరామం.

**క్రమ సంఖ్య: 267 ధారావాహిక సంఖ్య: 8637**

*విదేశీయానం వద్దు వివాహయానమూ కాదు ముద్దు పర్తి పయనం అది ఖద్దు
విగ్రహావిష్కరణ అది నడువలేని రాయి; నడిచే సాయి కాదు
విశేషాలన్నీ సశేషాలైనవేళ అది విశేషమెట్లగు? వినోదమూకాదు వివేకమూ కాదు
వినమ్రంగా పరిస్థితుల అవగాహనతో పర్తి చేరిపో ఆపై అన్నీ ఆయనే చూచుకొంటారు

క్రమ సంఖ్య: 268 ధారావాహిక సంఖ్య: 8638

స్వామి నను "నీవు నీ కుమారుని తీసుకొని రమ్మ బెంగుళూరు ఆసుపత్రి
ప్రారంభంరోజున వారితో తను ఎక్కువకాలం వెచ్చించలేక పోయానని"
మా పిల్లలను వారు చూడగోరి ఆహ్వానించటం
అది నిజంగా మా పిల్లల అదృష్టంగా భావిస్తాను బాబాజీ.

క్రమ సంఖ్య: 269 ధారావాహిక సంఖ్య: 8639

ఆహార విహారాల కన్న వ్యవహారాలు, వ్యాపారాలు, వ్యవసాయాలు అపారంగా చేయ నిచ్చగిస్తాను
అది ఆది నుండి నాకు చేతనైన చేతనం ఆ కేతనం అది నేడు అచేతనంగా మారి
స్వామి కేతనం ఎగురువేయ ఎగిరి గంతేస్తుంది ఎరిగిన నా మనసు
ఉత్సుకతను ఉల్లము కోరుకొంటుంది అది బెల్లము, అల్లము ద్వంద్వగా సాగుతోంది
ఒక అల్లము అల్లంతదూరాన బెట్టి బెల్లముగా మార్చె బల్లెము ఉపయోగించనక్కర లేకుండానే అది అన్ని ఆరడులు
అధిగమించి ఆ అనంతుని అందుకోవటానికి ఆత్రుత పడిపోతుంది.

క్రమ సంఖ్య: 270 ధారావాహిక సంఖ్య: 8640

*నా స్వగతం రజితం అది రాగరంజితం
సాయి స్వగతం కాంచనం కాంచగల కూజితం
నా స్వగతం స్వచ్ఛందం నిచ్చల ప్రమిద దీపం
సాయి స్వగతం స్వాగతం అది నిరాశ్రయుల ప్రదీప మణిదీపం
నా స్వగతం ఒకింత స్వార్థమిళిత రూపం
సాయి స్వగతం స్వార్థరహిత స్వరూపం
నా స్వగతం పదపారవశ్య ఆవస్య రహస్యం
సాయి స్వగతం మమతల, మహిమల సౌమనస్యం.

క్రమ సంఖ్య : 271 ధారావాహిక సంఖ్య : 8641

*రామ శ్రీరామ సాయిరామ సత్యసాయిరామ సంగీతసాహిత్యాల సార్వభౌమ
రామకు సాయిరామకు సాంకేతికంగా లేదు వ్యత్యాసం ఆయన సాకేతరామ
రామకు సత్యసాయి సంకేతం సత్యం అంటారు అదే తనకు హరేరామ
రామకు రామ శ్రీరామ రామ సాయిరామ సాఫల్య సౌశీల్య సంపదల వితరణల రామ.





క్రమ సంఖ్య: 272 ధారావాహిక సంఖ్య: 8642

*కోటి జనం కోనేరు జలం తినేరు అన్న అది తప్పు, త్రాగేరు అన్నయెడ ఒప్పు
కోటి మంది సాయికి మహిమలున్నవన్న అది తప్పు, సాయికి మహిమలు హస్తగతం అన్న అది ఒప్పు
కోటి రూప్యముల ఆప్యాయములు సాయి సొత్తన్న అది తప్పు, విలువకట్టలేనిది వారి ఆప్యాయతన్న అది ఒప్పు
కోటి జనులు సంవత్సరానికి సాయిని తిలకిస్తారన్న అది తప్పు, కాని కోట్లాది మంది నిత్యం తలుస్తారన్నది ఒప్పు
కోటి తప్పులు చేసిన కోమటిచనటి ఒక ఎత్తు, కోటి ఒప్పులు చేసిన సాయి ఒక ఎత్తు ఆయనకదే ఒప్పు
కోటి నక్షత్రాల కాంతియన్న అది తప్పు, కోటి సూర్యుల కాంతియన్న అది ఒప్పు.

క్రమ సంఖ్య: 273 ధారావాహిక సంఖ్య: 8643

*సాయిసాహిత్యానికి సానబడుతున్నా, స్నానమాడిస్తున్నా, అభ్యంగస్నానం చేయిస్తున్నా
సాయిసాహిత్యానికి తేనెసోనలు కురిపిస్తున్నా అందుతో సాయిని మరపిస్తున్నా
సాయిసాహిత్యాలయానికి నేను పూజారిని ఆ సాయిసాహిత్య సున్నితత్వానికిపూబోణిని
సాయిసాహిత్య సంపదలకు సామ్రాట్‌ను అందు విరాట్ స్వరూపుడను.

క్రమ సంఖ్య: 274 ధారావాహిక సంఖ్య: 8644

నా సాయిసాహిత్యానికి ఆ ఆ ఆణిముత్యాలకు సాధుత్వమే కాని సాదాతనం లేదు
అందున దివ్యత్వమే ద్యోతకమౌతుంటుంది ద్విసంధ్యలు అది దేదీప్యరాగంగా
అనురాగంగా అది ఆలానే అలరారుతూ ప్రతిక్షణం అప్రతిహతంగా ప్రతీక్షించకుండానే
ప్రత్యక్షమౌతూ నా ప్రతి అణువణువున అంతర్లీనంగా అతుక్కు పోతుంటుంది.

క్రమ సంఖ్య: 275 ధారావాహిక సంఖ్య: 8645

*పరిమళం పద పరిమళం వెదజల్లుతోంది "శ్రీ సాయిసుధా మాధురి"
పరిపూర్తి ఆర్తితో ఆర్తనాదంగా గాక వినోదంగాను గాక
పరిస్థితులను పర్తినాథుని సర్వస్థితులను ఆకళింపుచేసుకొని
పరిచయం కొద్దిమాత్రమే అయినా అది ఎంతో ఎన్నో దశాబ్దాల
పరిచయంగా ప్రణవఘోషగా అది వల్లిస్తూనే ఉన్నా.

క్రమ సంఖ్య: 276 ధారావాహిక సంఖ్య: 8646

నేటికి నా సాయిసాహిత్యం చితికిపోలేదు, చితికి చేరటమూ లేదు
చతికిలబడనూ లేదు చిటికెలో సహస్రావధానం చేయు శక్తిని
సాయి నా కనుగ్రహించంగ ఆ అనుగ్రహంతో అనుంగు అవగాహనా అమృతోక్తులు
రచిస్తూ ఆ రుచికి నేను రుచిమరిగి సాయికి ఆ రుచి అరుచి గాక అందిస్తున్నా!

క్రమ సంఖ్య: 277 ధారావాహిక సంఖ్య: 8647

*సరిసరి వివిధ విధ విరివిగా విరులు ఆవిరులుగా ఆ విరులు
కరి మకరి పోరుగాగాక సరిసరి సాయితో సరియనక ఏమనక
వారివారి వానర నర నారాయణ క్షేత్రంలో ఆ పాత్రంలో అపాత్రం కానీయక
నారికేళపాకంగా నారినారి నడుమ మురారిగా సవారి చేయక సాగిస్తున్నా
సాయిసాహిత్యాన్ని
దరిదరి అందరితోను గాక కొందరితో కొంటెగా వింటి నారిగా వీనుల విందుగా
చేరిచేరి చేరిపోయిన నాకు కావ్యం కరతలామలకమైపోయింది.

క్రమ సంఖ్య: 278 ధారావాహిక సంఖ్య: 8648

*సాయి కసాయి కాడు ఆయన గోసాయి అందున సహాయసూరుడు మన సాయి
సాయి ఆధ్యాత్మిక వ్యవసాయి పేదల వ్యయములకు సాయమందించే సహాయసాయి
సాయి వేదనల ఆవేదనలను తొలగించే మన సాయి మహాసాయి
సాయి ఏ విధ ఎన్నడు అసహనం ప్రదర్శించరు మంచి చెడ్డల రెంటిలోను సమానం.

క్రమ సంఖ్య: 279 ధారావాహిక సంఖ్య: 8649

*దాసుని తప్పులు దండముతో సరి అంటారు
దాసోహమన్న ఈ దాసుని తప్పులు ఏ దండముతో సరి సాయీ!
దాహ దాసోహంతో గొంతెండిపోయిన ఈ దాసునికి సాయి ప్రేమదండమే సరైనశిక్ష
దాఖలు చేసుకొంటున్నా సాయీశా! మీ మ్రోల నా ఈ అర్జీని అందుకొని అందుకు
అనుగుణంగా నన్నాదరించవయా! దాన్ని నాకు దఖలపరచవయా!





క్రమ సంఖ్య: 280 ధారావాహిక సంఖ్య: 8650

*వృక్షపు మొదళ్లు ముదుళ్లు, ముదుసళ్లు కావచ్చు కాని
వృక్షపు చిటారుకొమ్మల చిగుళ్లు, పగుళ్లులేని పసిపాపలు
వృక్షపు ఫలాలు ఫలవంతంగా పండాలి గాని బలవంతం చేస్తే అది కాదు రాదు
వృక్షంలా సాయికూడ తన సాయపు ఫలితాలు కోరిన, కోరకున్న ప్రజలకందిస్తూనే
ఉన్నారు
వృక్షం తన ఫలాలను రాళ్లతో కొట్టేవారికిసైతం నీడను, ఫలాలను ఇస్తూనే ఉంటుంది
వృక్షపు రీతిగానే మాటలతో, అభాండాలతో తన వృక్షంను బాధించేవారికి సైతం మంచినే
చేయటం అది భగవానుడైన సాయి నైజం.

క్రమ సంఖ్య: 281 ధారావాహిక సంఖ్య: 8651

*పంచపాడవులు పంచమని కోరిరి కృష్ణుని రాయభారంలో కనీసం ఊళ్లు ఐదు
దుష్టులైన దుష్టచతుష్టయం కౌరవులు అట్టి కృష్ణుని చేయయత్నించారు ఖైదు
మీదు మిక్కిలి అనుభవం కౌరవులకే అయినది కడకు కషాయంచేదు
అది భగవాన్ కృష్ణుడు పరమాత్మయని తమ పన్నాగములు పారవని ఆ ఇంగితజ్ఞానం
వారికి లేదు
ఆలానే మన భగవాన్‌ను ద్వేషించేవారు దూషించేవారు కూడ ఎన్నటికి కాలేరు యోధు
అయినా వారు ఆలానే చేస్తుంటే సాయి వద్దన్నా వారి భక్తులే అట్టివారిని మోదు
తెలియక కొందరు సాయిని ఏమేమో అన్నా ఆ తదుపరి వారి తప్పును తెలుసుకొని
జీవితంలో అనుకొంటారు మరి మారరాదు
ఆలా మారినవారు అసలు భక్తులకన్నా ఎక్కువ చూపుతారు సాయిపై భక్తి అపుడెవరి
ఎత్తుగడ ఇక వారిపై పారదు
మాటవరసకైనా వేళా కోళంగానైనా వారి స్థిరచిత్తం ఎన్నటికిక మారదు
అట్టివారి దృఢాభిప్రాయం అదే సదాభిప్రాయమని నమ్మి మార్చుకోరు ఓర్చుకోరు
వారి జిహ్వ నేరదు
లేకున్న వారి మది హృది అట్టి సందర్భాల్లో తారసపడి కన్నీరు కార్చదు
ఎవరేమన్నా బాబా భవంతికి ప్రేమ ఇటుకలు, కిటుకులు లేని కిటికీలు వారి అఖండ
ప్రేమ పేర్చదు
సాయిసాహిత్య సంద్రములో పడవ చుక్కాని లేకున్నా ఒక్కడినైనా నేను ఈదు
అట్టివేళ అది గట్టి నౌక కాకున్నా ఓటి పడవయైనా నాకు రాదు అపవాదు.

క్రమ సంఖ్య: 282 ధారావాహిక సంఖ్య: 8652

నా వక్షమున సాయి కొలువైయున్నాడు ఆయన నా పక్షము
పక్షపాతమనుకొంటా సాయికి లేకున్న నాకు అంతటి ప్రేమ
పంచటమేమి? అది దినదినం పెంచటమేమి పంచపాళిలో ఉంచినా
పాళి లిఖించే పదివేల పాటలను ప్రపంచానికి ఎరుక పరచటమేమి?
పక్షపాతమనవలెనా? పంచాక్షరీమంత్ర మనవలెనా?
పంచపాండవులన్న కృష్ణభగవానునికున్న అపార ప్రేమలా
సాయి భగవానుడు నాపై చూపే ప్రేమకు నా పంచప్రాణాలు పంచినా
ఆయన రుణం తీరదు అది కాదనే వారి ఎవరి ఎత్తు పారదు.

క్రమ సంఖ్య: 283 ధారావాహిక సంఖ్య: 8653

*కుంతలాల కులీనుడు సాయీశుడు, శకుంతలా, దుష్యంతుడు కాదు
కురుల వీరుడు కాని పాంచాలిని కురులుపట్టి ఈడ్చిన కౌరవుడు కాడు
కుమిలిపోడు కమిలిపోడు కుసుమించిన కుంకుమ కుసుమంలాటి వాడు
కురుచవాడేకాని శారీరకంగా సాయములు, మమతలు, మహిమలు ప్రేమలు
పంచుటలో బహుపొడగిరి.

క్రమ సంఖ్య: 284 ధారావాహిక సంఖ్య: 8654

సాయినిగూర్చిన నా కవితల కోరికలు తారకలై తళుక్కున మెరుస్తాయి మస్తకంలో
ఆపై పుస్తకం తీసి కలం అందుకొని అక్షరాలు ఆరంభించి
అక్షయంగా అక్షరాల గాది నుండి గాదిలి పదాలు గాలి నుండి
సాయి నా మదిలో జొప్పించి, కుప్పించి కురిపిస్తారు చిక్కని చక్కని పదాలు
ఆపై అది శ్రీ సాయిసుధా మాధురి కావ్యమై కలకాలం నిలిచే విధంగా
అందుకు అనువైన పల్లవుల పదాలు పందేరంగా గాక ఓ నిర్దిష్ట ఆశయంతో
స్వామి పంపిస్తుంటారు.

క్రమ సంఖ్య: 285 ధారావాహిక సంఖ్య: 8655

కష్టపడకుండా ఇష్టపడే నష్టపడకుండా సంతుష్టిగా
సాయిసాహిత్యాన్ని సాగిస్తున్నా సంప్రదాయ బద్ధంగా
అందుకు సాయి నను అధికారికంగా ఆదరిస్తున్నారు
అందుకే వారికి నా హృదయపూర్వకమైన అపూర్వంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా!







క్రమ సంఖ్య: 286 ధారావాహిక సంఖ్య: 8656

*సంకటి రాగిసంకటి చేయదు సందడెక్కువ సంగతి దండి
సంకటి రాగిసంకటి తినే సాయి సాయములెన్నిచేస్తున్నా సందడిచేయరు
రాగి అన్నం కన్న తెల్లన్నం కంటికి నదురుగా తెల్లగా ఉన్నా
రాగిసంకటి తెల్లని వరిఅన్నం కన్న ఆరోగ్యంలో ద్వితీయమే సాయి సాయముల్లా
ప్రథమం కాదు

క్రమ సంఖ్య: 287 ధారావాహిక సంఖ్య: 8657

*నా సాయిసుధా మాధురి సాహిత్యం సాయికే సమర్పయామి కారాదది అన్యులకు
సర్పయామి
నా సర్వశక్తి యుక్తి సంపదలు సాయిసాహిత్యంతో పాటు చేస్తా అర్పణం
అవసరమైన వేళ
నా కుంటుంబమంతా సాయికి సహకరిస్తారని ఆశిస్తూ ఆదేశిస్తున్నా
నా ఆదేశాలు, ఆవేశాలు, ఆదర్శాలు అన్నీ సాయి ముంగిట ముడుపు కట్టేశా!

క్రమ సంఖ్య: 288 ధారావాహిక సంఖ్య: 8658

*భూదేవిపై పంటలు పండాలంటే కార్చాలి వరుణదేవుడు కన్నీరు
భూ ప్రపంచం చల్లగుండాలంటే సాయిదేవుడు చాల్లాలి పన్నీరు
భూమాతకు జామాతలా సాయిమాత సర్వంసహా సహాయాలందించేది ప్రేమ మున్నీరు
భూ జనులకు మమతల పరిమితి అపరిమితంగా అందించే జలం నేడది తమిళ
తమ్ముళ్లకు తన్నీరు
భూగోళం భౌగోళికంగా ఖగోళభాగంలోని ఓ భాగం అందు మూడోవంతున్నారు
భూ భౌతికం సంకేతం సాయి జన్మకు సాంకేతికంగా చూచినా అది ఆవిరి ఆ విరిన్నీరు.

క్రమ సంఖ్య: 289 ధారావాహిక సంఖ్య: 8659

*ధర్మార్థ కామమోక్షాలు దైవికం వైదికం అవి నైతికం నెరవేర్చవలసినవేళ కాని
ధర్మఅర్థకామాలు మామూలుగా కృషిచేస్తే ఎవరైనా ఆచరించవచ్చు కాని మోక్షం
ధర్మాధర్మ విచక్షణలతో వచ్చేదికాదు సర్వధర్మాన్ పరిత్యజ్యమమేకంగా వచ్చేది మోక్షం
ధర్మ రక్షణ, సత్యం వధ ధర్మం చరగా విరివిగా వితరణలు చేయు సాయిలాటి ఏ
ఒక్కరికో మోక్షం కరతలామలకం.

క్రమ సంఖ్య: 290 ధారావాహిక సంఖ్య: 8660

పిలిచితిరా ఆ పిలుపు వలపుగా సలుపు నిను ఆ వలపు ఆవలకు నెట్టక నను ముట్టక
నిను ముట్టడిచేయు నను నన్నుగా ఎంచి నిన్ను వేడు నన్ను మన్నించు సాయీ!
అలుగక అలుపెరుగక నీ తలపులే నాకు వలపులుగా వల్లెవేసుకొంటూ
మల్లికగా సాయిమా తల్లిగా తలపోస్తూ తలపోస్తూ ఆ తలపులతోనే తరించాలని
ఆకాంక్షిస్తున్నా!

క్రమ సంఖ్య: 291 ధారావాహిక సంఖ్య: 8661

మనకు నచ్చకపోతే మల్లెచెండుకూడ ముళ్లబండలా కాన్పిస్తుంది
నచ్చిన మెచ్చిన విషయమైనా మనిషైన మనకు మ్రానైనా మల్లెమాలలా గుబాళిస్తుంది
పనికిమాలిన బాబాలైనా పనికొచ్చే బాబాలుగా బాల బాబాలుగా ఎంచుకొని
సంతోషిస్తారు కొందరు
పతివ్రతనైనా పతితని ప్రలాపాలు, పాపాలు, కోపాలు ప్రదర్శిస్తారు కొందరు
దుర్మదాంధులు.

క్రమ సంఖ్య: 292 ధారావాహిక సంఖ్య: 8662

దారిద్ర్యానికి దరిద్రం కరువా? కడలికి కెరటాలు కరువా?
భూమికి కొండలు బరువా? మల్లయోధునకు కండలు బరువా?
మత్స్యాలకు ఈత నేర్పవలెనా? మల్లెలకు సువాసనలు కూర్పవలెనా?
కోతికి చెట్టు లెక్కటం కొత్తకాదు, నాతికి పిల్లలు కనటము వింతకాదు
త్రాచుపాముకు కాటువేయటం, తేలుకు, నల్లికి, దోమకు కుట్టడం సహజం
భగవాన్ సత్యసాయి బాబాకు మహిమలు, మమతలు కలవని అవి కల్లకాదని
చెప్పనవసరం లేదుకాదా!

క్రమ సంఖ్య: 293 ధారావాహిక సంఖ్య: 8663

చెట్టు చెట్టు కలిస్తే అదౌతుంది వనము
తిట్టు తిట్టు కలిస్తే అదౌతుంది బూతుల పంచాంగము
చెట్టాపట్టాలేసుకు తిరిగితే పండుతుంది వారి ప్రేమ పంట
మమత, మమత కలిపితే మహిమ, మహిమ కనబరిస్తే ఔతారు సత్యసాయి.





క్రమ సంఖ్య: 294 ధారావాహిక సంఖ్య: 8664

తూర్పున మార్పులేని సూర్యభగవానుడు
ఈశాన్యం ఈశ్వరుడు, ఉత్తరాన ఉత్తానపాదుడు
ఆగ్నేయం అగ్నిదేవుడు, పడమర పరమేశుడు
దక్షిణా దక్షుడు, వాయువ్యానందనడు
నైమిశారణ్యంలోని నైరుతి, మారుతి ఈలా
దిక్కులన్నీ అష్టదిక్కులు, ఊర్ధ్వంలో ఆకాశం
అధోదిశ పాతాళం కలిగి యుండంగ
ఇకసాయి ఏ దిక్కునుండి ఉద్భవించగలడు?
ఇందుగలడందులేడను విధంగా భగవాన్ సాయి
అన్ని దిక్కులు అంతర్భాగం నుండి ఆవిర్భవించగలడు.

క్రమ సంఖ్య: 295 ధారావాహిక సంఖ్య: 8665

*సాయి సాహిత్యముతో నాకు కలిగె తేజము, ఉత్తేజము అది కాలేదు ఉత్త తేజము
సాయి దయతో ఆ తేజము సాయిసాహిత్య తేజోమయమై విరాజమానమై
విరాజిల్లుతోంది
సాయి సాహిత్యయాగమునకది ఋత్విక్కుగా సాత్విక్కుగా సాయపడుతోంది
సాయి సాయములకు సాయపడకున్న పరోక్షంగా సాయి మనస్సుకు ఆహ్లాదం
కలిగించిన అదే పదివేలు నాకు.

క్రమ సంఖ్య: 296 ధారావాహిక సంఖ్య: 8666

*సాయి నీ దయా! నాదయా! మరే దయా, ఎవరి దయా నాకవసరం లేదు
సాయి నీ ప్రేమ నాకు దయచేయవయా! అదయా నాకు కావలసిన భాగ్యం
సాయి పదమా నీదయా ప్రేమలు పంచవా! పెంచవా! దినదినం ఆ దయ అదయా
సాయి  నీ మహిమ మమత దయా ఎన్నడు నాకు అనుగ్రహింతువో చెప్పవయా!
నీ దయ, ప్రేమ, మహిమ, మమతల్?

క్రమ సంఖ్య: 297 ధారావాహిక సంఖ్య: 8667

*కన్ను కన్నము వేసింది సాయి సాయములు చూచి అవి గేయరూపాన గీయమని
వచన గేయములుగా పచన గేయములాగా నిర్వచన గేయములుగా
వలువ నిలువ ఉండదు విలువ నిలువ ఉంటుంది నీకు నిలువ నీడ నిస్తుంది
సాయి గేయములు కలకాలం కలిసి వచ్చే కాంచన గేయములై అవి లాంచనంగా
గాకుండా ఇంచుక మించి లిఖించమంటుంది నా మనస్సు.

క్రమ సంఖ్య: 298 ధారావాహిక సంఖ్య: 8668

*సాయిసాహిత్యం నాకు నిత్యం పాలిచ్చే పాడియావు కోరుకొంటున్నా
అది పాడిగాకున్న నను కాపాడి ఉద్ధరించే సాహిత్య క్షీరములొసగే గోవు
అవి నిత్యం నా నుండి రమ్మన్నా రావు అవి అంతగా నాలో అల్లుకుపోయినవి అవి
పొమ్మన్నా పోవు
ఆ పదాలు చిన్నగా సన్నగా ఆరంభమైనా ఇపుడవి పెరిగి అయ్యాయి ఎంతో లావు.

క్రమ సంఖ్య: 299 ధారావాహిక సంఖ్య: 8669

చిత్రభాను చిత్తముగా విచిత్రము వైచిత్రి వైభోగంతో భోగమనవలెనో
భాగ విభాగములు మనుష్యుల్లో, మతాల్లో మంటలు రేపినదనవలెనో తెలీదుకాని
చిత్రభాను చిత్రావతీ నదీ తీర పుట్టపర్తిలో మాత్రం పట్టుకోల్పోక పట్టుపరుపు
పవ్వళింపుగానే
సాయి సమక్షంలో సంక్షోభాలనన్ని అధిగమించి సంక్షేమమే ధ్యేయంగా ఆ అధ్యాయం
సాగించిన సాయి ధన్యులు
వస్తున్నది శరవేగంగా స్వభాను వత్సరం మరో పక్షం అర్ధపక్షం కలిపినన్ని దినాల్లో
రానైయున్నది నా జన్మదినం సైతం స్వభాను వత్సర ప్రారంభ పక్షాంతంలో
సూక్ష్మరూపంగా ఆ అక్షాంశంలో అవతరించి అది మరిన్ని అద్భుత బుద్బుదంకాని
సాయి ఆశీర్వాదం సాయి కవితలల్లగలదని ఆశిస్తున్నా!





క్రమ సంఖ్య: 300 ధారావాహిక సంఖ్య: 8670

*గీర్వాణ, నిగర్వాణిగా మారి నా బోటి సామాన్యునికి సమాన ప్రతిపత్తి నొసగుతూ
గీసిన, వ్రాసిన గేయములకు న్యాయముచేయ సమకట్టి సమకాలీనంగా కులీనంగా
గీతాలను మతాలకతీత నాయకుడైన సాయిగూర్చి ఏర్చి కూర్చి పేర్చి పేలవంకాని రీతిలో
గీతగా గీతాగోవిందంగా అరవిందంగా అరుదైన అందంగా అందించే గీర్వాణికి సాష్టాంగ
వందనమాచరిస్తున్నా!

క్రమ సంఖ్య: 301 ధారావాహిక సంఖ్య: 8671

భాగ్యనగరంలోని రవీంద్రభారతిలో ఒక అష్టావధాన కార్యక్రమంలో
నేను ముఖ్య అతిధిగా పాల్గొనగ ఆ అవధాన ముఖ్య నిర్వాహకులు
సంప్రదాయంగా ముఖ్య అతిధి గురించి చెప్పవలసిన మాటల్లో ఓ వినూత్న విషయం
చెప్పటం జరిగింది
అది ఏమంటే తనకు రాజుగారి గురించి అనగా నా గురించి పెద్దగా తెలీదు కాని ఆ
మధ్య పరిచయం కలిగింది
వారు గొప్ప వ్యాపారవేత్త గాకుండా మరింత గొప్ప సాహిత్యవేత్త అని చెపుతూ
తనకు రెండు మూడు పర్యాయాలు ఆర్థికసాయం చేయటం వగైరా చెప్పారు
మరో విషయం ఉదహరించారు అదేమన్న శ్రీ కృష్ణదేవరాయలు స్వయంగా లిఖించిన
ప్రబంధాలు
వారు స్వయంగా వ్రాసియుండకపోవచ్చు వేరెవరో కవులు వ్రాసినవి తను వ్రాసినట్టు
చెప్పుకొంటున్నారా! అనే అనుమానం ఉండేది
అంతపెద్ద సామ్రాజ్యాన్ని నిర్వహిస్తున్నవారు రచనలు సాగించటం అసాధ్యమనే
అపోహలో ఉండేవాణ్ణి
కాని మన రాజుగారిని చూశాక వారి అనేక రచనలు చదివిన తర్వాత అది అపోహ
మాత్రమే ననే నిర్ణయానికి వచ్చాను ఎందుకంటే
వారి చాలా రచనలను నేను నిశితంగా పరిశీలించాను అవి అద్భుతంగా ఉన్నాయి
అన్నిటికన్నా సత్యసాయిగూర్చి వ్రాస్తున్న ఇన్ని వేల పాటలు చూశాక లోగడ నాకున్న
ఆ అభిప్రాయాన్ని విరమించుకొంటున్నా అన్నది సారాంశం
ఇంతకీ నే చెప్పొచ్చేదేమంటే ఈ కీర్తి నాకు రావటానికి కారణభూతులైన సాయికి
ఈ గౌరవం దక్కుతుందని మనసా! వాచా! నమ్మకంగా నమ్ముచుంటిని మీరున్నూ
ఇది నమ్ముతారని ఆశిస్తున్నా!

క్రమ సంఖ్య: 302 ధారావాహిక సంఖ్య: 8672

పుల్లతో పన్నులు కుట్టుకొన్నంత తేలిక కాదు ప్రస్తుత ప్రభుత్వ వ్యవస్థలో
పన్నులు కట్టటం తేలిక కాదు ఆ పన్నులు కట్టటంలో ఆపన్నులుగా మారుతున్నాం
విపన్నులమై విలపిస్తున్నాం ఏ పన్నులు లేనిది నేడు పర్తిలోని ప్రశాంతినిలయ ప్రాంగణం ఒక్కటే
అట ఏ పన్నులుండవు ఒక్క ప్రేమ పన్నే అట అందరు కట్టాల్సింది పెట్టాల్సింది నీ మనసు సాయిపైనే.

క్రమ సంఖ్య: 303 ధారావాహిక సంఖ్య: 8673

*పర్తినాధునిపై కవిత్వం పటుత్వంగా పటుతరంగా
పదాలు, పల్లవులు పరవశంగా అవి నా వశంగా ఆ కవితలు
పలు విధాలుగా నవ్యరీతుల్లో సప్తస్వరాలు చిందిస్తూ
పదనిసలు అందిస్తూ అల్లుకుపోతుంటాయి అల్లంతదూరాన సాయి ఉన్నా సతతం.

క్రమ సంఖ్య: 304 ధారావాహిక సంఖ్య: 8674

వీరచక్ర, పరమవీరచక్ర బిరుదులక్కరలేదు నాకు
పరమ పర్తినాధుని పరమ భక్తుడనన్న బిరుదు నాకెంతో ఇష్టం
ఆ బిరుదుకు సరితూగే బిరుదు మరిలేదు నాకు అది నన్నాదరించిన గాది
బిరుదులు వరదలుగా వచ్చినా నే లెక్కించను ఒక్కించుక కూడ
నాకు కావలసిన బిరుదు అది లిఖించే తావు ఆ తావి అది భక్తిబావి
ఇది బిరుదులకాలం కాని కలసిరాని కాలం కాదు నాకా బిరుదు లభించింది ఈ సంక్రాంతి నాడు.

క్రమ సంఖ్య: 305 ధారావాహిక సంఖ్య: 8675

*తాపీగా కూపీలాగుటలేదు నేను సాయినిగూర్చి
తాపీమేస్త్రీ కట్టే కట్టడములా శాశ్వతంగా కడుతున్నా కవితల భవంతి
తాపడము ఇటుకలు, సున్నముతోగాక అక్షరాల అన్నముతో ఆజన్మముగా
తాజాగా కలముతో కాగితముపై ఆకట్టుకొనే విధంగా ఆ కట్టడములు కడుతున్నా!





క్రమ సంఖ్య: 306 ధారావాహిక సంఖ్య: 8676

*నా కలం కలకలం రేపును కలకాలం కాపుగా, రేపుగా, మాపుగా
నా కలం కాలనికట్టె కాదు పేలని పిస్తోలు కాదు
నా కలం పెరవారలకు పెనుభూతమూ కాదు అది నవనీతమేకాని
నా కలం సాయిని కవితలతో కణతలు నొప్పించకుండా
నా కలం ఒప్పించి మెప్పించి చొప్పించ గలదు సాయిలో
నా కలం అకలంక ఆ అద్వితీయ ఆర్యుని కార్యశూరుని శీలంను
నా కలం కవితల ద్వారా వనితలకు వాణిజ్యవేత్తలకు వారధిగా సారధిగా సాగుతూ
నా కలమే కాలంలో కాంచగలదు సాయిసర్వజ్ఞత సర్వ భగవాన్‌వ్యాపక ప్రజ్ఞత భవిష్యత్తులో
నా కలం సాయి చరితను మేరువై ధీరువై పారిస్తుంది పారిజాత పావన పాటలరూపంగా
నా కలం సాయిసుధా మాధురి కావ్యంకు సవ్యసాచియై సాగిస్తోంది తన పాతవాన్ని
నా కలం కదలికలకు ప్రాణం సాయి ప్రేమ, వాత్సల్యాలు వత్సవరూపంగా
నా కలంకు సిరాగా పేరాపేరాకు, పేజీపేజీకు ప్రణవంగా పనిచేస్తోంది.

క్రమ సంఖ్య: 307 ధారావాహిక సంఖ్య: 8677

సాయిసుధా మాధురి చలనచిత్రానికి నే దర్శకుణ్ణే కాని కాను కథానాయకుణ్ణి
ఆ సాయి చిత్రాన్ని ఆదర్శంగా చిత్రించాలని తాపత్రయం కలదు
ఆదర్శాలే ఆధారంగా దర్శకత్వంవహించ అంగీకరించాను
అందున ఎంతవరకు కృతకృత్యుడను కాగలనో ప్రేక్షకులే నిర్ణయిస్తారు
ఈ చిత్ర కథానాయకుడు సాయియే, పేరుకు నే దర్శకుణ్ణి అయినా
అన్నిట అనగ మాటలు పాటలు వగైరా తక్కినవన్నీ దర్శకత్వంతో సహా
వారి ఆలోచనలు ఆశీర్వాదాలు ఆదరణ ఆప్యాయతలే ఇందున
కాదన్నా కాన్పిస్తాయి అవి వారి ప్రత్యేక ప్రేరణతో ప్రవేశించిన పద సన్నివేశాలే, కీర్తి నూరుశాతం సాయిదే.

క్రమ సంఖ్య: 308 ధారావాహిక సంఖ్య: 8678

*ఊహాతీత సాయినిగూర్చి నే చెప్పే, పలికే, వ్రాసే ఊసులు
ఊకదంపుడు మాటలుగా గాక దాన్యపుదంపుడు మాటల మూటలే కాని
ఊహలకందని ఉత్తమ, లోకోత్తమ ఊసులేగాని కావవి అన్యం
ఊళ్లు గుళ్లు గోపురాలుగా, మూపురాలుగా ఎదిగి దిగిరాని దివ్యసూక్తులతో అలరారుతున్నాయ్.

**క్రమ సంఖ్య : 309 ధారావాహిక సంఖ్య : 8679**

మస్తకంలోనికి వచ్చిన ఆలోచనలను పుస్తకంలోనికి జొప్పించిటం ఆపై ఆ రచనలను
అచ్చొత్తించటం అవి సాయి సంస్థకు
ఉచితంగా పంచటం అవి వారు బహు స్వల్ప వెలకు విక్రయించటం
ఆ డబ్బును వారు మంచి కార్యాలకు వెచ్చించటం వగైరాలన్నీ జరగటం చూచిన
ఒకరు మీరు రచించటమే ఓ గొప్ప, ఇంకనూ దానికి కావలసిన అచ్చొత్తించే కార్యాలకు
ద్రవ్యం వ్యయంచేయటం ఎందుకు ఎందరో రచనలను సంస్థవారి సొంత ఖర్చులతోనే
అచ్చువేస్తారు
మీరెందుకు ఆలా చేయటం లేదని నన్నడుగగ నేను వెంటనే చూడండి నాకలాటి
సగం సగం పనులుచేసే అలవాటు లేదు
ఆకులో అన్నంపెట్టి కూరకు మరో సందు, పెరుగుకు మరో వీధికి పరుగులు పెట్టే
మనస్తత్వం నాదికాదు
నేనేంచేసినా పరిపూర్ణంగా చేయటం నా అలవాటు అని జవాబిచ్చాను.

**క్రమ సంఖ్య : 310 ధారావాహిక సంఖ్య : 8680**

*విషం విషమించే కాలం ఓ నిముషం
విషయం వివరించే కాలం వేయి నిముషాలు
వివేకం మమేకమైతే ఆ కాలం వెయ్యేళ్లుంటుంది
వినమ్రత, మమతలు, మహిమలు, మహాయుగం వరకు సాయి సాగించటం ఖాయం.

**క్రమ సంఖ్య : 311 ధారావాహిక సంఖ్య : 8681**

వయ్యారం ఒయాశిస్సు, యశస్సు, సరస్సుగాను
ఆ యవ్వారం అదేమిటంటే నాకు ఒంటపట్టనిది ఒయ్యారమని
వంటపట్టేది, వెంటవచ్చేది యశస్సుగాని మరేంకాదని నమ్మేవాణ్ణి
అందుకే సాయి నను ఆదరించి ఆశీర్వదిస్తున్నారన్నది నా నమ్మకం.

**క్రమ సంఖ్య : 312 ధారావాహిక సంఖ్య : 8682**

ప్రపంచీకరణ సపిండీకరణగా సాగరాదు
అది సచ్ఛీలంగా సందర్భానుకూలంగా ప్రజకనుకూలంగా సాగాలి
అది ఉన్న పరిస్థితులను మరిన్ని రెట్లు బాగుపరచేదిగా సాగాలి ఆ గాలి
సాయి ఏంచేసినా ఎందరికో పేద, మద్యతరగతివారికి ఉపయోగపడుతున్న విధంగా.





**క్రమ సంఖ్య : 313 ధారావాహిక సంఖ్య : 8683**

*సాయిసాహిత్య సరిగమలు నాకు సిరిగమలై నా గమ్యాన్ని నిర్దేశిస్తుంటాయి
సాయి సాలోచనలు నాలో ఆరోగ్యకర ఆలోచనలు ఆలోచింపచేస్తాయి అవలోకింపనూ
చేస్తాయి
సాయి సామాన్యులకు చేయు సాయములు నాకున్నూ ప్రేరకాలు, ఉత్ప్రేరకాలై
ఉత్సాహం నింపుతుంటాయి
సాయి సాధుత్వ తత్వం నాకు పరతత్వంకన్న మిన్నగా అనిపించి సన్నని నా ఊహలు
తిన్ననై మిన్నగా సాగుతుంటాయి.

**క్రమ సంఖ్య : 314 ధారావాహిక సంఖ్య : 8684**

నా ద్రవ్యానికి సాయిసాహిత్య సంరంభ కావ్యానికి లేదెట్టి సంబంధం
సాయిసాహిత్య సవ్యసేవ్యానికి, ఆ కావ్యానికి
సాయి భాషా భాగ్య భావ్యానికి, నవ్యానికి, భవ్యానికి
సాయి ప్రాప్తపద ప్రావీణ్యానికి నాణ్యానికి నవప్రతీక సాయిసుధా మాధురి.

**క్రమ సంఖ్య : 315 ధారావాహిక సంఖ్య : 8685**

సత్యసాయి బాబాది ఏ ఊరు, ఏ రాష్ట్రం అని నాతోటి ప్రయాణీకుడు
మరో తోటి ప్రయాణీకుణ్ణి ప్రశ్నించాడు అందుకు ఆతడు
సాయిబాబాది ఆంధ్రదేశంలోని పుట్టపర్తి అనంతపురం జిల్లా అని సమాధానమిచ్చాడు
ప్రక్కనే ఉన్న నేనన్నాను కాదు వారిది ఆంధ్రదేశము పుట్టపర్తి అన్నాను
ప్రథమంలో అడిగినాయన ఆశ్చర్యపోయి మరే ఊరు అని నను తిరిగి ప్రశ్నించాడు
దానికి నేను
ప్రపంచపర్తి సాయిది, అన్ని దేశాలు, ప్రదేశాలు వారివే అన్నా నేనే, అది వారికి నచ్చిందో
లేదో నాకు తెలీలేదు, కాని ఇది యథార్థం, అది యుద్ధార్థం
ఆ పదార్థం ఆ పద భావం వారికొకింత వింతగా అనిపించవచ్చు
వారు లేనిదెక్కడ? ఇందుగలడందు లేడన్నట్టు ఎందెందు వెదికినా, తలచినా వారేకదా!
అపుడు నే వారికి సాయిలీలలు, శీలాలు, ఫలాలు ఆ ఫలితాలు వివరించా!
దానితో వారున్నూ నాతో ఏకీభవించి ఘనీభవించిన మనస్సుతో దిగి వెళ్లిపోయారు.

క్రమ సంఖ్య : 316 ధారావాహిక సంఖ్య : 8686

మనుష్యులు మంచివారు గాను ఉన్నారు ముంచేవారిగానూ ఉన్నారు
మనలో గుణాలు కాలానుగుణంగా మారుతున్నాయి మారటం మానవసహజం
మామిడికాయ ప్రథమంలో చిన్నగా ఉండి పుల్లగా, వగరుగా ఉంటుంది
ఆపై పెరిగి పక్వానికి వచ్చేనాటికి రంగు, రుచి, వాసన మారుతుంది
కాని సాయి బాలునిగ ఉన్నప్పటినుండి నేటివరకు గుణగణాల్లో మమత, మహిమల్లో ఏ మార్పులు, చేర్పులు లేక
మరి ముందు కాలం కూడ అవిరాక ఆయన ఆద్యంతాలు ఒక్కరకంగానే ఉంటున్నారు అందుకే ఆయన్ని అంటున్నాం భగవానుడని.

క్రమ సంఖ్య : 317 ధారావాహిక సంఖ్య : 8687

మన ప్రతి ఆలోచన, చర్య స్వార్థంతోకూడుకొన్నవి స్వార్థంతో వేడుకొన్నవి
కాని సాయి సర్వచర్యలు, ఆలోచనలు నిస్వార్థంతో నిబిడీకృతంగా అందు ఇమిడి ఉంటున్నది
సాయి శ్రేష్ఠలు ఆ శ్రేష్ఠితాలు శ్రేష్ఠమైనవే అందరికవి ఇష్టమైనవే సాయి సాగిస్తున్న
సాయముల వెనుక అపారమైన బాలల భవిష్యత్ భారతదేశ భాగ్యం అందున రంగరించుకొనే ఉంటాయి.

క్రమ సంఖ్య : 318 ధారావాహిక సంఖ్య : 8688

రామ రామ మరా మరా, రామ రామ సాయిరామ సాయముల రామ
రామ సాయిరామ సాయములు మారాకువేసే రామ మంత్రాకుల ప్రమాను రామ సాయిరామ
రామ రామ అయోధ్యారామ ఆయన, ఆధ్యాత్మిక సాయిరామ ఈయన
రామ రామ శ్రీరామ సిరులరామ సాయిరామ సాధ్యాసాధ్యాలు అక్కర లేకుండానే అక్కరకు వస్తున్నారాయన సాయిరామ.

క్రమ సంఖ్య: 319 ధారావాహిక సంఖ్య: 8689

*సాయి స్మరణే నా కృతికి ఆకృతి అదే నాకు ప్రకృతి
సాయి స్మరణే నా సంస్కృతి నాకు భృతి అదికాదన్న నాకులేదు నిష్కృతి
సాయి స్మరణే నాకు దృతి నా అకాల మృతిని తప్పించే యమపాశానికి నాశనకారిణి
సాయి స్మరణే నాకు నిత్యయవ్వన కారణ కారిణి మరియు మరణ శ్రీకారాన్ని అడ్డుకొనే అనుకరణే నాకు సాయిస్మరణ.





క్రమ సంఖ్య : 320 ధారావాహిక సంఖ్య : 8690

సాయిసుధా మాధురి కన్యకు కాటుక, బొట్టు, చీరకట్టు కట్టి కన్య నుండి కాంతగా మారుటకు
మరి పదునారు దినాలలో పదునారు వత్సరాలు నిండి
పరువంగల ప్రౌఢ కన్యత్వం నుండి యువతి కాబోతోంది ఆ యువతికి ఆ రోజుతో
పదినేడవ వత్సరం వచ్చి మరుసటి ఏటికి కురచతనం కూరుకుపోయి
పొడవరి సొగసరియై పద్దెనిమిదేండ్ల పూర్ణయవ్వని, జవ్వనిగా కాబోతోంది
మరి వరుడుని వెతకనక్కరలేదు అది నిశ్చయమై పోయెను ఆ వరుడే వరుణ కారకుడు సత్యసాయి.

క్రమ సంఖ్య : 321 ధారావాహిక సంఖ్య : 8691

*అనాదిగా అనాథ కాదు భరతఖండం అది ఉజ్వల అఖండ ఖండం
అది ఖండ ఖండాలుగా ఖండించబడి అనాథ అవతారంగా అవతరించింది
అది నేడు తిరిగి ఏకఖండమైన రోజున ఏలగలదు ఈ పృథ్వినంతా ఏకఛత్రాధిపత్యం
అది ఎవరివల్ల ఔతుంది? రాజకీయనాయకులవల్ల కాదు సత్యసాయి వారొక్కరే
అలాటి అద్వితీయ చర్యను సానుకూలంచేయగల సమర్థులు
అందుకు మనందరం వారిని అర్థిస్తే ఆర్ద్రమైన వారి మనసు అందుకు అంగీకరించవచ్చు.

క్రమ సంఖ్య : 322 ధారావాహిక సంఖ్య : 8692

*భరతభూమి యోగభూమి, యాగభూమి, అనురాగభూమి
భరతభూమి కాదు భోగభూమి, రోగభూమి, రాగభూమి
భరతభూమి రాముడు. కృష్ణుడు, హరిశ్చంద్రాదులు ఏలిన నేల
భరతభూమిలో నేడు సాయిరాముడు ఆ పరంధాముడు మనుచున్న భూమి
భరతభూమి పర్తినాధునితో పునీతమైన పృథ్వీ ఈ పుడమి
భరతభూమి గంగాయమునలు గోదావరి కావేరీలున్నంతకాలం సాగు సాయినాధుని సాంగత్యంతో వెలుగుతున్న వెలలేని ఈ భరతభూమి.

క్రమ సంఖ్య : 323 ధారావాహిక సంఖ్య : 8693

*విద్యావిధానంలో నూతన సనాతన అధునాతనత్వాల మిళితం
విద్యార్థుల్లో పాదుగొల్పి వారిలో ఆ ఆలోచనలు నెలకొల్పి
విద్యే పరమావధిగా అదే నిధిగా పెన్నిధిగా సాయి సన్నిధిగా ఎంచి
విద్యార్థులు ఏ విషయంలో ఎవరికి తీసిపోని విధంగా వ్యవహరించి
విద్యార్థులందరు ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులవటం ముదావహం కదా!
విద్యాలయాల్లో కొందరికి ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణులు కొందరు తప్పుతున్నా
ఈ రోజుల్లో ఇది వింత అనూహ్యమై అబ్బురమైన విషయం కాదా!

క్రమ సంఖ్య : 324 ధారావాహిక సంఖ్య : 8694

ఒకనాడు పుట్టలమయమైన పుట్టపర్తి గుడిసెలు, బడిసెలు, బర్రెలు, గొర్రెలు, నెర్రెలు తీసిన నేలల మయం
అది నేడు సాయి సారధ్యంలో మండపాలు మండువాల లోగిళ్లు, అంతస్తుల సౌధాలు, గుళ్లు, గోపురాలు
మందిరాలు, పాఠశాలలు, ఉన్నతవిద్యా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలతో విశ్వకీర్తితో
ఉచిత వైద్యాలయాలు, వినూత్న ఉచిత విద్యాలయాలు, విమానాశ్రయాలు, ఈ మధ్యనే ధూమశకట యంత్ర నిలయం, బస్సుల నిలయాలు
క్రీడాలయాలు, దేవాలయాలు మరెన్నో వింతగొలిపే కట్టడాలు సంగీతాలయాలు
ఈలా ఈలా ఒకటేమిటి? ఒక పెద్ద బస్తీకి కావలసిన అన్ని హంగులు అమరి అమరాపురిని తలపింపచేస్తోంది
ఇక భక్తులు వేలు, లక్షల సంఖ్యలో నిత్యం భక్తి ప్రధాన కేంద్రాలకు రావటం
ముఖ్యమైన మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులు, ఐ.ఏ.యస్., ఐ.పి.యస్ ఉన్నతాధికారులు
పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు, సాంకేతికవేత్తలు, సంగీత సాహిత్యవేత్తలు
సంస్కృతపండితులు, వేదపండితలు, సాంస్కృతిక కార్యక్రమాలవారు చెప్పలేనంత మందితో అలరారుతోంది నిత్యం పుట్టపర్తి.





క్రమ సంఖ్య : 325 ధారావాహిక సంఖ్య : 8695

నా సాయిసాహిత్య శైలి, వ్యవహారశైలి కాదు అది పూలహార శైలి
ఆ నా శైలి శైశవ శైలి గాని కాదు ప్రౌఢ శైలి
ఈ మధ్యనే యవ్వనశైలిలో అడుగిడుతున్నట్టున్నది
ఆ శైలి వృద్ధి శైలియై వృద్ధ శైలిగా మారుటెన్నడో నే నెరుగ అది సాయికే అవగతం.

క్రమ సంఖ్య : 326 ధారావాహిక సంఖ్య : 8696

*సాయి చెప్పే సుద్దు సుద్దుకు సద్దు చేయకుండా ఏ రద్దు లేకుండా ప్రతిపొద్దు
సాయి పాదాలకు ముద్దు ముద్దుగా ముందుగ మున్ముందుగ
సాయి సమక్షానన్నున్న లేకపోయినా ముద్దిడుట నా సంప్రదాయం
సాయి అనుమతి నాకక్కరలేదు అదినాకు వారిడిన బహుమతి.

క్రమ సంఖ్య : 327 ధారావాహిక సంఖ్య : 8697

సహనం సాయి సొమ్ము, అసహనం నా సొమ్ము సహకారం, మమకారం సాయికున్న దమ్ము
ఆచారంగా ఉండటం సాయి ఆచారం, నాది కాదు అత్యాచారం, అంటూ, అనాచారం
ఉపకారం ఊరి ఊరికి ఉరికురికి చేయుట సాయి సంప్రదాయం
అపకారం అనను, ఉపకారము అనను నాది ఉప్పు, కారం తినే శరీరం
వేలకు వేలు వేలు విడచిన మేనమామలమని మేలమాడవచ్చు
కాని అసలు మేనమామ, మామ, అన్న, అన్నీ నాకు సాయిమాయే.

క్రమ సంఖ్య : 328 ధారావాహిక సంఖ్య : 8698

*సాయి సాయముల యాగముల కోశాధికారి, నేను సాయము లెరుగని భోగ కోశాధికారిని
సాయి మహిమ, ప్రేమ, మమతల కోశాధికారి, నేను మతముల సమతలములు కాని కోశాధికారిని
సాయి సాహిత్యసంగీతాల కోశాధికారి, నేను స్నానాన్నపానాల కోశాధికారిని
సాయి పదపదముల పాదముల విచ్చన్నకార కోశాధికారి, నేను వట్టి పదకోశాధికారిని.

క్రమ సంఖ్య : 329 ధారావాహిక సంఖ్య : 8699

*సాయిరాముడు కౌశికునిలాటి వారని ఆధునిక ఆస్తిక యాగములు సలుప అరుదెంచిన రాముడు
సాయిరాముడు సాగిస్తున్నాడు ఆధ్యాత్మికయాగము ఆ ప్రయోగము అదే ఆయన ప్రయాణము
సాయి సాక్షాత్కరింప చేసేది సాపేక్ష ఆపేక్ష అవి అక్షయం
సాయి సాధనలు, శోధనలు, పరిశోధనలు పర్తికే పరిమితం కాని అపరిమితం అది అవనీతలమంతా!

క్రమ సంఖ్య : 330 ధారావాహిక సంఖ్య : 8700

*అష్ట సహస్ర సప్తశత శతకాలు పూర్తిఅయినాయి
అష్టకష్టాలు ఎన్నో అనుభవించినా అవి అన్నీ చవిచూచినా
అష్టాదశ భాగాలకు చేరువౌతున్న ఈ తరుణంలో
అష్టాంగాలు వంచిచేస్తున్న ఈ క్రియలో సాయి సాయము అర్థిస్తున్నా!

క్రమ సంఖ్య : 331 ధారావాహిక సంఖ్య : 8701

*పాటలీపుత్రము నగరము, బ్రహ్మపుత్ర ఓ నది, సంగమిత్ర ఓ యోగిని అది సుచిత్ర సచిత్ర విచిత్ర
క్షాత్ర చరిత్ర అదో చరిత్ర నేడు భారతాన నడుస్తున్న చరిత్ర వారి దేహాత్ర
తిరుమల తిరుపతి క్షేత్ర పర్తిపరమేశ మిత్రకు నే సౌమిత్ర
పత్ర, ఛత్ర వారిజనేత్ర అందరికి ఆర్తత్రాణ పరాయణుడు మన సాయి త్రినేత్ర.

క్రమ సంఖ్య : 332 ధారావాహిక సంఖ్య : 8702

*వసుధలో వసతినిచ్చేది తావు, వాసన నిచ్చేది పూవు
వసుధలో వనరైన తావు పుట్టపర్తి తావు వాసననిచ్చేది సంపెంగపూవు
వసుధలో వర్దన్నా సాయములుచేసి మెప్పించే తావు సాయితావు సాయి సాధనలపూవు
వసుధలో వర్షంలా మమతలు, మహిమలు గుప్పించే కురిపించే తావు పర్తితావు అదే ఆధ్యాత్మిక సహస్రరేకుల పూవు.





క్రమ సంఖ్య : 333 ధారావాహిక సంఖ్య : 8703

*శీతలకాలము చెల్లిపోయే శీతలపానీయాలు కావలసిన కాలము వచ్చె
శీలము కాపాడుకొనే కాలము కరిగిపోయె శీలవతులకు చేటు చేరువౌతున్నది
శీల నిరూపణ అగ్నిప్రవేశంతో తీరిపోయె, దానితో అది పారిపోయె
శీలము శూలము కన్న నిశితము నిబిడీకృతము అది ఎంతో కలవాడు మన సాయి.

క్రమ సంఖ్య : 334 ధారావాహిక సంఖ్య : 8704

*కౌశికయాగము కౌశలంగా కుశలంగా కాపాడే కౌశల్యానందన శ్రీరాముడు బాల్యముననే
కౌమారం రాకుండానే బాల్యములోనే మహిమలెన్నో మందికి మందిరంగా గాని పందిరిగా చూపె సాయిరాముడు
కౌశల్యానందనుడే గాని సీతారాముడుగాను అయోధ్యా రామునిగాను వన్నెకెక్కె శ్రీరాముడు
కౌశలం ఏ కార్యంలోనైనా కుశలంగాచేసి ఉచితంగా చేసి పేరెన్నికగన్నవాడు సాయిరాముడు.

క్రమ సంఖ్య : 335 ధారావాహిక సంఖ్య : 8705

*సాయి సుజల పథకం ప్రజలకు మేలు చేసే మేలిమి పథకం
సాయి భజనల సృజనల స్వామి, సాయి జల భజనల సృజనల్లో మేటి
సాయి ఈటెలా ఈ ఏటి ప్రతి ఏటి ఈటెగా దూసుకుపోతున్న ప్రధాన పథకాలు
సాయి విద్య, వైద్య, గృహ, జల, వస్త్రవిస్తృత దానశీలము జగత్ప్రసిద్ధం కావవి ఎవరికి నిషిద్ధం.

క్రమ సంఖ్య : 336 ధారావాహిక సంఖ్య : 8706

నా సాహిత్యం బతికి బట్టకడుతుందంటే ఆ ఖ్యాతి, నీతి, రీతి అది సాయిదే అందున లేదే భీతి నాకు
ఇంకను ఇది చితికిపోలేదు, చితికీపోలేదు నా చేతికి చిక్కేయున్నది ఇక చిక్కేమిటినాకు?
నా సాయిసాహిత్యం అమరం అది అజరామరం ఆ సృజన సాయికిడిన నీరాజనంతో ఉద్భవించినది
అది సద్భావంతోసాగు సాహిత్యం అది బుద్బుదుకాదెన్నటికి కావచ్చు నేను బుద్బుదం.

**క్రమ సంఖ్య: 337 ధారావాహిక సంఖ్య: 8707**

*వందనం వందనం వంద వందనాలు వందనీయుడైన సాయికి వందలాది వందనాలు
వందేమాతరం మా తరంలో లేదు సాయే మాతరం మా తరంకు తరింపు అదే
అందుకు వారికి వందనాలు
వందన నీరాజనాలు రాజనాలు పండించే ఆధ్యాత్మిక రాజనాలు పండించి వండించే
సాయికి వందనాలు
వందనమే సాయికి నేనిడే చందనం అభివందనం అర్పిస్తున్నా ఆరాధనాభి వరుస
వేల వేల వందనాలు.

**క్రమ సంఖ్య: 338 ధారావాహిక సంఖ్య: 8708**

ఎవరి అనుమతి అక్కరలేకుండానే ఏ బహుమతి ఆశించకుండానే మేఘం వర్షిస్తుంది
గాలి వీస్తోంది, సూర్యచంద్రులు వెలుగును ప్రసాదిస్తున్నారు నక్షత్రాలు ప్రజ్వలిస్తున్నాయి
ఆలానే సత్యసాయిన్ని ఎవరిమెప్పు ఆశించకుండా, అడక్కుండా స్వయంప్రకాశంగా
సర్వ సాయములు సర్వులకు చేస్తున్నారు సర్వేసర్వత్రా, ఇతరత్రా ఏమున్నా, లేకున్నా!

**క్రమ సంఖ్య: 339 ధారావాహిక సంఖ్య: 8709**

జాహ్నవి జరిగి జరిగి కరిగి కరిగి కొండలనుండి జాలువారి సమ ప్రదేశానికి ప్రవహించి
ప్రజకుపయోగపడుతోంది త్రాగు, సాగుజలం అందించి చిందిస్తోంది తన స్వేదం
అందుకే ఆమెకు నా అభివాదం అన్యోన్య అనన్య అన్యంగా గాక
అనూహ్యంగా ఆరాధనాభావంతో లిఖించా శతకం
మరి ప్రవహించేది గంగ పర్తిలో, ప్రవచించేది పర్తినాధులున్నూ గంగలా ఏమీ ఆశించక
యాచించక, యోచించక ఇంచుక కూడ వెనుదీయక వెనుకాడక వెంట ఇంట
జంట ప్రవచన పంట పండిస్తూన్న రీతి జాహ్నవికన్న, జమదగ్నికన్న,
అగ్నికన్న లగ్నములు అక్కరలేక అన్ని సాయములు అందించే సాయి ధన్యులు.

**క్రమ సంఖ్య: 340 ధారావాహిక సంఖ్య: 8710**

చలికి చెలించను చెలి చేరువలో లేకున్నా విచలించను వేడికి వాడిపోను నీడలేకున్నా
వీడిపోదు నా సాయిసాహిత్యం విడిపోదు నను ఎండకు ఎండినను, వానకు తడిసినను
తడబడను తరువాత చూతములే యనను సాయిసాహిత్యం సాగించువేళ అననుకూల
వాతావరణాలుచూచి చతికిలబడను సాయిసాహిత్యమే సర్వంగా సగర్వంగా భావిస్తాను.



శ్రీసాయి సుధా మాధురి ********************************

**క్రమ సంఖ్య: 341 ధారావాహిక సంఖ్య: 8711**

నే సాగిస్తున్న సాయిసుధా మాధురి కావ్యం ఆగదుగాక ఆగదు
అది అనుకొన్న పద్దెనిమిది భాగాలు బాబా బాబాయి బాహువుల్లో ఉంచేవరకు ఆగదు
సూర్యుడు ఉదయించిన తరువాత ఆగడు తను అస్త్రాద్రి చేరే వరకు
ఆలానే ఆరంభింపరు నీచమానవులు ఏ కార్యాన్ని
ఆరంభించి మధ్యలో ఆపుతారు కొందరు కాని
ధీరులైన వారు ప్రారంభించినదాన్ని వదలరు అది అయ్యే వరకు కదలరు.

**క్రమ సంఖ్య: 342 ధారావాహిక సంఖ్య: 8712**

రావుల్ దప్పి మూర్ఛవచ్చే తనువున్‌డస్సిన్ అనను
అని ఎవరన్నా వినను ఇది సాయి సమగ్ర సాహిత్య ఆరాధనానుభవం
ఇందు వెనుక, ముందు ఉండవు కనుక సాగిపోవటమే కర్తవ్యం కాని
కింకర్తవ్యాలుండవు కర్తృత్వాలే ఉండేవి కింకరుడను సాయి కింకరుడనూ.

**క్రమ సంఖ్య: 343 ధారావాహిక సంఖ్య: 8713**

మా కులదైవం సూర్యభగవానుడున్నంత కాలం సాయి భగవానుని చరిత్ర అజరామరమై
జలచరాలకు పక్షులకు, పశువులకు మానవులతో సహా నిక్షిప్తమైయున్న ఈ చరిత్ర
పఠనాంశమై, పవిత్రాంశమై అలరారుతుందని కలలోను, ఇలలోను
ఇంతింతై వటుడింతై అన్నట్టు వసుధకిది సుధగా మారుతుందని ఆశిస్తున్నా!

**క్రమ సంఖ్య: 344 ధారావాహిక సంఖ్య: 8714**

కెరటం, కిరీటం పడుతూ లేస్తుంటాయి, కెరటం పుడుతూనే పడుతూంటుంది
కిరీటధారణ కొద్దేండ్లే కాని శాశ్వతంకాదు కాని ఆధ్యాత్మిక కిరీటానికి పతనం లేదు
సాయి వైదిక వేదికకు లేదు ఎన్నడూ అధోగతి, ఇక ఉచ్ఛదశేగాని అధోగతికి
చితికిపోవటం ఉండదు
ఉద్యోగులకు ఉద్యోగ విరమణ వయస్సుంటుంది కాని సాయిసాహిత్యానికి అది
లేదు మరి రాదు అదే అందున్న విశేషం.

క్రమ సంఖ్య: 345 ధారావాహిక సంఖ్య: 8715

*అది పర్తినాథునికి ముచ్చటగా మూడు పంటలు అవి సాయిసాహిత్య పంటలు నే
పండిస్తున్నా మాగాణి
అది తడబడక తడవతడవకు తడవక, ఎండక వేస్తున్నా ఆ రచనల కాగితాలకు
పూత పింగాణి
అది సాయినాథుని ప్రేరణతో, ప్రేమతో నాకిడమని ఆదేశం ఒసగె కాబోలు అందుకే
ఇన్ని పదాలు ఇస్తున్నది వాణి
నా కవితల కనికట్టుకున్నది బాల బేలగా ఉన్న ఆమె పరికించగ పావడా వోణి
నేడామె ప్రౌఢయై నడుస్తున్నది అవధరిస్తున్నది అందాల భామయై ఎంతో ధీమాగా
ధీమాగా వీణాపాణి
వాణి దయతో ఎన్నో కఠినపదాలు నాకు దయచేస్తున్నది అర్థవంతమగు ఆప్యాయతతో
ఆ గీర్వాణి
నేడు మరింత పెద్ద ముత్తైదువై పాపిట సింధూరం, పాదాలకు నేర్పు, కూర్పుగా
ధరించింది పారాణి
ఇక ఈమె అమృతపానం చేసినటుల కావడం లేదెన్నటికి ముదుసలి అక్షయ అక్షర
అమృతపాణి
పది పదునారు మాత్రం లిఖించా, పదపడతి నాడు వత్సరానికికట్టే నాడు పరికిణి
నాలో నాతోచేరి సగంగా చేరినదియై నేడామె శివునికి అర్ధాంగిగా అర్ధశరీర శార్వాణి
ప్రతిదినం పసిపాపలైన నా పదాలకురులకు తడారుటకు తడబడకుండుటకు వేస్తాను
పొగ సాంబ్రాణి
నాలో అంతర్గతంగా అక్షరాలు అల్లికకు అంతరాత్మ ప్రేరణ కలిగించేది అశరీరవాణి
ఆ ఆకాశవాణి
పదములు పల్లవులు పదపదవే అంటూ నా మదిలోనికి జొప్పించేది ఆ విధాత రాణి
ఆమె ఆదరాభిమానాలే నాకు అత్యంత అభిమాన అక్షరాలందించే మస్తకం నా
పుస్తకానికి ప్రాణం పోసే పల్లవపాణి.





క్రమ సంఖ్య: 346 ధారావాహిక సంఖ్య: 8716

పక్షిలా పవనంలో పయనించగలుగుతున్నాడు, చేపలా నీట ఈదగలుగుతున్నాడు
మానవుడు
కాని, మనం మనగలుగుతున్న ఈ నేలమీద ఎలా బ్రతకాలో ఇంకను నేర్వలేదు
యుగాలు గడుస్తున్నా గడుసువాడనను కొంటున్నాడు క్రౌర్యం, అసూయ, ద్వేషం,
దుష్టత్వం, స్వార్థం అన్నిట ముందుంటున్నాడు కాని సాయి బోధిస్తున్న
ప్రేమ, మమతను పంచి ఇవ్వలేకపోతున్నాడు మానవుడు విజ్ఞానంతోపాటు
ఆధ్యాత్మికత, ఆప్యాయత ఆస్తికత్వాలను ఆ తత్వాన్ని అందించలేక పోతున్నాడు.

క్రమ సంఖ్య: 347 ధారావాహిక సంఖ్య: 8717

మనిషిని మతం మంచిగాను, చెడుగాను కూడ చేయగల శక్తి కలిగియున్నది
మతమే మనిషికి మానవత్వాన్ని, రాక్షసత్వాన్ని అది మనం చేసే విధానంపై
ఆధారపడి ఆచరించవచ్చు, అసహ్యించను వచ్చు, అది వారి వారి దృక్పదంపై ప్రభావం
చూపే క్రియ గాని
దానికి వేరు వేరు ప్రత్యేక కారణాలంటూ ఉండవు సత్యసాయిలా అన్ని మతాల
సారము ఒక్కటే
మంచి ప్రేమ, దయ, దానం దానంతటదే రావలసిన సుగుణాలివి
నీరు, గాలి, ఆకాశం, అగ్ని, భూమి పంచభూతాల్లా ఇవి అందరికి సమానంగా
సాగాలంటారు సాయి.

క్రమ సంఖ్య: 348 ధారావాహిక సంఖ్య: 8718

సాహిత్యానికి వ్యాపారానికి అపారమైన వ్యత్యాసం కలదు
అది దక్షిణధ్రువం ఒకటైతే ఉత్తరధ్రువం మరోటి అది దృవపడిన సత్యం
కాని మన రాజు ఆ ధ్రువాలను ఏకంచేస్తూ ధ్రువీకరించాడు సాహిత్య కట్టడాలను
కట్టుదిట్టంగా
ఆ కట్టడికి తిలోదకాలిచ్చి నాపై ఉన్న ప్రేమతో ఇన్ని వేల సాహిత్య కట్టడాలను
కడకంటూ కడుతూ రెంటిలోను అద్వితీయ ప్రతిభను కనబరుస్తూ
ఆవు, పులి, పాము, ముంగీసలను ఏకగాట కట్టిన ఘనచరిత్ర కలిగి చరిత్ర సృష్టించాడు
మన రాజు అని సాయి అభినందించారు నను సంక్రాంతి పండగదినాన
అదీగాక తనుకొద్దిగానే చదువుకొన్న పెద్దగా చదువుకొన్న వారికన్నా వేయిరెట్లధికం
సాధించాడు అని కూడ ఆనందంగా అభినందించారు.

క్రమ సంఖ్య: 349 ధారావాహిక సంఖ్య: 8719

సాయి యన్న సాయిసాహిత్యమన్న నాకు ఎనలేని ఎన్నడు ఎవరు వినలేని కనలేని
మోహం వ్యామోహం అది వ్యాకోశం చెందిచెంది నా ఊపిరి తిత్తులు ఉపతిత్తులై
కాంతిగల వత్తులై
అవి తమ ఉత్పత్తుల నిష్పత్తులకు మించి ఆ పద ప్రపత్తులలో ప్రతిపత్తులలో పెంచి
సముంచితంగా ఎంచి సరియైన స్థానం అట లేకున్న స్థానభ్రంశం చెందికూడ చెదరక
బెదరక
ఆ మోహ వ్యామోహాల వ్యాపకంలో సర్వజ్ఞాపకాలను మరచి ఆ అక్షర జ్ఞాపికలే
దీపికలుగా చేసుకొని గోపాలుని చేరిన గోపికలై
సర్వేసర్వత్రా సాయిసాహిత్య క్రియలో లీనమై విలీనమై వాయులీన రవళిగా అవి
మారి మాన్పడి ఏ సవ్వడి లేక సాగిపోతుంటాయి సర్వవేళలా!

క్రమ సంఖ్య: 350 ధారావాహిక సంఖ్య: 8720

*దైవత్వమున్న చోటు దయాతత్వమూ ఉంటుంది దయ్యపు తత్వముండదు
దైవమే కొలువైయున్నచోట దివ్యత్వం, నవ్యత్వం, భవ్యత్వం భయంవీడి
కాపురముంటాయి
దైవం పుట్టినచోట మరి చెప్పనవసరం లేదు మహిమలు, మమతలు, ప్రేమలకు,
వితరణలకు కరువుండునా?
దైవోపహతులు అయిన బాలబాబాలున్న తావు సైతానుల నాట్యం జరగటం ఖాయం.

క్రమ సంఖ్య: 351 ధారావాహిక సంఖ్య: 8721

*నేడు ధరణిలో ధర్మం పావుభాగమే ఉందన్నది, కలియుగంలో కలికానికి కూడ
లేదన్న వాదనలు రెండు ఉన్నవి
నేడు ధరణిలో పెట్టినా కనిపించనంత తక్కువగా యున్నదన్నది నిర్వివాదాంశం
నేడు ఏ ఆవరణలో చూచినా అది స్వల్పమే కొన్ని తావుల్లో అది మృగ్యమే అందరిది
అదే గమ్యం
నేడు పర్తి ప్రదేశంలో మాత్రం తద్విరుద్ధంగా నిశ్చయంగా అది నాలుగు పాదాల
అమలు జరుగుతోందన్నది నా భావన.





క్రమ సంఖ్య: 352 ధారావాహిక సంఖ్య: 8722

*ఆధ్యాత్మిక ఆధ్వర్యం సాయిది, అక్షరాల ఆధ్వర్యం నాది
ఆ అక్షరాలకు పదాలరూపం కల్పించేది సాయి ఆ పదాలను వాక్యాలు చేసేది నేను
ఆ వాక్యాలు పాటగా పల్లవిగా మార్చేది సాయి, ఆ పల్లవులకు అనుపల్లవి కూర్చేదినేను
ఆ పల్లవులను వాక్యాలను కావ్యం కావించేది సాయి, ఆ కావ్యానికి పీఠిక వ్రాసేదినేను.

క్రమ సంఖ్య: 353 ధారావాహిక సంఖ్య: 8723

త్రేతాయుగంలో అయోధ్యలోను, ద్వాపరంలో ద్వారకలోను
కలియుగంలో పుట్టపర్తిలోను, ఈలా ఈలా ఆయా యుగాల్లో
యాగ క్రియలు చేస్తూ త్రేతలో రాముడు, ద్వాపరలో కృష్ణుడు
కలిలో సాయిరాముడు మరి మలి యుగంలో సాయికృష్ణుడువా? చెప్పు సాయీశ్వరా!

క్రమ సంఖ్య: 354 ధారావాహిక సంఖ్య: 8724

ఈ పృథ్వి సత్యం, ధర్మం అనే రెండు చక్రాల ఆధారంగా నడుస్తోందంటారు
కాని సాయి యనే ఈ పృథ్విబండి ప్రేమ యనే ఏకచక్రంతో పరుగులు తీస్తోంది
దానికి ఇరుసు బొమ్మ, బొరుసు అశ్వాలు అన్నీ సాయి ప్రభువులే ఆ ఇరుసు ఇరుగదు,
కరుగదు అది చిరాయువు, చిరంజీవి
ఆ బండిలో ఇంధనం నిండుకోవటం ఉండదు అది ఆరదు, కారదు కాలచక్రం
ఉన్నంత కాలం నడిచే ప్రేమ శకటమది.

క్రమ సంఖ్య: 355 ధారావాహిక సంఖ్య: 8725

ఉదయించే సూర్యుని ఎవరూ ఆపలేని విధంగా
నాలో ఉదయించే సాయి పద సూర్యులను ఎవరూ ఆపలేరు
సూర్యకిరణాలు అవనికి వెలుగునిస్తే నా పద కిరణాలు
నాకున్ను సాయికిన్నీ తక్కిన వారిమాటెట్లున్నా
కాంతి క్రాంతి కిరణ సముదాయంగా సముదాయిస్తుంటాయి నను
అవి సాయికి ఆశాకిరణాలు కాకున్న నాకు మాత్రం ఆశల ప్రేమ కిరణాలుగా
అలరారుస్తుంటాయి.

క్రమ సంఖ్య : 356 ధారావాహిక సంఖ్య : 8726

నరుడు ఏ నరుడైనా ఎట్టి నరునిగా ఉండవలె?
వానరునిగా కాదు వనరైన నరునిగా ఉండవలె
సాయిలా నారాయణుడుగాకున్నా నాణ్యమైన నరునిగా ఉండగవలె
లేకున్న దండగని నీకు నరజన్మ ఇచ్చిన ఆ బ్రహ్మకూడ విచారిస్తాడు.

క్రమ సంఖ్య : 357 ధారావాహిక సంఖ్య : 8727

నా ఇంతటి అరువదారు వత్సరాల వయస్సులో
ఎన్నో దృశ్యాలు నే తిలకించాను కొన్నిట పులకించాను
కాని సాయిసాహిత్య దృశ్యం సాదృశ్యంలేని ఆ దృశ్యం
అదృశ్యం కాదు నా అంతరాత్మనుండి అన్నివేళల అనవరతం
అవనతం కాదెన్నటికది నవరతనాలహారమై
నా గళమున యుగళ యుగళంగా అలంకార ప్రాయంగా గాక
ఆత్మీయ సుమధుర సుమహారంగా సువాసనలకు శ్రీకారంగా
నా హృదయ ప్రాకారంలో ఆ ప్రకారంగా పర్తినాధుని చరిత నిక్షిప్తమై యుండిపోయింది.

క్రమ సంఖ్య : 358 ధారావాహిక సంఖ్య : 8728

కొందరి మనుష్యులకన్న అహం ముందు మాట్లాడుతుంది
వారి ముఖతః వారి పెదవి విప్పితే పదవి, తెలివి తేటలు, అందం, ఐశ్వర్యం ఇలా ఇలా
జిహ్వా వహవ్వా అహంతో ఆరంభమౌతుంది సంభాషణ
భగవానుడైనా సాయి అన్ని మహిమలు అన్నీ అందరికి సాయములు చేసేటి
సాయికి మరెంతో అహంకారం ఉండాలి కాని దానికి బదులుగా
మమత, మమకారం, మమ, మహిమలు ప్రదర్శిస్తారు గాని తక్కిన తుక్కు
అహంకారాలెన్నడూ చూపరు.

క్రమ సంఖ్య: 359 ధారావాహిక సంఖ్య: 8729

శృంగార సంగీతాలు సాహిత్యాలు నాకు తెలీదు అవెట్లుండునో నా కెరుకలేదు
సాయిసాహిత్యాలే సాపత్యాలు లేకుండా లిఖించటమే నే నెరిగిన విద్య
నే నెరుగని విద్య సాయిసాహిత్యంకాని విద్య, సావధాన విద్య
సాయి సందర్భంలేని విద్య, సాయి సందోహంకాని సాహిత్యవిద్య.





క్రమ సంఖ్య : 360 ధారావాహిక సంఖ్య : 8730

*గౌరవనీయ గౌతమముని ఉనికికి సప్తమునులతో గౌరిలకు గౌనులు వేసి
గౌరవం చేసి గౌరవప్రద జీవితాలకు నాందిపలికి
గౌరివ్రతం అనవరతం సాగించే సాక్షాత్ సాయికి
గౌరవమే బ్రతుకుగా బాబా ఎంచటం ఎంచదగిన విషయం విజయం
గౌతమి అఖండ గౌతమిగా ఆ గంగ దక్షిణాది గంగగ ప్రసిద్ధి పొందిన రాజరాజనరేంద్ర నగరున
గౌరవ జాలంగా చిత్రావతీనదిలో విచిత్రమైన సాయి చేసిన లీలలు గౌరవానికే గౌరవం అయ్యాయి.

క్రమ సంఖ్య : 361 ధారావాహిక సంఖ్య : 8731

మనస్సు మయస్సును లెక్కించక ఒక్కించుక ఏమీ ఎంచక ఎంచక్కా
రేయి విశ్వంలో విహరించి సాయినిగూర్చిన పదాలు పరుగులు తీస్తుంటే నా మనసు
వేటగానిలా వెంటాడి వేటాడి వాటిని బంధించి సంధిస్తుంది సాయిసాహిత్యంలో
ఆపై అది వజ్రాల కాంచన కావ్యమై కవ్వమై సాయిసుధా మాధురిని చిలికి
కలికిగా కలికావతారంగా తారసపడి సాయి సర్వ సాయములకు ప్రతీ పదము ప్రతీకగా
అప్రతిహతంగా అది అవధులుమేర కొండకచో మారి ప్రవచిస్తుంది.

క్రమ సంఖ్య : 362 ధారావాహిక సంఖ్య : 8732

*పరిమళం పరిమళం పూవు పరిమళం పూవున్న తావు పరిమళం
పరిమళం పూవుకున్న తావి పరిమళం పూవురేకులు పరిమళం అవి మృధుమధుర పరిమళం
పరిమళం సాయి పరిమళం సాయిమాటలు పరిమళం సాయిపనులు పరిమళం
పరిమళం పర్తి ప్రాంగణం పరిమళం, సాయి ఊహలు పరిమళం, వెరశి సాయియే మహా పరిమళం.

క్రమ సంఖ్య: 363 ధారావాహిక సంఖ్య: 8733

*పుట్టపర్తి, చిత్రావతి నదులకు సత్యసాయిలకు సామీప్యంలో ఉన్నది లేపాక్షి
లే పక్షి యని నానుడికి నుడికారంగా తెగిపడినదట అట జటాయువు పక్షి
ఆ లేపాక్షి అలనాటి శిల్పకళకు దర్పణంగా నిలచిన జీవకళకు సాక్షి
మధురమైన మందహాసాల ఆలయాలకు నేడు నిలయమైనది పర్తిఆలయం మించి ఆలయం మీనాక్షి.

క్రమ సంఖ్య: 364 ధారావాహిక సంఖ్య: 8734

*విజ్ఞాన ఖని, వివేక ఖని, వినయ ఖని, విశాల భావాల ఖని, వితరణల ఖని
మమతల ఖని, మహిమల ఖని, మతరహిత ఖని, మనుష్య భావ భాషల ఖని, మాధవ చేష్టల ఖని
సాయముల ఖని, సాహిత్య సంగీతాల ఖని, సామరస్యాల ఖని, సాదృశ్యంలేని ఖని
ప్రేమల ఖని, ప్రేమ ప్రేరణల ఖని, పేశల సూక్తుల ఖని, పేరోలగ ఖని అని పేరొందిన ఖని.

క్రమ సంఖ్య: 365 ధారావాహిక సంఖ్య: 8735

*సాయిని సత్యసాయిని విశ్వసించని వారు విశ్వంలో విశ్వాసానికి మారుపేరైన
సాయిని విశ్వసించక పోవటం విశ్వాసానికున్న అర్థం తెలియనివారై యుండాలి
సాయిని వారి నిబద్ధతను కాదనుకొంటే వారు విశ్వాసంలేనివారని అనుకోవాలి
సాయిని విశ్వసించకపోతే వారి విశ్వాసాన్ని వారే గుర్తెరుగని వారుగానైనా యుండాలి
సాయి సామర్థ్యం వ్యర్థంగా వ్యవహరిస్తోందా ఆయన్ని పరిహసించేవారికి నా సూటిప్రశ్న
సాయి చాలమంది స్వాముల్లా కాషాయం మాత్రం గట్టి, అర్థంగాని కషాయి ప్రవచనాలను ప్రవచించేవారిలా గాక
సాయి తన మహిమలతో ఎందరినో ఆకట్టుకొని తమ మమతలను వారికి తాకట్టుపెట్టి
సాయి తద్వారా వచ్చే ఆర్థికం ఆర్ద్రంగా పేదప్రజోపయోగ కార్యాలెన్ని చేస్తున్నారో ఎరిగిన వారెవరు?
సాయిని అధిక్షేపించటం విశ్వసించకపోవటం ఉండదు ఉండదుగాక ఉండదు
సాయి ఎవరిని నాకు ఈ పది రూకలీయమని అర్థించటంలేదు వారికైవారు వచ్చి ఇచ్చి వెళ్లేవారే
సాయి కార్యాలుచేసే కార్యకర్తలు సైతం తమనై తాము తమతమ తమకాలను వీడి
సాయిచేయు సాయముల నీడలో తాము పిసరంత త్యాగంచేయు సంకల్పంతో చేస్తున్నారు
సాయిని విశ్వసించేవారి విశ్వదర్శనానికిది నిదర్శనం కాని కాదిది ఏ ప్రదర్శనం
సాయిలా ఇన్ని మంచి పనులు చేసేవారు అవనిలో ఎవరూ లేరన్నది అది ఉదహరించక్కరలేని ఉదాహరణ
సాయిగూర్చి ఆప్రజావాక్కు అది ఓ బుక్కు, ఆయనో బుత్విక్కు-బడుగులబ్రతుక్కు
సాయి సాగించే సర్వోత్తమ సాయములకు సాపత్యంలేని ఆ సాయములే సర్వవిశ్వాసాలకు కావాలి మూలం సమూలంగా.







క్రమ సంఖ్య: 366 ధారావాహిక సంఖ్య: 8736

*ఆరేళ్లనాడు ఆరళ్లు ఏమీలేకుండా మా పోరగాళ్ల పోరు లేకుండా
ఆరంభమాయెను అక్షరాభ్యాసం సాయి సాహిత్యంలో
ఆ అక్షరాభ్యాసం అక్షయమై నేటికి ఈ ఏటికది లక్ష పదాలు దాటి
ఆ అక్షరాలు పదిలక్షలు దాటి పదిలంగా పర్తినాథుని 'సాయిసుధా మాధురి' సాగుతోంది
ఆదర్శంగా అక్షరాలవాగుగా ఆ వాగు ఏగుతోంది చిత్రంగా చిత్రావతీ నదిగా
ఆ నది అక్షర అర్ణవమై పూర్ణమై పర్తినాథుని సంద్రంగా రూపాంతరం చెందిపోయింది.

క్రమ సంఖ్య: 367 ధారావాహిక సంఖ్య: 8737

సాయి వద్ద ఏ మంత్రములు, తంత్రములు, కుతంత్రములు లేవని మరియు
మహిమలు, మమతలు, ప్రేమలేకాని మరే కుచ్చితములు లేవని కచ్చితంగా నే చెప్పగలను
తప్పదు నా అంచనా! అది అచంచలమైన అంచనా అంచలంచెలుగా సాధించిన
అనృతం కాని అమృత నిజం ఆ నిజం నక్షత్రాలు రాలినా, నేలకూలినా మారదు మారదు గాక మారదు.

క్రమ సంఖ్య: 368 ధారావాహిక సంఖ్య: 8738

*కలువ భామకు సుదూర దవ్వున ఉన్నాడు సుధాకరుడు
కమలానికి భానుడు బారెడు దూరాన లేడు బహుదూరపుబాటసారి
కనలేకున్నా బాబాను కుమిలిపోను, కమిలిపోను సాయి ఎటనున్న
కనకాంబరాలు అంబరపు అడుగున నున్న అవనిలో నున్న
కమనీయమైన ఆ బంధం అది ఎంతెంతదూరాల నున్న
కనుగొనలేరు ఆ అనుబంధపు సంబంధం అన్యులెవరూ సామాన్యులెవరూ
కథ ఈ కథ కంచికి కాదు పోయేది కడు దూరంలో ఉన్నా సూర్యచంద్రులు
కథనాన్ని భూమి మీదనున్న కలువ కమలముల సదనంలో సాయిబాబా ఉన్నా బహుదూరం మామా బంధాలు కాదా అది విడ్డూరం.

**క్రమ సంఖ్య: 369 ధారావాహిక సంఖ్య: 8739**

*శుభం కలగాలని శుభాకాంక్షలు తెలుపుతాం స్నేహితులకు బంధువులకు
శుభాలు అవి ఆత్మతో అందించే అత్యున్నత ఆశీర్వాదాలు అవే సాయి నా
కందిస్తుంటారు
శుభప్రద ఊసులు, ఊహలు జయప్రదంగా జగజ్జేయమానంగా మౌనంగా
శుభదాయకపు సాయి సాలోచనలతో సాహిత్యం నా మదిలో జొప్పించి నన్నానందింప
చేస్తుంటారు సాయి.

**క్రమ సంఖ్య: 370 ధారావాహిక సంఖ్య: 8740**

*సరిసరి పర్తిసాయికి స్వార్థం అర్థం తెలీదు ఆయనకు తెలిసినది పరమార్థంఒక్కటే
సదా పరులకు అర్థంకానివారు సాయి అని అనర్థంలేదు వారి కార్యక్రమాల్లో
సర్వార్థాలు సాగించే సాయికి స్వార్థం, స్వగతం కాదు అది పరగతం
సత్యసాయిలో లేనిది అసత్యం, అన్యాయం, అన్యోన్యం ఆయన అనన్యంగా అందించే
అపురూప క్రియ.

**క్రమ సంఖ్య: 371 ధారావాహిక సంఖ్య: 8741**

గారాలుపోతే గారెలు గంప ఇచ్చారు బూరాలు ఊదితే బూరెలు బుట్టలో పడేశారు నను
సాయి
ఆ బుట్ట బుట్టదాఖలా కాకుండా చూసుకోవాలి నేను అది అలక్ష్యం జేస్తే
నా అసలు లక్ష్యం దెబ్బతినే ప్రమాదం ఉంది ఆపై నా ప్రమోదం అడుగంటిపోతుంది
నేను సాయి నాకు ఎంత చనువిచ్చినా నా నా నానావిధ బాధ్యతలు ఎరిగే ప్రవర్తిస్తాను
అదే నా అంతిమలక్ష్యం.

**క్రమ సంఖ్య: 372 ధారావాహిక సంఖ్య: 8742**

కన్నును నేను భగవాన్ అయిన సాయిబాబాను తిలకించ ఉపయోగపరుస్తుంటాను
ఆ కన్ను ఆ పనిచేయకున్న అది చూడశక్తిలేని నెమలి-ఈక కన్నుకు సమానమౌతుంది
అందుకే నా కన్నును భగవానుని దర్శనానికే తప్పక ఉపయోగిస్తాను
మీరున్ను ఈ సదవకాశాన్ని ఎందరికో అందని మీ సమకాలీనుడైన సత్యసాయిని
వీక్షించమని వేడుకొంటున్నా.





**క్రమ సంఖ్య: 373 ధారావాహిక సంఖ్య: 8743**

*మతాల మతలబులు ఆ మతాల మూల సత్యాలు మనం గ్రహించకపోవటమే
మతాలు మతాబుల వెలుగులా కాంతినిచ్చేవేకాని అవి ఆ మతాబులు ఆకారంలో
వ్యత్యాసంకాని వెలుగు ఒక్కటే
మతాలంటే మమత, ప్రేమ ముఖ్యంకాని మతమనేది ధ్యేయం ఒక్కటే
మతాల ఆచరణము చిరువ్యత్యాసాలేకాని మతనిర్మాణం ఆ నిర్మాణం కౌశలంబట్టి
మతభవనం రూపురేఖలు గట్టితనం గుట్టుతనం తరతరాలు ఒకేరకంగా ఉండవు
మతాలన్నీ ఒక్కటేయని అరువదారేడులనాడే భగవాన్ సాయి గ్రహించి
అన్నిమతాల చిహ్నాలను తన చిహ్నంలో పొందుపరచారు సాయి.

**క్రమ సంఖ్య: 374 ధారావాహిక సంఖ్య: 8744**

*బాబా భవ్యం, బాబా భావ్యం, బాబా నవ్యం, బాబా సవ్యం
బాబా ఓ ఆధ్యాత్మిక సేవ్యం, ఆయనే ఓ అత్యుత్తమ కావ్యం
బాబా భారరహిత స్థితిలోను మనగల మానవ రూపాననున్న మాధవ మాన్యం
బాబా అనూహ్య అన్యోన్యం, అన్యోపదేశాలులేవు అనన్యఅనుపమ ఉపదేశాలే సాయివన్నీ.

**క్రమ సంఖ్య: 375 ధారావాహిక సంఖ్య: 8745**

*అయినది సాయి జన్మ సార్థకం
అయినది నా జన్మ స్వార్థమైనది నాకు లేనిది నిస్వార్థం
అయినది స్వార్థం నాకు అర్థాంగి, అది అర్ధ స్వార్థంగా సాగుతోంది
అయినది నా భావం స్వార్థం, సాయి భావం సాయములకు సార్థకం.

**క్రమ సంఖ్య: 376 ధారావాహిక సంఖ్య: 8746**

*నేలిఖించే శ్రీ సాయిసుధా మాధురి సాహిత్యం
అది నాకు కలుగజేసింది సాయి పౌరునిగా పౌరోహిత్యం
దానితో నాకు ఒనగూడినది ఆధ్యాత్మిక జన్మరాహిత్యం
అది జన్మజన్మలకు నాకు కావలె దౌడుతీయ్యని దౌహిత్యం.

**క్రమ సంఖ్య: 377 ధారావాహిక సంఖ్య: 8747**

*ప్రచండం ప్రపంచం ప్రవచించటంగా ప్రవహించటం
ప్రశ్నలు సంధించటం ప్రగల్బాలు పలుకకుండటం
ప్రహ్లాదంగా, ఆహ్లాదంగా ప్రగల్భాలు పలుకకుండటం
ప్రశ్చన్నంగాగాని, ప్రత్యక్షంగాగాని పర్తి పరమేశుడు పాల్గొనకుండటం పరిపాటి.

క్రమ సంఖ్య: 378 ధారావాహిక సంఖ్య: 8748

*గడుసుతనం జడుసుకొనే తనం నాకులేవు
గుడులలో, గడులలో, బడులలో, బడుగువర్గాలకు బాబా దేవుడు
సుడులు తిరిగినా నేను నా ధ్యేయం అయిన శ్రీ సాయిసుధా మాధురిని
వాడుకగా, వేడుకగాగాక వేదాధ్యయనంగా సాగించగోరుతున్నా!

క్రమ సంఖ్య: 379 ధారావాహిక సంఖ్య: 8749

వేయిదేవుళ్ల సమం అయిన సాయినిచూడ తరలిరమ్ము పర్తికి వేగిరం సాగిరమ్ము
సాయి సాక్షాత్కారం కోసం సామరస్యంతో అందున ఏమరిపాటు వలదు
సాయినిచూడ తగిన సమయమంటులేదు వెంటనేవచ్చిచేరిపో పర్తినిపాలించే దైవసన్నిధికి
ఆగిన ఆగిపోవు ఆ ఆ ఆరాటం, ఆ పోరాటంలో నీవు విజయం సాధింతువుగాక.

క్రమ సంఖ్య: 380 ధారావాహిక సంఖ్య: 8750

*జలం గ్రోలితే తీరేది మనిషికి దాహం
జనం నిజం గ్రహిస్తే సాయికి అంటారు దాసోహం
జలజం నీటిలోనే ఉన్నా అంటదు దానికి ఏ సోహం
జలగలా అంటినా వంటబట్టదు కొందరికి పద ప్రవాహం.

క్రమ సంఖ్య: 381 ధారావాహిక సంఖ్య: 8751

కొందరు ఉదహరిస్తారు అంటే అంటనట్టుండే స్వాములను తామరాకుపై ఉండే నీటిబొట్టని
కాని నేనంటాను అది నీటిబొట్టు కాదు తామరాకని
నీటిలోనే పుడుతుంది నీటిపైనే ఉంటుంది తామరాకు
అయినా అది నీటిని అంటదు అందుకే అంటనిది నీటిబొట్టుకాదు తామరాకని
ఆలానే సాయి మన సత్యసాయి మనందరిలో ఉంటున్నా మనలా గాక మాధవునిలా మంచిపనులే జేస్తున్నారు
అందుకే సత్యసాయిని మనం అందాం తామరాకుపై నీటిబొట్టు, లేక నీటిలోని తామరాకని.







క్రమ సంఖ్య: 382 ధారావాహిక సంఖ్య: 8752

*పదములు మూడును పదమూడు అనవచ్చునా?
పదములు మూడు మూడునా ఎన్నడైనా? మాడునా అవి? వాడునా?
పదములకు పరమపదముండదు పదములు ఈ ఇల నుండి పోయెడివికావు ఎన్నటికి
పదము సాయికీర్తిలా ఏ కార్తిలోను ఏకార్తికాదు లోకార్తిగానే ఉండిపోతుంది.

క్రమ సంఖ్య: 383 ధారావాహిక సంఖ్య: 8753

సాయినిగూర్చి నా తలపులు మూసుకుపోని ఆరామపు ఆత్మతలుపులై
అవి అంతర్గత తరంగంగా నా అంతరంగంలో రంగరించుకొని అంతిమ అంతరంగా గాక సిరులతో సింగారించుకొని
ఆ తలపులు ఆధ్యాత్మిక వలపులు వలవేసి బంధించబడి
ఎటూ కదలక మెదలక వదలక నా పదాల నదుల అనుసంధానంగా సాగుతుంటాయి.

క్రమ సంఖ్య: 384 ధారావాహిక సంఖ్య: 8754

*కన్నెకు కన్నుగీటటం గీత దాటటం ఔతుంది అది సంప్రదాయముల లక్ష్మణరేఖ అధికమించడమే
కన్నును కనుగొనటం ఆ కన్నును వెన్నును విరచటం కాదా!
కసాయిలే సత్యసాయిని విమర్శిస్తారు వారున్నూ గీత దాటినట్టే
కమనీయాన్ని కాదన్న కన్నెకు కన్నుగీటటమే ఔతుంది.

క్రమ సంఖ్య: 385 ధారావాహిక సంఖ్య: 8755

ఏ కథకైనా కథానాయకునితోపాటు మరిన్ని పాత్రలుంటాయి
కాని నా సాయిసుధామాధురి కావ్య కథలో ఉన్నది ఒక్క కథానాయకుడే
అది ఏకపాత్ర ఏక కథనం ఆ పాత్ర అపాత్రదానంగా గాక నేను ఏక పాత్రాభినయంలా
నా కావ్యంకు కథానాయకుడు ఆతడే సాయిరాముడు ఇందున్నది ఒకే పాత్ర
ఈ పాత్రలో ఏకపాత్ర సూత్రధారి సాయి ఈ ధాత్రిలో ఏకైక కలకాల పాత్ర
ఇది పాత్రలమయం కాదు పావనల మయం సాయి పాశముల మయం.

క్రమ సంఖ్య: 386 ధారావాహిక సంఖ్య: 8756

అలనాడు అసత్యము పలుకనివాడు హరిశ్చంద్రుడు
అన్ని అరిష్టములు, కష్టములు, నష్టములు వచ్చినా చలించక
అవి ఆనందంగా అనుభవించి అందుకు తాను కించిత్ కూడ వ్యధ చెందక
అనుంగు ఆలియైన చంద్రమతిని పుత్రుడైన లోహిదాసుని
అనృతంపలుక నిచ్చగించక అతిసునాయాసంగా వదలివేసినవాడు
అతులిత చక్రవర్తి సత్యహరిశ్చంద్రుడు; నేడు, ఈనాడు అసత్యములకు ఆమడ
దూరమున నుంటున్నవాడు సత్యసాయి చక్రవర్తి.

క్రమ సంఖ్య: 387 ధారావాహిక సంఖ్య: 8757

కొందరు మాట్లాడితేనే పోట్లాడినట్లుంటుంది
మరికొందరు మాట్లాడితే మౌనమా! మాటలా! అన్నంత
శబ్దరహితంగా ఉంటుంది అందున సాయి పేరెన్నికగన్నవాడు
ఆయన ఊహలు, ఊసులు, ఊసుబోకగా చెప్పేవిగా ఉండవు
ఉత్తమత్వానికి మార్గదర్శకంగా, ప్రతీకగా
ప్రతి పలుకు పలకమారిన పలుకులుగా ఉంటాయి.

క్రమ సంఖ్య: 388 ధారావాహిక సంఖ్య: 8758

*నాది సాపత్యం లేని సాయిసాహిత్య వేదిక
అది నా మది నుండి ఉద్భవిస్తున్న నివేదిక
దానికి సమమైన సాహిత్యవేదిక లేదిక
అందుకు ఎందున ఏ విధ ఏ కథ అడ్డగించ రాదిక
అది అవరోధాలన్నిటిని అధిగమించిగాని పోదిక
ఈ కావ్యం కాదుగాక కాదు, వరుసక్రమంలోఉన్న, కలువనన్నా వీలు కాదిక.

క్రమ సంఖ్య: 389 ధారావాహిక సంఖ్య: 8759

*విలువలేనిది విధిగా కొలువరాదు వలువ విలువ నిలువతోకాని రాదు
నిలువ నీడలేనివారికి వలువలిచ్చినా అచ్చిరాదు
కొలువ నీకు సాయిరాముడుండంగ కొదవరాదు
కలువకనులుతో కనకము శునకము రాదు
చలువమనసు మమతలతోగాని సాయికి మహిమరాదు, చెలువ
చంగలువకు సాటి పోటీకాదు రాదు
తులువకాదు తూతూ మంత్రముకాదు సాయికది రాదు.





క్రమ సంఖ్య: 390 ధారావాహిక సంఖ్య: 8760

సత్యసాయి వాస్తవరూపం విశ్వరూపంకాని విశ్వాసరూపంతో
విశ్వంలో విహరిస్తున్నాడు విశ్వమానవాళికి విశ్వాసంగా
ఎందుకొరకు? విందుకొరకు కాదు వీనులవిందు కొరకు
సందు సందున సందులేక సంచరిస్తున్నవాడు విశ్వశాంతికోరి సాయీశుడు
విశ్వాంతరాళంలో ఉండవలసినసాయి భక్తుల అంతరాళంలోఉంటూ
భక్తులకు తన శక్తులు పంచుతూ అవి పెంచుతూ ఈలోకాన పర్తిప్రవేశం
జేసినవాడు భగవాన్ సత్యసాయి.

క్రమ సంఖ్య: 391 ధారావాహిక సంఖ్య: 8761

*సాయి నాకిడిన, ఇడుతున్న వరం వైఖరి అది స్వయంవరం సంభవవరం
సాయియన్న నాకున్ను ఉన్నది ఎంతో భక్తి, ఎంతో గౌరవం, అదిన్ని ఆ వివరం
అది అభినయ వరంకాదు సంభవపరంగా సంభవించిన స్వయంవరం
బాబా భావజాలము నాకు సుందర నందన సునందన క్షేమవరం
అది నాకు ఆత్మీయంగా ఆత్మపరంగా ఆ పరమాత్మ అందిస్తున్న మౌన మౌలిక వరం
సాయి తత్ వరం పునః పునః నాకు ప్రసాదిస్తున్న పవిత్ర స్థావరం.

క్రమ సంఖ్య: 392 ధారావాహిక సంఖ్య: 8762

*ప్రేమ సమీరే ధీరసమీరే యమునాతీరే ఎవరికివారే కాదు
ప్రేమలు పంచే సాయిసమీరే సత్యంచెప్పె సత్యసాయి సమీరే
ప్రేమ కలాపె రామసాయి రామసమీరే మమతల సమీరే
ప్రేమసీమల సమీరే సత్యసాయి హో మీరే, మహిమల సమీరే
ప్రేమకుసుమల సమీరే.

క్రమ సంఖ్య: 393 ధారావాహిక సంఖ్య: 8763

*సాయితో సమావేశం కావాలన్నదే నా ఆవేశం
సాయి నీ మనసులో కావాలి ప్రవేశం అదే నా మనసు ఆదేశం
సాయితో సోహంలేకున్నా కనీసం కావాలి దాసోహం
సాయియన్న నాకు కలదు ఆధ్యాత్మిక విరహం అది అహరహం.

క్రమ సంఖ్య: 394 ధారావాహిక సంఖ్య: 8764

*సాయిసాహిత్యంతో తాదాప్యం చెందుతూ వృద్ధాప్యమైన వెరువను
సాయి సాయమున్నంత వరకు వెనకడుగు వేయను వెనక్కుచూడను
సాయి సారస్వతం సర్వమత సామరస్యంలా సర్వజనీనం
సాయిసాహిత్య సాగరంలో ఈదులాడుతా అందున ఏ వాదులాటలేదు
వానప్రస్థం నన్నేమీ చేయలేదు
సాయిసాహిత్య స్వానుభవ సమ్మేళనం స్వయంకృతమేగాని
సాయి స్వీకార ఆకారాలసాకారం ఆ ప్రకారం ఆ ప్రాకారంలో
బందింపబడిపోయా నాకై నేను.

క్రమ సంఖ్య: 395 ధారావాహిక సంఖ్య: 8765

*ఆర్యావర్తం అమృత వృత్తం అది అసత్యాలు పలుకని సత్యసాయికి సమవృత్తం
ఆయనకి పాదాభివందనం చేయ సమకట్టి అయ్యింది అది సమాయత్తం
ఆ ఆదిసత్యాన్ని ఆచరించాలని అపురూప ఆదర్శంవచ్చింది నా మదికి ఎందునిమిత్తం?
ఆ విషయం అసత్యాలు అన్నివిధాల ఆక్రమించిన ఈ తరుణంలో రావటం అయ్యింది
నా మది అప్రమత్తం.

క్రమ సంఖ్య: 396 ధారావాహిక సంఖ్య: 8766

నిర్వీర్యం కాదు నా సాయిసాహిత్య క్రియ అది క్రియాత్మకం
అది అవధులు పరిధులుదాటి పరుగులుపెట్టే పదప్రయోగ ప్రక్రియ
నేటివరకు నిరాఘాటంగా సాగిన ఈ క్రియ
తొంబది శాతం పూర్తిచేసుకున్న ఈ శుభతరుణంకు
మరి పదిశాతం పూర్తిచేయటం పెద్ద కష్టం కాదనుకొంటున్నా
ఎందుకంటే తొమ్మిది రూకలిచ్చిన సాయి మరొక్క రొక్కం రూకనీయరా?
వారి బొక్కసంలో లెక్కలేనన్ని పద రూకలున్నవి
నే కోరిన తక్షణం రెక్కలుకట్టుకొని అవి వచ్చి వాలిపోతాయి నా ఈ పుస్తకంలో.

క్రమ సంఖ్య: 397 ధారావాహిక సంఖ్య: 8767

నాకు సాయిసాహిత్య రుణం తీర్చుటకు ఏ శంక, ఏ వంక లేదు నాది నిశ్శంక
అది నిశ్శబ్ద లబ్ద శబ్ద పదాలవెల్లువకు రూపమిడిన రూపకమది
ఆ జ్ఞాపకము రూపకము రూపుదిద్దుకొని బాలునిలా
బాబా అక్షయ అక్షరాలు దిద్దుకొంటూ పెద్దకావ్యాన్ని కానిచ్చేస్తుంటా.







క్రమ సంఖ్య: 398 ధారావాహిక సంఖ్య: 8768

రామ, సాయిరామ కోటాను కోట్లసార్లు లిఖించకున్న గతంలో రామ
ఈ మధ్య సాయిరామకూడ స్మరించటం నా నిత్యకృత్యంగా సాగుతున్నది
అది మనసున మననంగా మౌనంగా సాగుతున్న మాట
ప్రతిపూట మమతే మాటగా, మహిమే బాటగా బాబాబాటలో నడుస్తున్నవాణ్ణి.

క్రమ సంఖ్య: 399 ధారావాహిక సంఖ్య: 8769

*ఉప్పెన ఉప్పనే కాని కాదెన్నటికది చప్పన కాని చప్పున ఉప్పెన చల్లారితే
ఉప్పెన చప్పనే ఔతుంది చప్పబడవలసినది ఉప్పెనగాన ఆ
ఉప్పెన చప్పబడజేయువాడు బాబా బాబాయి మాత్రమే అని చెప్పకనే చెప్పాను
ఉప్పెనకు ఉలి వేయు గురి సాయిబాబావారి మహిమ, మమత, ప్రేమలే.

క్రమ సంఖ్య: 400 ధారావాహిక సంఖ్య: 8770

*వారేవ్వా పరువంలా పరుగులు పెడుతొంది, వానరంలా గెంతుతొంది
వాస్తవాధీన రేఖను సైతం దాటిదాటి ధాటియైన పదాలతో
వాగ్దాటిలేకుండా పర్తినాధుని పదపథంలో పరువంగా
వానప్రస్థంలోఉన్న నేను సాయిసాహిత్యాన్ని సాగిస్తున్నానంటే
వాస్తవంగా అది సత్యం సాయి చలువే, ఆయనకున్న విలువే కొలువైయున్న ఆ కొలువే
వారధి నా సాహిత్య సారధియైన సాయి సాంగత్యంనాకు సాపత్యంలేని పద ఆణిముత్యం
వాగ్దానాలుకావు నావి వరసైన పదాలు వరదలా పారించే పావనపదాలవి
వారణాశిలోని శివునికన్న, ఆ శివగంగ కన్న సాయిశివుడే నాకు మిన్న ఆయన
సాహిత్యమే నాకు మిన్ను తిక్కినవన్నీ మన్ను.

క్రమ సంఖ్య: 401 ధారావాహికసంఖ్య: 8771

జ్యోతి, నాతి, ఖ్యాతి, రీతి, భీతి, పాపభీతి
జ్యోతి వెలుగునిస్తుంది, నాతి జ్యోతిని వెలిగిస్తుంది దానితోనే నాతికి ఖ్యాతివస్తుంది
ఆ ఖ్యాతి రీతి తప్పితే భీతి, పాపభీతి చుట్టుకొంటుంది
జ్యోతి, నాతి, ఖ్యాతి, రీతి, భీతి, పాపభీతి
అవేమీ అంటనివాడు అవన్ని అడుగంటినవాడు, భేదమోదాలు లేనివాడు,
నీటిలోని తామరాకులాటివాడు అన్నింటికి మించి అందరికి సాయములు జేసేటి
సాయి వాడు నా వాడు.

క్రమ సంఖ్య: 402 ధారావాహిక సంఖ్య: 8772

*కన్నులు కార్చేది కన్నీరు పెదవులు ప్రవహింపజేసేది పన్నీరు
మనసు కురిపించేది మంచునీరు, ఊహలు ఊరించేది ఊటబావి నీరు
సాయి కుసుమింపజేసేది ప్రేమనీరు, సత్యసాయి సాగించేది సాయముల నీరు
సాయి జనింపజేసేది జనులకు జలములనీరు సాయి సృజించేది, స్పృశించేది
మమతలకు మారుపేరు దాని పేరే సాయినీరు.

క్రమ సంఖ్య: 403 ధారావాహిక సంఖ్య: 8773

నీరము తప్తలోహమున బడి నామరూపాలు లేకుండాపోతుంది
అదే నీరము తామరాకుపై పడి ఒక రకంగాను, ముత్యపు చిప్పలోపడి ముత్యమైనటుల
ఉంటుందన్న శతకకారుని మాటలా సాయికూడ కొందరిలాగాక
నీరము అది లేనివారికి విద్య, వైదము ఇచ్చి ఆణిముత్యమై వెలుగొందుతున్నారు.

క్రమ సంఖ్య: 404 ధారావాహిక సంఖ్య: 8774

*నే రచించిన "రామరసామృత రామాయణం" రామార్పణం
నే రచిస్తున్న "శ్రీ సాయిసుధా మాధురి" సాయిరామాయణం సాయిరామార్పణం
నే భుజిస్తున్న, సేవిస్తున్న సర్వ ఆహారపానీయాలు కృష్ణార్పణం
నే కంటున్న భావిభారత బాలల భాగ్యోదయం బాబార్పణం.

క్రమ సంఖ్య: 405 ధారావాహిక సంఖ్య: 8775

ఏ కళలో నిష్ణాతులైనవారైనా నాకిష్టం అదే నా అభీష్టం
అది స్త్రీ, పురుష, బాల బాలికలెవరైనా
ఏ భాషవారైనా ఏ మతం వారైనా ఏ దేశపు వారైనా
అది సంగీత, సాహిత్య, చిత్రకళ, శిల్పకళ, గాయనీగాయకులు
ఉత్తిష్ఠ విద్యావేత్తలు, రాజకీయవేత్తలు, శాస్త్రసాంకేతికవేత్తలు
నటులు, నటీమణులు, ఆచార్యులు, నిష్ఠాగరిష్ట పూజారులు
అలా అలా ఏ కళలో నిష్ణాతులైనా నాకు ఇష్టమైనవారే
మరిక మహిమలు, మమతలు, ప్రేమలు పంచే ఆధ్యాత్మిక ఆచార్యులు అయిన
శ్రీశ్రీశ్రీ సత్యసాయి యన్న మరెంతఇష్టమో అది లెక్కకట్టలేని, విలువకట్టలేని
కట్టడిలేని చెక్కుచెదరని శతసహస్ర వత్సరకట్టడంలా కూలని కాలని
ఓ మహోన్నత దేవళంలాటి పవిత్రభావం నాకు బాబాయన్న,
ఆయన సాయములన్న ఎనలేని గౌరవప్రపత్తులే ఉన్నాయి ఉంటాయి.





క్రమ సంఖ్య: 406 ధారావాహిక సంఖ్య: 8776

*వంధ్యశిల ఇలకు ఇరుకున బెట్టే ఇరుసు
వింధ్యపర్వతం దాటి ఈవలకువస్తే అదికాదు అశనిపాతం
సంధ్యావార్చువానికి వంధ్య, వింధ్య శిలలు అడ్డురావు
సాంధ్యశ్రీ అరుణారుణ కాంతుల్లో కాంతల లలాటన మెరిసే కుంకుమగా
సాయిసాహిత్య సాగరంగా నా అక్షరాలు రూపుదిద్దుకొంటున్నాయి.

క్రమ సంఖ్య: 407 ధారావాహిక సంఖ్య: 8777

కొందరు స్వాములకు సిద్ధాంతాలుండవు రాద్ధాంతాలేకాని
సాయికి సిద్ధాంతాలు, సద్భావాలు, సద్బుద్ధులు మెండుగా ఉన్నవి
సాయిజేస్తున్న సేవలు సేవకులుసైతం చేయలేరు
సాయి సాయములు శ్రీముఖాలుకావు స్త్రీ, పురుష ముఖాలకు పురుష సూక్తాలవి.

క్రమ సంఖ్య: 408 ధారావాహిక సంఖ్య: 8778

*రక్షితంకాని భక్షితంలేదు సాయి సమక్షం సురక్షితం అది సుభిక్షితం
రక్షాబంధంకాని భక్షాబంధంలేదు సుభిక్షాబంధమే బాబాది
అక్షయం ఆయన అభిమానం ఆయనకు కలదెంతో స్వాభిమానం
పక్షపాతంలేదు కక్షసాధింపులేదు ఆయన బిక్షపతిలా వరాలు ప్రసాదిస్తారు.

క్రమ సంఖ్య: 409 ధారావాహిక సంఖ్య: 8779

సూర్యుడున్నచోట చీకటి ఉండునా? మంటకు చల్లదనముండునా?
మంచుముక్కను మండించగలమా? ఆలానే సాగే నదిని, సాగే నా సాయిసాహిత్యాన్ని
ఆపగలవా?
చేపకు ఈత నేర్పవలెనా? పక్షికి ఎగురుట ఎరిగించవలెనా?
ఆలానే సహజంగా నాలో ఉద్భవిస్తున్న సాయిసాహిత్యంకు గురువులు కావలెనా?
గురువులున్న అవి అరువులు, అరువులే కాని స్వయంభవాలు కావు
కర్ణుని కవచకుండలాల్లా నాకున్నూ సాయిసాహిత్యం అబ్బే, అబ్బొ అది పుట్టుకతోనే
పట్టుబడ్డ ప్రక్రియ.

**క్రమ సంఖ్య: 410 ధారావాహిక సంఖ్య: 8780**

*పరిణామాలు ప్రభావాలు చూపుతాయి పరిశ్రమిస్తే ప్రభావాలు ప్రాభవంగానేఉంటాయి
పర్తినాథుని ప్రాభవం నాలో దృఢంగా నాటుకుపోయింది ఏ వేటువేసినా అదికాదు నాశనం
పసివాడినే నేను నా కవితలల్లువేళ అది ప్రశంసంగా పరవశించి పసివానిలో దేవుడు ఉంటాడంటారు
పసిడిపదాలు పద పదమంటూ పరుగులతో పర్తి పరమాత్మ నా మదిలో దాగేవాటికి జవసత్వాలు అందిస్తుంటారు.

**క్రమ సంఖ్య: 411 ధారావాహిక సంఖ్య: 8781**

*భక్తవత్సలుడు బాబా, సాయి భక్తవత్సలత్వం యుక్తవయస్సులో నున్నది
రక్తమును సైతం సాయి వెచ్చించి అది సలసలాకాగినా లెక్కించక
రిక్తముగాగాక యుక్తముగా, సంయుక్తముగా, సాగిస్తున్నాడు సాయి
భక్తబాంధవ్యాన్ని అవ్యాజానురాగంగా నా సాహిత్యక్రియకు దోహదపడుతున్నాడు.

**క్రమ సంఖ్య: 412 ధారావాహిక సంఖ్య: 8782**

*అబద్దాలు ఏ చిన్నవత్తిడి తగిలినా అద్దాలులా పగిలిపోతాయి
అబద్దాలకు నిబద్దత తక్కువ బద్దకం ఎక్కువ
అబద్దాలు బద్ధమైనవికావు శుద్దమైనవికావు నియమబద్ధము వాటికుండదు
అబద్దాలకు శబ్దమెక్కువ అవి ఎక్కుపెట్టిన విల్లులాటివి
అబద్దాలకు సమయబద్దం లేదు సందర్భమూ అక్కరలేదు
అబద్దాలు ఎరుగనివాడు, అబద్దాలకు అర్థాలే తెలియనివాడు సాయి
సాయివన్ని ఆధ్యాత్మిక శబ్దార్థాలే!

**క్రమ సంఖ్య: 413 ధారావాహిక సంఖ్య: 8783**

ఎల్లెడల జల్లెడలో పోసి వస్త్రగాళం జేసి
తక్కిన తుక్కును ప్రక్కకు నెట్టి అసలు పదాలతోనే
పదపదార్థం తయారుజేస్తా ఇది యథార్థం ఆపై అది సాయికి వడ్డించి
ఆయన ఆరగించి ఆనందించగానే నేనున్నుభజించి పొట్టనింపుకొంటాను.





**క్రమ సంఖ్య: 414 ధారావాహిక సంఖ్య: 8784**

*సాయి సద్గురు మద్గురు మంచి గురువు నాకు, ఎందరికో ఎంచలేని గురువు
సాయి సద్భావనల, సద్మమతల, సద్మహిమల, సద్ప్రేమల గురువు
సాయి సవ్యసాచి సాధ్యాసాధ్యాలు లేనివాడు అవి ఎరుగనివాడు
సాయి సమఉజ్జీ ఉర్విలో ఎవరులేరు మరి రారెన్నడు.

**క్రమ సంఖ్య: 415 ధారావాహిక సంఖ్య: 8785**

*భానుకిరణాలు బాబా కిరాణాలు ఒకే పోలికలో ఉన్నాయి
భానుకిరణాలు వేడి, బాబా కిరణాలు చల్లన ఉన్న వ్యత్యాసమదే
భానుకిరణాలు భువికి వెలుగు, భూమికి, భూమిక పంటలకు మూలం
బాబాకిరణాలు భువికి ఆధ్యాత్మిక కిరణాలు, అరణాలు ఆ ఆవరణాలు
అవి కిరణ్మయి కిరణాలు.

**క్రమ సంఖ్య: 416 ధారావాహిక సంఖ్య: 8786**

*సాయి నీవు అన్యవుకావు అన్యోన్యంలో అనన్యవు అన్యులకు సైతం ధన్యవు, దాన్యవు వదాన్యవు
సాయి నీకు అందుకే ధన్యోస్మి నీవు అపరిమిత ధన్వంతరివి ఈ మన్వంతరంలో
సాయి నీకు సాటి, పోటి ఎవరున్నారు? ఎక్కడున్నారు? వీరే వారా! వారే వీరా?
ఎందువెదికినా కానరారే ఏరి వారేరి?
సాయి నీ సాహిత్యంకు సాపత్యం ఎందుకలదు? ఆ విందు కనువిందు వీనులవిందు
అది పసందు కాదది పరిమిత విందు.

**క్రమ సంఖ్య: 417 ధారావాహిక సంఖ్య: 8787**

భూసురుడువా? భాసురుడువా? భానుడవా?
దేవసురుడవా? దేవేందురుడవా? దైవానివా? దివ్య తేజానివా?
దైవోత్తముడవా? దివ్యోత్తముడవా? విద్యావిహారివా?
వైద్యుడవా? వైద్యోత్తముడవా? వైవిద్య విద్యలవాడవా? వాడవాడల వాడివా?
ఎవరివాడవు నీవు సాయీశా? ఎక్కడివాడవు? ఎందుండి వచ్చినవాడవు?
ఎందరివాడవు? అందరివాడవుకావా? అందనివాడవు కావు కదా!

**క్రమ సంఖ్య: 418 ధారావాహిక సంఖ్య: 8788**

*పిల్లలు ఆడపిల్లలు ఆడనుండవలసినవారే ఆడపిల్లలు
పిల్లలు ఆడపిల్లలు తరుణం రాగానే తరుణులై తల్లులైపోవలసినవారే ఆ పిల్లలు
పిల్లలు ఆడపిల్లలు ఏడనున్నా ఎవరినికన్న, ఎన్నడుకన్న సాయిలాటివారిని కనాలి
పిల్లలు ఆడపిల్లలూ కన్నతల్లులూ కావాలి ఈశ్వరమ్మలా భగవాన్ సత్యసాయిని
కన్న తల్లిలా మీరున్ను.

**క్రమ సంఖ్య: 419 ధారావాహిక సంఖ్య: 8789**

ప్రథమ, ద్వితీయ, తృతీయ భాగాలు ప్రాతఃకాలంగాను
చతుర్థి, పంచమ, షష్ఠమ భాగాలు ఉదయంగాను
సప్తమ, అష్టమ, నవమి భాగాలు మధ్యాహ్నంగాను
దశమి, ఏకాదశి, ద్వాదశి భాగాలు సాయంకాలంగాను
పదమూడు, పద్నాలుగు, పదిహేనుభాగాలు రాత్రిగాను
పదునారు, పదిహేడు, పద్దెనిమిదిబాగాలు అర్ధరాత్రిగాను అన్వయించుకొని అ
రోజంతా రాజుకొంటూ ఈ రాజు సాయిరాజు చరితను చరితార్థంగా భాగ విభాగాల
భాగవతంగా
గతంలోను ఇప్పుడు మరెప్పుడు ఎవ్వరు లిఖించనివిధంగా దశసహస్రంగా లిఖింప
జేస్తున్నారు
"శ్రీ సాయిసుధా మాధురి"ని సాయి భగవాన్ ఆ పావన కావ్య కార్యక్రమాన్ని
నా చేతులమీదగా పూర్తిగావించటం నా అదృష్టంగా భావిస్తున్నా బాబా భాషా
భావసారుప్యానికి ప్రతీకగా
ఈ కవితాకావ్య యజ్ఞం అష్టవత్సరాలుగా నే జేసిన తపస్సుకు మెచ్చి
సత్యసాయి ఇడిన ఒరవడిలేని వరంగా, నా పరంగా నేనైతే భావిస్తూ సాయికి శతకోటి
ప్రణామాలు జేస్తున్నా.

**క్రమ సంఖ్య: 420 ధారావాహిక సంఖ్య: 8790**

*సాయిసాహిత్యం పిడివాదము కాదు, రాపిడి, దోపిడి వాదము కాదు
సాయి ఒరవడికిది మచ్చుతునక అచ్చపు ఆణిముత్యపు అవనిక
సాయిసాహిత్య సామ్రాజ్యం నాకు సాయుజ్యం, సాహస సమర యజ్ఞం, ప్రజ్ఞం
సాయికి సాయిభక్తులకు స్వస్థత చేకూర్చే పరమ ప్రక్రియ.





**క్రమ సంఖ్య: 421 ధారావాహిక సంఖ్య: 8791**

*సాయిసాహిత్య సామ్రాజ్యానికి నేను అధిపతి
నా "శ్రీ సాయిసుధా మాధురి" సాహిత్యకన్య, మైథిలిని కన్నది మిధిలాపతి
ఆ కన్యను కన్యాశుల్కం ఈయనక్కర లేకుండా గ్రహించే ఆ ఖగపతి
తత్ కన్యకు ప్రాణిగ్రహణం కావించే నా ఆరాధ్యదైవం సాయిపతి
సాయిసాహిత్యానికి నే రూపశిల్పిగా రూపొందిన స్థపతి
సాయిసాహిత్య సామ్రాజ్యానికి నే వంశపారంపర్య నృపతి
సాయి భక్తులకు సాయిదైవపతి, నే నా భక్తులరాజ్యానికి భూపతి
సాయి సాగించే సర్వోత్కృష్ఠ సాయములను అభిమానించేవారిలో నే నగ్ర సమగ్రపతి.

**క్రమ సంఖ్య: 422 ధారావాహిక సంఖ్య: 8792**

దైవమా! నా ఆరాధ్య దైవమా! ఆదుకోవయా! పాదుకొలుపవయా! నను
నీ భక్త సామ్రాజ్యంలో ఓ బంటుగా, అంటుగా, సూదంటుగా
ఆపై నేను నీ సామ్రాజ్య ఎల్లలు ఎల్లకాలం కాపాడే కాపరిగానుందు
ఆ ఆధ్యాత్మిక అంటుగా నీకు సూదంటుగా, సూక్ష్మంనే సూక్ష్మీకరించి
సూత్రీకరించమంటున్నా సూత్రీ.

**క్రమ సంఖ్య: 423 ధారావాహిక సంఖ్య: 8793**

*నేను నిత్యయవ్వనుడును సాయిసాహిత్యం లిఖించుటలో వార్ధక్యంలేదు
నేను నిత్య నైమిత్తిక, ఏ మృత్తికలేని అంటని ఆధ్యాత్మిక ఆణిముత్యం
నేను లిఖించే సాయిసాహిత్యము నిత్యయవ్వనంతో తొణికిసలాడుతుంది
నేను భావించే భావములు నిత్యయవ్వన యవనికత ఈ అవనిలో అలరారుతున్నవి.

**క్రమ సంఖ్య: 424 ధారావాహిక సంఖ్య: 8794**

*విగత భర్తృక, విధివంచిత విధిగా విచిత్రజీవనం గడుపుట వింతకాదు
విస్తృత సాహిత్యంతో నిత్యం స్నానమాడుతున్న నేను ఆ సాహిత్యం ఆపితే
విగత భర్తృక స్థితి నేనున్ను అనుభవించాలి ఆలాటి విధివంచిత విచిత్రస్థితి రాకూడదని
విధిగా సాయీశుని వేడుకొంటాను మరింత సాహిత్యంతో స్నానమాడించమని
అందులో ఓలలాడించమని వేడుకొంటున్నా.

క్రమ సంఖ్య : 425 ధారావాహిక సంఖ్య : 8795

నారద నాదములు, నీరద వరదలు, శారద నినాదములు
నా సాయిసాహిత్యంలో చోటుచేసుకొని ఏ చేటులేక సాగుతున్న నా కవితలకు
వెతలు వెలితులులేక వెలవెలపోక వెలలేనివిగా వెలిగిపోతున్నవి అవి ఆదమరచి
సేదదీరక నా దరిజేరి ఆపై పర్తినాధుని పాదాలమ్రోల మోకరిల్లిపోతాయి.

క్రమ సంఖ్య : 426 ధారావాహిక సంఖ్య : 8796

వినిమయం నా జీవితం, ధన్యమైనది నా జీవితం ఎందువలన?
సాయిసాహిత్యానికి సారధిగ, వారధిగ రూపొంది రూపాంతరమేమి చెందక
సాగుతున్నందుకు అదే సానబడుతున్నందుకు, దానితోనే స్నానమాడుతున్నందుకు
సాయినే నమ్మి, నమ్మిన నమ్మకాన్ని వమ్ముచేయక నమ్మకంలో ఏకపత్నీవ్రతునిగా
ఉంటున్నందుకు.

క్రమ సంఖ్య : 427 ధారావాహిక సంఖ్య : 8797

*వార్ధక్యం వారసత్వంకాదు వానరత్వంలాటి బానిసత్వంకు బలికావలసినదే
వార్ధక్యంకు ఎవరైనా కావలసినదే బానిసలు పదనిసలు పలుకవు
వార్ధక్యంకు వయస్సు ఒక్కటే కొలబద్ద కాని మనస్సుకు వార్ధక్యం లేదు
వార్ధక్యంతో మనస్సులయమైతే వార్ధక్యం వానరమై వృక్షాగ్రభాగానికి ఎక్కవలసినదే
వార్ధక్యమైనా నను ఏమిచేయగలుగుతుంది నా సాయిసాహిత్యాన్ని పగలగొట్ట కలదా!
వార్ధక్యంలోనైనా వ్యాఘ్రానికైనా ఆహారం కావలసినదే కదా ఆహార్యంలో నను సాయి
కాపాడి నాకు జోడిగా ఉన్నంతకాలం వార్ధక్యం నన్నేమీ చేయజాలదు.

క్రమ సంఖ్య: 428 ధారావాహిక సంఖ్య: 8798

ఊదాలంటే కావాలి బూరా, చదవాలంటే కావాలి పుస్తకం
వ్రాయాలంటే కావాలి కలం, మమతల్లో మసలాలంటే కావాలి సాయి
మహిమలు చూపాలంటే కావాలి సత్యసాయి
సాయములు చేయాలంటే కావాలి సాయిబాబా.





క్రమ సంఖ్య: 429 ధారావాహిక సంఖ్య: 8799

*మధ్యే మధ్యే పానీయం సమర్పయామి అది సర్పయామిగాదు, కందర్పయామి కాదు
మధ్యే మధ్యే సాయిసాహిత్యం సమర్పయామి కాదు పూర్తిగా సాయిసమర్పయామిగా
మధ్యే మధ్యే మిధ్యగా గానే కాని అసలు సిసలు సాయిసాహిత్యమే అన్నివేళలా అర్పణగా
మధ్యే మధ్యే గాక ఈ మధ్యనే మాధ్యమికంగా, పొంకంగా, పొందికగా సాగిస్తున్నందుకు
మధ్యే మధ్యే గాక సాయి నన్నభినందించారు సభాముఖంగా ప్రముఖంగా
ప్రస్తుతించారు
మధ్యే మధ్యే మధ్యమా రాగంలో అందుకోవటం సాధ్యమా అనుకొన్న నాకు అది
సాధ్యమని సాయి దయయుంటే సుసాధ్యమేనని నినదించి నిరూపించుకొన్న.

క్రమ సంఖ్య: 430 ధారావాహిక సంఖ్య: 8800

నే ఖైదు జేశాను సాయిని నా కైదువేల పాటలు ఇచ్చేవరకు జేస్తి ఖైదు
నా కైదువేల గేయములు పూర్తియైన తరువాత వేడితి మరో పరి ఖైదు కమ్మని
ఇమ్మని జనకాదేవుని
నాకు మరో ఐదువేల శ్లోకములలాటి పద్యములు పంచమని పంచపాళిలో వేడగా
వేడివేడి వాడివాడి పదాలు నా పాళీ ద్వారా లిఖింపజేశారు, సాయినపుడు ఆ ఖైదు
నుండి విడుదలజేశా!

క్రమ సంఖ్య: 431 ధారావాహిక సంఖ్య: 8801

*గజానన కాదు అగజానను నిన్ను నేను నినందించేలా జేయగలవాడను
గజరాజును, కరిరాజును మకరిరాజు బారి నుండి రక్షించిన రీతి
గజగమనగా మెలమెల్లగ సాయిమాగవచ్చి రక్షించే నాధుడు సాయిరాజు
గజము, అడుగు, అంగుళముకూడ నేను మీరను సాయి ఆనతిలేక నే నేనాడు.

క్రమ సంఖ్య: 432 ధారావాహిక సంఖ్య: 8802

*యవ్వనం ఎవ్వరిసొత్తుకాదు కలకాలముండటానికి కరిగిపోయేదే కాలంతో అదిన్ని
ఎవ్వనిచేజనించు జగమెవ్వని లోపలనుండు లీనమై వాయులీనమై
ఎవ్వరికి అంతుచిక్కని ఆ బ్రహ్మాండనాయకుడైన బాబా భావంగా భాగ్యంగా
ఎవ్వనియందు నే లయమై నిలయమై ఇన్ని వేలపాటలు రచించానో అతనియందే నే
లయమై పోగోరుతున్నా.

క్రమ సంఖ్య: 433 ధారావాహిక సంఖ్య: 8803

*విమానం ముక్కు కోణం, ముక్కోణంకాదు ముందు కోణంగాని మందపు కోణంకాదు
విమానకోణం విమానానికున్న రెక్కలు పక్షి ముక్కు, రెక్కలను పోలియుండు
విమాన చక్రాలే కాళ్లు, కళ్ళు దానిముందున్న దీపపు వెలుగులే
విమానతోక పక్షి ఈకలా కాకున్న తొణకని తోక, ఇక అంతర్భాగం
విమానంలో మనం పయనించే జాగా అదే పొట్ట, విమానానికి పట్టు పైలెట్టు
విమానంకు వింజామరలు హోస్టెస్‌భామలు అతిథిమర్యాదకులు మార్గదర్శకులు సాయిలోని విశిష్టితమహిమల్లా ప్రయాణీకులు
విమానం విహరించే విశ్వమే వినువీధి విశ్వాసం దానికదే నిశ్వాసం
విమానం కాకపోవచ్చునది పౌరాణికంలోని పుష్పకవిమానం, పయనముకు పుష్పించిన విమానం ఆ లోహవిహంగం
విమానం సాయి  సృష్టికి ప్రతిసృష్టి, ప్రతిసృష్టి. ఓ విచిత్ర విమానయానం
విమానం భూమ్మీద, గాలిలో మాత్రం పయనించగలదు కాని సాయి అనే విచిత్రవిమానం నీటిలోను, నీటిలోపలకూడ పయనించగలదు
విమానం ఎగురాలన్నా, నడవాలన్నా ఇంధనం అవసరం లేకున్నా అది విగతజీవి దాని స్వగతం ఆలాటిది
విమానంలా ఎగురగలరు సాయి ఏ ఇంధనం, చందనం, బంధనం లేకుండానే అదే సత్యసాయి ప్రత్యేకత ఆయన ఇంధనం ప్రేమే
విమానంలా విహరించటం పవిత్రతల పారమార్థికం పౌరాణిక పురుషుల పురుష పుంగవుడు సత్యసాయి
విమానం విమలంగా, కమలంగా కమలనాధునిలా కాంచన లాంచన పూర్వకపు చేలాంచలం సాయిస్నేహం అది అచంచలం.

క్రమ సంఖ్య: 434 ధారావాహిక సంఖ్య:8804

దేశమాత దాస్యశృంఖలాలను త్రెంచి అరువదేడులనుండి నూరువత్సరాలనాడు సైతం
ఎందరో ఎన్నోత్యాగాలు ప్రాణత్యాగాలు ధన, వస్తు, పుత్ర త్యాగాలుజేసి అమరులయ్యారు
కాని సత్యసాయి అరువదారేడుల నుండి ఆధ్యాత్మికానికి ఆశీస్సులందిస్తూ
ఆరోగ్యకర ఆలోచనాపర ఆధ్యాత్మిక స్వాతంత్ర్యాన్ని అందిస్తూ అశేష కీర్తినార్జించారు.





క్రమ సంఖ్య: 435 ధారావాహిక సంఖ్య: 8805

మనం తప్పులు చేయవచ్చు ఒప్పులు ఒలకబోయనూవచ్చు
ఆ పప్పులు ఎల్లకాలం ఉడకవు తప్పులుజేసినవారు ఆ తప్పులనుండి తప్పుకోనూవచ్చు
ఒప్పులుజేసేవారూ ఆ ఒప్పులు జేస్తున్నాననుకొని పప్పులోను కాలేయవచ్చు
కాని తప్పొప్పులు రేయింబగళ్లలా పన్నెండుగంటలకు మించి ఉండవు
దీర్ఘకాలం తప్పులు జేసినవారు సైతం అది తప్పని తెలుసుకొని
ఒప్పులు చేయుటకు మరెంతోకాలం మిగిలియున్నదని
సత్యసాయిని ద్వేషించినవారు వారినిచేరిన తరువాత
జీవితాంతం మరి మారలేదు అదే సాయిలోని ప్రత్యేకతనుకొంటా!

క్రమ సంఖ్య: 436 ధారావాహిక సంఖ్య: 8806

*కొండలెక్కటం కుండలుచేయటమంత సులభంకాదు
కొండొకచో కవిత్వం వ్రాయటము కూనిరాగాలు తీయటమంత తేలికకాదు
కొందరకది తెలియకకాదు కాని కందిరీగలపుట్ట కదిపినట్టు
కొందరే అది అర్థంజేసుకొంటారు సాయిలా నేనును సృష్టించగలనన్నవాడు
కొసరి కసరి వచ్చిన మహిమతో అది జేసినా సాయిలా మమత ప్రేమ జూపలేరు
కోతి నవనాగరిక నాతి కాగలదా! వస్త్రములు ధరింపజేసినా?
కోతి కోతే, నాతి నాతే ఇదే ఇందలి నీతి, ఇది తెలుపుటకెందుకు భీతి
కొరివికారంలో నెయ్యి ఎంతవేసినా వింతకాదా అది తీపి అయినదన్న! ఇదే బాల బాబాల రీతికి దర్పంకు దర్పణంఅది అతులిత అర్పణం.

క్రమ సంఖ్య: 437 ధారావాహిక సంఖ్య: 8807

*వశిష్ట నదికి విశిష్టరూపం సంద్రంలో సంగమించినపుడే వస్తుంది
వశిష్టునిలాటి సత్యసాయికి విశ్వామిత్రునిలాటి విశిష్టవ్యక్తులతో భేటీయే భేషు
వశిష్టాశ్రమం, సాయిఆశ్రమం ఆశ్రయం ఎందరికో కలిగించి వెలిగించెదివ్యజ్యోతులను వారి జీవితాల్లో
వశిష్టునిలాటి వారు వసుధలో అరుదు కాని సాయిలాటివారు వసుధలోనే లేరు.

**క్రమ సంఖ్య: 438 ధారావాహిక సంఖ్య: 8808**

అలనాటి అందాల భామ అయ్యిందినేడు ఇలలోని చందమామ
చందురినిబోలు మోముతో, మోదముతో
విందులు వినోదాలు విడచి విడమరచి నాడు నేలవిడచి సాముజేయుటలో
నేడు దీనస్థితి వానలేనిస్థితిలో మతిస్థిమితం కోల్పోయినవేళ
సాయిని వేడగా వాడుటగాగాక వేడుకగా సాయముజేయ సాయి
ఆయన సమక్షం సుభిక్షంగా సర్వరక్షగా రక్షమాం పాహిమాంగా పాలవెల్లిగా
పావనచరితగా చంద్రావతి రూపాన చిత్రావతిలో వెలసెనమ్మా.

**క్రమ సంఖ్య: 439 ధారావాహిక సంఖ్య: 8809**

*విజయపథం సాయిపథం అని అదికాదు శపథం
విచిత్రపథం సాయిపథం సందర్భానుపథం కాదు సందోహ పథమూ కాదు సందేహ రహిత పథం
విమలపథం, విజ్ఞానమిళిత ఆధ్యాత్మికపథం, అద్భుతపథం, ఆశ్చర్యపథం
విస్తృత సాయములపథం సాయిపథం అది సాధించినపథం ఆ పథం సాదృశ్యంలేని పథం.

**క్రమ సంఖ్య: 440 ధారావాహిక సంఖ్య: 8810**

*విశ్వమంతా విహరిస్తుంటాయి నా ఊహలు అవి విశ్వజనీనం
విగత ఊహలుకావవి మిగతా ఊహలకు ఊడలు పెరిగిన ఊహలవి
వినూత్న సాయి ఊహలకు సాపత్యంకాకున్న సత్యమైన సాహిత్య ఊహలవి
విఘ్నము లెన్నివచ్చినా లగ్నమునకు అవి సాయికావ్యరూపం దాలుస్తూనే ఉంటాయి.

**క్రమ సంఖ్య: 441 ధారావాహిక సంఖ్య: 8811**

*దివ్యత్వం లోపిస్తే నవ్యత్వం ఎంతున్నా నిరుపయోగం నిరుపమానం కాదది
దివ్యపురుషుడైన సాయి ఏ కార్యం తలపోసినా ఔపోసన పట్టినట్టుంటుంది
దివ్య భావనలు దేదీప్యంగా వెలుగుతాయి దెయ్యపు భావనలు దిష్టిబొమ్మలే ఔతాయి
దివ్యకాంతులు కాంతలకాంతికన్న, రూపములకన్న వేలరెట్లధికం ఎట్లధికం అన్న
అన్న సాయియే అందుకు ఉదాహరణ.





**క్రమ సంఖ్య: 442 ధారావాహిక సంఖ్య: 8812**

*ఉదయించిన భానుడు ఊరకనే ఉండడు కదా ఊరిమీదకు, ఉర్విమీదకు వచ్చి
అవని అంతకు వెలుగులు అందిస్తాడు అందరిని ఆనందింపజేస్తాడు
అదేరీతి అంతరంనుండి ఉద్భవించిన బాబా భావాలు, ఆ భావోద్రేకాలు
భానునిరీతి వెలుగులు ఈయకున్నా వెలలేని బాబా ఆశయాలు ప్రతిధ్వనింపజేస్తాయి ప్రజకు ప్రభవింపజేస్తాయి.

**క్రమ సంఖ్య : 443 ధారావాహిక సంఖ్య: 8813**

*నిజాయితి విజాతీయతగా మారిపోయింది ఆపై మూర్ఛపోయింది
నిజాయితి స్వజాతీయంత సంతరించుకొన్నవేళ సతతం సంతసం, సౌభాగ్యం సంతరించు కొంటాయి
నిజాయితికి స్వస్థతచేకూరదు లేకున్న అది చేజారిపోతుంది
నిజాయితీకి నిబద్ధత లోపిస్తేనే దానికున్న కొలబద్ద బద్దలై బండబారిపోతుంది
నిజాయితీని నిరూపించుకొంటున్న సత్యసాయిలాటివారు నివురుగప్పిన నిప్పులా ఉండిపోతున్నారు
నిజాయతీ లేనివారే గుప్పుమంటున్నారు అది ఉన్నట్టు గంతులు వేస్తున్నారు, లోలోన గుంతలు తీస్తున్నారు అమాత్యుల్లో బహుకొద్దిమందివినా!

**క్రమ సంఖ: 444 ధారావాహిక సంఖ్య: 8814**

*అమాత్యులకు అధికారాలు అధికం ఆడంబరాలు అధికం
అమాయక ప్రజ నిరాడంబరమేకాని వాగాడంబరం ఎరుగరు మౌనమే వారి అంబరం
అమృతవాక్కులు విషపుచేష్టలు అమాత్యుల అలవాటు అదే వారికి ఆలవాలం
అన్నీఉన్న సత్యసాయి ఏమీ చెప్పకనే ఎన్నోవిధాలుగా ఎందరికో చేస్తున్నారు సత్యమైన నిత్యమైన సేవలు.

**క్రమ సంఖ్య: 445 ధారావాహిక సంఖ్య: 8815**

నవభారతంకు స్వాగతం స్వాగతం సత్యసాయికి సుస్వాగతం
స్వాగతగీతం నా నా నాయకునకు సంగీతంజోడించి పాడించే పావన గీతం
పర్తినాధుని పవనగీతం పరిచయగీతం అది ఆసాంతం
అది నా కలం కదిలించిన హృదయగీతం మద్భావముల భగవద్గీతం.

క్రమ సంఖ్య: 446 ధారావాహిక సంఖ్య: 8816

*న్యాయంగా న్యాయం న్యాయాధిపతిలా నాణ్యంగా తీర్పు చెప్పగలుగుతున్నారా
న్యాయం అన్యాయఅవతారంఎత్తి ఒత్తిపలుకుతొంది దీనికే న్యాయమని న్యాయానికి
తానే ప్రతిరూపమని
న్యాయానికి సంకెళ్లు చెప్పకనేవేసి అవి సంకెళ్లుకాదు సుమ! మురుగులని చెప్పి
మురిసిపోతున్నారు కొందరు
న్యాయదేవత ముద్దుబిడ్డ సాయిమా సత్యం ధర్మం తప్పక ఆచరిస్తూ అవనియంతా
ఆలా ఉండాలని ఉబలాటపడుతుంటారు.

క్రమ సంఖ్య: 447 ధారావాహిక సంఖ్య: 8817

*భూ కంపితాలు, భయకంపితాలు బాబా కంపితాలు భజన సృజన కంపితాలు
భూగోళంకే కంపితాలుకాని ఖగోళానికి కంపితాలులేవు అవిరావు
భూ జనులను ఆదుకొనే సాయి భూరి విరాళాలతోనేగాక
భూ సురుల భూమి పుత్రుల అందరిని పుత్రులుగా, పౌత్రులుగా ప్రేమతో
ఆదరిస్తుంటారు.

క్రమ సంఖ్య: 448 ధారావాహిక సంఖ్య: 8818

*ఉద్రేకం ఉద్భవంకాదు, ఉత్ప్రేక్షంకాదు అది సద్భావమే
ఉద్రేకం ఉద్దేశపూర్వకంకాదు అది సదుద్దేశమే
ఉద్రేకం ఉత్పలమాలకాదు కంద, సీస పద్యముకాదు
ఉద్రేకం ఉత్ప్రేరకంగాదు ఉత్తమాశ్వంగా పరుగుదీస్తుందికాని పరువుతీయదు
ఉద్రేకం ఉభయకుశలోపరిగా రాకున్న నాలో సాయిసాహిత్యం రాదు
ఉద్రేకం ఊరకున్న ఊరకనేరావు నాకు సాయినిగూర్చిన ఊహలు
ఉద్రేకం ఊహాతీత, అతీతశక్తులకు ఆ అభిప్రాయాలకు ఆలవాలం
ఉద్రేక కారకంకు ఉపేక్షలేదు ఆపేక్షేగాని, కాని అది కారణహితంకాదు సాయిసాహిత్య
కిరణసహితం.

క్రమ సంఖ్య: 449 ధారావాహిక సంఖ్య: 8819

*ధర్మమూర్తి, సాహితీమూర్తి, ధర్మసందేహంతీర్చి తీర్చిదిద్దుతారు ఇస్తారు ధర్మసందేశం
ధర్మం నాలుగుపాదాల నడిపించే ధర్మదేవతకు ముద్దుబిడ్డగా
ధర్మాధర్మ విచక్షణ నెరిగిన వానిగ పగవానిని సైతం తనవారిగా చేరదీసే
ధర్మరాజు సాయిరాజు నెలరాజు ఈ ఇలరాజు భక్తులపాలిట భక్తరాజు అవిభక్త
భక్తబాంధవుడు.





క్రమ సంఖ్య: 450 ధారావాహిక సంఖ్య: 8820

*బాబా బాల్యమునుండి నేటివరకు బహు పత్నీవ్రతుడుకాడు
బాబా ఏకపత్నీవ్రతుడు కాడా! లేక పత్నీవ్రతుడులేని పత్నికి లేనివాడు కాడు
బాబా ఏకాకికాడు ఏకలవ్యుడు భక్తులకు బాంధవ్యుడు బధిరులకు
కాంతిపుంజమువాడు
బాబా బాహ్యానికి అంతరానికి భార్యలేనివాడు భక్తులబాగోగులే ఆయనకు
భార్యాపుత్రులు
బాబా బాదరబందీలకు బందీకాడు భార్యాసుతుల బంధములులేనివాడు
బాబా బాబాయిగా భక్తుల బాగోగులు యోగులుగా నియోగులుగా
నిర్ణయింపబడిన వారు మన బాబా.

క్రమ సంఖ్య: 451 ధారావాహిక సంఖ్య: 8821

*సాయి సాగాలి నా పదుచుపదాలు కడకంటే కారాదవి విధివంచిత
సాయి సాహిత్యపరంగా పరువంగా పెరగాలి పెరవారలకన్న సముంచిత
సాయి సాయపడవయా ఆ పదముల పరపతిపెంచి వాటినిచేయి చెట్టులెక్కను చెంచిత
సాయి సాధనలే నా పదకన్యకు కావాలి కాత్యాయిని కావ్యచేలాంచల పల్లవకాంచన
ఉచిత
సాయి సాపత్యంలేని విధంగా అనుగ్రహించి అందిస్తున్నారు ఆ పదకన్యలను కానీక
ఏ అనుచిత
సాయి సామాన్యపదాలతోగాక అసమాన్య అన్య అనన్య అన్యోన్యపదాలు నా కందించి
చేస్తున్నారు నాకవి అయాచిత.

క్రమ సంఖ్య: 452 ధారావాహిక సంఖ్య: 8822

*పదపదములు పల్లవులే పల్లవించేది పర్తిపరమేశుని పాటలకు ప్రాణములునాకు
పదపదమంటూ పర్తిప్రక్కకే పాళీ పరుగులుతీస్తుంది వైకుంఠపాళీ కేళిలో పన్నగం
మింగిన స్థితిలో సైతం
పదపదార్థమే నాకు షడ్రుచుల అభిరుచుల భోజనపదార్థం ఇది యథార్థం
పదములే పరమపదంకన్న మిన్న నాకు పరిశీలనార్థం ఆ అర్థమే నాకున్న పెన్నిధి
సాయి సన్నిధి.

**క్రమ సంఖ్య: 453 ధారావాహిక సంఖ్య: 8823**

*శ్రీశ్రీ శ్రేయోదాయక "శ్రేయ" మత్ మనుమరాలు
శ్రీమత్ బాబా భాగవతానికి మా మనుమలు, మనుమరాళ్లు మనువులై మనుచున్నవేళ
శ్రీమాన్ బాలిక శ్రేయ ముచ్చటగా మూడు సంవత్సరాల వత్సగా వెలుగొందుతోంది
శ్రీమతి శ్రీయుత భారతీనారాయణరాజుల ముద్దుల పట్టి సంజల సంజయ
రాయబారంగా సాయి రాయబారం సాగిస్తున్నా.

**క్రమ సంఖ్య: 454 ధారావాహిక సంఖ్య: 8824**

*సాయిభవనములు నిర్మించువారికన్నా సాయిభజనలు చేయువారే మిన్న
సాయి భవబంధములకన్న తక్కిన అన్ని బంధములు కాదు మిన్న
సాయి భవసాగరము దాటించే నవ్యనావికుడు అన్నదానికన్న ఆధ్యాత్మిక
నాయకుడన్న కదా అది మిన్న
సాయిభవన భువనవిజయంకన్న నాకైనా వారికైనా భజన విజయములే మిన్న.

**క్రమ సంఖ్య: 455 ధారావాహిక సంఖ్య: 8825**

*సవ్యములన్ని సాయివే అపసవ్యములన్నినావే,సహసవ్యములస్థాయిదాటినవాడు సాయి
సవ్య సమాజము సాయిది, అపసవ్య సమాజమునాది కాకున్న
సవ్యములన్నీ సస్యశ్యామలాలే సాయికి నాకు సవ్యములన్ని నవ్యములే
సవ్యములెన్నడు సవ్వడులుచేయవు అపసవ్యములకే అదురపాటు అధికం.

**క్రమ సంఖ్య: 456 ధారావాహిక సంఖ్య: 8826**

*నేడు శివరాత్రి శివుని జాగారణరాత్రి జయప్రద రాత్రి
నేడు సాయిభవునికి రాత్రంత జమపడి భ్రమపడి శ్రమపడే రాత్రి
నేడు రాత్రికిరాత్రి శుభరాత్రి ఈ ధాత్రికి అది చరిత్ర చర్వితచరణం ఔతున్నరాత్రి
నేడు పర్తిలో ప్రాప్తమున్నవారికి సాయి ఆత్మలింగ ప్రదర్శన, దర్శనప్రాప్తి కలుగుగాక!

**క్రమ సంఖ్య: 457 ధారావాహిక సంఖ్య: 8827**

*వస్తువు వస్తుతః ప్రాణరహితమైనది, ప్రాణి చలన సహితమైనది విహితమైనది
వివాహార్హమైనది
వయస్సుచేత చేతనంకలిగియున్న అచేతనంగాఉండు వారెందరో ఉన్నారు ఉర్విలో
వర్తకం నర్తనం జేసినా నర్తకి కాలేదు నర్తకి, వర్తకం జేసిన వాణిజ్యవేత్తకాలేదు
వర్తనం సద్వనం సదుద్దేశం శబ్దభేరి బాణంలా లక్ష్యంగల సాయిలా లక్ష్యంఛేదిస్తుంది.





**క్రమ సంఖ్య: 458 ధారావాహిక సంఖ్య: 8828**

*రామరామ శ్రీరామ, సీతారామ, జానకిరామ, అయోధ్యారామ, కౌసల్యారామ
రామరామ సాయిరామ, సత్యసాయిరామ, సాయిబాబారామ, భగవాన్ సాయిరామ
రామరామ సాయములరామ ఎవరీ సాయముల రామ? ఎవరు ఇంకెవరు చేయగలరీ
ఉర్విలో ఆయనే సత్యసాయిరామ
రామరామ పంచవటిరామ పంచాక్షరీరామ పర్తిరామ పుట్టపర్తిరామ రామరామ
సాయిరామ ఇర్వురొక్కరే ఉర్విపై.

**క్రమ సంఖ్య: 459 ధారావాహిక సంఖ్య: 8829**

రాజులతో పోరు రాజనాల బియ్యం తిన్నంత తీరు కాదు తీపి కాదు
ఔనన్న అది బలుపు కాదు వాపే అగును వాతాపిగణపతింభజే కాదు
రాజులలా చెంగు చెంగు చెంగున ఎగురుతున్నా అది ఎగిరినా
తొలగేనన్నా తొలగలేదన్నా  తప్పే ముప్పే చెప్పకనే చెప్పుచున్నా
కాని సాయిరాజును ఎవరెంత విమర్శించినా వినయం ప్రదర్శించినా
ఆయన ఔననడు, కాదనడు ఆయనకు పోట్లాటలు, పొగడ్తలు, తెగడ్తలు సమానమే!

**క్రమ సంఖ్య: 460 దారావాహిక సంఖ్య: 8830**

వాగ్ధాటి లేదు నాకు అక్షరధాటియే కాని, కాని నన్ను కనికరించింది వాగ్దేవి వరుసకు
నను పుత్రునిగా దత్తు తీసుకొన్నది హత్తుకొన్నది నను బాల్యం నుండి ఎత్తుకొన్నది
వాయనము అది అక్షయ అక్షర వాయనము వాయులీనముగా నాలో లీనమై గానమై
వాస్తవాలను సాయి వాస్తవాలను వాస్తవంగా వస్త్రగాళితంజేసి నాచే లిఖింపజేస్తున్నది
ఆ శారద.

**క్రమ సంఖ్య: 461 ధారావాహిక సంఖ్య: 8831**

*నా మదిలో రామ పదిలం రామపదం పదిలం
సాయిరామ పదిలం ఆ పదం పదిరెట్లు పదిలం
నా హృదిలో హృద్యంగమంగా రంగరించి యుంటున్నది రామ సాయిరామ పదిలం
అది ఆవలకు పోదు నే పోనీను నాలో పాదుకొనియున్న, వారివారి పాదుకలు పదిలం.

క్రమ సంఖ్య: 462 ధారావాహిక సంఖ్య: 8832

*ప్రకృతి ప్రతాపం చూపితే ఆ ప్రతాపం ముందు నీ ప్రతాపం పరితాపమే ఔతుంది నీకు
ప్రకృతి పరవశించితే ముక్కాలములు సకాలములై సువృష్టిగా సుభిక్షంగా మారిపోతుంది
ప్రకృతి పరితపించితే పరిస్థితులు తారుమారై తల్లక్రిందులుగా తపస్సుజేసినా తపించుట తప్పదు
ప్రకృతి వికృతియైనా పర్తినాధుని దయయున్న ప్రకృతే సాయి పాదాల సాష్టాంగ పడుతుంది.

క్రమ సంఖ్య: 463 ధారావాహిక సంఖ్య: 8833

బ్రతుకు సంగ్రామంలో పండిపోయినవాణ్ణి
అయినా జీవితం పండే గాని కాయ కాదు
ఆ బ్రతుకు పోరులో ఓటమి లేదు అది ఎరుకగ
ఆరాటంగానే ఆ పోరాటం సాగించి సాగించి
కడకు సాయిసాహిత్య సమరంలో సైతం
నేను నేనుగా గాక విజేతనే ఔతాను సాయి ఆశీర్వాదంతో.

క్రమ సంఖ్య: 464 ధారావాహిక సంఖ్య: 8834

ప్రవాహంలో పయనించే నా బ్రతుకు నావకు
బాబా బంగరు లంగరు వేసినారు చిత్రముగా పర్తి ఒడ్డున నున్న చిత్రావతీ నదిలో
పవిత్రమైన నా జీవితానికి ఏలికయైన సత్యసాయి బాబా
మునిగిపోబోతున్న నా జీవితనౌక జీవితాంతం మునకవేయకుండా
కట్టడిజేసి నన్ను కట్టిపారేసుకొన్నారు వారి పాదాల చెంత నా చింతలను పారద్రోలుతూ
ప్రశాంతినిలయమే నాకు ప్రశాంతి ఆరామంజేసి పాలిస్తున్నారు సాయిరామం.

క్రమ సంఖ్య: 465 ధారావాహిక సంఖ్య: 8835

సాయి ఖర్చుజేసే రూప్యములకు సారుప్యము లేదు గోప్యము లేదు
అది అంతర్గత ఆనందం ఆప్యాయమే అందు అంతర్గతం
ఎందరికో అది అంతిమంగా అర్ధంకానిది కాని వ్యర్ధం కాదది
సమర్ధమే సాయి జేసే సర్వ స్వరూప కార్యాలు కాలంతో పోటీపడుతూనే ఉంటాయి.







క్రమ సంఖ్య: 466 ధారావాహిక సంఖ్య: 8836

*పర్తిప్రభువుల ప్రతి పలకరింపు పన్నీరు జల్లు
తొలి పలకరింపు తొలకరి జల్లు తొలగని తేనెజల్లు
మలి పలకరింపు మరింత వరసైన వానజల్లు
మరో పలకరింపు మరింత ఇంపు సొంపుల పొదరిల్లు
సరిసరి పలకరింపు సరిగమల గమకపు కావ్య హరివిల్లు
మరిన్ని పలకరింపులు పులకరింపుల పుట్టిల్లు
నా నీ పలకరింపులు సాయి కెంపుల కేయూర మయూరాల ఆ పలకరింపు పూవిల్లు
అందరికి అది అందుబాటున నున్న సన్నజాజుల సంపెంగల పర్తి ప్రశాంతి ఇల్లు
ఆ ప్రఫుల్ల పలకరింపు శ్రోతలకు శోభిల్లు
ఆ ఆధ్యాత్మిక పలకరింపు ఆత్మీయతతో రంజిల్లు
అంతటితో ఆ పలకరింపు ఆగక సాగుతూ పోతుంది కాని కాదది పొల్లు
అ పలకరింపుల్లోని మమతలు అందరకు చెల్లు
రాజాలాటి ఆ పలకరింపులు రోజు రోజాలా రాజిల్లు
వివిధ విధ భాషల ఆ పలకరింపులు వినసొంపులై విరాజిల్లు.

క్రమ సంఖ్య: 467 ధారావాహిక సంఖ్య: 8837

వానప్రస్థం ప్రస్తుతానికి అప్రస్తుతం అనను గాని
వృద్ధాప్యం వృద్ధి పొందుతూ తాదాప్యంలో ఉన్నవేళ ఉన్నపళాన
వంశ వృక్షేకులు వెనక్కు లాగుతున్నా సాయి పక్షానికే పక్షపాతంగా పోతుంది నామనసు
వందేమాతరం అననా?వందనం చేయనా? సాయిని ఇకనను వెన్నంటక వెనుదిరగమని.

క్రమ సంఖ్య: 468 ధారావాహిక సంఖ్య: 8838

*కలలలోను కలవరింతలలోను కలతలలోను కరతలామలకం నాకు సాయి
కలువల కొలనులోను కొలతలలోను కమలాల నయనాలలోను
కసరువేళ, విసరువేళ, మసకబారినవేళ, వేళతప్పక, తప్పక సాయి పలుకరిస్తుంటారు
కలంలోను, కాగితంలోను సాయి ప్రతిరూపమే నా కనులకు కవచమై వచనమై వచిస్తూంటుంది.

**క్రమ సంఖ్య: 469 ధారావాహిక సంఖ్య: 8839**

*వ్యాసుడవా? ఈశుడువా? సాయీశుడవా?
వ్యాసార్థంలో వ్యాసుడవు పరమార్థంలో పరమేశుడవు
సాయముల అర్థంలో సాయీశుడవు
అక్షరాలు అర్థించకనే ఒసగే త్రిమూర్తులు మీరు నాకు
మూర్తీభవించిన అక్షయ అక్షరమూర్తులు.

**క్రమ సంఖ్య: 470 ధారావాహిక సంఖ్య: 8840**

కళ్లెం వేసి నియంత్రిస్తున్నారు సాయి గాలంవేసి నను బయటకు రాకుండా
బల్లెం పట్టుకొని కాపలాకాస్తున్నారు కళ్లెం అక్షయమైన అక్షరాల కళ్లెంలో
పళ్లెం పట్టుకొని పెళ్లాం వెంట వెళ్లకుండా హారతిస్తున్నారు
గొళ్లెం వేసి గొల్లుమన్నాతీయక నను దత్తుతీసుకొని మమతల మత్తుమందుజల్లి
ఆకట్టుకొన్నారు.

**క్రమ సంఖ్య: 471 ధారావాహిక సంఖ్య: 8841**

*ముఖ పారిశ్రామికవేత్తనా? ప్రముఖ పారిశ్రామిక వేత్తనా?
ముఖ రచయితనా? ప్రముఖ రచయితనా?
ముఖ భక్తుడనా? ప్రముఖ భక్తుడనా పర్తినాధునకు?
ముఖ పరిచయమా? సాయితో ప్రముఖ పరిచయమా?
ముఖ, ప్రముఖ కాదు అంతర్ముఖ అత్యంత ఆప్త ఆత్మీయుడను
ముఖ ముఖ్యం కాదు సఖ్యం కాదు సంఖ్య ముఖ్యం కాదు సాయి సంతోషం ముఖ్యం.

**క్రమ సంఖ్య: 472 ధారావాహిక సంఖ్య: 8842**

సాయి ప్రతిపొద్దు పొద్దుతో పాటు తానూ ఉదయించి దర్శనమీయటం
అది ప్రదర్శన కాదు ప్రపాదిత దర్శనమేకాని కాదు అన్యం అది అన్యోన్యమే
సూర్యుడైనా ఏదేని దినం విశ్రమించవచ్చునేమోకాని సాయిసూర్యుడు విశ్రామమెరుగక
విశ్వానికంతకూ విశ్వాసం పంచుతూ ప్రతి ఉదయం ఉదయిస్తూనే ఉన్నారు.





**క్రమ సంఖ్య: 473 ధారావాహిక సంఖ్య: 8843**

*ప్రశాంతినిలయ ప్రాంగణంలో దర్శనమీయువేళ భక్తులకు
ప్రశాంత వదనంతో నడచివచ్చే సాయి కన్న మున్ను సాయి దరహాసమే వేంచేస్తుంది
ప్రశాంతంగా భక్తులు దాన్నే భోంచేస్తారు ఆపై భజనలు జేస్తారు సాయి చేయింపజేస్తారు
ప్రమదలైనా, పురుషులైనా, బాలలైనా, బాలికలైనా, వృద్ధులైనా అందరిని ఆదరిస్తారు
ఆదమరిపిస్తారు.

**క్రమ సంఖ్య: 474 ధారావాహిక సంఖ్య: 8844**

*వనురుహలోచన సాయి సూక్తులు, శక్తులు వచనాలు ప్రవచనాలు
వస్త్రంతో వస్త్రగాళం చేయనవుసరంలేదు వాటికి విస్తృత ప్రచారమూ అక్కర లేదు
వస్తుతః అవి వడగట్టిన గట్టి గుట్టుగల పదాలే చెట్టునీడ నుండే వాడని వాడి పదాలవి
వనరైనవి వరుసైనవి గాని, వయసైనవి కావవి అవి బాలబేలవి కావు యవ్వన యమకపు
పదాలవి.

**క్రమ సంఖ్య: 475 ధారావాహిక సంఖ్య: 8845**

*పర్తిలో ప్రజ్వరిల్లే ప్రజోపయోగ ఆధ్యాత్మికాన్ని ఆపగలవారెవరు?
పర్తికి ప్రాప్తమున్న వారే వేంచేస్తారు వేదనలను వెనుకకు నెట్టుకోగలరు
పర్తి పరిపక్వదశకు చేరినగాని చేరలేవు ఆపై ఆ దశ నాకు దశ తిరిగినగాని రాదు
పర్తి ప్రయోజకత్వం పర్తికే పరిమితం కాదు ప్రపంచానికే అది అందిస్తోంది అసలు
ఆధ్యాత్మికం.

**క్రమ సంఖ్య: 476 ధారావాహిక సంఖ్య: 8846**

*మమతలు, మహిమల్లో కావచ్చు సాయి మితవాది
ఆధ్యాత్మికంలో ఆప్యాయంలో అతిథిమర్యాదలో అతివాది
మానవత్వం పంచటంలో అది అందరిలో పెంచటంలో మానవతావాది
ఆ ధర్మాలు ఆచరించటంలో, ఆదర్శంగా పరులకు బోధించటంలో ఆదర్శవాది.

**క్రమ సంఖ్య: 477 ధారావాహిక సంఖ్య: 8847**

*ప్రదేశం పర్తిలోని ప్రశాంతినిలయం పరివర్తనం కోరువారికి వేదిక
ప్రపంచంలో దానికి ధీటైనది సాటైనది లేదిక
ప్రశాంతినిలయం చేరిన వారందరూ అని అనుకొనేది పర్తి మాదిక
ప్రచ్ఛన్నంగాను పరోక్షంగాను అట చేరినవారిలో ఆయా భావం ఎన్నటికి పోదిక.

**క్రమ సంఖ్య: 478 ధారావాహిక సంఖ్య: 8848**

*శాలలు కలవెన్నో పాఠశాలలు, గోశాలలు, వాటి వధశాలలు, అనాధశాలలు
శాలలు వివిధ రకాలు అవి విశాలాలుగాను గానే కాని
శాలలు నడిపేవారికి విశాలహృదయాలు లోపిస్తున్నాయి
శాలలులో ఆధ్యాత్మికశాల పర్తిపాఠశాల పరిమితులుమించి చేస్తున్నారు సేవలు సాయి
శాలలు శీలం కోల్పోతే దానికి శీలలు వేసినా అవి అనతికాలంలోనే
శాలల శీలలు ఊడిపోవటం, ఊడిగం చేయుటగా మారిపోతున్న ఈ రోజుల్లో
శాల అనగ పర్తిలోని ప్రశాంతినిలయశాలనే శాలయాలని అనవలె
శాలలకు శాలువలే కప్పినా వాటి దుర్గంధం దుర్భరమై బయల్వెడలి భ్రష్టుపట్టి పోతుంది.

**క్రమ సంఖ్య: 479 ధారావాహిక సంఖ్య: 8849**

ఏ నాయకుడైనా విరించాలంటే వినాయకుని అర్థించవలసినదే
ప్రథమంలో ఆ ప్రమదగణనాధుని పూర్తి సహకారం కావాలంటారు
కాని నవనాయకుడైనా సాయిని ప్రార్థిస్తే నీ ప్రమాదాలు పోయి
ప్రమోదాలు పరుగునవచ్చి వ్రాలిపోతాయి నీ సమక్షంలో.

**క్రమ సంఖ్య: 480 ధారావాహిక సంఖ్య: 8850**

సాయి కలల్లో కన్పించేది విన్పించేది కాదది కల్లమాట
సాయి కలల్లో వచ్చి నిను తట్టిలేపి వట్టిగాయున్న నీకు దారిచూపి
తన పథంవైపు త్రిప్పుకొని ఆపై నీద్వారా ప్రపంచానికి సేవలు జేయిస్తారు
అట్టి సాయి ఎందరికో ఇది అనుభవైక అనుభవం అది సాయి అందిస్తున్న అభయం.







**క్రమ సంఖ్య: 481 ధారావాహిక సంఖ్య: 8851**

*నాపై పర్తినాధుని ప్రభావం అపరిమితం
నాపై నా పత్ని ప్రభావం అది పరిమితం అందరి పతుల్లానే
కాని అదిన్ని సామాన్యంకాదు పత్ని శరీరంలోని అర్ధశరీరం అయినా
ప్రథమ ప్రభావం పర్తిప్రభువులది, ద్వితీయ ప్రభావం పత్నిది రెండూ అద్వితీయాలే.

**క్రమ సంఖ్య: 482 ధారావాహిక సంఖ్య: 8852**

*విద్యల కన్న విద్వత్ మిన్న, విద్వత్ కన్న వివేకం మిన్న
వివేకం కన్న వినయం మిన్న, వినయం కన్న విశ్వాసం మిన్న
విశ్వాసం కన్న వీరోచితం మిన్న, వీరోచితం కన్న వినిమయం మిన్న
వినిమయం కన్న విధినిర్వహణ మిన్న, విధినిర్వహణ కన్న విశాలహృదయ సాయి
సాయములు మిన్న.

**క్రమ సంఖ్య: 483 ధారావాహిక సంఖ్య: 8853**

వేసవి వేడి కన్న వేడి వేడి వాడి వాడి మాటలే మనుజులనెక్కువ బాధిస్తాయి
వైవిద్య వైద్యం కన్న వైవేద్యం ముఖ్యం పేదల పేగులకు ఆలాటి వేగులకు
వయస్సున్నంత మాత్రం చాలదు మనస్సుండాలి సాయి మననం ఉండాలి మాలిన్యం
ఉండరాదు
వక్షస్థలం కన్న వృక్షస్థలం ఎక్కువ అవుసరం, బిక్షస్థలం కన్న రక్షస్థలం, దక్షస్థలం
మెండుగుండాలి మేలిమిగుండాలి.

**క్రమ సంఖ్య: 484 ధారావాహిక సంఖ్య: 8854**

మన వేదభూమి ఆర్యావర్తాన భరతభూమిలోనే నేను బూడిదకావాలని ఆశిస్తా
అది బూడిదకాదు నా గర్భంలో మర్మగర్భంగా ఉన్న సూడిద అనుకో మరోటి అనుకో
వెనుకటి వేడుక అనుకో, వాడుక అనుకో ఏమనుకున్నా నే చలించను
ఆ కోరికను చాలించను అది అంతటి మహత్తరమనుకో బలవత్తరమనుకో
అందుకు సాయి అనుగ్రహం అర్థిస్తున్నా నా ఈ కోరికను మన్నించి మన మన్నుతో
మమేకం చేస్తారని
అది నా తుది కోరిక భక్తుల తుది కోరికను భగవానుడు తప్ప మరెవరు తీరుస్తారు?

క్రమ సంఖ్య: 485 ధారావాహిక సంఖ్య: 8855

మనుజునికి మంచి ఆలోచనలు బాల్యంలోకాని కనీసం యువ్వనంలోకాని రావాలి
వయస్సుమళ్లిన తరువాతవచ్చే ఎంత మంచి ఆలోచనైనా పూలు, పిందె,కాయలా గాకుండా
తప్పనిసరిగ పండునాటికైనా కోరిక కోరవచ్చు ఆ పండు కోసేసిన తరువాత
కోరే కోరిక ఫలించనిరీతి ఆపై చలించినా ఉపయోగంలేని విధంగా
సాయిలా చిన్ననాటి నుండి మంచికోరికలతో వచ్చిన పదుగురు మెచ్చిన అవకాశాలను
ఆకాశం ఎత్తుకు తీసుకొనిపోయి సాయి సత్యమైన సాయిగా సార్థకనామధేయులైనారు.

క్రమ సంఖ్య: 486 ధారావాహిక సంఖ్య: 8856

రాజులు రాజ్యాలే ఏలవలె, రాళ్లు కొట్టరాదు
సాయి మహిమలు, మమతలు, ప్రేమలు పంచవలె గాని
ప్రేమ ప్రేరణలేని మాట మాటలాడరాదు
రాజులు ధర్మయుద్ధములు జేయవచ్చు
అధర్మయుద్ధములు, మర్మయుద్ధములు చేయరాదు
సాయి సాయములు చేయగవచ్చు సౌరభంగా కాని భైరవంగా కాదు.

క్రమ సంఖ్య: 487 ధారావాహిక సంఖ్య: 8857

సాయి పడే శ్రమకు సరిపడ ఫలితం దక్కుతోందా అన్నది సందేహమే
సాయి పడే శ్రమకు మరిన్నిరెట్లధిక ఫలం రావలసియున్నది కాని అది అనుమానమే
కురిసిన వర్షమంతా పంటలకు పనికివస్తొందా? పది, పరకశాతమే ఉపయోగపడుతోంది
తక్కినది ఉప్పుసముద్రంలో కలుస్తున్న విధంగా ఇదిన్ని బాబా భావించుకోవలెనా?

క్రమ సంఖ్య: 488 ధారావాహిక సంఖ్య: 8858

*సాయిగూర్చి, వేదములుగూర్చి వాదనలు వద్దు వాదనలు వేదనలనే మిగులుస్తాయి
సాయి స్థాయి ఆ స్థాయి కాదు ఆ ప్రస్థాయి ప్రశస్తసాయి ఆయనది పరమేశుని స్థాయి
సాయిది స్థాపక ఆధ్యాత్మికస్థాపక స్థాయి ఆయనది అత్యద్భుతస్థాయి
సాయిది సొంతం సొంత స్థాయి ప్రశాంతిస్థాయి ప్రత్యుత్తరంలేని రాని స్థాయి.





క్రమ సంఖ్య: 489 ధారావాహిక సంఖ్య: 8859

*విధికి వీధి అడ్డురాదు ఆ విధికి విధిగా విబూది ఒసగి
విధిని నీ వీధికి బంపి నాకు అష్టైశ్వర్యాలు అంటేలా
విధిగా సాయి ఒక్కరే చేయగలరు విధిని, నిధిని, నదిని ఆపగలవారొక్కరే
విధివశాన సాయి నాకు చిక్కితే ఇక చిక్కేలేదు ఆపై నాకు దక్కేది దక్కకమానదు.

క్రమ సంఖ్య: 490 ధారావాహిక సంఖ్య: 8860

*వృద్ధాప్యం అన్నది వార్షికం కాదు అది శీర్షాసనం వేసినా వెడలేది కాదు
వృద్ధాప్యంకు కొలబద్దలేదు కొలమానమూలేదు కూడికలు తీసివేతలు తీసికట్టే అట
వృద్ధాప్యం ఎవరికైనా ఎక్కడైనా ఎన్నడైనా ఆవహించేదే
వృద్ధాప్యంలో సాయిలా తాదాప్యంపొందితే వృద్ధాప్యం జాప్యం అవుతుందేమోకాని అది ఆగదు సాగవలసినదే!

క్రమ సంఖ్య: 491 ధారావాహిక సంఖ్య: 8861

శివకేశవులకు లేదు భేదం ఒకరు పన్నగభూషణుడైతే మరొకరు పన్నగశయనుడు
అలానే షిర్డిసాయికి, పర్తిసాయికి అక్షర వ్యత్యాసం మాత్రం కలదు
ఒకరిది షిర్డియై షిరిడిసాయిబాబాగా ప్రసిద్ధిపొందారు ఆపై సిద్ధి పొందారు
మరొకరు పర్తి సత్యసాయి బాబాగా ఎరుకైనారు
బాబా బాబాల భాష్యం ఒక్కటే బాగులేనిది ఇద్దరు ఒక్కరు కాదన్నవారి వాదనే
ఆలానే శివకేశవుల్లోను లేదేమాత్రం వ్యత్యాసం ఉన్నదన్నవారిది అత్యాసే.

క్రమ సంఖ్య: 492 ధారావాహిక సంఖ్య: 8862

సాయి పెద్దబాలశిక్ష పసితనంలో పఠించారో లేదో తెలీదు కాని
ప్రేమబాలశిక్ష ఔపాసన పట్టి ఉంటారు సాయి జనని సాయికి ఉగ్గుపాలకు బదులు
ప్రేమపాలు త్రాగించియుండవచ్చు మాత వనిత ఈశ్వరమ్మ వసకు ప్రత్యామ్నాయంగా
ప్రేమవసను త్రాగించి యుండవచ్చు లేకున్న సాయికి ఇంతటి ప్రేమతత్వం,
ప్రేమమహత్యం అబ్బియుండునా? లేక భగవానుడైన సాయికి పుట్టుకలోనే పట్టుబడెనా
ప్రేమతత్వం అన్నది నాలాటి వానికి అర్థంకాని విషయం.

క్రమ సంఖ్య: 493 ధారావాహిక సంఖ్య: 8863

*శివరాత్రి నేడు అది శివుని రాత్రియా? రామునిరాత్రి, విష్ణురాత్రి యుండవా?
శివరాత్రి ఆ శివుని సాయిభవునిరాత్రి ఒక్కటే
శివరాత్రి సాయి ఆత్మలింగరాత్రిగా ప్రసిద్ధికెక్కినది
శివరాత్రిని అందుకే నేనంటున్నా సాయిరామరాత్రి యనికూడ అనమంటున్నా.

క్రమ సంఖ్య: 494 ధారావాహిక సంఖ్య: 8864

ప్రారంభంకాగానే భాజాభజంత్రీలు రవళి అది సాయి ఆగమన సూచికకు చిహ్నం
సాయిజాహ్నవి ప్రవాహ ప్రవేశ వాహికకు ద్వారములు తెరచుకొనుటకది ఓ ప్రక్రియ
అది భజంత్రీలభాష బాబాభాషఘోషనే వినిపిస్తాయి ఆరాగంలో కనిపించేది ప్రేమరాగం
భజంత్రీలు ఏమి మ్రోగించినా ఎటు మ్రోగించినా వినిపించేది ప్రేమపాఠవ పాఠమే.

క్రమ సంఖ్య: 495 ధారావాహిక సంఖ్య: 8865

సాయి వేంచేయువేళ, వెడలువేళ రక్షకభటులు ప్రహరీ ఆ ప్రహరీలో సాగుతుంటుంది
పాపం ఆ రక్షకభటులకు తెలీదు వారు సాయికి తాము రక్షణ నిస్తున్నామని భావిస్తారు
కాని అసలు రహస్యం సాయియే వారికి రక్షణ నిస్తున్నారని తెలీదు
భగవానునికి భటులు రక్షణ నీయగలరా? అలా వారు భావిస్తే కాదా అది హాస్యం కలదా అంతకు మించిన అపహాస్యం?

క్రమ సంఖ్య: 496 ధారావాహిక సంఖ్య: 8866

భజనతో బ్రతుకు ప్రారంభమౌతుంది పర్తిలో ప్రతిదినం సృజనతో
సాయి కార్యక్రమం ఆరంభమౌతుంది నిత్యం ప్రశాంతినిలయంలో అంజనం వేసి
వెదికినా కానరాదు ఏ ఒక్క దినం భజన, సృజన లేకుండా ప్రజకోసం భక్తులకోసమే
సాయి సృజన భజనలు భజరే భళారే బాబా బాబాయికి అందుకే నా సాష్టాంగం.

క్రమ సంఖ్య: 497 ధారావాహిక సంఖ్య: 8867

*నిత్యం సాయి దరహాసచంద్రికలు కురిపించే మోము తిలకించ నే నే నోము నోచానో
సత్యంగా సాయిబాబా నాకు ప్రసాదించిన ప్రసాదంగా పరిగణిస్తా
కృత్యం కృతకృత్యంగా అది నా పూర్వ పుణ్యఫలంగా
భృత్యం నేనే నృత్యంగా సాయికి సాగిస్తానని మనసా! వాచా! మాటిస్తున్నా.





క్రమ సంఖ్య: 498 ధారావాహిక సంఖ్య: 8868

స్వామి ఆగమనం వర్షాగమనమంత హర్షం
ఆ ప్రకర్షం పంచశీల ప్రాతిపదికగా మంత్రంగా
పంచాక్షరీమంత్ర మంత మహదానందంగా భక్తులకు ముదావహకంగా
మోములకు మోక్షగవాక్షంకు సామీప్యం, భావనలు బాబా కలిగిస్తారు.

క్రమ సంఖ్య: 499 ధారావాహిక సంఖ్య: 8869

ఓ సాధకుడా! నా యందున్న పంచభూతములు, పరులయందున్నవి అవి ఒక్కటే
మన సాయి తన శివరాత్రి దినం సాయంత్రం నీరెండవేళ తన ఉపన్యాసాన్ని ఉపక్రమించి
సత్‌సంగ్ గూర్చి సత్‌చిత్‌ల గూర్చి సవివరంగా వివరించి సునాయాసంగా చెప్పారు
భద్రం గూర్చి కుర్వంతు అనగ ఏ క్రియలు నే చేయనక్కరలేదని సర్వకర్మలు
నా ప్రతిరూపమే నా ప్రతిధ్వనేగాన నేనేమీ రెండవ క్రియ చేయనక్కరలేదని
మన కర్మలు ధర్మాలు, సత్యాలు, నిజాలు అవి కాలాన్నిబట్టి మారేవి కావని చక్కగ మరెన్నిటినో విపులంగా చెప్పారు సాయి.

క్రమ సంఖ్య: 500 ధారావాహిక సంఖ్య: 8870

*హరిఓం తత్‌సత్ నమఃశివాయ, శివశివ శివాయనమః శివాయ
హరిఓం తత్‌సత్ నమఃశివాయ సాక్షాత్ సాయిశివాయ
హరిఓం తత్‌సత్ నమఃశివాయ హరిహరబ్రహ్మాదులు కలిస్తే కాదా సాయి?
హరిఓం తత్‌సత్ నమఃశివాయ శివకేశవ మిళిత ప్రభావ ఏకరూపం సాయిరూపం.

క్రమ సంఖ్య: 501 ధారావాహిక సంఖ్య: 8871

ఐకమత్యంగూర్చి మరిన్ని ఉదాహరణలు ఉదహరించారు అవి
పాండవులు ఐదుగురు కలసిఉన్న కారణాన కడకు విజయం సాధించారు
ఆలానే నూరుగురుఉన్న కౌరవుల్లో ఐకమత్యంలేకనే వారు పరాజయంపాలయ్యారు
మన చేతివేళ్లు ఐదు కలిస్తే ఆ చేతికి ఎంతోబలం వస్తుంది
వాలి సుగ్రీవులు అన్నదమ్ములు అభిప్రాయబేధాలతో నాశనమయ్యాడు వాలి
ఈలా ఈలా ఎన్నో ఉదాహరణలు అనేకం వ్రాక్రుచ్చి ఈనాటి సందేశానికి సుగంధం అంటించి ఆనందింపజేశారు సాయి.

క్రమ సంఖ్య: 502 ధారావాహిక సంఖ్య: 8872

సత్యసాయి బాబా పవిత్ర శివరాత్రి దినాన ఆత్మలింగ ఆవిర్భావం
అది దేవదానవులు ఉభయులు కలిసి మధించగ అమృతం ఆవిర్భవించింది
కాని ఆత్మలింగ ఆవిర్భావం సద్భావంగా సాయి ఒక్కరు సాధించారు
అదేమిటో ఎందరెందరో శోధించాలని పడిన తాపత్రయం
కడకది వారి తాపత్రయం తాపత్రయంగానే మిగిలిపోయింది అతివ బిడ్డను కనువేళ
అనగ పడతి ప్రసవ సమయంలో కూడ అంత కష్టపడదనుకొంటా
డెబ్బదేడులవాడు వృద్ధుడా? లేక కడు సమర్థుడా అనిపించింది
పద్దెనిమిదేడుల బాలకుమారునిగా బాబా సవ్యసాచిగా నవ్యరీతిగా
భారతభూమి భవ్య భవితవ్యంకు బాటలువేసిన మేటి ఈ ఏటి ఈటె
గమ్యంకు విసురటలో విసుగు లేక అలుపు సొలుపుసోలి స్రొక్కటం లేక
స్రొక్కుట ఎరుగుట లేక గిమ్మిక్కులు ఏమీచేయక
సమ్మెట దెబ్బలకన్న కష్టసాధ్యం అయిన ఆ క్రియకు సారధ్యం వహించి
పార్థసారధి కన్న ఎక్కువ లీలలు ఎక్కుబెట్టి బాణంకన్న సునిశితంగా నిశితంగా
నిర్మమతగా నిమ్నంగా నిర్దుష్ట ఆ కార్యాన్ని సుతారంగా భావించిన బాబా బాబాయికి
జేజేలు భక్తులందరి తరపున అందిస్తున్నా
భక్తుల ఆనందంకోసం ప్రాణాన్ని సైతం పణంగా బెట్టి వారి రుణం తీర్చు
సదుద్దేశ్యంతో
సాగించిన ఈ సత్క్రియ ఆ సన్నివేశం అది నభూతోనభవిష్యతి శాంతి శాంతి శాంతిః

క్రమ సంఖ్య: 503 ధారావాహిక సంఖ్య: 8873

*అన్ని తెలిసినవారు అవనియందులేరు అనే పల్లవితో ఆరంభించి
సర్వమెరిగినవాడు సాంబశివుడు అని శివరాత్రి ప్రాశస్త్యంగూర్చి
సర్వజ్ఞుడైన సాయి శివుని కుటుంబ సభ్యులు కలసి మెలసి ఉన్న విధంగూర్చి
ఉమ్మడి కుటుంబం ఏ పొరపొచ్చములు లేక జీవించే విధం
చక్కగ చిక్కగ అన్యోన్యతగూర్చి ఆ కుటుంబ సమిష్టితను వివరించి అట్టి ఐకమత్యతను
మన మన కుటుంబాలుకూడ అనుసరించాలని ఆదేశించారు సాయి.





క్రమ సంఖ్య: 504 ధారావాహిక సంఖ్య: 8874

ప్రాతఃకాలాన్నే పశుపతినిగూర్చి ప్రసంగం ప్రవాహంగా సాగింది
విరుద్ధభావాలు గలవారు శివుని కుటుంబమని అందుకు
ఉదాహరణగా సాయి శివుని ఆభరణములు అయిన నాగులు
ఆ నాగులకు ప్రత్యర్థి సుబ్రహ్మణ్యం వాహనమైన నెమలి
వినాయకుని వాహనం ఎలుక ఆ ఎలుకను ఆహారంగా స్వీకరిస్తుంది పన్నగం
శివుని శిరమున చంద్రవంక ఆ చంద్రికల నుండి గంగ ధారగా వస్తుంటుంది
సాయి ఫాలనేత్రుడు ఆ నేత్రం భస్మంజేసే అగ్ని ఆ అగ్నికి జలం వ్యతిరేకం
అలానే ఒకే చోట వ్యతిరేక భావాలు, వ్యతిరేక జీవాలు కలసి మెలసి జీవిస్తున్నపుడు
మనం విరుద్ధ భావాలు, మతాలు, విరుద్ధ వ్యక్తిత్వాలు గల సంఘంలో కుటుంబంలో
జీవిస్తుండంగ అట్టి శివుని కుటుంబాన్ని ఆదర్శంగా అలవరచుకోవాలని
అదే నా శివరాత్రి సందేశమని ఆనాటి సందోహానికి
ఆత్మీయంగా సాయి పరమాత్మ అందించారు ఉత్తమ సందేశం.

క్రమ సంఖ్య: 505 ధారావాహిక సంఖ్య: 8875

*నాకు సాయి సాహిత్య సంసారసాగరాన్ని దాటించే నావ
అది అప్యాయంగా సత్యసాయి బాబా నాకు చూపించేత్రోవ
అందుకు ప్రతిగా నేను సాయికి వేలాది పాటలువ్రాసి చేసుకొంటున్నా సేవ
అందుకు వారు ఆనందించి అందిస్తున్నారు హస్తం నాకు నమ్రబోవ
వారి ప్రేమ ప్రేరణ తోరణం అదెంతో మధురం అది నే మెచ్చిన లాటి పాలకోవ
సాయి తనకు ఒకింత జేసినా వారికి పదింతలుజేసే మనఃస్తత్వం అదే ఆయన కోవ
ఆద్యుడు, ఆరాధ్యుడు అయిన అభయంకరా! సాయీశా! నన్నాదుకోవ?
కాదన్న కలదు కలపు కదనము అది కావ్య కదనము నాకు నీ సదనమున చేయుచేవ
జావళిలా నీ పాటలతో మాటలతో కోటలు కట్టలేక కారిపోతాను జావ
బాబా బాబాయిని బాబోయి అనిపించే విధందాటి ఆ వరస ఔతుంది అవుసరమైతే
బాగైన బావ.

క్రమ సంఖ్య: 506 ధారావాహిక సంఖ్య: 8876

బిక్షం సుభిక్షం దుర్భిక్షం వాటి వాటి సమక్షం
నీతి దుర్నీతి ఆ సమక్షం అవన్ని ఆధ్యాత్మికంలో అగుపించనవి
తక్కిన వ్యాపారలావాదేవీల్లో సంసారాల్లో వాటి ఉనికి ఎక్కువ
అందుకే నే సాయి సమక్షంకే ఇస్తా ఎక్కువ గౌరవం.

క్రమ సంఖ్య: 507 ధారావాహిక సంఖ్య: 8877

మర్కటకిశోరన్యాయం, మార్జాలకిశోరన్యాయం అనే న్యాయాలు
న్యాయంగా మర్కటకిశోరన్యాయం జ్ఞానికి ఉదాహరణగా ఉదహరిస్తారు
మరి మార్జాలకిశోరన్యాయం భక్తునికి పోలికగా పోలుస్తారు
మరి ఈ రెండు న్యాయాలు గాక మరో న్యాయం అది సాయిరాజున్యాయం
ఈ న్యాయం సరికొత్త న్యాయం దీనికి ఉదాహరణలు పోలికలు లేవు
ఇదొక విడదీయలేని భక్తికి ప్రతీకగా మరియు కవితాకావ్యన్యాయంగా అభివర్ణిస్తా.

క్రమ సంఖ్య: 508 ధారావాహిక సంఖ్య: 8878

*కలవరములు లేవు నాకు సాయి కలలో వరములు గుప్పించి కవితలకు
కారకులౌతున్నంత వరకు
కలవరములు కల వరములై ఇలలో ఇరుకున పడక సాయపడే సాయికి సాష్టాంగం
కలవరములే కల్లలుగా గుల్లలుగాచేసి గుడిలో దేవుడైన సాయి గుండెలోచేరి
కలవరములను కరిగించి కరిగించి విరించే వినూత్న పథమునకు పదములుబంపి
బంగారు కావ్యానికి కారకులౌతున్నారు.

క్రమ సంఖ్య: 509 ధారావాహిక సంఖ్య: 8879

ప్రేమమమ, మమతమమ, మహిమ వెరశి ముప్పన్నెల ముక్కాలు గుణాలతో
పర్తినాథులు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల లయత్వం ఏకకాలంలో సాధించిన సాధువుగా,
యోగ యోధుగా, త్రికాలజ్ఞుడైన త్రివిధ హోదాలు కలిగి త్రివిక్రమార్కునిగా
త్రిదండి చినజియ్యరు స్వామిలాటివారు సైతం బోధించే భారతీయ పరిజ్ఞానానికి
ప్రతీకలై
ప్రశ్నించ వీలులేని విలుకానిగా విల్లెక్కుబెట్టి లక్ష్యాన్ని లక్షణంగా ఛేదిస్తున్న బోధకునిగా
సర్వకాల సర్వావస్థలందు సర్వత్రా సర్వేశ్వరుడైన సాయిరామునికి జై అనుటే నా
ధ్యేయం.







క్రమ సంఖ్య: 510 ధారావాహిక సంఖ్య: 8880

నాకు కలవు విత్తములు, విత్తనములు, చిత్తములు ఇవన్ని ఎందు నిమిత్తములు నాకు
ఎవరు కలిగించారు?
అవి అన్ని అన్నిఉన్న అవన్ని నాకీయగల సత్తాఉన్న సత్యసాయి బాబా ప్రసాదిస్తున్నారు
పర్తి సత్తములు పదములతోపాటు వాటి అర్థాలు ప్రతిపదార్థాలు
ఇస్తూండటం యథార్థం ఆ పదార్థాలు పంచటం ఇది నిత్య యథార్థం.

క్రమ సంఖ్య: 511 ధారావాహిక సంఖ్య: 8881

*నా వ్రతం అనవతరం సాయిని, సాయిసాహిత్యాన్ని సేవించటమే
నా వ్రతం, కృతం కృతకృత్యంగా సాయినిగూర్చి సాగించటమే
నా వ్రతం మృతంకాదెన్నటికి అది అమృతం అద్భుతమేకాని బుద్బుదంకాదు
నా వ్రతం ఆ వ్రతమహత్యమే ముత్యమై ఆణిముత్యమై నిత్యమై నిత్యనూతనమై
విలసిల్లుగాక!

క్రమ సంఖ్య: 512 ధారావాహిక సంఖ్య: 8882

*శ్రీకృష్ణునికి రాధే ఆధ్యాత్మికరథము
శ్రీకృషునికి రాధే మనోరథము
శ్రీకృష్ణునికి రాధే ఆదరము అధరము
శ్రీసత్యసాయికి రాజే రోజాలాటి రాజీలేని పాటలు, పదాలు పంచే పథం
శ్రీసత్యసాయికి రాజు సత్యంగా సతతం అందించేదదే విధము
శ్రీసత్యసాయి రాజుకొనేలా రాజుహృదయం చేస్తారది అరవిందము.

క్రమ సంఖ్య: 513 ధారావాహిక సంఖ్య: 8883

ఉత్తరం, దక్షణం, తూర్పు, పడమర, ఈశాన్యం, ఆగ్నేయం, నైరుతి, వాయువ్యం
ఊర్ధ్వం అదః పాతాళం అన్నిదిక్కులు వెరశి పది దిక్కులు తక్కిన దిక్కుల్లోను
దిక్కునాకు సాయి అది దక్కునాయని, చిక్కునాయని సంశయంవలదు
ఏ దిక్కున నేనున్నా దిక్కు దిక్కున వెదకి వెదకి సాయి నాకు దక్కులాగున
సాక్షాత్కరిస్తారు.

క్రమ సంఖ్య: 514 ధారావాహిక సంఖ్య: 8884

*జీవితం విగతంకాదు విజయంకావాలి వివేకవంతముకావాలి కాని
జీవితం అంతంకారాదు అంతిమంగా అది అనంతంగా సాగాలి కాని అవనతం కారాదు
జీవితం దుర్భరమనుకొంటే సాయిని అర్థించు సమర్థించు సాయపడతారు అంతేగాని
జీవితం చాలించటంకాని ముగించుటకాని చేయనక్కరలేదెవ్వరూ!

క్రమ సంఖ్య: 515 ధారావాహిక సంఖ్య: 8885

*ఆర్థికంగా అబలను ఆత్మవిశ్వాసంలో సబలను ఆధ్యాత్మికంలో బలసంపన్నుడను
హార్దికంగా సౌహార్దికంగా సౌమనస్తత్వం గలవాడను సౌశీల్యం సౌశీలం సౌగందికం కలవాడను
మర్థించటం, సర్దిచెప్పటం, సమర్థించటం చేతకానివాణ్ణి కాని చేతనం తెలియనివాణ్ణి కాను సాయీ?
అర్థిస్తున్నా సాయి సాయములను, సంప్రదాయాన్ని, సాహిత్యాన్ని, సత్కర్మలను నా కందించమని
ప్రార్థిస్తున్నా ప్రారబ్ధం పారద్రోలి ప్రాభవం, ప్రభవం పర్తినుండి నా వరకుబంపి పుణ్యం గట్టుకొమ్మని వేడుకొంటున్నా!

క్రమ సంఖ్య: 516 ధారావాహిక సంఖ్య: 8886

అద్దమును అబద్దమును బ్రద్దలు చేయగలము తేలికగా
సత్యమును శిలలను బ్రద్దలు చేయాలన్న ఎంతో శక్తి అవుసరం
కాని సాయిని, నా సాయి సాహిత్యాన్ని ఎవరూ నాశనం చేయలేరు
అది అంతటి దృఢమైనది ధ్రువమైన ధ్రువతారగ నిలిచిపోయేది సాయి, సాయిసాహిత్యం.

క్రమ సంఖ్య: 517 ధారావాహిక సంఖ్య: 8887

*నాకు తాపము, కోపము అధికం, సాయికి తపస్సు, యశస్సు అధికం
నాకు అజ్ఞానం మెండు, సాయికి ఆధ్యాత్మిక జ్ఞానం మెండు
నాకు నిరక్షరాస్యత నిండుదనం, సాయికి అక్షర అక్షయం అపురూపం నిండుదనం
నాకు వాగ్ధాటి లేదు, వాగ్దేవి కరుణ కలదు మరియు సాయి కరుణ, దీవెనలు కలవు.





క్రమ సంఖ్య: 518 ధారావాహిక సంఖ్య: 8888

*ప్రాతినిధ్యం పదాల ప్రతిపదార్థంపై వహిస్తున్నా
ప్రాతిపదిక అందుకు నా పదప్రవాహమే సాక్ష్యం
ప్రతిపాదిత పాటలు ప్రతి అక్షరంలోను అక్షయంగా అందుతుండగ
ప్రతి పదము పర్తినాధుని ఉనికికి అద్దమై అర్ధనిమీలతమైనా పూర్తి నిమిలతంగా ప్రతిబింబిస్తూనే ఉంది.

క్రమ సంఖ్య: 519 ధరావాహిక సంఖ్య: 8889

*అర్థాకలి లేదు ఆర్థిక ఆకలి లేదు అక్షరాల ఆకలే ఆకట్టుకొని ఊకొట్టిస్తోంది
ఆర్థికబాధలు ఆకలిబాధలులేవు ఉన్నదల్లా అక్షరాల అల్లిక బాధే
ఆమని ఏమని అడిగినా అక్షయమగు నీ అక్షరాలనే అడుగుతా
ఆరిపోదు అంతరంలో జ్వలిస్తున్న ఆ అక్షరజ్యోతి ఆరిపోదెన్నటికి పారిపోదు నానుండి.

క్రమ సంఖ్య: 520 ధారావాహిక సంఖ్య: 8890

*తెగ పొగడకు బడుగు బాటసారిలా బాబాను భాగ్యవంతంలోనైనా
తెగడకు దుర్నీతిపరులనైనా నిర్ణీత సమయాల్లోనైనా
తెగబారెడు కోపంవస్తుంది వారికి తగనివారై చేటుచేసి కాటువేస్తారు
తెగనీయకు వారి బంధం తెగేవరకు లాగకు సాయిలా వారు తెగడ్తలను భరించలేరు.

క్రమ సంఖ్య: 521 ధారావాహిక సంఖ్య: 8891

దున్నపోతుకు దుప్పట్లు కప్పినా దానికి రాదు అందం గంధంపూసినా పెరగదు సుగంధం
జొన్నపొత్తుకు వస్త్రములు విప్పినా పోదు అందం పాలతి పన్నుల అందంగా అలరారుతుందేకాని
అది మరింత పెరిగి ఆ గింజలు గుంజీలు తీయిస్తాయి తినేయాలని మనలను
ఆలానే కొందరు బాబాలు స్వాములు కాషాయవస్త్రాలు, సామ్య పోలికగా కేశములు
పేరు ఎన్నిపెట్టుకొన్న అది దున్నపోతే దున్నలేదు ఆ దన్నులేదు దానికి
మేకపోతు గాంభీర్యం ప్రదర్శించినా అది నదిని దాటించే పడవ కాలేదు
ఆ బడవకాగితపు పడవే కాని క్ర పడవకాలేదు కాంచనపడవ కాబోదు
దున్నపోతు దున్నపోతే, జొన్నపొత్తు జొన్నపొత్తే ఆ పొత్తులు ఆ ఆ పత్తులు అవి గమ్మత్తులే కాని గుత్తులుగా కాయబోవెన్నడూ!

క్రమ సంఖ్య: 522 ధారావాహిక సంఖ్య: 8892

*సూర్యునిచుట్టూ భూమి తిరుగుతుందంటారు
సూర్యుడు ఆధ్యాత్మిక సూర్యుడు సాయిచుట్టూ
ఆర్యుడనైన నేను మట్టిమనిషిగా, భూమిగా
ఆర్యుడు సూర్యుడు యైన సాయిచుట్టూ నే తిరుగులేని విధంగా తిరుగుతున్నా!

క్రమ సంఖ్య: 523 ధారావాహిక సంఖ్య: 8893

మనిషి, మహిషి ఎన్ని వంకర్లు తిరిగినా పాములా వంకర్లు తిరుగలేరు
పాము శారీరకఅమరిక అట్టిది పాములా మెలికలు మానవుడు, ఏ మృగము తిరగలేదు
కాని మనిషి మెలికలు తిరగలేడు కాని మెలికలు పెట్టగలడు పదుగురిని
మోసము చేయగలడు మొసలికి నీటిలోనే సత్తువ ఎక్కువ భూమిమీద అది తక్కువ
పక్షి గాలిలోనే ఎగురగలదు, పశువు నేలమీదనే నడువుగలదు కాని నేడు మనిషి
నేల, గాలి, నీరు అన్నిట సమానంగా పయనించగలుగుతున్నాడు అందుకే సాయి
అన్ని మతాలలోను మనగలుగుతున్నాడు అవి వినగలుగుతున్నాడు ఆలానే నేను
సాయి సాహిత్యంలో అన్ని రసాలను జొప్పించి అందరిని ఒప్పించ గలుగుతున్నా!

క్రమ సంఖ్య: 524 ధారావాహిక సంఖ్య: 8894

*ప్రగతి గతిని పర్తినాధుని పాటల పాఠవ పీఠిక ప్రథమ ప్రతిని
ప్రతినబూనినటుల దేదీప్యమానంగా లీనంగా గతిని తప్పక
ప్రతి ప్రతిని పారవశ్యంతో పఠించులాగున మలచి
ప్రతి ప్రాతఃకాలం మలయమారుత వీచికల్లాగాని అది మరీచిక గాక పరాచికముగాక
ప్రవర్ధమానంగా వెలుగుతూ వెలలేని వెలది పాతివ్రత్యంగా నిత్యనూతనంగా సత్యంగా
ప్రశంసనీయంగా ప్రామాణికంగా ప్రమాణాలకు మించి పరుగులు తీస్తూనే ఉంది.

క్రమ సంఖ్య: 525 ధారావాహిక సంఖ్య: 8895

*సాయిలోని అన్ని గుణాలు నాకు నచ్చేవే కాని నొచ్చేవికావు అవి మెచ్చేవే
సాయి ప్రేమలు ప్రేరణలు ప్రేరేపితాలు అవి కోపతాపాలు కావు ప్రకోపితాలు కావు
సాయిసాహిత్యం సాపత్యంలేనిది సాధారణంకానిది అసాధారణమైనది ఆధారణపూరణ
సాయిని నింగిగాను నేను నేలగాను పోల్చుకోవటమే నా విధి అదే నా అసలు అనుభవం.





క్రమ సంఖ్య: 526 ధారావాహిక సంఖ్య: 8896

*ధనధాన్యములతోపాటు ధన్యవాదములు అర్పించగోరుతున్నా సాయికి
ధరించ అవధరించ అచ్చమైన తెలుగునుడికారపు వెలుగుపదాలు అందించ
అభిలషిస్తున్నా
ధరలో ఈ ధరకర్వాటుడు అధరమునుండి పలికే ప్రతి పదము ఆ పద ప్రతిపదార్థం
యథార్థం
ధర్మపంథాకు దారిచూపెడి భగవాన్ సాయి భజనకు నేడే చుట్టుతున్నా శ్రీకారం
ధర్మపంథాగా గాక ధర్మం సధర్మంగా భావించే బాబా ప్రతిరూపంకు నిలువుటద్దంగా
నే నిలువంబడాలని
"ధర్మాన సర్వధర్మాన్ పరితజ్య మామేకం శరణం వ్రజ అహంత్వా సర్వపాపేభ్యో
మోక్షయిష్యామి మాశుచః" అన్న ఆయన అభీష్టం నెరవేరుగాక.

క్రమ సంఖ్య: 527 ధారావాహిక సంఖ్య: 8897

*మహిలోమహిళకు మహిమఉన్నా లేకున్నా అదే మహిళకు మమత మమకారుఅందిస్తూ
మహిమలే తనకు మహాభాగ్యంగా ఒనగూరిన బాబా బాధ్యతలన్నీ భామలతోపాటు
బాలబాలికలు పంచుకొంటూ
మహిళాదినోత్సవం అయినా, మగదినోత్సవం అయినా మమతాదినోత్సవమే సాయిది
మహిమాన్వితమే సాయి సలిపే సర్వక్రియల సారాంశం ఆ అంశమే ఆయన అంకుశం.

క్రమ సంఖ్య: 528 ధారావాహిక సంఖ్య: 8898

*దేవుళ్ళ లోగిళ్లు గుళ్ళు ఆ గుళ్ళల్లో కుళ్లుండదు అవి ఆరళ్ళకు ఆమడదూరం
మన మన లోగిళ్ళలో కుళ్ళు, కుతంత్రాలు, పరతంత్రాలు పరుగులు పెడుతున్నవేళ
పర్తినాధుని లోగిలి ఏ కుళ్ళు, ఆరళ్ళు లేక ఆధ్యాత్మిక పరవళ్ళుతో పరవశిస్తొంటే
దేవుళ్ల లోగిళ్లైన ఆ ఆ ఆలయాలు పర్తికి ప్రతీకలుగా ప్రతిదినం చిత్రావతీ నదీజలాల్లో
శుద్ధియై అవనికి బుద్ధి నేర్పే సాయికి సాష్టాంగం.

క్రమ సంఖ్య: 529 ధారావాహిక సంఖ్య: 8899

*సాయీశా! నా ప్రతి చర్య నీకు పరిచర్యగా సాగాలని మనసా! వాచా! వాంఛిస్తున్నా
సాయీశా! ముఖ్యంగా నా ప్రతి పదచర్య పరమ చర్యయై నీకు ప్రకాశంగా పరిఢవిల్లాలని
సాయీశా! నాకు నీపలుకులే శ్రీముఖంగా ప్రముఖంగా పరిమితిగా గాక అపరిమితంగా
సాయీశా! సాగించమని పరిపరివిధాల ప్రార్థిస్తున్నానయా పరికించి పరికించి
ప్రసాదించవయా!

క్రమ సంఖ్య: 530 ధారావాహిక సంఖ్య: 8900

*గోదాదేవిలా పవిత్రమైనది నది గోదావరి ఆ నది నీరములతో పండేది వరి
గోదావరికి ఉపనది శభాషైన శబరి నది భేషైన కావేరికి దేవేరియైన గోదాదేవి
గోదావరి, శబరి కలిస్తే అలా అని పిలిస్తే కాదా గోదాశబరి?
గోదాములు నింపేది అదే వరి అది అందరికి ఆహారపు సిరి సరిసరి మరిమరి మరిదేనికి
గోదావరికి శబరి, శబరికి గోదావరి తల్లి తనయులుగా
గోవర్ధన గిరినెత్తిన నందకిశోరునికి నందనుడైన, దశరథనందునుడైనా సాయిరామునికి
సామ్యం ఎక్కడ?

క్రమ సంఖ్య: 531 ధారావాహిక సంఖ్య: 8901

*మధురం మధురం అతివ అధరం మధురం మగవానికిఅన్నది ఒకమాట
మధురం మధురం అతని అధరం మధురం అతివకు అది ఒక వాక్ అన్నది నిజం
మధురం మధురం సాయి అధరముల మధ్యనుండి వచ్చే పలుకులే మధురం
మధురం మధురం మహామధురం ఆ అధరాలను అంటివచ్చే ప్రతి పలుకు భావం
ఎంతో మధురం సుందరం సుమధురం
మధురం అధరముల మధురం అది వట్టి తోలు తోలు రాపిడిలా గాక
మధురం మాట మాట రాపిడి దోపిడి గాక దోసిలిఒగ్గి ఆ మాటల సారాంశం సాయి
అధరాల మధ్య నుండి వచ్చే చిలకగా చిలకగా ఆవిర్భవించే అమృతం అది.

క్రమ సంఖ్య: 532 ధారావాహిక సంఖ్య: 8902

నాకు చిక్కేది, దక్కేది అది సాయి దిక్కేది అనకుండానే మ్రొక్కేది
నే సాయి సాయము కోరేది కొరతలేకుండా ఎందునా ఏమీ ఎక్కడా కొరవడకుండా
అది కారడవి కాకుండా కారణాలు వెతక్కుండా కర్మఫలంగా గాకుండా ధర్మఫలంగా
నను అన్నివిధాల ఆదుకొంటూ ఆదరిస్తున్న ఆప్యాయంచూపిస్తున్న ఆయనకు నా
అభివాదం మరియు పాదాభివందనం.

క్రమ సంఖ్య: 533 ధారావాహిక సంఖ్య: 8903

*సాయికి లేదు వార్ధక్యం కలదు సత్వమేగాని వారసత్వంలేదు వారి వారసత్వం
ఆధ్యాత్మికత్వం
సాయికి నిజభక్తులే నిజవారసత్వం వారే సత్వం ఇది సత్యం
సాయికి సాహిత్యసంగీతాలే వారసత్వం సాయములు అసలు వారసత్వం
సాయికి మమత, మహిమ, ప్రేమలే ఈ మహియున్నంత కాలం వారసత్వం.







క్రమ సంఖ్య: 534 ధారావాహిక సంఖ్య: 8904

*విమల దేవుడు, తిరుమలదేవుడు, వరములదేవుడు వేంకటేశుడు
అమల ఆధ్యాత్మిక పర్తిపరిపాలనా దేవుడు సాయిరాముడు
కమల కమనీయదేవుడు శ్రీనివాసుడు అందరి హృదయనివాసుడు
తమల తప్తహృదయ భక్తులకు తరుణోపాయంచూపే దేవుడు పుట్టపర్తి దేవుడు.

క్రమ సంఖ్య: 535 ధారావాహిక సంఖ్య: 8905

కొందరు స్వాములు, బాబాలు, కొన్ని ఆలయాలు ఆధ్యాత్మికాలకు ఆలంబనగాగాక
దారిగాను గాక దారిదోపిడిగా దొర దోపిడిగాను రంపపు రాపిడిగాను ఉంటున్నాయి
మరి ఒక్క పుట్టపర్తిలో ఏ దోపిడి, రాపిడి, పిడివాదాలు లేక
వేదాలలోలానే మనకు అన్ని అందిస్తున్నది అవతార భగవాన్ సత్యసాయి ఒక్కరే.

క్రమ సంఖ్య: 536 ధారావాహిక సంఖ్య: 8906

మనిషికి కావలసినది ధనధాన్యాలు, గో గణాలు కాదు
ధన్యగుణాలు, దాన గుణాలు, గో గుణాలు కావాలి
గోవు తను తిన్నది అమృతమైనా పాలుగామార్చి మనకందిస్తున్నది
ఆలానే సాయి తన మమత, మహిమల ద్వారా కూడబెట్టినది మనందరికందిస్తున్నారు.

క్రమ సంఖ్య: 537 ధారావాహిక సంఖ్య: 8907

*విడుదల భవబంధాలనుండి చేయవయా సాయీ నిను వేడుతున్నా
విడదీయరాని నీ నా బంధం అది అట్టి సంబంధం
విగతజీవినయ్యేవరకు నీతోనే నా అనుబంధం
విశిష్టమైన వినూత్నమైన వివేక మమేక మమ మమతల మహాబంధం.

క్రమ సంఖ్య: 538 ధారావాహిక సంఖ్య: 8908

*అభిషేకించటం అభిమానించటమేకాని అభిశంసించటం తెలీదు సాయికి
అభిప్రాయాలు వ్యక్తీకరించటం అభివృద్ధి కార్యాలు చేయటం ఎరుకైనవాడు
అభినివేశం అన్నిట కలవాడు ఆధ్యాత్మిక అభ్యుదయం అలవడినవాడు
అభినవ దేవుడుకాడు, అభినయ దేవుడుకాడు అసలుదేవుడే భగవాన్ సత్యసాయి.

క్రమ సంఖ్య: 539 ధారావాహిక సంఖ్య: 8909

*నాకున్న వ్యాపకం సాయిరూప రూపకం సాయిరూప నామ మననం
నాకున్న వ్యాపకం సాయిసాహిత్య స్రవంతికి అడ్డంకులు లేక అడ్డుతొలగటం
నాకున్న వ్యాపకం సాయినిగూర్చి నమ్మినవారికి, నమ్మనివారికి వారిమహిమలు వల్లెవేయటమే
నాకున్న వ్యాపకం సాయి సాయములకు సాయబడుటే వాటికి మద్దతీయటమే అదే నా పద్ధతి.

క్రమ సంఖ్య: 540 ధారావాహిక సంఖ్య: 8910

వస్త్రపంపిణికి విస్తృత ప్రచారం అపచారం, అన్నదానానికి ఉన్న వనరులకు నిష్పత్తి అవుసరం లేదు
పర్తినాధుని పరిచర్యలు సహాయచర్యలు అవి బ్రహ్మచర్య ప్రభావితాలు
పర్తినాధుడు కోటాను కోట్ల విద్య, వైద్య, జల, గృహదానాలెన్ని కావించినా కలదా ఆయనకు తగిన ప్రచారం?
మమత, మహిమలు, సృజనలు, భజనలు అన్నీ భక్తుల బాగుకోసమే కొసరి కొసరి కావిస్తారు సాయి.

క్రమ సంఖ్య: 541 ధారావాహిక సంఖ్య: 8911

నేల నాలుగు చరగుల చరమాంకంగా గాక చిగురించి
ప్రథమాంకంగానే పర్తినాధుని కీర్తి కీర్తింపబడుతోంది
వెలలేని వార్తగా వార్తలకెల్ల కెంపుగా ఇంపుగా
ఏ కవ్వింపు నవ్వింపులేక ఋత్విక్ రువ్వింపుగా స్వాభినయం జేస్తుంది.

క్రమ సంఖ్య : 542 ధారావాహిక సంఖ్య : 8912

*త్రోవ మమ్ముబ్రోవ గావ నీకు సాయి కనబడుట లేదనుకోను
త్రోసిరాజ నను నీ కర్తవ్యదీక్షకు ఆ తీరుబాటు లేనిదనాన్ని
తొంబదేడులనాటికైనా తొట్రుబాటులేక నా త్రోవకే నీవు రావలెనని
తొందరపాటులేక నా గ్రహపాటు బాగున్నవేళనే వేంచేయమంటున్నా సాయీ!





క్రమ సంఖ్య : 543 ధారావాహిక సంఖ్య : 8913

*సాయి నాపై చూపే కారుణ్యానికి కారణమేమి?
సాయి నాపై పుణ్యానికి చూపుతున్నారా కారుణ్యం?
సాయి నాపై కినుకవహించరు కనుక అనుకోవలెనా అది కారుణ్యం?
సాయి నాపై చూపే కారుణ్యంకు పదగుంభనా! కారణం?
సాయి నాపై చూపే కరుణ కలువపై చంద్రుని కరుణలాటిదా?
సాయి నాపై చూపేదయ పద్మంపై పద్మాకరుని అభిమాన సాదృశ్యమా? సమదృశ్యమా?

క్రమ సంఖ్య: 544 ధారావాహిక సంఖ్య: 8914

వేంకటేశుడైనా! సాయీశుడైనా! ఈశులే తరచిచూస్తే ఏశులే అంతకన్నా అధిక
వీక్షణంగా వీక్షిస్తే అల్లాలు, బుద్ధులు మన మన బుద్ధులుబట్టి రూపాలు
పాపాలు మన నేత్రాల్లోనే ఉన్నవి పాపాయిలం మనమైతే
వారు పాపాయి లాగానే దర్శనం ఇస్తారు
ఇస్తారు విందైనా ఏకాదశానంతర విందైన వింతకాదు
అది సమస్యల సంత కానీయనంతసేవు సుంతకూడ వ్యత్యాసముండదు.

క్రమ సంఖ్య: 545 ధారావాహిక సంఖ్య: 8915

అల్పాకృతులుకావు ఆ శిల్పాకృతులు అవి కల్పకందాకా కదలని ఆకృతులకు
ఆకారాలు సాకారంగా తీర్చిదిద్దిన శిల్పులు అల్పులుకారు అనల్పులేవారు? వారు బ్రహ్మకు జన్మజన్మల దౌహిత్రులా పౌత్రులా?
ఇవి వారి వారి సృజనాకృతులు సుతులు, సతులు, పతులు, పితృలు, పితామహులు, ప్రపితామహులు మాతామహులు సత్వంగా వారసత్వంగా
ఈశ్వర ప్రసాదంగా సాయీశ్వర, వేంకటేశ్వరులు రాగ అనురాగాల గాఢ ఆశీర్వాదంతో అబ్బిన విద్యలవి.

క్రమ సంఖ్య: 546 ధారావాహిక సంఖ్య: 8916

నేడు ప్రాతఃకాలం అయ్యెను తిరుమలలో వేంకటేశుని దర్శనం
వేంకటేశుని దర్శనంతో పాటు పర్తిప్రభు పరిచయం తెలియకనే ఆలయ అంతరంతంలో
అంతర్ముఖంగా ఆత్మపరంగా ఆ పరమాత్మ దేహదృశ్యరూపం రూపకంగా
కనులకు కట్టినట్టు కటిములను కరములను కాళ్లను కొట్టినట్టు, కుట్టినట్టనిపించింది.

క్రమ సంఖ్య: 547 ధారావాహిక సంఖ్య: 8917

*ముడతలు పడేను ముఖం మడతలు చెడేను మానసం
ముముక్షం ముప్పిరిగొన్నవేళ తప్పనిసరిగ సాయి సాయమునే అర్థించవలె
ముదిమికి చేరినా చెరిసగం మనసు, మేను మేళవించి పల్లవించి పర్తినాధుని పదములే
ముదముగ మొదలంటూ మొదలగించక ఇంచుక కూడ కంచుకాగడా వేసి వెదకినా
వెనుకంజ వేయటం జరుగదు సాయీ!

క్రమ సంఖ్య : 548 ధారావాహిక సంఖ్య: 8918

*దశరథుడవా? అర్ధరథుడవా? వ్యర్థరథుడవా? వ్యవస్త్రీకృత రథుడవా?
ధర్మరథుడవా? మర్మరథుడవా? మన్మధరథుడవా? మానవరథుడవా?
ధర్మార్థకామమోక్షములకు మోక్షమీయగలవాడవా? ముముక్షమే నీ సమక్షమున
నున్నవాడవా?
దళిత క్షేమం కాంక్షిస్తున్నవాడవా? దయానీయుడవా? ధర్మబద్ధ బుద్ధి కలవాడవా?

క్రమ సంఖ్య: 549 ధారావాహిక సంఖ: 8919

*దుర్దినం కాదు దుర్బుద్ధి అక్షరాలు దిద్దిన దినం, దుర్బుద్ధిగలవాడు జనించిన దినం
అది అసలు దుర్దినం
దివ్య దినం సాయి జన్మించిన నవంబరు ఇరువదిమూడవ దినం భవ్య భవితవ్యంగల
దినం
దేదీప్యమానంగా దిగంతాలు వెల్లువెత్తిన దినం అది భగవాన్ సత్యసాయి బాబా
బాడుగకు గాక బాదలనివారణకు అవతరించిన దినం
దైవం భువికి దిగివచ్చిన దినం అదే భువనవిజయంగా భక్తులు భావించే దినం
భగవాన్ జన్మించిన దినం.

క్రమ సంఖ్య: 550 ధారావాహిక సంఖ్య: 8920

*రానిది రాగం రావద్దన్నా వచ్చేది రచనల రసవత్తరం
రానిది యోగం రావద్దన్నా వచ్చేది పదాల సంయోగం
రానిది భోగం రావద్దన్నా వచ్చేది విచ్చేది సరసపల్లవుల సంభోగం
రానిది దాస్యం రావద్దన్నా వచ్చేది హాస్యం అదే జోస్యం
రానిది శాంతం రావద్దన్నా వచ్చేది కోపం తాపం
రానిది మోహం రావద్దన్నా వచ్చేది అందరికి వచ్చేది సాయి సాయం.





క్రమ సంఖ్య: 551 ధారావాహిక సంఖ్య: 8921

*విశ్వవిహారం విశ్వ వినువీధికి విహారం కాని కాదు అది విశ్వవిషాహారం
విశ్వజనీనం విశ్వమెన్నడు కాని మానవుడే కాదు శాశ్వతం అది విశ్వాస నిశ్వాసాల
స్వాహారం
విశ్వరహస్యం ఎరిగిన సాయి సైతం స్వతహాగా స్వాగతిస్తారు విశ్వవ్యాపకంగా ఆ
జ్ఞాపకంగానే ఆజ్ఞాపిస్తారు
విశ్వం స్వాస్థ్యంపొంది నా విశ్వ వినాశం జరిగినా విశ్వం విశ్వసింపదగ్గదే అదే
విశ్వ రహస్యం.

క్రమ సంఖ్య: 552 ధారావాహిక సంఖ్య: 8922

సాగుతున్న సాయిసాహిత్య ప్రక్రియలో ఎనుబది ఎనిమిది శాతం అభివృద్ధిపథం
సుదీర్ఘదూరం పయనించి పయనించి సాగుతోంది ఆ సుధామాధురి రథం
అది నూరుశాతం పయనించిన దినం నెరవేరుతుంది పరిపూర్ణంగా నా మనోరథం
అది ఆగక సాగుతూ పొంగుతోంది ప్రతిదినం ఆ సాయి సుధామాధురి సుధం
ఈ సాహిత్య జగన్నాధ రథచక్రాలు దశసహస్రం అవి నిత్యనూతన సనాతన
పదనిర్మితం ఆ విధం
అది అత్యంత ఆధునికతను సంతరించుకొని నడచే ఆధ్యాత్మిక రథం
ఇన్నివేలు లిఖించుటకు నే చిందించినది అనుకోను రుధిరం అదినాకు మధురం
కాని కాదది సుధమేధం
మాననీయ మాన్యులారా! సాయి సర్వసంగతులు సంగమంగా సాగిస్తున్నా ఈ సాహిత్య
స్వరూపం నే చేరేవరకు పరమపద రథం.

క్రమ సంఖ్య: 553 ధారావాహిక సంఖ్య: 8923

*జాగీరుదారు నాకు ఆధ్యాత్మికంలోయైనా భగవాన్ సత్యసాయిబాబా
కనకపు కవితలల్లుట నుండి
జారుకోకుండా భక్తి కైజారు గుండెల్లో గ్రుచ్చారు బాబా
జావకారిపోకుండా ఘనీభవింపజేశారు నా హృదయాన్ని బాబా
జావళి కాకున్నా జాగృతికి జాగ్రఫీగా తెలియకపోయినా జాగ్రత్తలు
తీసుకోగోరుతున్నా సాయికవితల్లో బాబా.

క్రమ సంఖ్య: 554 ధారావాహిక సంఖ్య: 8924

*"శ్రీ సాయిసుధా మాధురి" పదునైదవ భాగం పదునైనది, పదిలమైనది పరువాల పొలతి
"శ్రీ సాయిసుధా మాధురి" పదునారవ భాగం పదునారు వత్సరాల పడుచులా పరిణితిగల పరికిణీలు విడచిన పడతి
"శ్రీ సాయిసుధా మాధురి" పదునేడవ భాగం యవ్వనం నడచివచ్చిన నవయువతి
"శ్రీ సాయిసుధా మాధురి" పద్దెనిమిదవ భాగం యుద్ధవిద్యలో ఆరితేరిన సత్యభామ కాదు ఆమె రుక్మిణీసతి కావ్యకారణ స్తపతి.

క్రమ సంఖ్య: 555 ధారావాహిక సంఖ్య: 8925

*విశ్వంలో ఉంటూ విశ్వంపై విశ్వాసం చూపనివాడు
విశ్వద్రోహి అశ్వంలా పరుగులు తీసినా విశ్వం ఆఖరికి ఆ అంచులకైన వెళ్ళలేడు
విశ్వంముంగిట మోకరిల్లి విశ్వవ్యాపకుడైన సాయిని వేడిన ఎడ
విశ్వం నీ బ్రతుకు పయనంకు చక్కని బాట చూపి నీవున్న
విశ్వ విశ్వంలో ఒకనిగా నిను తీర్చిదిద్దిన విశ్వవైశాల్యంలో
విశ్వవ్యాపకంగా అందివచ్చి నిను ఎనలేనివానిగ కృతార్థునిజేస్తుంది.

క్రమ సంఖ్య: 556 ధారావాహిక సంఖ్య: 8926

భగవాన్ సాయి ఈ పవిత్ర శివరాత్రి దినాన నన్ననుగ్రహించి
సాయిగూర్చి లిఖించిన "శ్రీ సాయి సుధా మాధురి" లోని పదిహేను గేయములు
ఈ వత్సరం ప్రతి సంవత్సరంలానే అద్భుతంగా సాయి నిర్వహించిన క్రీడలగూర్చి
ప్రత్యక్ష వ్యాఖ్యానం గేయరూపమున వ్రాసినవి చదువ అనుమతికోరగా
సాయి ఆనందంగా ఆ అనుమతిని నా కనుగ్రహించగ నేను పదిహేను ఇరువది నిముషాలు క్రీడలగూర్చి వ్రాసిన గేయములను మరియు
శ్రీ సాయిసుధా మాధురిలోని గేయములను మరి పదిపన్నెండు నిముషాలు వెరశి సుమారు అర్ధగంట
నే చదువంగ అందరు కరతాళధ్వనులు ధ్వనింపజేసి నన్నానందింపజేశారు
అంతిమంగా సాయికి నేను పాదాభివందనం చేయువేళ నన్ను స్వామివారు ఆశీర్వదించి చక్కగా వ్రాశావని అభినందించారు.





క్రమ సంఖ్య: 557 ధారావాహిక సంఖ్య: 8927

నింగి, నేల, గాలి, నీరు, ధర్మం ఉన్నంతకాలం
కడకు కాలం కాలంచేయకుండా కలకాలం ఉన్నంతకాలం
ఈ కలికాలం అంతంఅయ్యే కాలందాకా సాయి నాచే లిఖింపజేసిన తన సాహిత్యం
ఏ కాలంలోను ఏక కాలంగానే కాని ఏకాకి కాలంగా గాక సాగుగాక.

క్రమ సంఖ్య: 558 ధారావాహిక సంఖ్య: 8928

అలనాడు కైలాసనాధుని ఆరామ సామీప్యపు అంచుల్లో
అనగ వెండికొండ, హిమవత్పర్వత బదరి పరిసరాల్లోని గుహలో
భారత భాగవతాలను వ్యాసభగవాన్ రుచించేలాగున రచించి వచించగ
విఘ్నేశ్వరుడు విక్రమించి లిఖించెనన్నది జనశృతి ఏ అపశృతిలేకుండా
కాని నేడు భగవాన్ సత్యసాయి చరిత్రను చరితార్థంగా పవిత్రంగా పారమార్థకంగా
ఆర్ద్రంగా రచించటం, వచించటం, లిఖించటం నే చేయబూని
దశసహస్ర ఆధునిక పోకడల శ్లోకములు సాయి ఆనతిపై ఆయన ఆశీస్సులతో
ఆరేళ్లనాడు ఆరంభించి నేటికి ఎనుబదైదు శాతం శాంతంగాపూర్తి కావింపచేశారు
శేష విశేష ఆ అవశేష అక్షర సముదాయాన్ని సముదాయించి
రేయింబవళ్లు శ్రమించియైనా విశ్రమించక వినయంగా నవరసభరితంగా
నవనవోన్మేష కావ్యంగా పూర్తికావించే సంకల్పం సాయిసంకల్పం మాత్రం చేయ
పరిపూర్తి ఆర్తితో భగవాన్ వ్యాస సత్యసాయి బాబాల ఆశీర్వాదంతో ముగించగలనని ముదముగా చెప్పగోరుతున్నా!